సంపుటి-6, సంచిక 4
15వ శాసనసభ
సమావేశము-V

వెల : రూ. 22-00
01 డిసెంబర్, 2020
మంగళవారం (రెండవ రోజు)
(శక సంవత్సరము-1942
కార్తీకం - 16)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

ANDHRA PRADESH
LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక
OFFICIAL REPORT

విషయ సూచిక

క్రమ సంఖ్య	విషయం		పేజీ నం.
1.	సభ ప్రారంభం (ఉ.గం.9.00లకు)	....	01-01
2.	సంతాప తీర్మానాలు	....	01-02
3.	సభా సమక్షంలో ఉంచబడిన పత్రములు	....	02-02
4.	ప్రభుత్వ బిల్లులు సభలో ప్రవేశపెట్టుట 1. The Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Bill, 2020. 2. The Andhra Pradesh State Agricultural Council Bill, 2020 3. The Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2020 4. The Andhra Pradesh Value Added Tax (Third Amendment) Bill, 2020 5. The Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments (Amendment)Bill, 2020	....	02-04
5.	గౌ.సభాపతిచే ప్రకటన (ప్రవేశపెట్టిన బిల్లుల సవరణల కొరకు మ.3.00గం.ల లోపు సభకు సమర్పణ గురించి)	....	04-04
6.	ప్రభుత్వ బిల్లులపై చర్చ, ఆమోదం 1. The Andhra Pradesh Fish Feed (Quality Control) Bill, 2020. 2. The Andhra Pradesh Aquaculture Seed (Quality Control) (Amendment) Bill, 2020. 3. The Andhra Pradesh Fisheries University Bill, 2020 4. The Andhra Pradesh Gaming (Amendment) Bill, 2020. 5. The Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 2020.	....	04-85
7.	ప్రభుత్వ బిల్లులు సభలో ప్రవేశపెట్టుట 1 .The Andhra Pradesh Animal Feed (Regulation of Manufacture, Quality Control, Sale and Distribution) Bill, 2020. 2. The Andhra Pradesh Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2020. 3. The Andhra Pradesh State Development Corporation Bill, 2020. 4. The Andhra Pradesh Agricultural Land (Conversion for Non-Agricultural Purposes) (Amendment) Bill, 2020.	....	85-86
8.	స్వల్పవ్యవధి (నవరత్నాలు- పేదలందరికీ ఇళ్ళు) చర్చ, సభా కార్యక్రమం	....	87-156
9.	ప్రతిపక్షసభ్యుల సస్పెన్షన్ (ఒకరోజు నిమిత్తం తేది.01.12.2020)	....	156-157
10.	స్వల్ప వ్యవధి చర్చ కొనసాగింపు	....	157-173
11.	సభ వాయిదా (సా.గం.6.53ని.లకు)	....	173-173

J.No. 7/21

ఆంధ్రప్రదేశ్ శాసనసభ
ప్రధాన అధికారులు

గౌరవ సభాపతి	ః	శ్రీ తమ్మినేని సీతారాం
గౌరవ ఉప సభాపతి	ః	శ్రీ కోన రఘుపతి
కార్యదర్శి	ః	శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు
ఉప కార్యదర్శులు	ః	శ్రీ ఎం. విజయరాజు
		శ్రీ పి.వి.సుబ్బారెడ్డి
		శ్రీ కె.రాజకుమార్
		శ్రీమతి ఆర్.వనితారాణి
సహాయ కార్యదర్శులు	ః	శ్రీమతి డా.వై.కామేశ్వరి
		శ్రీ కె.వెంకటేశ్వరరావు
		శ్రీ డి.జగన్‌మోహన్‌రావు
		శ్రీమతి కె. భారతి
		శ్రీమతి డి. విజయకుమారి
		శ్రీమతి జి. భారతలక్ష్మి
		శ్రీ ఆర్. శ్రీనివాసరావు
		శ్రీమతి వై. వి. రజని
		శ్రీ వి. విశ్వనాథం
		శ్రీ ఎం. ఈశ్వరరావు
చీఫ్ రిపోర్టర్	ః	శ్రీమతి ఆర్.ఎస్. శైలజ

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

VELAGAPUDI, AMARAVATI

TUESDAY, THE 01ST DECEMBER, 2020

***

(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

(ప్రతిపక్షసభ్యులు 'మా ఇల్లు- మా హక్కు, నా ఇల్లు-నా సొంతం, ఎన్టీఆర్ ఇళ్లు వెంటనే ఇవ్వాలి' అని నినాదాలు చేస్తూ సభలోకి ప్రవేశించారు)

MR.SPEAKER: Now, Condolence Motions..

సంతాప తీర్మానాలు

"ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ పి.నారాయణ రెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది."

శ్రీ పి.నారాయణ రెడ్డి గారు 1962 నుండి 67 సంవత్సరకాలంలో కడప జిల్లా మైదుకూరు శాసనసభ నియోజక వర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు.

వీరు 2020 సంవత్సరం, జూలై 6వ తేదీన మరణించారు.

2. "ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ పెనుమత్స సాంబశివ రాజు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది."

శ్రీ పెనుమత్స సాంబశివరాజుగారు 1967 నుండి 72 వరకు, 1972 నుండి 78 వరకు విశాఖపట్నం జిల్లా గజపతినగరం శాసనసభ నియోజకవర్గం నుండి మరియు 1978 నుండి 83 వరకు, 1983 నుండి 84 వరకు, 1985 నుండి 89 వరకు, 1989 నుండి 94 వరకు 1999 నుండి 2003 మరియు 2004-2009 విజయనగరం జిల్లా సతివాడ శాసనసభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు.

వీరు 2020వ సంవత్సరం ఆగష్టు 10వ తేదీన మరణించారు.

3. "ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు డా.ఎస్.ఎ.ఖలీల్‌బాషా గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది."

డా.ఎస్.ఎ.ఖలీల్‌బాషా గారు 1994 నుండి 99 వరకు మరియు 1999 నుండి 2004 వరకు సంవత్సర కాలంలో కడప శాసనసభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు మంత్రిగా కూడా పనిచేశారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు.

వీరు 2020వ సంవత్సరం ఆగష్టు 11వ తేదీన మరణించారు.

చనిపోయిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుతూ, వారి మృతికి సంతాపంగా కొద్దిసేపు మౌనం పాటిద్దాం.

(సభ కొద్దిసేపు మౌనం పాటించింది)

MR.SPEAKER: All the papers included in the agenda are deemed to have been laid on the Table of the House.

PAPERS LAID ON THE TABLE

1.Copies of

i) "The Annual Report of New & Renewable Energy Development Corporation of Andhra Pradesh (NREDCAP) Limited for the year 2017-2018, as required under section 394(2) of the Companies Act, 2013.

ii) The 19th Annual Report of the Andhra Pradesh Power Finance Corporation Limited (APPFCL) for the year 2018-2019, as required under section 394(2) of the Companies Act, 2013.

iii) The Annual Statement of Accounts of Transmission Corporation of Andhra Pradesh Limited (AP TRANSCO) for the year 2018-2019, as required under section 394(2) of the Companies Act, 2013. "

2. "A copy of 4th Annual Report of Amaravati Metro Rail Corporation Limited for the year 2018-2019, as required under section 395 of the Companies Act, 2013. "

GOVERNMENT BILLS

MR.SPEAKER: Now, let us take up the Bills, I shall now request the Deputy Chief Minister (Revenue, Stamps & Registration) to move the motion for leave to introduce the Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Bill, 2020.

(వాయిదా తీర్మానం ఇచ్చాం సార్ అని డా. నిమ్మల రామానాయుడు, శ్రీ కె.అచ్చెన్నాయుడు అన్నారు)

చూస్తాను కూర్చోండ....

SRI DHARMANA KRISHNA DAS (DEPUTY CHIEF MINISTER (REVENUE, STAMPS & REGISTRATION): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Bill, 2020."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Bill, 2020."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

MR.SPEAKER: I shall now request the Minister for Agriculture & Cooperation, Marketing & Food Processing to move the motion for leave to introduce the Andhra Pradesh State Agricultural Council Bill, 2020.

SRI KURASALA KANNABABU (MINISTER FOR AGRICULTURE & COOPERATION, MARKETING & FOOD PROCESSING): Sir, I beg to move.

"That leave be granted to introduce the Andhra Pradesh State Agricultural Council Bill, 2020."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh State Agricultural Council Bill, 2020."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

MR.SPEAKER: I shall now request the Deputy Chief Minister (Excise & Commercial Taxes) to move the motion for leave to introduce the Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2020.

SRI K. NARAYANA SWAMY (DEPUTY CHIEF MINISTER (EXCISE& COMMERCIAL TAXES): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2020."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2020."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

MR.SPEAKER: I shall now request the Deputy Chief Minister (Excise& Commercial Taxes) to move the motion for leave to introduce the Andhra Pradesh Value Added Tax (Third Amendment) Bill, 2020.

SRI K. NARAYANA SWAMY (DEPUTY CHIEF MINISTER (EXCISE& COMMERCIAL TAXES): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Value Added Tax (Third Amendment) Bill, 2020."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Value Added Tax (Third Amendment) Bill, 2020."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

MR.SPEAKER: I shall now request the Deputy Chief Minister (Excise& Commercial Taxes) to move the motion for leave to introduce the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments (Amendment) Bill, 2020.

SRI K. NARAYANA SWAMY (DEPUTY CHIEF MINISTER (EXCISE& COMMERCIAL TAXES): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments (Amendment) Bill, 2020."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments (Amendment) Bill, 2020."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

ఉ.9.10

MR.SPEAKER: Now, I would like to make an announcement.

ANNOUNCEMENT

I am to announce to the House that Amendments to the Bills Introduced today will be received upto 3.00pm.

(వాయిదా తీర్మానం ఇచ్చాం సార్ అని తెలుగుదేశం పార్టీ శాసనసభా పక్ష ఉపనేత శ్రీ కె.అచ్చెన్నాయుడు అన్నారు)

MR.SPEAKER: I shall now request the Minister for Animal Husbandry, Dairy Development and Fisheries to move the motion for taking into consideration the Andhra Pradesh Fish Feed (Quality Control) Bill, 2020.

DR. SEEDIRI APPALARAJU (MINISTER FOR ANIMAL HUSBANDRY, DAIRY DEVELOPMENT AND FISHERIES): Sir, I beg to move:

"That the Andhra Pradesh Fish Feed (Quality Control) Bill, 2020 be taken into consideration."

MR.SPEAKER: Motion moved. Now, Minister shall explain the salient features of the Bill.

డా.సీదిరి అప్పల రాజు (DR.SEEDIRI APPALA RAJU): అధ్యక్షా, ధన్యవాదాలు. 2018 మే, జూన్ నెలల్లో ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు అప్పటి ప్రధాన ప్రతిపక్ష నాయకునిగా పశ్చిమగోదావరి జిల్లాలో పాదయాత్ర చేస్తున్న రోజుల్లో.........

(వాయిదా తీర్మానం ఇచ్చాం సార్ అని తెలుగుదేశం పార్టీ సభ్యులు అన్నారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) : మీరిచ్చిన నోటీసును నేను చూశాను, దానిమీద తరవాత మాట్లాడతాను. మంత్రిగారూ, మీరు మాట్లాడండి.

డా.సీదిరి అప్పల రాజు (DR.SEEDIRI APPALA RAJU): అధ్యక్షా, ఆ సమయంలో ఒక గమ్మత్తైన సంఘటన జరిగింది. తేనెటీగలు జగన్మోహన్‌రెడ్డిగారి మీద దాడి చేయడం, జగన్మోహన్‌రెడ్డిగారిపై తేనెటీగలు దాడిచేయకుండా రక్షణ వలయంగా ప్రజలు ఏర్పడిన సంఘటనను మనం పత్రికల్లో, టీవీల్లో చూసి ఉంటాం. అదొక చరిత్రాత్మక సంఘటన. ఆ సమయంలో జగన్మోహన్‌రెడ్డిగారు పశ్చిమగోదావరి జిల్లాలోని ఆక్వాకల్చర్ బాగా ఎక్కువగా సాగుచేసే ప్రాంతంలో పాదయాత్రలో ఉన్నారు. ఆ సమయంలో ఒక రైతు జగన్మోహన్‌రెడ్డిగారి వద్దకు వచ్చి ఒక మాట చెప్పారు. ఆ మాటలను ఈ సభకు ఒకసారి గుర్తుచేయాలనుకుంటున్నాను. అయ్యా, జగన్ బాబూ, మేం ఆరుగాలాలు కష్టపడి అక్కడ ఇక్కడ అప్పులు తీసుకొచ్చి ఆక్వాకల్చర్‌లో పెట్టుబడి పెట్టాం కానీ దిగుబడి వచ్చే సమయానికి మేం వాటిని అమ్మలేని పరిస్థితి ఉందని చెప్పారు. ఎందుకు అమ్మలేకపోతున్నారని ప్రశ్నిస్తే, ఆక్వా సాగులో నిషేధించబడిన యాంటీబయాటిక్స్, నిషేధిత కాంప్లెక్స్ సబ్‌స్టెన్సెస్ వాటిలో ఉన్నాయని ప్రాసెసింగ్ ప్లాంట్లవారు తీసుకోకపోవడంవలన మేం చాలా నష్టపోయాం, మేమే కాదు, మాలాగా నష్టపోయిన చాలామంది రైతులు లక్షలకు లక్షలు ఆక్వాసాగులో పెట్టుబడి పెట్టి నష్టపోతున్నారు, ప్రభుత్వం ఈ విషయంలో ఒక మంచి విధానంతో చట్టాన్ని తీసుకొస్తే బాగుంటుందని చెప్పారు. జగన్మోహన్‌రెడ్డిగారు తన పాదయాత్రలో అనేకమంది రైతుల నుంచి, ఆక్వా రైతుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆవిధంగా వారి గుండె చప్పుడును దగ్గరనుంచి విన్నారు. వారి సమస్యల పరిష్కారం దిశగా వారు ఆరోజే అడుగులు వేయడం జరిగింది. ఆ ఆలోచనలో నుంచి పుట్టుకొచ్చిందే Andhra Pradesh Fish Feed Quality Control Act, 2020 అని ఈ సందర్భంగా మీద్వారా ఈ సభకు తెలియజేస్తున్నాను. ఆక్వాసాగులో 60శాతం ఆపరేషనల్ కాస్ట్ ఆక్వా ఫీడ్ విషయంలోనే అవుతుంది.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు వెల్‌లోకి వచ్చారు)

Profitability in this aquaculture mainly depends on the quality of the aqua feed. క్వాలిటీ బాగాలేనపుడు దిగుబడి కూడా బాగా తగ్గిపోతుంది. అదేవిధంగా మార్కెటింగ్‌లో చాలా ఇబ్బందులు వచ్చి రైతులు తీవ్రంగా నష్టపోతున్న పరిస్థితుల్ని కూడా మనం చూస్తున్నాం. మన రాష్ట్రంలోని ఆక్వా రైతులు పెల్లెట్ ఫీడ్‌ను ఎక్కువగా వినియోగిస్తున్నారు. సుమారుగా మన రాష్ట్రంలో 17వేల కోట్ల రూపాయల ఆక్వా ఫీడ్ వ్యాపారం జరుగుతున్నది. ఫీడ్ మాన్యుఫ్యాక్చరర్స్ చాలా మంది ఉన్నా ఫీడ్ ఉత్పత్తిలో కాంపోజిషన్ కంటెంట్స్‌ను అప్రాక్సిమేషన్ చేసి వారు ఫీడ్ బ్యాగ్‌లపైన పబ్లిష్ చేస్తున్నారు. దీనిలో మనం ప్రధానంగా చెప్పుకోవలసినది మాయిశ్చర్, క్రూడ్ ప్రొటీన్, క్రూడ్ ఫ్యాట్, క్రూడ్ ఫైబర్. One of the important digestible indicators is Acid Insoluble ash (AIA) ఎంత ఉండాలనేది తయారీదారులు అప్రాక్సిమేట్ వాల్యూతో జనరల్‌గా పబ్లిష్ చేస్తుంటారు. దానిలో క్రూడ్ ప్రొటీన్ వాల్యూ చాలా ముఖ్యమైన పరిమితి.

(ప్రజాస్వామ్యాన్ని కాపాడండి అని తెలుగుదేశం పార్టీ సభ్యులు అన్నారు)

క్రూడ్ ప్రొటీన్ వాల్యూను కృత్రిమంగా పెంచడానికి తయారీదారులు రకరకాల గమ్మత్తులు చేస్తున్నారు. అందులో కృత్రిమంగా యూరియాను కలపడం, ఇన్‌డైజెస్టిబుల్ ప్రొటీన్‌ను కలిపి క్రూడ్ ప్రొటీన్ వాల్యూ ఎక్కువగా ఉండే విధంగా వారు చూస్తుంటారు. ఈరకమైన మాల్‌ప్రాక్టీసెస్ వలన హైఫీడ్ కన్వర్షన్ రేషియో ఎక్కువ ఉండడంవలన ఒక కిలో చేపలు, రొయ్యలు ఉత్పత్తి చేయడానికి అధికమొత్తంలో ఫీడ్ అవసరమై ఆ విధంగా రైతులకు ఆదాయం తగ్గిపోయే అవకాశం ఎక్కువగా ఉంది. వాటిని నివారించడానికి ఈ రాష్ట్రంలో అందుకు అవసరమైన రెగ్యులేటరీ మెకానిజం అందుబాటులో లేదు. గతంలో చాలా ప్రభుత్వాలు పనిచేశాయి.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు వెల్‌లోనుంచి పోడియం వద్దకు వచ్చారు)

చాలా దశాబ్దాలుగా ఆక్వాకల్చర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నా వాటిగురించి చెప్పాలంటే అందులో కొన్ని పారామీటర్లు ఉన్నాయి. ఈ రాష్ట్రంలో లక్షా తొంబైవేల ఎకరాలలో ఆక్వా సాగవుతోంది. సుమారు రెండు లక్షల హెక్టార్లలో సాగయ్యే ఆక్వా వలన మన రాష్ట్రానికి రూ.56,660కోట్లు జీవీఏ రూపంలో వస్తుంది. అదేవిధంగా వ్యవసాయంలో 41లక్షల హెక్టార్లలో పండించే పంటలవలన మన రాష్ట్రానికి జీవీఏ రూపంలో వచ్చేది కేవలం రూ.31,500కోట్లు. అందువల్ల ఆక్వాసాగువల్ల వస్తున్న జీవీఏను మనం ఒకసారి చూడాలి. మన రాష్ట్రానికి ఎక్కువ జీవీఏ వస్తున్నా, ఆదాయం కూడా ఎక్కువగా వస్తున్నప్పటికీ, ఆక్వా సాగు ప్రత్యక్షంగా, పరోక్షంగా 21లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్నప్పటికీ ఇందుకోసం రెగ్యులేటరీ మెకానిజం మన రాష్ట్రంలో లేదు. దానిని గమనించిన జగన్మోహన్‌రెడ్డిగారు తన పశ్చిమ గోదావరి జిల్లాలో జరిపిన పాదయాత్రలో ఒక హామీ ఇచ్చారు. మా ప్రభుత్వం వస్తుంది, మీ సమస్యలు విన్నాను, మీ సమస్యలకు తప్పకుండా పరిష్కారం చూపిస్తానని చెప్పి ఆరోజు మాట ఇచ్చిన ప్రకారం ఫిష్ ఫీడ్ పరిశ్రమలో ఉన్నటువంటి అనేకమైన ఇల్లీగల్, అన్‌ఎథికల్ మాల్‌ప్రాక్టీసెస్‌ను నివారించడానికి, ఫిష్ ఫీడ్ వ్యాపారంలో నాణ్యత, నియంత్రణ చర్యలు చేపట్టడానికి ఒక చట్టం తీసుకురావాల్సిన అవసరముంది. ఈ పరిస్థితుల్లో Andhra Pradesh Fish Feed Control Bill, 2020 దేశంలో మొట్టమొదటిసారిగా మన ఆంధ్రప్రదేశ్

రాష్ట్రంలోనే ఆక్వా రైతుల ప్రయోజనాలను పరిరక్షించడానికి ప్రతిపాదించడం జరిగిందని ఈ సభకు ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఉ.9.20

(పోడియం వద్ద ఉన్న టిడిపి సభ్యులు నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

అధ్యక్షా, ఈ బిల్లు ప్రధానమైన లక్ష్యం ఆక్వా కల్చర్ రైతులకి నాణ్యమైన ఫీడ్ సరఫరా చేయడం, ఆ ఫీడ్‌కు సంబంధించిన సర్టిఫికేషన్ ప్రాసెస్ అంటే BAA Certification గానీ FAO Certification గానీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాణ్యతా ప్రమాణాలను చట్టబద్ధంగా అమలు చేయడానికి అవసరమైన నియంత్రణ మరియు పర్యవేక్షక విధానం అలాగే entire distribution process, sale process, manufacturing process ఉన్నటువంటి కమర్షియల్ ఆపరేషన్స్ అన్నీ కూడా ఈ బిల్లు పరిధిలోనికి తీసుకుని రావడానికి ఉద్దేశించిన బిల్లు ఇది. ఈ బిల్లు ద్వారా ఫిష్ ఫీడ్ తయారీ గానీ, పంపిణీ గానీ అమ్మడానికి లైసెన్సులు ఇవ్వడం గానీ, లైసెన్సులను పునరుద్ధరించడం గానీ ఈ ఫిష్ ఫీడ్ యాక్టు పరిధి. అలాగే రైతులకు కావలసిన నాణ్యమైన ఫీడ్‌ని ఎంచుకోవడమే కాకుండా కొన్ని నిషేధమైన యాంటీ బయాటిక్స్ లేదా కొన్ని నిషేధమైన ఫార్మ్ క్లాసికల్ సబ్‌స్టాన్సెస్ లేనటువంటి ఫీడ్‌ని ఎంపిక చేసుకుని తద్వారా ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు ఏపి బ్రాండ్‌కు సంబంధించిన ఆక్వా ప్రాడక్ట్స్‌ని ఎక్స్‌పోర్ట్ చేయడానికి ఒక మంచి అవకాశం వస్తుంది. ఈ రంగాన్ని ప్రోత్సహించడానికి ఈ బిల్లు ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ చట్టంలో 28 అధ్యాయాలను పొందుపరిచాము. ఈ బిల్లులో మొట్టమొదటిది ఫిష్‌ఫీడ్ తయారీ, పంపిణీ, అమ్మకం కోసం లైసెన్సులు ఇవ్వడం, లైసెన్సులను ఆమోదించడం, లైసెన్సులను పునరుద్ధరించడం అనేవి ఏపి ఫిష్ ఫీడ్ యాక్టులోకి తీసుకుని వస్తున్నాము. అలాగే కమీషనర్ ఆఫ్ ఫిషరీస్ లేదా అతనిచే నియమింపబడ్డ ఏ అధికారి అయినా సరే.....

డా. నిమ్మల రామానాయుడు (DR.NIMMALA RAMANAIDU) (పాలకొల్లు) (పోడియం వద్ద నిల్చుని): సార్, వాయిదా తీర్మానంపై నిర్ణయం చెప్పండి.

(టిడిపి సభ్యులు మూడు కేటగిరిల ఇళ్లు ఉచితంగా ఇవ్వాలి, టిడ్కో గృహాలను వెంటనే ఇవ్వాలి, "మాట తప్పొద్దు, మడమ తిప్పొద్దు" అని నినాదాలు చేయసాగారు)

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా, సజావుగా జరిగే సభను disrupt చేయాలనే ఒక కార్యక్రమం తప్ప వేరే కనబడటం లేదు. బిఏసిలో చర్చించడం జరిగింది. వాయిదా తీర్మానం ఏదైతే వాళ్లు ఇచ్చారో అది ఈరోజు షార్ట్ డిస్కషన్ కింద ఉంది. షార్ట్ డిస్కషన్‌లో ఉండి కూడా మీరు ఫార్మ్‌లో పెట్టిన తరువాత కూడా వాళ్లు ఈ విధంగా disrupt

చేస్తున్నారంటే ఇది అన్యాయం. నిన్న కూడా ఇదే విధంగా జరిగింది. నిన్న కూడా వాళ్లు ఒప్పుకున్న తరువాత చర్చ మొదలైన తరువాత అనవసరంగా రాద్ధాంతం చేసి, disrupt చేసి వెల్‌లోకి వచ్చారు. ప్రతిపక్ష నాయకులు గారు కూడా వచ్చి వెల్‌లో కూర్చున్న దాఖలాలు గతంలో ఎప్పుడూ లేవు. ఇది కేవలం సభను disrupt చేయడం, సభ జరగకూడదు, ఒకవేళ సభ జరిగితే ప్రభుత్వం చేసిన మంచి కార్యక్రమాలన్నీ తెలుస్తాయి కాబట్టి ప్రజలకు తెలియకూడదనే ఉద్దేశంతో చేస్తున్నారు తప్ప వేరే అర్థం లేదు. దయచేసి వాళ్లను కంట్రోల్ చేయాలి.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU) (టెక్కలి) (మైకు లేకుండా)ః ఎజెండాలో ఎందుకు పెట్టలేదు?

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (SRI GORANTLA BUTCHAIAH CHOWDARY) (రాజమండ్రి గ్రామీణం) (మైకు లేకుండా) ః ఎజెండాలో ఎక్కడ ఉంది?

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH) ః చూపిస్తాం, చూపిస్తాం. మీరు కూర్చోండి. చూపిస్తాం. అధ్యక్షా, వాళ్లను కూర్చోమని ఆదేశించండి. అధ్యక్షా, దయచేసి సభను ఆర్డర్‌లో పెట్టండి. వాళ్లను కూర్చోమనండి.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (SRI GORANTLA BUTCHAIAH CHOWDARY) (మైకు లేకుండా) ః రూ.3000 కోట్లు ఇచ్చామని పేపర్‌లో అడ్వర్టయిజ్‌మెంటు ఇచ్చారు. కాంట్రాక్టర్లకు 3 పైసలన్నా ఇచ్చారా, ఛాలెంజ్ చేస్తున్నాను.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH) ః సార్, వాళ్లు కూర్చున్న తరువాత అన్నింటికీ సమాధానాలు చెబుతాం. వాళ్లు కూర్చుంటే, హౌస్ ఆర్డర్‌లో ఉంటే నేను సమాధానం చెబుతాను. కేవలం సభను disrupt చేయాలని, పొద్దున నుంచి అల్లరి చేసి, వాళ్లేదో బ్రహ్మాండమైన ఇళ్లు కట్టించినట్లుగా అడుగుకి రూ1400, రూ.1500కి తయారయ్యే ఇల్లు రూ.1800 లకి అంటే రూ.400 ఎక్కువ దండుకుని వాళ్లు ఇల్లు కట్టడం మొదలుపెట్టి బిల్లులన్నీ పెండింగ్ పెట్టి ఈరోజు వాళ్లు మాట్లాడుతున్నారు. వాళ్లు న్యాయం చెబుతారట, ఎంత అన్యాయం? రివర్స్ టెండరింగ్‌లో ప్రభుత్వానికి ఎంత మిగిలిందనేది కూడా చెబుతాము. వాళ్లు ఎన్ని ఇళ్లు మొదలుపెట్టారు, ఎన్ని బిల్లులు పెండింగ్ పెట్టారు, పెండింగే కాకుండా ఎంత ఎక్కువకు టెండర్లు వేశారు, ఆ టెండర్ల ద్వారా ఎంత ప్రజా ధనం దుర్వినియోగమయింది, ప్రతీ ఒక్కటీ చెబుతాము. ఈరోజు సభలో మంత్రివర్యులు, ఇతర స్పీకర్లు ఉన్నారు. టిడ్కో హౌసింగ్‌లో జరిగిన అవినీతి గురించి ప్రతీ ఒక్క అంశమూ ఈరోజు చెప్పబోతున్నాము. 2014 నుంచి 2019 కాలంలో తెలుగుదేశం ప్రభుత్వం ఉండగా టిడ్కో ఇళ్లల్లో ఎంత అవినీతి జరిగింది, ఎన్ని బిల్లులు పెండింగ్ పెట్టారు, కన్‌స్ట్రక్షన్ ఎంత ఎక్కువ రేటుకు పోయింది, ఎందుకు ఈరోజు రాష్ట్రంలో ఇబ్బందికరమైన పరిస్థితి వచ్చిందని ప్రతీ ఒక్కటీ చెప్పడం

జరుగుతుంది. కూర్చుని వినేందుకు వాళ్లకు ఓపిక ఉంటే అన్ని చెబుతాం. ప్రభుత్వం చెప్పేందుకు సిద్ధంగా ఉంది. ఈరోజే చర్చిద్దాము. దాంట్లో ఫ్యాక్ట్స్ అండ్ ఫిగర్స్ ఏవైతే ఉన్నాయో, ప్రతీ ఒక్కటీ సభకు, సభ ద్వారా ప్రజలకు తెలియపరుస్తాము.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) : అప్పల రాజు గారూ మీరు కంటిన్యూ చేయండి.

డా.సీదిరి అప్పల రాజు (DR SEEDIRI APPALA RAJU): అధ్యక్షా, నా టాపిక్ నుంచి నేను కొద్దిగా డీవియేట్ అవుతున్నాను.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) : మినిస్టర్ గారూ ఒక్క నిమిషం కూర్చోండి.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (SRI GORANTLA BUTCHAIAH CHOWDARY) (మైకు లేకుండా): వాయిదా తీర్మానం గురించి చెప్పండి.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) : మీరు కూర్చుంటే చెబుతాను. మీరూ ఇలాగే పోడియం దగ్గర ఉంటే కుదరదు. I am sorry. House must be in order. Please go to your seats. First go to your seats. House disorder లో ఉండగా నేను ఏమీ చెప్పను. దయచేసి కూర్చోండి. నేను అవకాశం ఇచ్చిన తరువాత మాట్లాడండి. మంత్రి గారికి నేను అవకాశం ఇచ్చిన తరువాత కన్సిడరేషన్‌లోకి తీసుకున్న తరువాత.....

(అంతరాయం)

బుచ్చయ్య చౌదరి గారూ దయచేసి కూర్చోండి. మీరందరూ మీమీ స్థానాల్లోకి వెళ్లండి. మంత్రి గారికి కన్సిడరేషన్ అని చెప్పి బిల్లుపై మాట్లాడటానికి అవకాశం ఇచ్చిన తరువాత మీకు మరలా నేను అవకాశం ఏ విధంగా ఇస్తాను. You wanted to create pandemonium in the House. This is not correct. వాయిదా తీర్మానం మీద నేను నిర్ణయం చెబుతాను అన్న తరువాత this is not the way. నిర్ణయం చెప్పాలని మీరు నన్ను డిక్టేట్ చేస్తారా? అజెండా ప్రకారం నేను వెళతాను. దయచేసి మీరు కూర్చోండి. రామానాయుడు గారూ మీరు కూర్చోండి సార్. Every day what is this? ఏంటి, ఈ పాండమోనియమ్? సభలో ప్రధాన సమస్యలు చర్చించాలా, వద్దా?

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU) (పోడియం వద్ద) : సార్, మాకు మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) : బిల్లుపై మాట్లాడిన తరువాత నేను మీకు మాట్లాడటానికి అవకాశం ఇస్తానని చెబుతున్నాను. In spite of that, you are creating all these things. ఇది కరెక్టు కాదు. మీరు కూర్చోండి సార్? మీరు పోడియం దగ్గర ఉంటే నేను ఈ విధంగా మాట్లాడటం కరెక్టు కాదు. మీరు మీ స్థానాల్లో కూర్చోండి.

డా. నిమ్మల రామానాయుడు (DR.NIMMALA RAMANAIDU) (పోడియం వద్ద): మీరు చెప్పండి సార్.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) : నేను చెప్పను. మీరు ఈ విధంగా నిలబడితే నేను చెప్పాలా? మీకు ఎవరు చెప్పారు? దయచేసి కూర్చోండి. ప్యాండమోనియమ్ చేయడమనేది హక్కు కాదు. సభలో మీస్థానంలో ఉండి మీ వాదనలు బలంగా వినిపించండి. అంతేగానీ ఇది పద్ధతి కాదు. మీరు మీ స్థానాలకు వెళ్లండి. రామకృష్ణబాబు గారూ కూర్చోండి. మీరు మీ సీట్లలో కూర్చుంటే నేను మీకు చెబుతాను. దయచేసి కూర్చోండి. ఈ విధంగా సభ ఆర్డర్‌లో లేకుండా నేను సభను నడపలేను. I am sorry. దయచేసి కూర్చోండి.

(అంతరాయం)

ఉ.9.30

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) : దయచేసి మీరు వెళ్లి మీ స్థానాల్లో కూర్చోండి. మీరు మీ స్థానాల్లో కూర్చుంటే నేను మీకు చెబుతాను. ఇలా డిజార్డర్‌లో ఉంటే నేను సభను నడపలేను. I am sorry.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU) : (మైక్ లేకుండా) ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు సార్.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) : నేను అవకాశం ఇస్తానంటున్నాను కదా, మీరు వెళ్లి మీ స్థానాల్లో కూర్చోండి.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU): (మైక్ లేకుండా) మీరు మైక్ ఇవ్వకపోతే మరలా పోడియం దగ్గరకు వస్తాము సార్.

(గౌరవ ప్రతిపక్ష సభ్యులు పోడియం దగ్గర నుండి బయలుదేరి వారి స్థానాల్లోకి వెళ్లి కూర్చున్నారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ఈరోజు వాయిదా తీర్మానం ఒకటి ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం కూడా దాని మీదనే చర్చ జరపడానికి ఈరోజు అజెండాలో పెట్టింది.

(అంతరాయం)

నన్ను మాట్లాడనివ్వండి సార్. Let me complete. మీరు ఏదైతే వాయిదా తీర్మానాన్ని ఇచ్చారో, ఇప్పుడు దీని మీద చర్చ జరుగుతుంది కాబట్టి రాష్ట్రంలో పేద ప్రజల కోసం నిర్మించిన ఇళ్ళు, ఇళ్ల స్థలాల గురించి శ్రీ వెలగపూడి రామకృష్ణబాబు మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరించడమైనది. ఎందుకంటే ఆ అంశం పైన ప్రభుత్వంమే ఆల్‌రెడీ సంసిద్ధతను వ్యక్తపరుస్తూ చర్చించేందుకు ముందుకు వస్తున్న నేపథ్యంలో ఈ వాయిదా తీర్మానాన్ని తిరస్కరించడమైనది.

(శ్రీ కె.అచ్చెన్నాయుడు తమకు అవకాశం ఇవ్వాల్సిందిగా కోరసాగారు)

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU): మేము రూల్స్ ప్రకారం మాట్లాడుతున్నాము. మీరు వాయిదా తీర్మానం పై మొన్నటివరకు ఏమన్నారంటే క్వశ్చన్ అవర్ పూర్తయిన తర్వాత మేము చదివి వినిపిస్తామన్నారు. ప్రస్తుతం క్వశ్చన్ అవర్ లేదు కాబట్టి చదివి వినిపించాలి. మీరు ముందు బిల్స్‌ని తీసుకోకూడదు అక్కడ వయోలేట్ చేశారు. రెండవది అజెండాలో ఉందంటున్నారు. మాకు కనిపించడం లేదు అజెండాలో ఎక్కడుందో చెప్పండి మేము కూర్చుంటాము. అదే విధంగా ఇవాళ 15 బిల్స్‌ని సభ ముందు పెట్టారు. ఆ 15 బిల్స్‌కంటే ముందు ఈ అంశాన్ని తీసుకోండి బిల్స్ విషయంలో రాత్రి అయినా మీకు మేము సహకరిస్తాము. ముందు ఈ ఇష్యూని తీసుకోండి. రాత్రి అయినా బిల్స్ విషయంలో మేము మీకు సహకరిస్తాము.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ఏ అంశాన్ని చర్చకు తీసుకోవాలనేది మీరు చెప్పడం కాదు. ప్రభుత్వానికి ఒక అజెండా ఉంటుంది. దాని ప్రకారం అవకాశం ఇస్తాము. అజెండాలో పెడతాము. నేను అనౌన్స్ చేసిన తర్వాత ప్రత్యేక అజెండా దేనికి? తప్పనిసరిగా చేస్తాము.

శ్రీ పోలుబోయిన అనిల్‌కుమార్ (SRI POLUBOINA ANIL KUMAR): అధ్యక్షా నిన్న బీఏసీ మీటింగ్‌కి అచ్చెన్నాయుడు గారు వచ్చి అగ్రికల్చర్ మీద చర్చ కావాలంటే మా ముఖ్యమంత్రి గారు పెద్దమనస్సుతో, ఎందుకంటే గత అయిదు సంవత్సరాల్లో మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మేము అడిగిన ఏ అంశం మీద కూడా చర్చకు అవకాశం ఇవ్వలేదు. అయినా మా ముఖ్యమంత్రిగారు పెద్దమనస్సుతో వారు అగ్రికల్చర్ మీద చర్చ కావాలని అడిగారు కాబట్టి ఓకే ఈరోజు అగ్రికల్చర్ మీద చర్చిద్దామని, వాళ్ల లెక్కల ప్రకారమే చర్చను చేపట్టి ప్రారంభించిన తర్వాత ఒక డ్రామాను క్రియేట్ చేశారు. రచ్చ చేసి ప్యాకప్ అయ్యారు. రాజమౌళి, బోయపాటి డైరెక్షన్‌లో ఈరోజు మళ్లా వచ్చారు. మళ్లా ఈరోజు హౌసింగ్ మీద చర్చ కావాలని అడిగారు. ఈరోజు కూడా హౌసింగ్ మీద చర్చకు ఒకే అంటూ మీరు అడిగిన ప్రకారమే హౌసింగ్ మీద అవకాశం ఇస్తామంటే లేదు లేదు ఇప్పుడే అవకాశం ఇవ్వమంటున్నారు. ఎందుకంటే బిల్స్ మీద చర్చ ముగిసిన తర్వాత హౌసింగ్ మీద చర్చను చేపట్టినట్లయితే సాయంకాలం అవుతుంది. ఇప్పుడు హౌసింగ్ మీద చర్చను చేపట్టినట్లయితే మా మంత్రిగారు హౌసింగ్ మీద టిడ్కో గురించి మాట్లాడగానే మొత్తం వారి బండారం బయటపడుతుంది కద అధ్యక్షా, కాబట్టి లేవడం రచ్చ చేయడం ప్యాకప్ చేసుకోవడం. పోయి వాళ్ల పనులు చేసుకోవడం,

అదే బిల్స్ మీద చర్చ జరిగిందనుకోండి మధ్యాహ్నం వరకు సమయం పడుతుంది, అప్పటి వరకు ఇక్కడ పడిగాపులు కాయాలి, ప్రజా సమస్యలను వినే ఓపిక వారికి లేదు కాబట్టి ప్రభుత్వం చేసిన మంచి పనుల గురించి విని తట్టుకోలేక సాయం కాలం వరకు ఇక్కడ ఉండలేక, ముందు హౌసింగ్ మీద చర్చను ప్రారంభించినట్లయితే పోడియం దగ్గరకు రావడం, మళ్లా రచ్చ చేయడం బోయపాటో లేక రాజమౌళి గారి డైరెక్షన్ ప్రకారం ఇక్కడ ఒక డ్రామాను క్రియేట్ చేయడం ఓకే ప్యాకప్ మా పనైపోయింది, టైమ్ అయిపోయిందని జంప్ అవుతారు. ఈ ప్రభుత్వం స్పష్టంగా నిన్న అగ్రికల్చర్ మీద చర్చ కావాలంటే అగ్రికల్చర్ మీద చర్చను చేపట్టింది. ఇవాళ హౌసింగ్ మీద చర్చ కావాలని అడిగితే రండి హౌసింగ్ మీద చర్చిద్దామని ముందుకొచ్చాము, అంతేకాదు మరే ఇతర అంశం మీదైనా చర్చించడానికి సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వం ముందుకు వస్తుంటే ఇంత భయపడటం దేనికి?

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH) : అధ్యక్షా హౌస్‌లో బిజినెస్ జరిగేటప్పుడు, వాళ్లందరు (ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి) అనుభవం కలిగిన వాళ్లమని చెప్పుకుంటుంటారు. అజెండా ఫిక్స్ అయిన తర్వాత గవర్నమెంటుకు సంబధించిన ఎన్నో పత్రాలుగానీ, మెటీరియల్‌గానీ, ఒక ఫేజ్‌డ్ మేనర్‌లో సభలో ప్రవేశపెట్టడం జరుగుతుంది. కొన్ని విషయాలు అజెండాలో ఉంటాయి, మరికొన్ని అంశాలు సప్లిమెంటరీ అజెండాలో వస్తాయి. ఒక వేళ వాళ్లకు ఏ మాత్రం సందేహం ఉన్నా, క్లారిఫికేషన్ కావాలన్నా, చీఫ్‌విప్ గారు ఉన్నారు, మేమున్నాము. గౌరవ ప్రతిపక్షం వారు మాతో మాట్లాడితే, ఏది అజెండాలో ఉంది, ఏది సప్లిమెంటరీ అజెండాలో రాబోతుందనేది తెలియజేస్తాము. ఏది రాకముందే ఏమి కాకముందే ఈ ప్రొసీజర్స్ అన్నీ తెలిసి కూడా, ప్రతి రోజు ప్రొద్దున్నే disturbance క్రియేట్ చేస్తున్నారు. ఎందుకంటే ప్రత్యేకమైన పరిస్థితుల్లో ఈరోజు సభను జరుపుతున్నాము. నిజం చెప్పాలంటే దాదాపు అయిదు మంది 70 ఏళ్ల పైబడిన వయస్సు కలిగిన గౌరవ సభ్యులు ఈ సభలో ఉన్నారు. 60 నుంచి 70 ఏళ్ల వయస్సు ఉన్న వాళ్లు దాదాపు 40 మంది ఉన్నారు. 50 నుంచి 60 సంవత్సరాల వయస్సు కలిగిన వారు దాదాపు 65 మంది గౌరవ సభ్యులు ఉన్నారు. రాష్ట్రంలో కోవిడ్-19 వైరస్ తీవ్రత ఉన్న ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం ఈ సభను జరుపుతున్న ఉద్దేశమేమంటే ప్రభుత్వానికి సంబంధించిన, ప్రజలకు సంబంధించిన ఎన్నో బిల్స్, ఎన్నో వ్యవహారాలు, ఎన్నో చట్టాలను చేసే కాన్స్టిట్యూషనల్ ఆబ్లిగేషన్ ఉంది కాబట్టి ఈరోజు సభను నడుపుతున్నాము. గౌరవ ప్రతిపక్షంతో కూర్చొని బీఏసీలో చర్చించిన తర్వాత, వారు అడిగిన అంశాలలో దాదాపు అన్ని అంశాలపైన చర్చించేందుకు ప్రభుత్వం ఒప్పుకున్న తర్వాత ఒకటో రెండో, ఎందుకంటే ఒక సభ జరిగేటప్పుడు, ఇదేమి కంప్యూటర్ కాదుకదా అధ్యక్షా, ఫీడ్ చేసిన వెంటనే ప్రింటవుట్ బయటకు రావడానికి, ఏదైనా ఒక డిస్కషన్ జరిగిన తర్వాత మాట్లాడేటప్పుడు ఏది ఈరోజు అజెండాలో ఉంది, ఏది సప్లిమెంటరీ అజెండాలో వస్తుంది, ఏ అంశం చర్చకు రాబోతుంది, ఏమేమి బిల్స్ సభ ముందుకు వస్తున్నాయనే విషయంలో ప్రభుత్వానికి ఎంత బాధ్యత ఉందో ప్రతిపక్ష పార్టీకి కూడా అంతే బాధ్యత ఉంటుంది. ఏ అంశం ఎప్పుడు చర్చకు వస్తుందనే విషయం పైన వాళ్లెవరైనా వచ్చి మా చీఫ్‌విప్‌ని

గానీ, విప్‌లను గానీ, మమ్మల్ని గానీ ఎవరినైనా సంప్రదించిన దాఖలాలు ఉన్నాయా అధ్యక్షా? రావడం రావడం నినాదాలతో రావడం, వెల్‌లోకి రావడం జరుగుతోంది. మా గౌరవ నీటిపారుదల శాఖామంత్రిగారు చెప్పినట్లు వారు రావడం గంట లోపల పని చూసుకుని వెళ్లిపోవడం. బ్యాలెన్స్ పనులను మళ్లీ చేసుకోవచ్చులే వీళ్లందరు ఇట్లాగే ఉంటారని వెళ్లిపోతారు. ఇది ఎంత అన్యాయం అధ్యక్షా? వాళ్లు అడిగిన అంశం పైన చర్చను చేపడుతున్నామంటే, మా చీఫ్‌విప్‌నిగాని, విప్‌లను గానీ నన్నుగానీ, ఇక్కడ ఉన్న అధికారులను గానీ ఈరోజు అజెండా ఏమిటి, సప్లిమెంటరీ అజెండా ఏమిటని అడిగిన దాఖలాలు ఉన్నాయేమో చెప్పమనండి. ఎక్కువ సమయాన్ని వృధా చేయడం మా తరఫున తప్పవుతుంది. వాళ్ల విజ్ఞతకే వదిలిపెడదాము.

ఉ.9.40

అధ్యక్షా, నిన్న కూడా వాళ్లు సభలో ఇన్సూరెన్స్ అంశాన్ని ప్రస్తావించారు. ఎందుకంటే ఈ ప్రభుత్వం ఎన్నో విధాలుగా వ్యవసాయపరంగా రైతాంగాన్ని ఆదుకుంటుందనేది అందరికీ తెలిసిందే. వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతు పక్షపాతి అనే విషయం తెలిసిందే. ఈ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి గౌరవ ముఖ్యమంత్రి గారు రైతు సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోంది. ప్రతిపక్షపార్టీ నాయకులకు కూడా అన్నీ తెలుసు. తెలిసి కూడా కేవలం రాజకీయం చేయడానికే వాళ్లు మాట్లాడుతున్నారనేది స్పష్టంగా తెలుస్తోంది. ఎందుకంటే వేరే ఇతరత్రా అంశాలు ప్రస్తావించడానికి వాళ్లకు అవకాశం ఉండటం లేదు. గత సంవత్సర కాలం నుండి ప్రతిపక్ష నాయకులు ఎవరూ కూడా క్షేత్ర స్థాయిలో పర్యటించడం లేదు. ఫీల్డ్‌లో ఎవరూ కనబడటం లేదు, ఎక్కడ చూసినా కనబడటం లేదు కానీ ఎందుకు కనబడటంలేదనే విషయం మళ్లీ వాళ్లకే తెలుసు. అసలు ప్రతిపక్షపార్టీ నాయకులు ఫీల్డ్‌లో ఎందుకు లేరు, ఎక్కడ ఉన్నారనే విషయాలన్నీ వాళ్లకే తెలుసు. ఆ విషయాల గురించి మేం ప్రస్తావిస్తే మళ్లీ వాళ్లే బాధ పడతారు. ఎక్కడైనా కూడా రాష్ట్రంలో ఏ అవసరానికి ప్రతిపక్షం ఉందా, లేదా అనేది వాళ్లకే వదలిపెడతాం. వాళ్లకు, చూసే ప్రజలకు అన్నీ విషయాలు తెలుసు. అయితే నిన్న కూడా కేవలం సభను తప్పుదోవ పట్టించేందుకే ప్రతిపక్షపార్టీ నేత, నాయకులు ప్రయత్నించారు. పబ్లిక్‌లోకి ఏదో ఒక అసత్య సంకేతం తీసుకుపోవాలనేదే ప్రతిపక్షపార్టీ ధ్యేయంగా కనబడుతోంది. అందులో భాగంగానే నేడు టిడ్కో హౌసింగ్ అంశాన్ని వాళ్లు తెరమీదకు తెచ్చారు. అదే విధంగా నిన్న అగ్రికల్చర్ అంశాన్ని ప్రస్తావించారు. కానీ వ్యవసాయ రంగానికి ప్రభుత్వం గత సంవత్సర కాలంగా ఏ మేరకు ప్రయోజనం చేకూర్చిందనే విషయాలను చెప్పుకుంటూ పోతే నిజంగానే సమయం సరిపోదు. గత ప్రభుత్వ హయంలో వాళ్లు పెట్టిన బకాయిలు చెప్పనలవి కావు. ప్రతి అంశంలో బకాయిలే పేరుకుపోయాయి. ముఖ్యంగా 2019వ సంవత్సరంలో మన ప్రభుత్వం ఏర్పడిన నాటికి బకాయిలు లేని ప్రభుత్వ శాఖ అంటూ ఏ ఒక్కటి కూడా కనబడలేదు. రూ. 40 వేల కోట్ల మేరకు పెండింగ్ బిల్లులు ఉండేవి. మరో రూ. 20 వేల కోట్ల బకాయిలు ఇతర ప్రభుత్వ శాఖలైన డిస్కమ్స్, సివిల్ సప్లైస్ మీదనే కాకుండా extra Budget borrowings వంటి రకరకాల బకాయిలు గత

ప్రభుత్వం పెట్టింది. అయినా పర్వాలేదని భావించి ధైర్యంగా, సాహసం చేసి గౌరవ ముఖ్యమంత్రి గారు ముందుకు నడుస్తున్నారు. ముఖ్యమంత్రి గారు ఎప్పుడూ ఒకే మాట చెబుతుంటారు. ఏదైనా గానీ ఈరోజు పరిస్థితి ఇది, దీన్ని ఎదుర్కొని మనం ముందుకు పోవాలి తప్ప జరిగిన దాని గురించి ఆలోచన చేసి లాభం లేదు కాబట్టి ముందుకుపోదామని చెబుతుంటారు. ముందకు అడుగువేస్తుంటే బయటకు దారి అదే తెలుస్తుందనేదే ముఖ్యమంత్రి గారి ఉద్దేశం, philosophy కూడా. అయితే మీరు ఒక విషయం గమనించండి అధ్యక్ష. నిన్న కూడా అనవసరంగా ప్రతిపక్షపార్టీ ఇన్సూరెన్స్ సొమ్ము కట్టలేదని ప్రభుత్వం మీద అపవాదు మోపింది. వాస్తవం చెప్పాలంటే ఇన్సూరెన్స్ ప్రీమియమ్ అనేది ఒక సంవత్సరం సొమ్ము మరుసటి ప్రభుత్వం చెల్లిస్తుంది. ఎప్పుడైనా, ఎక్కడైనా అదే జరుగుతుంది. నిజం చెప్పాలంటే రాష్ట్ర ప్రభుత్వమే ఒక ఇన్సూరెన్స్ కంపెనీని ఓపెన్ చేసి రైతులకు prompt గా at the same time ప్రభుత్వానికి కూడా ఏ మాత్రం ఒకవేళ కంపెనీకి ఉన్న లావాదేవీలు ఏవైతే ఉన్నాయో అవి కూడా ప్రభుత్వానికి ఉపయోగపడేట్టుగా కావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉంది. క్లియరెన్స్ కోసం ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ ఆ ప్రయత్నం లోనే ఉంది. అయితే అది procedural issue కాబట్టి కొంత సమయం పడుతుంది. అంతలోపే ప్రజలను తప్పుదోవ పట్టించాలనే ఉద్దేశంతో ప్రతిపక్షపార్టీ ముందుకుపోతోంది. ఇంత చేసిన తరవాత కూడా ప్రభుత్వంపై నింద వేయాల్సిన అవసరం ఉందా? ప్రజలను తప్పుదారి పట్టించాల్సిన అవసరం ప్రతిపక్షపార్టీకి ఏమొచ్చింది? వాస్తవానికి ఇన్సూరెన్స్ సొమ్ము విషయమై గౌరవ ముఖ్యమంత్రి గారు నిన్న సభలో డిశంబర్ మాసం 15 వ తేదీ లోపల రైతులకు సంబంధించిన ఇన్సూరెన్స్ ప్రీమియమ్ సొమ్మును ప్రభుత్వం చెల్లిస్తుందని చెప్పారు. కలెక్టర్లతో ప్రభుత్వపరంగా నిర్వహించిన సమావేశంలో కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రి గారి ఉద్దేశం ఒకటే. 2020 డిశంబర్ 15th నాటికి ఇన్సూరెన్స్ క్లెయిమ్స్ ఏవైతే ఉన్నాయో, వాటిని సెటిల్ చేస్తామనే విషయాన్ని కలెక్టర్ల సమావేశంలో బహిరంగంగా ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. ఆ విషయాన్ని కేబినెట్‌లో కూడా చర్చించి ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకున్నది. వాస్తవంగా కేబినెట్‌లో even dates కూడా ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. ఇంతవరకు ఒక స్కీమ్‌ను ప్రకటించి కూడా ముఖ్యమంత్రి గారు ఒక డేట్ ఫిక్స్ చేసిన తరవాత ఏ ఒక్కటి కూడా ఏ ఒక్క రోజు కూడా ఆలస్యం కాకుండా అనుకున్న డేట్‌కే ప్రభుత్వ కార్యక్రమమైనా, స్కీమైనా, కమిట్‌మెంటైనా అమలుచేయడం జరిగింది. అందుకే ప్రభుత్వం పట్ల ప్రజల్లో అంతటి విశ్వాసం ఉంది. ఆ విషయాన్ని మేం గర్వంగా చెబుతున్నాం. ఈ విషయాలన్నీ వాళ్లకు తెలియనివి కావు. అన్ని విషయాలు వాళ్లకు తెలిసినవే. నిన్న రూ. 500 కోట్ల మేరకు additional Budget BROs (Bank Release Order) ప్రభుత్వం రిలీజ్ చేయడం జరిగింది. అదే విధంగా రూ. 500 కోట్ల మేర బిల్లులకు సంబంధించి ప్రభుత్వం ఇంతకు ముందే రిలీజ్ చేయడం జరిగింది. అందు నిమిత్తం ప్రభుత్వం ఒక జివో ఇష్యూ చేయడం కూడా జరిగింది. 80% సీడ్ సబ్సిడీకి సంబంధించి కూడా ప్రభుత్వం ఇప్పటికే జివో ఇష్యూ చేయడం జరిగింది.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRA BABU NAIDU): స్పీకర్ గారూ...........

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా, ఇంత బాధ్యతతో, ఇంత ప్రాంప్ట్‌గా ప్రభుత్వపరంగా ఒక ప్రక్క enumeration జరిగే ప్రక్రియలో కొన్ని అవాంతరాలు కూడా ప్రభుత్వం ఎదుర్కొన్నది. మరో ప్రక్క రాష్ట్రానికి సైక్లోన్, కోవిడ్ వంటివి వచ్చి పడ్డాయి. వాటిని కూడా ప్రభుత్వం సమర్థవంతంగా ఎదుర్కొంటూ ముందుకు సాగుతోంది. ప్రధానంగా వ్యవసాయం మీద ఆధారపడిన రాష్ట్రం కాబట్టి ప్రభుత్వం రైతాంగాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటోంది. ఆ విషయాన్ని ప్రధాన బాధ్యతగా ప్రభుత్వం గుర్తించింది. మొట్టమొదటి నుంచి కూడా వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతు పక్షపాతి అనేది అందరికీ తెలిసిందే. అన్ని విషయాలు ప్రతిపక్షపార్టీ సభ్యులకు తెలిసి కూడా సభలో ప్రస్తావించడానికి వాళ్ల ముందు ఏ అంశాలు లేని కారణంగానే ప్రతి రోజు సభలో ఏదో ఒక అంశాన్ని చర్చకు చేపట్టాలనే ఉద్దేశమే తప్ప వేరే అర్థమే వాళ్లు చెప్పే దాంట్లో కనబడటం లేదు.

అధ్యక్షా, Insurance Claim release అంశాన్ని వివరిస్తాను. 2016వ సంవత్సరం నుంచి క్లెయిమ్ రిలీజ్ అంశాన్ని పరిశీలిద్దాం. 2016 వ సంవత్సరం నాటి ఇన్సూరెన్స్ క్లెయిమ్ మాత్రం 2017, ఆగష్టు మాసంలో రూ. 228 కోట్లు విడుదల అయినది. అదే విధంగా 2017 నాటి క్లెయిమ్ సొమ్ము 2018వ సంవత్సరంలో రూ. 535 కోట్లు ఆనాటి ప్రభుత్వం విడుదల చేసింది. 2018నాటి క్లెయిమ్ సొమ్ము 2019వ సంవత్సరం అక్టోబర్ మాసంలో రిలీజ్ అయింది. ఆ మొత్తం కూడా మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత మేమే రిలీజ్ చేశాం. రూ. 515 కోట్లు క్లెయిమ్ సొమ్మును ఈ ప్రభుత్వం చెల్లించడం జరిగింది. అదే విధంగా 2019 సంవత్సరం నాటి ఖరీఫ్‌కు సంబంధించి, డిశంబర్ 15, 2020 నాటికి రూ. 1,030 కోట్లు. మీరే చూడండి.

అధ్యక్షా, మొత్తం రూ. 1,200 కోట్ల పైచిలుకు క్లెయిమ్ సొమ్ము బకాయిలుండగా దాంట్లో మన రాష్ట్ర కంట్రిబ్యూషన్ మొత్తం రూ.1,030 కోట్లు ఉంది. మీరు ఒక విషయం గమనించండి. ప్రతి సంవత్సరం కూడా ఒకటే పద్ధతి ఉంటుంది. గత సంవత్సరం క్లెయిమ్ ప్రస్తుత సంవత్సరంలో సొమ్మును ప్రభుత్వం చెల్లించడమనేది జరుగుతుంది. ఆ విషయం వాళ్లకు కూడా తెలుసు. వాళ్లకేమి తెలియక కాదు. అన్నీ తెలుసు. కేవలం రోజూ ఏదో ఒకటి రాద్ధాంతం చేసి, సభలో ఏదో ఒకటి పొద్దున్నే రభస చేసి, సభను తప్పుదోవ పట్టించడమనేదే ప్రతిపక్ష పార్టీ ప్రధాన అజెండాగా అందరికీ కనిపిస్తోంది. తద్వారా సభా సమయం వృథా అవుతోంది తప్ప మరొకటి కాదు. దయచేసి వాళ్లను ప్రభుత్వపరంగా కోరుతున్నాను. ఏదైనా ఉంటే ప్రతిపక్ష సభ్యులను ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇవ్వమని చెప్పండి. దయచేసి సభా సమయాన్ని వృథా చేయొద్దని మాత్రం ప్రతిపక్షపార్టీకి సూచించండి. ఎందుకంటే ప్రతి ఒక్కటి కూడా It is substantiate with facts and figures. ఈ ప్రభుత్వం పారదర్శకతతో ఉంది కాబట్టి మున్ముందైనా ప్రతిపక్షపార్టీ నాయకులు సభా సమయాన్ని వృథా చేయకుండా ప్రభుత్వానికి సహకరించవల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. సభ ముందు చాలా ఇంపార్టెంట్ ప్రభుత్వ బిల్లులు ఉన్నాయి. ఇన్సూరెన్స్ క్లెయిమ్ విషయానికొస్తే 2020, డిశంబర్ 15 నాడు ప్రభుత్వం చెల్లించబోయే క్లైమ్ సొమ్ము మొత్తం రూ. 1,227 కోట్లు, ఆ మొత్తం సొమ్ము డిశంబర్ 15 నాటికి ప్రభుత్వం నుంచి రైతులకందరికీ

అందబోతోంది. ఈ ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రజలకు చెప్పినట్టుగానే ఫలానా డేట్ అంటే, ఆ డేట్‌కే ప్రభుత్వ పరంగా చెల్లించాల్సి సొమ్మును చెల్లించే ప్రక్రియను జరుపుతుంది. ముందస్తుగానే కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకునేట్టుగానే ప్రభుత్వ ఉద్దేశం ఉంటుంది. ఈరోజు ఒక మాట, రేపొక మాట చెప్పే విధానం ప్రభుత్వానికి ఉండదు. దయచేసి సభా ముఖంగా ప్రతిపక్ష నాయకులకు చెబుతున్నాం. ప్రతి అంశాన్ని రాజకీయం చేసి రాద్ధాంతం చేయెుద్దని మీద్వారా ప్రతిపక్షాన్ని కోరుతున్నాను. ప్రభుత్వానికి సూచన, సలహాలు ఏమైనా ప్రతిపక్ష పార్టీ ఇవ్వాలనుకుంటే నిరభ్యంతరంగా ఇవ్వొచ్చు. తప్పేమి లేదు. వాటిని ప్రభుత్వం స్వీకరించేందుకు ముందుంటుందనే విషయాన్ని మీద్వారా ప్రతిపక్షపార్టీని కోరుతున్నాను.

MR.SPEAKER: Yes... Minister for Animal Husbandry......

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRA BABU NAIDU): స్పీకర్ గారూ...........

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మధ్యలో మంత్రి గారు ప్రసంగాన్ని ఆపారండి. మీకు అవకాశం ఇస్తాను. మీరు కూర్చోండి. ఆయన్ను కంప్లీట్ చేయనీవ్వండి.

(ప్రతిపక్షపార్టీ నేత శ్రీ నారా చంద్రబాబు నాయుడు వారి స్థానంలో నిల్చొని మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. మిగతా ప్రతిపక్ష పార్టీ సభ్యులు సర్వశ్రీ కె.అచ్చెన్నాయుడు, డా. నిమ్మల రామానాయుడు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, డా. డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, శ్రీమతి ఆదిరెడ్డి భవాని, నిమ్మకాయల చినరాజప్ప, గొట్టిపాటి రవికుమార్,బి.అశోక్, అనగాని సత్య ప్రసాద్, ఏలూరి సాంబశివరావు, మంతెన రామరాజు (కలవపూడి రాంబాబు) వారి స్థానాలను వదలి పోడియం వద్దకు చేరి "ఇన్సూరెన్స్" బకాయిలను ప్రభుత్వం చెల్లించలేదని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

బిల్లు కన్సిడరేషన్‌లో ఉంది. కాబట్టి మంత్రి గారిని కంప్లీట్ చేయనీవ్వండి. చంద్రబాబు నాయుడు గారూ మీరు కూర్చోండి. మళ్లీ మీకు అవకాశం ఇస్తాను. Let him complete.........

డా. నిమ్మల రామానాయుడు (DR.NIMMALA RAMANAIDU): ఇన్సూరెన్స్ సొమ్ము ప్రభుత్వం చెల్లించలేదు. ఆ విషయాన్ని ప్రస్తావిస్తారు, దయచేసి ప్రతిపక్షపార్టీ నేతకు అవకాశం ఇవ్వండి సార్.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మీరు ఇన్సూరెన్స్ గురించి అడిగితే ప్రభుత్వం వివరణ ఇచ్చింది. మీరు ఆ విషయాన్ని ప్రస్తావించకుండా ఉండినట్లైతే ఇష్యూ అంతటితో ఆగిపోయేది.

మంత్రి గారూ, మీరు బిల్లుకు సంబంధించిన ముఖ్యోద్దేశాలు సభకు వివరించండి.

(ప్రతిపక్షపార్టీ సభ్యులు పోడియం వద్ద నిల్చొని సభకు అంతరాయం కల్గించసాగారు)

శ్రీ సీదిరి అప్పల రాజు (SRI SEEDIRI APPALA RAJU): అధ్యక్షా, కొద్దిగా నా సబ్జెక్ట్ నుంచి డీవియట్ అవుతాను. నేను నిన్నటి నుంచి సభలో ప్రతిపక్షపార్టీ తీరు చూస్తున్నాను,

గమనిస్తున్నాను. గౌరవ ప్రతిపక్ష నాయకుడు, శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి వింత ప్రవర్తనను మనం ఈ సభలో చూస్తున్నాం. ఏరోజైనా ఒక ప్రతిపక్ష నాయకుడు సభలోని వెల్‌లోకి రావడం గతంలో మనం చూశామా? నిన్న సభలో ఆయన వెల్‌లోకి వచ్చి ఎంతటి రభస సృష్టించారో మనమంతా చూశాం, రాష్ట్ర ప్రజానీకం చూసింది. వారి వింత ప్రవర్తనను ఈ రాష్ట్ర ప్రజానీకం మొత్తం టి.వీ.ల్లో చూసింది. ఒక నిమిషం నాకు మీరు అవకాశం ఇవ్వాలి. ఆయన తీరు సభలో ఎలా ఉందంటే, ఎప్పటికీ సభ నుంచి బయటకు వెళ్లిపోదామా అనే తీరుగానే ఉంది తప్ప ప్రజా సమస్యలను సభలో చర్చిద్దామనే తీరుగానైతే లేదు. తీరా నిన్న సభలో ఆ పరిణామం జరిగి బయటకు వాళ్లు వెళ్లిపోయిన తరవాత ఈ సభ ద్వారా ఒక Resolution చేసి ప్రతిపక్షపార్టీ నాయకుడి వైఖరిని నిర్ద్వంద్వంగా ఖండించిన తరవాత మళ్లీ ఈరోజు ఆయన వెల్‌లోకి రాలేదు. మా పార్టీ సభ్యులందరూ ఏమని అనుకుంటున్నారంటే, చంద్రబాబు నాయుడు గారికి అవగాహన వచ్చింది, వెల్‌లోకి ఒక ప్రతిపక్షపార్టీ నేతగా వెళ్లడం తప్పేమో, ప్రజలు తిట్టుకుంటున్నారేమోనని మేమంతా అనుకుంటున్నాం. వాస్తవానికి అది కాదు. ఈయన తొమ్మిది నెలలపాటు వ్రతం చేశారు. ఈ రాష్ట్రానికి రాకూడదు, జూమ్ యాప్‌లోనే మాట్లాడాలి, పబ్లిక్‌లోకి రాకూడదనే ఉద్దేశంతో తొమ్మిది నెలల పాటు వ్రతం చేసి నిన్న సభకు రావడమే కాకుండా వెల్‌లోకి వచ్చిన కారణంగా వ్రతం చెడిపోయింది. తీరా వ్రతం చెడింది అయినప్పటికీ కూడా ఫలితం రాలేదు.

(ప్రతిపక్షపార్టీ సభ్యులు పోడియం వద్ద నిల్చొని సభకు అంతరాయం కల్గించసాగారు)

కేవలం కరోనా వస్తుందేమోననే ఉద్దేశంతోనే ప్రతిపక్షపార్టీ నేత వారు కూర్చున్న చైర్‌లో నుంచి లేచి వెల్‌లోకి రాలేదు. లేకపోతే వారు ఈరోజు కూడా ఆ చైర్‌లో నుంచి వెల్‌లోకి వచ్చి నిల్చొని మళ్లీ రభస సృష్టించడానికే ఈ సభకు హాజరైనారు. అదే వారి ప్రధాన ఉద్దేశంగా కనబడుతోంది. అదేదో తెలియాల్సిన అవసరం ఉంది.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మంత్రి గారూ, మీరు బిల్లు మీద మాట్లాడండి.

శ్రీ సీదిరి అప్పల రాజు (SRI SEEDIRI APPALA RAJU): అధ్యక్షా, ఈ చట్టంలో సుమారుగా 28 అధ్యాయాలున్నాయి. అందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నటువంటి ఆక్వా ఫీడ్‌కు సంబంధించిన తయారీ, పంపిణీ, అమ్మకం కోసం లైసెన్స్‌లివ్వడం, ఆమోదించడమనేది ఈ చట్టం పరిధిలోకి తీసుకుని రావడం జరిగింది. అలాగే కమీషనర్ ఆఫ్ ఫిషరీస్‌కు ఈ చట్టానికి సంబంధించిన నాణ్యతను పర్యవేక్షించడానికి, నియంత్రించడానికి అధికారం ఉంటుంది. అన్నీ ఫీడ్ వ్యాపార కార్యకలాపాలకు సంబంధించి జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ లేదా జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్‌కు లైసెన్సింగ్ ఇష్యూ అథారిటీ ఉండేట్టుగా ఈ చట్టంలో పొందుపర్చబడింది. ఎఫ్.డి.వొ. (Field Demonstration Officer) ఫీల్డ్ లెవెల్‌లో కంట్రోలింగ్ అథారిటీగా ఉంటారు. అలాగే రాష్ట్ర స్థాయిలో ఒక ఫిష్ ఫీడ్ క్వాలిటీ కంట్రోల్‌కు సంబంధించి ఒక నోటిఫైడ్ కమిటీని మనం Constitute చేస్తున్నాం. అలాగే ఈ యాక్ట్‌లో భాగంగానే ఒక Referral Laboratory ని ఏర్పాటు చేస్తున్నాం. అదే విధంగా ప్రతి జిల్లాలో కూడా ఫిష్ ఫీడ్‌కు సంబంధించి Regional Analysis Laboratories ను Constitute

చేస్తున్నాం. అలాగే ఈ చట్టంలో భాగంగా మన రాష్ట్రంలో తయారుచేసి, మన రాష్ట్రంలో విక్రయించేది లేకపోతే ఇతర రాష్ట్రాల్లో తయారుచేసి మన రాష్ట్రంలో పంపిణీ చేసేది లేకపోతే ఇతర దేశాల్లో తయారుచేసి మన రాష్ట్రానికి పంపిణీ చేసేటువంటి దానికి కూడా ఈ యాక్ట్ పరిధిలోకి మనం తీసుకుని వచ్చాం. అలాగే రెగ్యులర్‌గా Third Party Insurance చేసి, నాణ్యతను timely check చేసి ఎవరైనా సరే ఈ నాణ్యతా ప్రమాణాలను పాటించనటువంటి పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి కూడా ఈ చట్టానికి సంబంధించి అధికారం ఇవ్వడం జరిగిందనే విషయాన్ని ఈ సభ దృష్టికి తీసుకుని వస్తున్నాను. ధన్యవాదాలు, అధ్యక్ష. Thank you.

ఉ.9.50

శ్రీ కొఠారి అబ్బయ్య చౌదరి (SRI KOTHARI ABBAYYA CHOWDARY) (దెందులూరు): ధన్యవాదాలు అధ్యక్ష, నాయకుడులో వివేకం ఆత్మ విశ్వాసం, ధైర్యంతోపాటుగా సామర్థ్యం కూడా ఉండాలని అవన్నీ పుట్టుకతోనే గౌరవ ముఖ్యమంత్రి గారికి సిద్ధించాయని సభాముఖంగా తెలియజేసుకుంటున్నాను. ఊహించని విధంగా చారిత్రాత్మక నిర్ణయాలతో సంఘ సంస్కరణలు తీసుకువస్తున్న ఘనత గౌరవ ముఖ్యమంత్రి గారికే దక్కుతుందని చెబుతున్నాను. రాష్ట్రంలో సుమారు 5,65,97,092 మంది లబ్ధిదారులకు రూ.77,730 కోట్లు అందించిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి గారికి దక్కుతుందని తెలియజేసుకుంటున్నాను. మొదటిసారిగా ఎన్నికై సభకు వచ్చిన సభ్యులపై కూడా సంప్రదాయాలు పాటించడం లేదంటూ ప్రతిపక్ష నాయకులు మాట్లాడటం చాలా బాధాకరం. సుమారు 70 మందికి పైగా మొదటిసారి ఎన్నికై సభకు వచ్చాము. అయినప్పటికీ అందులో కొందరు సమారు 10-15 సంవత్సరాల పాటు వివిధ వృత్తులలో నైపుణ్యం సంపాదించుకున్న వాళ్లం కూడా ఉన్నాం. డాక్టర్లు, ఇంజనీర్లు, ఐఆర్ఎస్ ఆఫీసర్స్‌గా పనిచేసిన వారు ఉన్నారు. మేమంతా గౌరవ ముఖ్యమంత్రి వెంట ఉండి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకుపోయేందుకు సహకరిస్తున్నాం. రాజకీయాలలోకి వచ్చాం, అందుకు మేమంతా గర్వపడుతున్నాం. మేమంతా ప్రజా క్షేత్రంలో గెలుపొంది ఈ సభకు వచ్చామన్న (గౌరవ ప్రతిపక్ష నాయకులు) విషయాన్ని గుర్తుంచుకోవాలి. గత ప్రభుత్వంలో ప్రజా క్షేత్రంలో గెలుపొందని, పోటీ చేయని ముగ్గురు వ్యక్తులకు మంత్రి పదవులు కట్టబెట్టి శాఖలను అప్పగించిన ఘనత ఈ ప్రతిపక్ష నాయకునికే దక్కుతుందని తెలియజేస్తున్నాను. మేమంతా సభా సంప్రదాయాలను పాటిస్తున్నాం. గతంలో నేను మంత్రిగా పనిచేశానని చెప్పుకునే వ్యక్తి నిన్న సంప్రదాయాలకు విరుద్ధంగా వీడియోలు, ఫోటోలు తీస్తున్న ఘటనలను టీవీల్లో చూశాం. ఎవరు సభా సంప్రదాయాలు పాటిస్తున్నారో, ఎవరు పాటించడం లేదో దీనిని బట్టి తెలుస్తోంది. గొప్ప నాయకులు ప్రజల నమ్మకాన్ని పొంది ఉండాలి. Leadership is a matter of having people look at you and gain confidence, seeing how you react. If you're in control, they're in control. ఈ రోజు మా ముఖ్యమంత్రి గారిని చూసిన తరువాత గొప్ప నమ్మకాన్ని పొందుతున్నాం. నాయకుడు అదుపులో ఉన్నప్పుడే ప్రజలు ఆనందంగా ఉంటారు. గౌరవ ముఖ్యమంత్రి గారు చేస్తున్న పనులు గతంలో తాను

ముఖ్యమంత్రిగా చేపట్టిన పనులతో ఒక సారి సరిచూసుకోవాల్సిందిగా తమ ద్వారా గౌరవ ప్రతిపక్ష నాయకులను కోరుతున్నాను. "If your actions create a legacy that inspires others to dream more, learn more, do more and become more, then, you are an excellent leader." అవి నిజంగా గౌరవ ముఖ్యమంత్రి చేస్తున్నారని తెలియజేసుకుంటున్నాను. Our Hon'ble Chief Minister is focusing on regenerating the blue economy in Andhra Pradesh. బ్లూ ఎకానమి అవసరం. ఈ రోజు సముద్రాలలో చేపలు అవసరాలకు సరిపడా దొరకడం లేదు. సముద్ర ఉత్పత్తులకు ప్రత్యామ్నాయం కూడా కావాలని తెలియజేసుకుంటున్నాను. Oceans cannot meet the demand for sea food. 2030 సంవత్సరం నాటికి 62 శాతం ఆక్వా సాగుపైనే ఆధారపడి ఉండాల్సి వస్తుందని గణాంకాలు చెబుతున్నాయి. ఆక్వా సాగుతో బ్లూ ఎకానమీని అభివృద్ధి చేయడం ద్వారా రెవెన్యూ ఉత్పత్తితోపాటుగా ఉపాధిని కూడా పెంపొందించగలం. గౌరవ ముఖ్యమంత్రి గారు వారి సుదీర్ఘ పాదయాత్రలో ఆక్వా రైతులను, మత్స్యకారులను కలసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఆక్వా ఉత్పత్తిలో దేశంలోనే అగ్రగామిగా ఉన్న ఆక్వా రైతులు ఇంకా కష్టాల్లో ఎందుకున్నారని అప్పుడే ఆలోచించారు గౌరవ ముఖ్యమంత్రి. ప్రపంచ రొయ్యల ఉత్పత్తుల్లో భారతదేశం రెండవ స్థానం, లో చేపల ఉత్పత్తిలో మూడవ స్థానంలో ఉంది. భారతదేశంలోని చేపల ఉత్పత్తుల్లో మన రాష్ట్రం మొదటి స్థానంలో ఉంది. దేశ వ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న చేపలలో 29 శాతం చేపలు మన రాష్ట్రం నుండే ఉత్పత్తి అవుతున్నాయంటూ సోషల్ ఎకనామిక్ సర్వే తెలియజేసింది. అదే రొయ్యల ఉత్పత్తిలో 65 శాతం మన రాష్ట్రం నుండే ఉంది. ఆక్వారంగంలో 26,50,000 మంది జీవనోపాధి పొందుతున్నారు. దేశంలో ఎగుమతి అయిన రూ.46,662 కోట్ల ఆక్వా ఉత్పత్తులలో మన రాష్ట్రం వాటా రూ.16825 కోట్లు అని తెలియజేసుకుంటున్నాను.

(పోడియం ముందున్న గౌరవ ప్రతిపక్ష సభ్యులు డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి సభాపతి స్థానం వద్దకు వెళ్లి తమ చేతిలోని పత్రాన్ని గౌరవ సభాపతికి అందజేసే ప్రయత్నం చేశారు.)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): వాట్ ఈజ్ దిస్... ప్రతిరోజూ ఏంటి ఇది ? ఇది పద్ధతి కాదు. మీ స్థానానికి వెళ్లి మీ వాదనలు వినిపించండి. కూర్చోండి.

(పోడియం ముందున్న కొందరు ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతూ, గౌరవ సభ్యులు మా పార్టీ విప్ అధ్యక్షా, ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీకాంత్‌రెడ్డి గారు పోడియం పైకి వచ్చి తమకు పత్రాలు అందజేయగా తప్పు లేనప్పుడు మా పార్టీ విప్ తమకు పత్రం ఇవ్వడంలో తప్పేంటి అధ్యక్షా ఆ పత్రాన్ని తీసుకుని చదివి వినిపించండి అన్నారు.)

(కొందరు అధికారపక్ష సభ్యులు తమ స్థానం నుండి లేచి అభ్యంతరం తెలియజేశారు.)

అధ్యక్షా, వీరికి రైతుల మీద, ఆక్వా రైతుల మీద శ్రద్ధ ఉండదు. ఎం తసేపు అసెంబ్లీని స్థంభింప చేయాలన్న ఆలోచనే ఉంటుంది.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH) : అధ్యక్షా, ఉదయం నుండి చూస్తున్నాము, సభను అడ్డుకుంటూనే ఉన్నారు. ప్రతిపక్ష సభ్యులు ఉద్దేశపూర్వకంగా అలా చేస్తున్నారు. దీనిద్వారా వారికుండే కుటిల, స్వార్థపూరిత రాజకీయం కనిపిస్తోంది. ప్రజా సమస్యలపై సభలో చర్చించాలని, ప్రజలకు మెరుగైన చట్టాలు చేయాలని, అందుకు సహకరించాలన్న ఆలోచనలు వారిలో కనిపించడం లేదు. గౌరవ సభ్యులను పోడియం పైకి ఎక్కించడం ద్వారా వారి కుటిల రాజకీయాలు కనిపిస్తున్నాయి. ఇదే వారి ఉద్దేశం, నిన్న కూడా మెదటిసారి ఎన్నికైన మైనారిటీ వర్గానికి చెంది సభ్యులను బెదిరించారు. గౌరవ సభ్యులను వారి స్థానాలకు వెళ్లి కూర్చోవల్సిందిగా తమద్వారా తెలియజేసుకుంటున్నాను. వారు లేవనెత్తే ప్రతి అంశానికి సంబంధించి సమాధానం చెప్పేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పటికీ సభను అడ్డుకోవడం పద్ధతి కాదు. దయచేసి సభను అదుపులో ఉంచవలసిందిగా కోరుకుంటున్నాను.

ఉ.10.00

(అప్పటికే పోడియం వద్దనున్న ప్రతిపక్ష సభ్యులు మా నాయకుడికి మైకు ఇవ్వండి సార్, ఒక్క నిమిషం మాకు మైకు ఇస్తే చదివి వినిపించుతాము మైకు ఇవ్వండి సార్ అంటూ సభకు అంతరాయం కలుగజేశారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ఏమనుకుంటున్నారు మీరు, What do you mean? Sit down. మీరు వెళ్లి కూర్చోండి. ఎందుకు మీరు ఊరికే ఇలా చేస్తున్నారు. మీరు ఇక్కడ నిలబడి ఒక చిట్టీ ఇచ్చి ఇది చదువు, ఒక పేపరు ఇచ్చి చదువు అంటే ఏమనుకుంటున్నారు మీరు? కూర్చోండి. అచ్చెన్నాయుడుగారూ కూర్చోండి. మీరు కూర్చోండి. ఇక్కడి నుంచి మీరు డిక్టేట్ చేస్తే ఏమీ ఇవ్వను ఏదీ చేయను. How long? ఇవ్వను, ఇది పద్ధతి కాదు.

(పోడియంవద్దనున్న ప్రతిపక్ష సభ్యులు మాకు అర్హత లేదా సార్ అన్నారు)

అర్హత ఇదా? మీరు శాసనసభ్యులు, అడిగే అర్హత ఇదా? పోడియాన్ని చుట్టుముట్టడం మీ అర్హతా? పోడియాన్ని చుట్టుముట్టడం మీ హక్కా? కూర్చోండి. మీ స్థానాల్లోకి వెళ్లి మీ వాదనలను బలంగా వినిపించండి. మీరు వెళ్లండి ఇస్తాను.

(అప్పటికే పోడియం వద్దనున్న ప్రతిపక్ష సభ్యులు, అపోజిషన్ లీడర్‌కు మైకు ఇవ్వండి సార్, హౌస్‌ను మీరే నడుపుకోండి, మైకు ఎందుకు ఇవ్వరు సర్, స్పీకర్‌గారి పరువు పోతుంది సర్, బిల్లు మీద మాట్లాడకుండా మమ్మల్ని తిట్టిస్తున్నారు సార్ అన్నారు.)

మీరు వెళ్లండి ఇస్తాను. ఇది కరెక్ట్ కాదు. అబ్బయ్య చౌదరిగారూ మాట్లాడండి. (పోడియం వద్దనున్న ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) ముందు ఇక్కడినుంచి మీరు వెళ్లండి.

శ్రీ కొఠారి అబ్బయ్య చౌదరి (SRI KOTHARI ABBAYYA CHOWDARY): అధ్యక్షా, రైతుల మీద, ఆక్వా రైతాంగం మీద వాళ్లకు ఏమాత్రం కూడా శ్రద్ధ లేదు.

(సభ్యులు శ్రీ కొఠారి అబ్బయ్య చౌదరి గారి ప్రసంగం కొనసాగుస్తుండగా కూడా ప్రతిపక్ష సభ్యులు గౌరవ సభాపతితో వాగ్వాదం కొనసాగించారు)

ఎంతసేపూ ఇక్కడి నుంచి హైదరాబాదు వెళ్లి జూమ్ కాల్‌లో కూర్చొని మాట్లాడాలనే ఆలోచనే తప్ప ఇక్కడి సభలో కొత్తగా ఎన్నుకున్న మాకు ఎప్పుడో ఒకసారి ఐదు నిమిషాలు అవకాశం వస్తుంది, దానిని కూడా వాళ్లు కాలరాస్తూ, ఎప్పుడు మాకు అవకాశం వచ్చినా ప్రజల్లోకి మనం చెప్పే స్టేట్‌మెంట్ వెళ్లకూడదనే ఒక భావంతో ఎప్పుడు అసెంబ్లీ నుంచి బయటకి వెళ్లిపోదామా, జూమ్ కాల్‌లో కూర్చొని లెక్చర్ ఇద్దామా అనేది తప్ప ఈరోజు ఇక్కడ అసెంబ్లీలో మేము కొత్తగా ఎన్నికైన శాసనసభ్యులకు మాట్లాడేందుకు అవకాశం వస్తే కూడా వాళ్లు అడ్డుపడుతున్నారు. అధ్యక్షా, ఆక్వారంగం ఎంతో ముఖ్యమైనది. ఒక బ్లూ ఎకానమీని ఇంప్రూవ్ చేస్తూ ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని మా గౌరవ ముఖ్యమంత్రి ఆలోచిస్తూ ఉంటే వాళ్ల స్వార్థ ప్రయోజనాలతో ఎంతసేపూ కూడా వాళ్ల ఎల్లో మీడియాలో కనిపించాలనే భావనతో ఏదోవిధంగా ఈరోజు బయటకు వెళ్లాలనే ఆలోచన తప్ప ప్రజల సమస్యలను లేవనెత్తాలనే ఆలోచన వాళ్లకు లేకపోవటం చాలా బాధాకరం.

సబ్జెక్టుకు వస్తే రాష్ట్రంలో నేను ఇందాక చెప్పినట్లుగానే ఆక్వా రంగంలో ఒక బ్లూ ఎకానమీని ఇంప్రూవ్ చేస్తూ, మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉన్న రిసోర్సెస్‌ను చూసి నిజంగా మనం గర్వపడాలి. ఈరోజు 974కిలోమీటర్ల తీరప్రాంతం మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉంది. అదేవిధంగా ఆక్వా కల్చర్‌లో సుమారు 1,95,000 హెక్టార్లలో మన రాష్ట్రంలో సాగు చేస్తున్నాము, అంతేగాకుండా మనకు ఇన్ ల్యాండ్ కల్చర్ ఫిషరీ రీసోర్సెస్ కూడా అత్యధికంగా ఉన్నాయి. 67వేల లక్షల హెక్టార్లే కాకుండా ముఖ్యంగా...

(పోడియం వద్దనున్న ప్రతిపక్ష సభ్యులు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని, ప్రతిపక్షం గొంతు నొక్కుతున్న ప్రభుత్వం నశించాలన్నారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ప్రజల సమస్యల మీద మీరు మాట్లాడాలే తప్ప ఇలా కాదు. వెళ్లి కూర్చోండి మాట్లాడుదురు. ఇది కరెక్ట్ కాదు. ఈవిధంగా మాట్లాడతారా? ఏం మీరేమైనా చిన్న పిల్లలా? ఏమనుకొంటున్నారు మీరు ఈ సభను? కుదరదు వెళ్లి కూర్చోండి. సభను ఆర్డర్‌లో పెట్టి నడిపించాలనే మా అభిప్రాయం. మీరు disorder లోకి వచ్చి ఇవి చేయండి అవి చేయండి అని డిక్టేట్ చేస్తే I don't yield your words.

(పోడియం వద్దనున్న ప్రతిపక్ష సభ్యులు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని, ప్రతిపక్షం గొంతు నొక్కుతున్న ప్రభుత్వం నశించాలన్నారు)

శ్రీ కొఠారి అబ్బయ్య చౌదరి (SRI KOTHARI ABBAYYA CHOWDARY): 974 కిలోమీటర్ల తీరప్రాంతం ఉందని మేము అదృష్టంగా భావిస్తూ ఉంటే, తీర ప్రాంతం గురించి మేము ఆలోచిస్తుంటే, వాళ్ల లోకేష్ బాబు, ట్విట్టర్ బాబు due to long coastal line, Andhra Pradesh is vulnerable to cyclones and natural disasters అని ట్వీట్ చేశారు. సైక్లోన్స్, నేషనల్ డిజాస్టర్స్ కూడా ఈ తీరప్రాంతం ఉండటం వలనే వస్తుందని అంటున్నారు. ఇదే ట్విట్టర్‌లో ఆయన ఇంకొకటి చెబుతున్నారు. Swiss Re అనే స్విట్జర్లాండ్ కంపెనీ ఉంది ఇన్సూరెన్స్ చేసుకోండి అని వాళ్లు మాట్లాడుతున్నారు. వాళ్లు చెప్పే ఈ నేచురల్ డిజాస్టర్స్ ఇన్సూరెన్స్ కంపెనీ చేస్తుంది అని వాళ్లు మాట్లాడటం చాలా హాస్యాస్పదంగా ఉంది. కరోనా లాక్‌డౌన్‌లో వారు ఇంటిదగ్గర ఉండి కొన్ని సినిమాలు చూసినట్లు ఉన్నారు. వాళ్లు మాట్లాడుతుంటే గోపాల గోపాల అనే సినిమా గుర్తు వస్తోంది. ఆ గోపాల గోపాల సినిమాలో యాక్ట్ ఆఫ్ గాడ్ అని అక్కడ పవన్‌కల్యాణ్‌గారు, వెంకటేష్‌గారు నటిస్తూ ఉంటారు. ఆ యాక్ట్ ఆఫ్ గాడ్‌లో నేచురల్ డిజాస్టర్ ద్వారా ఇల్లు కూలిపోతే దానికి కూడా ఇన్స్యూరెన్స్ కావాలనుకునే వ్యక్తులు వాళ్లు. అంతేకాకుండా ఇంకా ఆపరేషన్ దుర్యోధన సినిమా చూసినట్టున్నారు. గ్రేటర్ హైదరాబాదు మునిసిపల్ కార్పోరేషన్ (జిహెచ్ఎంసి) ఎన్నికలు జరుగుతున్నాయి కదా.

(వెల్‌లో ఉన్న ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతూ జిహెచ్ఎంసి ఎన్నికలకు, దీనికి ఏమిటి సంబంధం అన్నారు)

అధ్యక్షా, ఇక్కడ తీర ప్రాంతం ఉంటే బాధపడుతున్నారు, ఈ తీర ప్రాంత సముద్రాన్ని హైదరాబాదుకు పట్టుకెళ్తామని మేనిఫెస్టోలో ఏమైనా తెలుగుదేశం నాయకులు పెట్టుకున్నారేమో, వాళ్ల ప్రవర్తన చూస్తూ ఉంటే ఆపరేషన్ దుర్యోధన సినిమా వాళ్లు చూశారేమోనని అనిపిస్తోంది

అధ్యక్షా, గౌరవ మంత్రి కురసాల కన్నబాబుగారు మొన్న ఒక విషయం చెప్పారు. వరదలు వస్తే మేము, మా శాసనసభ్యులు, మంత్రివర్యులు అందరం కూడా ఆ వరదలను చూడటానికి వెళితే వాళ్లు కూడా వచ్చారు. ముఖ్యంగా కొల్లేరు ప్రాంతంలో వరద వచ్చింది. దెందులూరు నియోజకవర్గంలో అయితే అక్కడికి నేను, మంత్రిగారు అందరం వెళితే వాళ్లు ఆ తెల్లారి కైకలూరుకు వచ్చారు. కైకలూరులో వాళ్లు చెరువులో నిల్చొని వరినాట్లు పట్టుకొని, వాళ్లకు చెరువుకి, పొలానికి తేడా తెలియకుండా మొన్న ట్రాక్టర్ తోలటం గురించే కాదు, చెరువుకు, పొలానికి కూడా తేడా తెలియకుండా అక్కడేదో నష్టం జరిగిందని మాట్లాడిన వ్యక్తులు వాళ్లు.

అధ్యక్షా, 40సంవత్సరాల అనుభవం అని చెబుతుంటారు, కానీ గతంలో ఆక్వా కల్చర్‌లో ఆయన మాట్లాడుతూ 60శాతం ఆక్వా రైతులను ట్రేస్ చేశాం, 40శాతం ట్రేస్ చేయలేకపోతున్నాం, ఎలా చేయాలో కూడా మాకు ట్రేసబిలిటీ తెలియట్లేదని గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడటం జరిగింది. మేము ఈరోజు నిజంగా గర్వపడుతున్నాము. మా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారి నిర్ణయం మేరకు సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి రైతు భరోసా కేంద్రాలను పెట్టి రైతులకు, ఆక్వా రైతులకు అందరికీ

కూడా one-stop shop గా ప్రకటించడమే కాకుండా 725 మంది విలేజ్ ఫిషరీ అసిస్టెంట్లను సెలెక్ట్ చేసి one-stop shop గా వాళ్లే అక్కడ జనతా బజార్లు పెట్టి ఆక్వా రైతులకు న్యాయం చేసే విధంగా, అక్కడే వాళ్లు అమ్ముకునే విధంగా చేస్తున్న ఘనత మా ముఖ్యమంత్రిగారికి మాత్రమే చెందుతుందని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, మామూలప్పుడు అందరూ చెబుతుంటారు. కోవిడ్ సమయంలో ఆక్వా రైతాంగం చాలా ఇబ్బందులు పడుతోన్న సమయంలో కూడా ఎప్పుడూ లేని విధంగా shrimp farmers అందరూ కూడా నష్టాల్లో ఉన్నప్పుడు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వాళ్లకు కూడా ఎంఎస్‌పి ప్రకటించి, ప్రొక్యూర్‌మెంట్ చేసే విధంగా ఆ ప్రాసెసర్స్‌తో, ఎక్స్‌పోర్టర్స్‌తో మాట్లాడిన ఘనత గౌరవ ముఖ్యమంత్రిగారికి మాత్రమే చెందుతుందని ఈరోజు ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను. ఈరోజు ఆక్వా రైతాంగం బాగుందీ అంటే అది జగన్మోహన్‌రెడ్డిగారు తీసుకున్న పవర్ టారిఫ్ కన్‌సెషన్ నిర్ణయం వలనే ఆక్వా రైతాంగం ఈరోజు చాలా ఆనందంగా ఉన్నారు.

(వెల్‌లో ఉన్న ప్రతిపక్ష సభ్యులు మా సభ్యుడు రామానాయుడుగారికి ఒకసారి మైకు ఇవ్వండి ఇక్కడే చదివేస్తారు అన్నారు. అపోజిషన్ లీడర్‌కు ఒకసారి మైకు ఇవ్వమని, మమ్మల్ని మీరే ఇక్కడికి రప్పిస్తున్నారని గౌరవ సభాపతితో అన్నారు)

ఎందుకంటే వాళ్ల గత ప్రభుత్వంలో యూనిట్ విద్యుత్ ధర రూ.3.86పైసలు ఉన్నదానిని ఈరోజు రూ.1.50పైసలకే తీసుకురావడం వల్ల 53,000 మంది ఆక్వా రైతాంగం కోసం రాష్ట్రం ఆర్థికంగా ఎంతో ఇబ్బందుల్లో ఉన్నా కూడా ప్రతి సంవత్సరం రూ.720కోట్లు సబ్సిడీ ప్రకటించిన ఘనత మా గౌరవ ముఖ్యమంత్రిగారికి మాత్రమే చెందుతుందని కూడా ఈరోజు మీకు తెలియజేస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

మౌలికవసతులను అభివృద్ధి చేయాలి, ఆక్వా రంగాన్ని మరింతగా అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లాలి, బ్లూ ఎకానమీని ఇంప్రూవ్ చేయాలనే ఉద్దేశంతో ఈరోజు 35 ఇంటిగ్రేటెడ్ ఆక్వా కల్చర్ ల్యాబ్స్‌ను తీసుకొస్తూ వాటికి సుమారు రూ.45కోట్లు ఖర్చు పెట్టి ఈరోజు గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయం నిజంగా చాలా గొప్ప నిర్ణయం.

అధ్యక్షా, అతి ముఖ్యమైనది, మనసున్న మహారాజుగా మా గౌరవ ముఖ్యమంత్రిగారు మత్స్యకార భరోసా ద్వారా గతంలో రూ.4,000లు ఉన్నదానిని ఈరోజు రూ.10,000కు పెంచడం జరిగింది. అంతేకాకుండా ఫిషింగ్ బోట్స్‌కు సంబంధించి 21,134బోట్లకు ఈరోజు లీటర్‌కు రూ.6లు నుంచి రూ.9కు డీజిల్ ఆయిల్‌లో సబ్సిడీ ఇస్తున్న ఘనత కూడా గౌరవ ముఖ్యమంత్రిగారికి మాత్రమే చెందుతుంది. దీనంతటికంటే ముఖ్యంగా చెప్పాల్సింది compensation to GSPC (Gujarat State Petroleum Corporation, now known as ONGC) affected families. ONGC పెట్టడం వలన

అక్కడ వాళ్లందరూ ఇబ్బందిపడుతున్నారని ఎప్పటినుంచో తూర్పు గోదావరి జిల్లాలో అక్కడి వాళ్లందరూ కూడా వాళ్ల లైవ్లీహుడ్ కోల్పోయామని చెప్పి సుమారు 14,615 కుటుంబాల వాళ్లు ఇబ్బందులు పడుతున్నామని, మాకు పరిహారం ప్రభుత్వం ఇవ్వలేదు అని గౌరవ ముఖ్యమంత్రిగారికి పాదయాత్రలో చెప్పగా, అధికారంలోకి రాగానే రాష్ట్రం ఇంత ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా మనసున్న మహరాజు కాబట్టే రూ.78,000కోట్లు ప్రభుత్వం నుంచి ఆ సొమ్ము ఇచ్చేయండి అని చెప్పిన ఘనత గౌరవ ముఖ్యమంత్రిగారికి మాత్రమే చెందుతుంది అని కూడా మీకు తెలియజేస్తున్నాను. ఈవిధంగా ఆక్వా రంగాన్ని ముందుకు తీసుకెళుతున్నారు. అంతేకాకుండా బ్లూ ఎకానమీని ఇంప్రూవ్ చేయాలనే ఉద్దేశంతో ఈరోజు రూ.1510కోట్లతో ఫేజ్-1లో నాలుగు, ఫేజ్-2లో నాలుగు ఫిషింగ్ హార్బర్స్‌ను నెలకొల్పిన ఘనత మా గౌరవ ముఖ్యమంత్రిగారికి మాత్రమే చెందుతుంది అని మీకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఎక్స్‌పోర్ట్‌లో మనం పంపించే వెరైటీలో క్వాలిటీ ఉంటేనే అందరూ కూడా యాక్సెప్ట్ చేస్తారు. అన్ రెగ్యులేటెడ్‌గా ఉన్నదానిని ఈరోజు రెగ్యులేటెడ్‌గా తీసుకోవచ్చు. ఈ హేచరీస్ అన్నింటినీ కూడా ఒక సర్టిఫికేషన్ విధానాన్ని తీసుకొస్తానని ఈరోజు ఇంత చక్కటి బిల్లును ఈ శాసనసభలో ప్రవేశపెట్టినందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి, మంత్రివర్యులకు ధన్యవాదాలను తెలుపుతున్నాను.

ఉ.10.10

ముఖ్యంగా ఆక్వా రైతాంగానికి ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. నేను కొల్లేరు ప్రాంతం నుంచి వచ్చిన శాసనసభ్యునిగా అక్కడి పరిస్థితులు నాకు బాగా తెలుసు. ఆ ప్రాంతంలో సుమారు లక్ష హెక్టార్లు పండిస్తున్నారు. కనుక agriculture farmers కు ఏవైతే లబ్ధిచేకూరుతున్నాయో ఆక్వా రైతాంగానికి కూడా లబ్ధి చేకూరేవిధంగా చేయాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారి నిర్ణయంతో చక్కటి క్వాలిటీ సీడ్ అందుతుందని, పశ్చిమ గోదావరి జిల్లా శాసనసభ్యునిగా నిజంగా గర్వపడుతున్నాను.

ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తైన తరవాత ఆక్వా యూనివర్శిటి ప్రకటిస్తానని 2015లో మాజీ ముఖ్యమంత్రి గారు చెప్పి ప్రకటించలేదు. ఈరోజు మా ముఖ్యమంత్రి గారు పశ్చిమగోదావరి జిల్లాలో పెడతామని చెప్పినందుకు మా పశ్చిమగోదావరి జిల్లా వాసులందరి తరఫున ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. సుమారు నాలుగు వేల మంది పోస్ట్‌గ్రాడ్యుయేట్స్, 12,400 మంది గ్రాడ్యుయేట్స్, 22,000 మంది డిప్లమా హోల్డర్స్ 2030లో మా పశ్చిమగోదావరి జిల్లా విశ్వవిద్యాలయం నుంచి రాబోతున్నారు. రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయాల వల్ల ఆక్వా రంగానికి మంచి భవిష్యత్ ఉంటుంది. Blue Economy ని మరింతగా అభివృద్ధి చేసి economy regenerate చేసి ఉపాధిని కూడా పెంచే విధంగా కృషిచేస్తామని తెలియజేస్తూ ఈ అవకాశం కల్పించిన సభాపతి గారికి, గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): గద్దె రామ్మోహన్ గారూ...

(సభ్యులు గద్దె రామ్మోహన్ గారు వారి తోటి సభ్యులతో పోడియంలో ఉన్నారు)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGANMOHAN REDDY): అధ్యక్షా, నాకు చాలా ఆశ్చర్యంగా ఉంది, శాసనసభకు ఎందుకు వస్తున్నారో ప్రతిపక్ష సభ్యులకు అర్థం కావడం లేదు.

('మాట్లాడడానికి మైక్ ఇవ్వకుండా గొంతునొక్కుతున్నారు' అని పోడియం నుంచి ప్రతిపక్ష సభ్యులు పదే పదే నినాదాలు చేయసాగారు)

శాసనసభకు ఎందుకు వస్తున్నారో, వారికి సెన్స్ లేదు. కారణమేమంటే టాపిక్ కాని టాపిక్‌ను ఒక టాపిక్‌గా చేసి, నేను నా స్థానం నుంచి మాట్లాడుతుంటే ఆ మాటలు ప్రజల్లోకి వెళ్లకూడదనే తాపత్రయంతో మైకుల దగ్గరకి, మీ మైక్ దగ్గర వచ్చి గట్టిగా అరుస్తున్నారంటే వీళ్లు మనుషులేనా అని ఒకసారి ఆలోచన చేయాల్సివుంది.

డిసెంబర్ 15వ తేదీన 2019వ సంవత్సరం ఖరీఫ్‌కు సంబంధించిన సొమ్ము రూ.1,227 కోట్లు బటన్ నొక్కి ఇస్తున్నామని నిన్న సభలో చెప్పింది కాదు, అంతకుముందే Collectors conference లో తేదీని ఇచ్చాను. అదే డిసెంబర్ 15వ తేదీన ఇస్తామని మొన్న కేబినెట్‌లో కూడా చెప్పాను. డిసెంబర్ 2వ తేదీన ఏపీ-అమూల్‌తో కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని చెప్పాను. 10వ తేదీన మేకలు, గొర్రెల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుడతామని చెప్పాను. 15వ తేదీన 2019 సంవత్సరానికి రైతులకు సంబంధించిన బీమా సొమ్మును బటన్ నొక్కి ఇస్తామని చెప్పాం.

('బటన్ నొక్కుతారు గానీ డబ్బులు పడవ్' అని పోడియంలో ఉన్న శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు)

25వ తారీఖున పేదవాళ్లందరికీ డీఫార్మ్ పట్టాలు ఇస్తామని చెప్పాం. ఈ ఐదు ప్రోగ్రామ్స్ గురించి కొత్తగా మేము ఈరోజు చెప్పేది కాదు, డిసెంబర్ నెలలో ఈ ప్రోగ్రామ్స్ జరగబోతున్నాయని కలెక్టర్ల సమావేశంలో చెప్పాం. కేబినెట్‌లో కూడా ఇదే ప్రస్తావన చేశాం. మధ్యలో డిసెంబర్ 21వ తారీఖున Survey of lands programme జగనన్న వైఎస్సార్ భూసర్వే కార్యక్రమాన్ని కూడా ప్రారంభిస్తామని చెప్పాం.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

ఈ ఐదు ప్రోగ్రామ్స్‌కు సంబంధించి గతంలో ఎన్నో సందర్భాల్లో చెప్పినప్పటికి కూడా డిసెంబర్ 15వ తేదీన సొమ్ము ఇస్తున్నామని తెలిసి, ఈరోజు ఈ రచ్చ ఏమిటి అధ్యక్షా?

(మాట తప్పడు మడమ తిప్పడు... పోలవరం పోయింది... పేదలకు గృహాలు పోయాయి... ప్రత్యేకహోదా పోయింది... సి.పి.ఎస్.పోయింది... అని పోడియంలో ఉన్న ప్రతిపక్ష సభ్యులు అన్నారు)

బీమా సొమ్మును రైతులకు నష్టపరిహారం ఇచ్చేటప్పుడు బీమా సొమ్ములో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటా, బీమా కంపెనీ వాటా ఉంటుంది. ముగ్గురూ కలిసి అనుసంధానం అయి డిసెంబర్ 15వ తారీఖున డబ్బును మంజూరు చేసే కార్యక్రమానికి మా ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. బీమా ప్రీమియం కట్టలేదు, ఇంకొకటి కట్టలేదు, చేయలేదు అని ప్రతిపక్షం అంటుంది. ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే ప్రభుత్వం బీమా ప్రీమియం కడుతుందా, లేదా, ఎప్పుడు కడుతుంది, కార్యక్రమం ఎప్పుడు చేస్తాము అనేది ప్రతిపక్షానికి ఏమి సంబంధం? డిసెంబర్ 15వ తారీఖున బటన్ నొక్కితే రైతుల అకౌంట్లల్లో డబ్బులు వస్తున్నాయో లేదో చూసుకోండి.

('బటన్ నొక్కుతారు గానీ డబ్బులు పడవ్' అని పోడియంలో ఉన్న శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు)

మా ప్రభుత్వం ఒక విశ్వసనీయతపై జరుగుతోంది. ఈరోజు నేను గర్వంగా చెబుతున్నాను, జగన్ అనే వ్యక్తి credibility ఏ స్థాయిలో ఉందంటే, జగన్ అనే వ్యక్తి ఒక మాట చెబితే చేస్తాడు అనే విశ్వసనీయత ప్రజల్లో ఉంది.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

That is Jagan. అదే చంద్రబాబు నాయుడు గారి గురించి మాట్లాడితే, వారు ఒక మాట చెబితే, ఆ చెప్పినది కచ్చితంగా చేయడు అనేది చంద్రబాబు నాయుడు గారి క్రెడిబులిటీ, that is Chandrababu Naidu garu.

('మా వర్షన్ కూడా వినండి సార్, మా నాయకుడికి మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి' అని పోడియంలో ఉన్న ప్రతిపక్ష సభ్యులు అన్నారు)

మనం చేసే పనుల వల్ల మనిషికి ఈ క్రెడిబులిటీ వస్తుంది. 18 నెలలుగా జగన్ అనే వ్యక్తి ఒక తారీఖు ఇచ్చి, ఆ తేదీలో ఇవ్వకుండా పోయిన పరిస్థితి ఎప్పుడైనా వచ్చిందా అని అడుగుతున్నాను. ఈనాటికి 90 శాతం ఎన్నికల మేనిఫెస్టోను దేవుడి దయతో, ప్రజల దీవెనలతో అమలు చేయగలిగామంటే అర్థమేమిటో తెలుసా, మాట చెబితే ఆ మాటకు కట్టుబడి ఉంటామని, ఒక నమ్మకం ప్రజలకు ఇవ్వగలిగాం.

డిసెంబర్ 15వ తారీఖు అనేది ఒక టాపిక్ కాదు, ఆ రోజు బీమా సొమ్మును ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధపడింది. డిసెంబర్ 15వ తేదీని నిర్ణయించింది. నీవు బీమా ప్రీమియం కట్టలేదని పదే పదే ప్రతిపక్ష నాయకుడు చెబుతున్నారు. ప్రభుత్వం బీమా ప్రీమియం ఎప్పుడు కడితే వారికి ఏమి సంబంధం, కేంద్ర ప్రభుత్వంతో, ఇన్సూరెన్స్ కంపెనీలతో ఎప్పుడు అనుసంధానం చేసుకుంటే వారికి ఏమి సంబంధం, it is the work in progress.

('మాకు సంబంధం లేదా, మీ జేబులో సొమ్మా' అని ప్రతిపక్ష నాయకుడు అన్నారు)

ఒక బటన్ నొక్కితే లబ్ధిదారుల అకౌంట్లల్లో డబ్బులు పడాలి అంటే ఒక పద్ధతి ఉంటుంది. ఆ పద్ధతిలో రకరకాల స్టేజీలు ఉంటాయి. లబ్ధిదారుల గుర్తింపు, లబ్ధిదారుల ధృవీకరణ, తరవాత BRO (Bank Release Order) release దగ్గరి నుంచి, ఇన్సూరెన్స్ కంపెనీలతో, కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుకోవడం ఒక ప్రోసీజర్ ఉంటుంది. వీటన్నింటినీ ఒక కొలిక్కి తీసుకొచ్చి డిసెంబర్ 15వ తారీఖున జగన్ అనే వ్యక్తి ముఖ్యమంత్రి స్థానంలో బటన్ నొక్కితే మొత్తం రూ.1,227 కోట్లు నేరుగా రైతుల అకౌంట్లల్లో పడతాయి. మీరు చెక్కు ఇవ్వలేదు, ఇన్సూరెన్స్ కంపెనీలకు డబ్బు ఇవ్వలేదు అని అనడం ఏమి ఇది! ఇది ఒక టాపిక్కే కాదు. డిసెంబర్ 15న సొమ్ము ఇవ్వబోతున్నామని నిన్న సభలో చెప్పినది కాదు, దీని గురించి ఎప్పుడో నిర్ణయం తీసుకున్నాం.

('మీరు ఎలా గెలిచారో, మేమూ అలాగే గెలిచాం, మాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలి' అని ప్రతిపక్ష నాయకుడు అన్నారు)

టాపిక్ కాని టాపిక్‌ను తీసుకొని ప్రతిపక్ష సభ్యులు పోడియం దగ్గరకు వచ్చి చర్చ జరగనీయకుండా చేయడం ఆశ్చర్యం కల్గించే విషయం. This is not right, so many bills are in place. బిల్లులకు సంబంధించి చర్చ జరుగుతోంది, చర్చ జరగనీయాలి, అవకాశం ఉంటే బిల్లులకు సంబంధించి సలహాలు ఇవ్వాలి, అటువంటి సలహాలు ఇవ్వరు, బిల్లులపై చర్చ జరగకూడదు, బిల్లులే పెట్టకూడదు అన్న అభిప్రాయం ఏమిటి?

టిడ్కోకు సంబంధించిన ఇళ్లపై చర్చ చేయాలనే ఉద్దేశం ప్రతిపక్షానికి లేదు. టిడ్కోకు సంబంధించి చంద్రబాబు నాయుడు గారి స్కీం ముద్దా, జగన్ స్కీం ముద్దా అని ఇటీవల న్యూస్ పేపర్లో అడ్వర్‌టైజ్‌మెంట్ ఇచ్చాం. నిర్ణయం ప్రజలే తీసుకోవాలని, ప్రజలకు ఏ స్కీం కావాలో ఆ స్కీం ఇస్తామని చెప్పాం. ప్రజలు ఏ స్కీముకు టిక్కులు పెట్టారని నేను రిపోర్ట్స్ అడిగాను, కనీసం పది మందైనా చంద్రబాబు నాయుడు గారి స్కీంకు టిక్కులు పెట్టలేదు. ప్రతిఒక్కరూ జగన్ స్కీమే ముద్దు అని అంటున్నారు. చంద్రబాబు నాయుడు గారి క్రెడిబులిటి ఆ స్థాయిలో ఉంది. దాని గురించి ఆయనకు తెలుసు కనుక టిడ్కో మీది చర్చ జరగనీయడు. చర్చ జరగనీయకుండా వారి సభ్యులను పోడియంలోకి పంపుతాడు, చివరకు ఏ స్థాయిలో conspiracy జరుగుతుందంటే, పోడియం వద్దనున్న ప్రతిపక్ష సభ్యులందరూ అందులో కేవలం ఒక దళిత సభ్యున్ని మాత్రమే ముందు పెడతారు.

('ఆయన విప్ అండీ' అని పోడియంలో ఉన్న ప్రతిపక్ష సభ్యులు అన్నారు)

ఆ సభ్యుడు మాత్రమే మీ దగ్గరకు వచ్చేవిధంగా చేస్తారు అధ్యక్షా.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

దళిత సభ్యుడు మీ దగ్గరకు దౌర్జన్యంగా వచ్చే విధంగా చేస్తారు అధ్యక్షా. ఏ స్థాయిలో వీళ్లు దిగిజారిపోతున్నారు! వీళ్లు మనుషులేనా! వీళ్ల బుద్ధి మొత్తం కుటిల బుద్ధి అయిపోయింది. ఇటువంటి వాళ్లు 2023లో, అంతవరకే కాదు రేపు జరగబోయే స్థానిక ఎన్నికల్లో రెండు, మూడు సీట్లు మాత్రమే ప్రజలు ఇస్తారని చెబుతున్నాను, దీన్ని గుర్తుపెట్టుకోండి. పైనుంచి దేవుడు చూస్తున్నాడు, కచ్చితంగా మొట్టికాయలు పడతాయి. టాపిక్ కాని టాపిక్‌ను పెట్టుకొని వారి సభ్యులను పోడియంలోకి పంపడం సమంజసం కాదు. వారు వినకపోతే మార్షల్స్‌ను పిలవండి, ఎత్తి పక్కన పడేయండి అధ్యక్షా. ఏమి అధ్యక్షా ఇది, సభ జరగాలా లేదా అర్థం కావడం లేదు.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

ఉ.10.20

(అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) : దయచేసి కూర్చోండి.

(వాస్తవాలు అంటే భయపడిపోతున్నారని పోడియంలోనున్న ప్రతిపక్ష సభ్యులు అన్నారు)

ఈ సబ్జెక్టు మీద గద్దె రామ్మోహన్ గారికి మాట్లాడే అవకాశం ఇచ్చాను. ప్రతిపక్ష సభ్యుల నుంచి ఎవరెవరు మాట్లాడతారో వారి పేర్లు మీరే ఇచ్చారు. మంతెన సత్యనారాయణ గారూ, గద్దె రామ్మోహన్ గారూ మాట్లాడతారా, లేదా ?

(ప్రతిపక్ష నాయకుడికి మైకు ఇవ్వండి సర్ అని ప్రతిపక్ష సభ్యులు అన్నారు)

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా, ఒక్క విషయంపైన అయినా వాళ్లకు క్లారిటీ ఉందా? వాళ్లే టాపిక్ సెలెక్టు చేస్తారు, టాపిక్ డిస్కషన్‌కు రండి అంటే రారు, వాళ్లే స్పీకర్‌ని సెలెక్టు చేస్తారు, వాళ్ల సభ్యుల్లో ఒకరిని సెలెక్టు చేస్తారు. స్పీకర్ గారు వారికి మాట్లాడేందుకు అవకాశం ఇస్తారు, కానీ మాట్లాడరు. అసలు క్లారిటీనే లేదు. గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పినది కరెక్టు, వాళ్లకు చర్చ జరగాలనే ఇన్‌టెన్షన్ లేదు, సబ్జెక్టు లేదు, చర్చ జరిగితే వారి బండారం బయట పడుతుంది, బండారం అంతా బయట పడకుండా ఉండాలంటే గొడవ చేయాలి అని భావిస్తారు. గొడవ చేసిన తరవాత వెయిట్ చేస్తారు, సస్పెండ్ చేస్తే, వెళ్లిపోవచ్చనే వాళ్ల ఆలోచన, వెంటనే వాళ్లకేదో అన్యాయం జరిగినట్లు, ఏదో వాళ్లను ఇబ్బంది పెట్టినట్లు వెంటనే అక్కడ మీడియాలో చెబుతారు. ప్రతిపక్ష సభ్యుల పేర్లు వారే ఇచ్చారు, స్పీకర్‌గారు మాట్లాడేందుకు అవకాశం ఇస్తున్నారు, వారు ఎందుకు మాట్లాడటం లేదో ఆశ్చర్యకరంగా ఉంది. వాళ్లు ఇచ్చిన పేర్లే, వాళ్లు ఇచ్చిన సబ్జెక్టు. దయ చేసి సమయం వృథా కాకుండా కూర్చోమని చెప్పండి.

(ప్రతిపక్ష నాయకుడికి ఇవ్వడానికి ఎందుకు భయపడుతున్నారు, ఇష్యూ రెయిజ్ చేసింది మీరు, మీకు ఎందుకు భయమేస్తోంది అని ప్రతిపక్ష సభ్యులు అన్నారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) : మీరు పోడియం దగ్గరకు వచ్చి నిలుచుని మాట్లాడతానంటే మైకు ఇవ్వను. సభకు ఒక అజెండా ఉంది.

(మేము కూర్చున్నా మీరు మైకు ఇవ్వడం లేదు సర్ అని ప్రతిపక్ష సభ్యులు అన్నారు)

మధ్యలో మీరు డిక్టేట్ చేస్తూ మీరు ఇది చదవండి అని చెబితే నేను చదవను.

(వారు అవాస్తవాలు మాట్లాడుతున్నారు, మాకు మైకు ఇవ్వండి, మేము వాస్తవాలు చెబుతామని ప్రతిపక్ష సభ్యులు అన్నారు)

సభలో హుందాతనం ఉండాలి. మీరు దయచేసి కూర్చోండి.

(మీరు మైకు ఇవ్వకపోతేనే మేము ఇక్కడ కూర్చోనది అని ప్రతిపక్ష సభ్యులు అన్నారు)

మీకు మాట్లాడేందుకు మైకు ఇవ్వనని ఎవరు చెప్పారు? మీరు అనుకుంటే సరిపోతుందా? మీరు pre determined తో మైండ్‌తో వచ్చి ఇక్కడ న్యూసెన్స్ క్రియేట్ చేయడం కరెక్టు కాదు.

దయచేసి కూర్చోండి. బుచ్చయ్యచౌదరిగారూ నాకు ఒక క్లారిఫికేషన్ ఇవ్వండి. పోడియంలో నిలబడి మేము ఇది చదువుతామని, మాకు అవకాశం ఇవ్వండని మాట్లాడటం కరెక్టా? నేను మైకు ఇవ్వ లేదని ఎవరు చెప్పారు? మీరు ఎందుకు వెళ్లి కూర్చోరు? I don't allow you all against the procedures. ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజలు మనల్ని ఎన్నుకున్నారు. ఆ సమస్యల పరిష్కారం కోసం మీ స్థానాల్లో ఉండి మీ వాదనను వినిపించండి, ఎవరు వద్దన్నారు? ఇప్పుడు గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా అదే చెప్పారు. ఇప్పుడు బిల్లుల పైన మీ అభిప్రాయాలు చెప్పండని ఆయన కూడా అదే చెబుతున్నారు, నేనూ అదే చెబుతున్నాను, మీరూ అదే అడుగుతున్నారు, కానీ డిఫరెంట్‌గా వస్తున్నారు. రామ్మోహన్ గారు మాట్లాడాతారా లేదా? మంతెన రామరాజుగారు ....

(మా ప్రతిపక్ష నాయకుడికి మాట్లాడటానికి మైకు ఇవ్వండి సర్ అని పోడియంవద్దనున్న ప్రతిపక్ష సభ్యులు గౌరవ సభాపతిని అడగసాగారు)

మీరు ఇచ్చిన పేర్లు నేను చదివాను.

MR.SPEAKER: Motion moved. Now, the question is.......

(గౌరవ సభాపతి బిల్లులు చదువుతున్నప్పుడు పోడియం వద్ద ఉన్న డా.నిమ్మల రామానాయుడు 2016-17లో ఇన్సూరెన్స్ రూ.949కోట్లు వచ్చింది. 2017-18లో రూ.739కోట్లు వచ్చింది అని అన్నారు).

రామానాయుడు గారు పోడియం వద్ద నిలబడి చదువుతున్నారు. ఆయన్ని సస్పెండ్ చేసేందుకు మోషన్ మూవ్ చేయండి. సభంటే తమాషాగా ఉందా? ఎక్కడపడితే అక్కడ చదువుతారా? రామానాయుడుగారు దయచేసి కూర్చోండి. మీరు పోడియం వద్ద ఉంటే మైకు ఇవ్వను..

(ప్రతిపక్ష నాయకునికి మైకు ఇవ్వండి సర్ అని ప్రతిపక్ష సభ్యులు అడగసాగారు)

దయచేసి కూర్చోండి.

డా. ఆదిమూలపు సురేశ్ (DR. AUDIMULAPU SURESH) : అధ్యక్షా, ప్రతిపక్ష నాయకుని ఆలోచనా విధానం ఏంటో అర్థం కావడం లేదు. గంటన్నర అయింది. గంటన్నర నుంచి వారి సభ్యులను పోడియంలో నిలబెట్టారు. సభా సంప్రదాయాలకు విరుద్ధంగా స్పీకర్ పోడియం ఎక్కకూడదని తెలిసినా కూడా, ఇంత మంది సభ్యులు ఉన్నా కూడా, 28మంది దళిత శాసనసభ్యుల్లో ఏకైక దళిత శాసనసభ్యుడు తెలుగుదేశం పార్టీ సభ్యుడు బాల వీరాంజనేయస్వామి పదే పదే సంప్రదాయాలకు విరుద్ధంగా,తప్పు అని తెలిసినా కూడా ఆయన్ని పోడియం ఎక్కించడంలో అర్థమేమిటి? వాళ్ల ఆలోచనా విధానమేమిటో నాకు అర్థం కావడం లేదు. ఓడిపోతున్నామని తెలిసినా రాజ్యసభ సభ్యులుగా పోటీ చేసేందుకు దళితులను తీసుకొచ్చి పెడుతున్నారు. ఈరోజు తప్పు అని తెలిసినా ఇంతమంది శాసనసభ్యులు ఉన్నా కూడా దళిత శాసనసభ్యుని తీసుకొచ్చి పెడుతున్నారు. ఇది కరెక్టా సర్? ప్రతిసారీ దళితుల్ని బలిపశువుల్ని చేస్తున్నారు. నిన్న మైనారిటీ శాసనసభ్యుడి పైన అసభ్య పదజాలం మాట్లాడారు. ఆయన ఆలోచనా విధానమేమిటో అర్థం కావడం లేదు. ఇది కరెక్టు కాదు. నిన్న జరిగిన విషయానికి ఆయన క్షమాపణ చెప్పలేదు. ఇంత సీనియారిటీ ఉన్నా, వెల్‌లోకి రాకూడదని తెలిసినా, కూడా దళిత సభ్యుడు పదే పదే మీ ముందుకు రావడంలో అంతరార్థమేమిటో ఆయన చెప్పాలి.

శ్రీ కలత్తూర్ నారాయణస్వామి (SRI K. NARAYANA SWAMY): అధ్యక్షా, ప్రతిపక్ష నాయకునికి ఒకటే రిక్వెస్ట్ చేస్తున్నాను. దళితుల్ని పెట్టుకొని రాజకీయం చేయాలనే ఒక కుట్రకు, దుర్బుద్ధికి స్వస్తి చెప్పాలి. రేపు కానీ మర్నాడు కానీ దళితుల పైన చర్చకు అవకాశమివ్వండి. చంద్రబాబు నాయుడు దళితులకు ఏమి చేశాడో, జగన్మోహన్‌రెడ్డిగారు దళితులకు ఏమి చేస్తున్నాడో నిరూపిస్తాం, డిస్కషన్ పెట్టండి. సర్, బాల వీరాంజనేయస్వామీ ఆ పార్టీలో ఉన్నా దళితులకు శత్రువే. చంద్రబాబు నాయుడు పార్టీలో ఎవరు ఉన్నా దళితులకు శత్రువే. ఆ పార్టీ పుట్టిందే దళితులకు శత్రువుగా పుట్టింది. దయచేసి దళితులపైన ఒక గంట డిస్కషన్ పెట్టండి. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారి ఇమేజ్‌ని పూర్తిగా దెబ్బతీసే కార్యక్రమాలు చేస్తున్నారు. జగన్మోహన్‌రెడ్డిగారి ఇమేజ్‌ను కాపాడాలంటే మీరు చర్చకు అనుమతించాలి. దళితులపై సభలో చర్చ పెట్టండి సర్.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) : తప్పనిసరిగా... మినిస్టర్ గారు.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా, ఇందాక నుంచి చూస్తున్నాం. ప్రతిపక్ష సభ్యులు గంటల తరబడి సమయాన్ని వృథా చేస్తున్నారు. సభ్యులు రామానాయుడు అందరికీ ఇబ్బంది కలిగిస్తున్నారు. ముఖ్యమంత్రిగారు చాలా క్లియర్‌గా అనౌన్స్ చేయడం జరిగింది. డిసెంబర్ 15న ఇన్సూరెన్స్ క్లెయిం రిలీజ్ కాబోతుందని చెప్పారు. ఇదిగాక కేంద్ర ప్రభుత్వం, రైతులు కట్టాల్సిన ప్రీమియం వాటా కూడా రాష్ట్ర ప్రభుత్వమే కడుతుంది. దాదాపు 50లక్షల చిల్లర అర్హులు ఉన్నారు. డిసెంబర్ 15న రూ.1,225కోట్లు రైతులకు చేరబోతుంది. దీనికి సమాధానం ఎవరూ చెప్పలేని పరిస్థితి..

(రైతుల గురించి ఆలోచించండి సర్ అని పోడియంవద్దనున్న ప్రతిపక్ష సభ్యులు అన్నారు)

ఉద్దేశపూర్వకంగా కుట్రపూరిత ధోరణితో ఈరోజు సభను తప్పుదోవ పట్టించడం, ప్రజలను తప్పుదోవ పట్టించడం, సభా సమయం వృథా చేయడం, బిజినెస్ జరగనీయకుండా చేయడం, ఇబ్బంది కలిగించడం ....

Sir, with your permission, I beg to move:

"That under sub rule (2) of Rule 340 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly the following Member be suspended from the service of the House for today."

1) Dr. Nimmala Rama Naidu

(అడ్డంగా దొరికిపోయిన ప్రభుత్వం షేమ్,షేమ్ అని పోడియం వద్దనున్న ప్రతిపక్ష సభ్యులు అన్నారు)

ఉ.10.30

MR.SPEAKER: Motion moved. Now the question is:

"That under sub rule (2) of Rule 340 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly the following Member be suspended from the service of the House for today."

2) Dr. Nimmala Rama Naidu

(Pause)

The Motion was adopted and the Member was suspended from the service of the House for today i.e. 01-12-2020.

(ప్రతిపక్షసభ్యులు డా. నిమ్మల రామానాయుడు *** అని పోడియం వద్ద నిలబడి నినాదాలను చదవసాగారు)

*** Expunged as ordered by the Chair

(ప్రతిపక్షసభ్యులచే సభకు అంతరాయం)

ఆయన ఏది చదివినా రికార్డులలోకి పోవడానికి వీలు లేదు.

(***అని ప్రతిపక్షసభ్యులు శ్రీ నిమ్మల రామానాయుడు పోడియం వద్ద నిలబడి అన్నారు)

మీరు హౌస్ ప్రోసీజర్స్‌కు వ్యతిరేకంగా వెళ్తున్నారు. ఇదే విధంగా చేస్తే ఇంకా సీరియస్ యాక్షన్ సభ తీసుకుంటుంది.

(***అని సభ్యులు శ్రీ నిమ్మల రామానాయుడు పోడియం వద్ద నిలబడి అన్నారు)

(ప్రతిపక్షసభ్యులనుద్దేశించి) నేను మీకు చాలాసార్లు చెప్పాను. మీ స్థానాలకు వెళ్లి వాదనలు వినిపించండని. మీరు కాదన్నారు.

(డా. నిమ్మల రామానాయుడిని మార్షల్స్ ఎత్తుకుని తీసుకువెళ్తుంటే గొర్రెల్లాగా కనపడుతున్నామా, ఇంగిత జ్ఞానం లేదా, ఆయన వెళ్లిపోతారు వదిలెయ్యండి అని శ్రీ పయ్యావుల కేశవ్ మార్షల్స్‌తో అన్నారు)

(ప్రతిపక్షసభ్యులు డా. నిమ్మల రామానాయుడు సభను విడిచి వెళ్లారు)

శ్రీ కరణం ధర్మశ్రీ (SRI KARANAM DHARMASRI) (చోడవరం): అధ్యక్షా, మీరు గౌరవ సభ్యునికి క్లియర్‌గా చెప్పిన తరవాత కూడా ఇష్టారాజ్యంగా, రాజ్యానికి విరుద్ధంగా వ్యవహరిస్తుంటే ఆయనను వెంటనే ఈ సెషన్ మొత్తం సస్పెండ్ చెయ్యాలి.

(వాస్తవాలను పక్కదోవ పట్టిస్తున్న ప్రభుత్వం షేమ్, షేమ్ అని ప్రతిపక్షసభ్యులు పోడియం వద్ద నిలబడి నినాదాలు చేయసాగారు)

దీని ద్వారా ప్రజలకు రాంగ్ సిగ్నల్ వెళ్తుంది. మీరు ఒక పక్క క్లియర్‌గా ఆర్డర్స్ పాస్ చేశారు. ఆర్డర్స్ పాస్ చేసిన తరవాత కూడా ఆయన చెప్పే మాటలను ఇంకొకరు సమర్థించడం. అన్ని నిబంధనలు తెలిసి కూడా ఇలా చెయ్యడం దారుణం సార్. ఎట్టి పరిస్థితుల్లో ఆయనను ఈ సెషన్ నుంచి పూర్తిగా డిస్మిస్ చెయ్యాలి.

(సభను పక్కదోవ పట్టిస్తున్న మంత్రులను సస్పెండ్ చెయ్యాలి అని ప్రతిపక్షసభ్యులు అన్నారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): (ప్రతిపక్షనాయకుడు నిలబడి ఉన్నారు) మీరు ఇలా ఉంటే ఇవ్వనని చెప్పాను కదా.

(ప్రతిపక్షనాయకుడికి మైకు ఇవ్వరా అని శ్రీ వెలగపూడి రామకృష్ణబాబు అన్నారు)

(మాట తప్పారు-మడమ తిప్పారు అని ప్రతిపక్షసభ్యులు అన్నారు)

*** Expunged as ordered by the Chair

(వాస్తవాలను పక్కదోవ పట్టిస్తున్న ప్రభుత్వం షేమ్, షేమ్ అని ప్రతిపక్షసభ్యులు పోడియం వద్ద నిలబడి నినాదాలు చేయసాగారు)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGANMOHAN REDDY): అధ్యక్షా, ఎంత దారుణమైన సత్యదూరమైన మాటలు మాట్లాడుతున్నారంటే.... వీళ్లు మాట్లాడే సత్యదూరమైన మాటలు చూస్తుంటే నిజంగా ఆశ్చర్యమనిపిస్తుంది.

(ప్రతిపక్ష సభ్యులచే తీవ్ర అంతరాయం)

2018కి సంబంధించిన ఇన్సూరెన్స్ 2019 అక్టోబర్‌లో రూ.415కోట్లు ఇవ్వడం జరిగింది.(పేపర్‌ను సభకు చూపిస్తూ)

(సభను తప్పు దోవ పట్టిస్తున్న ప్రభుత్వం షేమ్, షేమ్ అని ప్రతిపక్షసభ్యులు పోడియం వద్ద నిలబడి నినాదాలు చేయసాగారు)

అందరూ చూడాలి. (గత ప్రభుత్వానికి సంబంధించిన ఇన్సూరెన్స్ బకాయిలు ఈ ప్రభుత్వం చెల్లించిన వివరాలను సభలో ప్రదర్శించారు).మరీ ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ సభ్యులను ఒకసారి గమనించమని అడుగుతున్నాం.

(సభను తప్పుదోవ పట్టిస్తున్న ప్రభుత్వం షేమ్, షేమ్ అని ప్రతిపక్షసభ్యులు పోడియం వద్ద నిలబడి నినాదాలు కొనసాగించారు)

2018కి సంబంధించిన ఖరీఫ్ మొత్తం రూ.415కోట్లు 2019 అక్టోబర్లో ఇవ్వడం జరిగింది. తెలిసినా కావాలని సత్యదూరమైన మాటలు చెప్పడం జరుగుతోంది.

(అంతరాయం)

అధ్యక్షా, 2019కి సంబంధించి డిసెంబర్ 15వ తేదీన మళ్లీ ఇస్తున్నాం. ఈసారి రూ.1227కోట్లు ఇస్తున్నాం. కారణం ఏమిటంటే మన ప్రభుత్వమే రైతుల తరఫున ఇన్సూరెన్స్ ప్రీమియం కట్టింది.

(ప్రతిపక్షనాయకుడు తమ స్థానం ముందు నిలబడి ఉన్నారు)

(ఇన్సూరెన్స్ కట్టలేని ప్రభుత్వం షేమ్, షేమ్ అని ప్రతిపక్షసభ్యులు పోడియం వద్ద నిలబడి నినాదాలు చేయసాగారు)

మన ప్రభుత్వమే ఇన్సూరెన్స్ ప్రీమియం కట్టడం వల్ల .... ఇన్సూరెన్స్‌లలో ఏ రకమైన మార్పులు వచ్చాయో చూడండి

(గత ప్రభుత్వానికి సంబంధించి బకాయిల వివరాలను సభలో ప్రదర్శించారు)

(డిస్ప్లే బోర్డు వైపు చూపిస్తూ) అది 2018 ఖరీఫ్. 2018లో రూ.415కోట్లు మాత్రమే ఇన్సూరెన్స్ క్లెయిమ్‌కి వచ్చాయంటే దానికన్నా ముందు సంవత్సరాలు ఒకసారి గమనిస్తే ఖరీఫ్‌లో రూ.537కోట్లు దానికన్నా ముందు సంవత్సరంలో చూస్తే ఇంకా తక్కువగా ఇలా ఎందుకు కనిపిస్తున్నాయంటే ఆరోజు చంద్రబాబునాయుడి గారి హయాంలో రైతులు ఇన్సూరెన్స్ కట్టాలంటే భయపడేవారు. ఎందుకంటే ఇన్సూరెన్స్ ప్రీమియంలు చాలా ఎక్కువగా ఉండేవి. రైతులు ఇన్సూరెన్స్ ప్రీమియంలు కట్టుకోవడానికి ఇబ్బంది పడేవాళ్లు. ఇన్సూరెన్స్ సొమ్ము కట్టిన తరవాత సంవత్సరం తరవాత వచ్చే పరిస్థితి. ఈ డేటా అంతా చంద్రబాబునాయుడు గారి ఐదు సంవత్సరాల కాలంలోనిది. ఆ ఐదు సంవత్సరాలలో రైతు ఇన్సూరెన్స్ తీసుకోవాలంటే ఉత్సాహం చూపించే వాడు కాదు.

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం కొనసాగింపు)

అధ్యక్షా, అంతకు ముందు సంవత్సరాలలో సగటున 20లక్షల మంది రైతులు ఇన్సూరెన్స్ కట్టే పరిస్థితి ఉంటే మన ప్రభుత్వం వచ్చిన తరవాత ఇన్సూరెన్స్ కట్టే వాళ్లు 2019-20 ఖరీఫ్‌లో 58,77,000మంది రైతులు. ఎక్కడ 20లక్షల చిల్లర రైతులు? ఎక్కడ 58 లక్షల 77వేల మంది రైతులు? వీళ్లంతా ఇన్సూరెన్స్ పరిధిలోకి రావడం జరిగింది.

(అది అంతా అంకెల గారడి సార్ అని పోడియం వద్ద నున్న ప్రతిపక్షసభ్యులు అన్నారు)

ఎందుకు ఈవిధంగా జరిగింది అంటే దానికి కారణం రైతులు కట్టే ప్రీమియం కేవలం రూ.1కి తగ్గించడం జరిగింది. రైతుల తరఫున ఇన్సూరెన్స్ ప్రీమియం కట్టే బాధ్యత ప్రభుత్వమే నెత్తిన వేసుకుంది కాబట్టి జరిగింది. 2019కి సంబంధించి రైతుల తరఫున ఇన్సూరెన్స్ ప్రీమియం రాష్ట్ర ప్రభుత్వం రూ.1030కోట్లు కట్టింది. రాష్ట్రప్రభుత్వం తరఫున వాటా, రైతుల తరఫున కట్టాల్సిన వాటా కలిపి రూ.1030కోట్లు. అంటే 2019కి సంబంధించిన ఇన్సూరెన్స్ రాష్ట్రప్రభుత్వమే కడుతుంది. రూ.1227కోట్లు ఇన్సూరెన్స్ క్లెయిమ్‌లు సెటిల్ అవుతున్నాయి. డిసెంబర్ 15వ తారీఖున చెక్కులు కూడా నేరుగా రైతుల అకౌంట్లోకి జమ అవుతున్నాయి. ఇంత క్లియర్‌గా కనిపిస్తున్నా, జరుగుతున్నా కూడా దారుణమైన సత్యదూరమైన మాటలు, దారుణమైన మోసాలు.

(అడ్డంగా దొరికిపోయిన ప్రభుత్వం షేమ్, షేమ్, సభను తప్పు దోవ పట్టిస్తున్న ప్రభుత్వం షేమ్, షేమ్ అని ప్రతిపక్షసభ్యులు పోడియం వద్ద నిలబడి నినాదాలు చేయసాగారు)

అధ్యక్షా, ఇదే టాపిక్‌ని పట్టుకుని, ఒకే టాపిక్ మీద ఇదేవిధంగా చర్చ జరగకూడదు అని చూస్తుంటే.... ఈ రకంగా వాళ్లు కొనసాగించడం ధర్మం కాదు.

(ప్రతిపక్షసభ్యులచే నినాదాలు కొనసాగింపు)

అధ్యక్షా, నేను మరొక్కసారి వారిని రిక్వెస్ట్ చేస్తున్నాను. వాళ్లందరూ ఈవిధంగా అరుస్తుంటే ఏదైనా meaningful చర్చ జరిగే పరిస్థితి లేదు. ఇంకొక పదినిమిషాలు వాళ్లకు టైమ్ ఇవ్వండి. వాళ్లు వెళ్లి వాళ్ల వాళ్ల చైర్‌లలో కూర్చొని సభా గౌరవాన్ని పాటిస్తే మీరు వారికి సభలో ఉండడానికి పర్మిషన్ ఇవ్వండి. లేకపోతే please move the motion for suspension of these people from the House. ఇంకా సభ జరగాలి. బిల్లులు ఉన్నాయి. బిల్లులు పెట్టాల్సిన కార్యక్రమాలు ఉన్నాయి. ప్రజలకు ప్రభుత్వం ఏమి చేస్తోందో అసెంబ్లీ ద్వారా చెప్పాల్సిన ధర్మం ప్రభుత్వం మీద ఉంది. తెలుసుకోవల్సిన అవసరం ప్రజలకు కూడా ఉంది. ఇది ఖచ్చితంగా మనం మర్చిపోకూడదు.

(ప్రతిపక్షసభ్యులచే నినాదాలు కొనసాగింపు)

అధ్యక్షా, (డిస్ప్లే బోర్డును చూపిస్తూ) ఇది ఒకసారి గమనించమని అడుగుతున్నాను. ఒకసారి చూస్తే 2016-17లో కేవలం 17.79 లక్షల మంది మాత్రమే ఇన్సూరెన్స్ పరిధిలోకి వచ్చారు. 2017-18లో కేవలం18.22లక్షల మంది మాత్రమే ఇన్సూరెన్స్ పరిధిలోకి వచ్చారు. 2018-19లో కేవలం 24.83లక్షల మంది మాత్రమే ఇన్సూరెన్స్ పరిధిలోకి రావడం జరిగింది. మూడు సంవత్సరాలలో సగటున 20.28లక్షల మంది మాత్రమే ఇన్సూరెన్స్ పరిధిలోకి వచ్చిన పరిస్థితి. అదే 2019-20 సంవత్సరంలో రైతుల తరఫున ఇన్సూరెన్స్ మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే కట్టడానికి ముందుకు వచ్చిన తరవాత ఒకసారి గమనిస్తే 58.77లక్షల మంది రైతులు ఇన్సూరెన్స్ పరిధిలోకి రావడం జరిగింది.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

(అది అంతా అంకెల గారడీ అని పోడియం వద్ద నిలబడి ఉన్న ప్రతిపక్షసభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు)

అదే రకంగా ఆ చివరి కాలమ్ ఒకసారి గమనిస్తే రాష్ట్రప్రభుత్వం రైతుల తరఫున ఇన్సూరెన్స్ ఎంత కడుతుందని ఒకసారి చూస్తే 2016-17లో కేవలం రూ.288కోట్లు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఇన్సూరెన్స్ కట్టింది.

ఉ.10.40

2017-18లో రూ.537కోట్లు, 2018-19లో రూ.415కోట్లు, సగటున చూస్తే రూ.393కోట్లు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తున్న పరిస్థితి ఉంది. 2019-20లో రైతుల తరఫున ప్రభుత్వమే బీమా మొత్తం చెల్లిస్తుందని, రైతులనుంచి కేవలం ఒక రూపాయి మాత్రమే చెల్లిస్తే సరిపోతుందన్నాం కాబట్టి అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.1030కోట్లు చెల్లించడానికి ముందుకు వచ్చిందని చెబుతున్నాను. ఆవిధంగా రూ.1030కోట్లు చెల్లించడమే గాకుండా డిసెంబర్ 15వ తేదీన రూ.1227కోట్లకు

సంబంధించిన బీమా మొత్తం బటన్ నొక్కిన వెంటనే రైతులందరి అకౌంట్లలో పడేందుకు చర్యలు తీసుకొంటున్నామని తెలియజేస్తున్నాను.

(58లక్షల మంది రైతులను మోసంచేసిన ప్రభుత్వం నశించాలని పోడియంవద్దనున్న తెలుగుదేశం పార్టీ సభ్యులు నినాదాలు చేయసాగారు)

MR.SPEAKER: Now, the question is:

"That the Andhra Pradesh Fish Feed (Quality Control) Bill, 2020 be taken into consideration."

(PAUSE)

The motion was adopted and the Bill was Considered.

(నినాదాల కొనసాగింపు)

MR.SPEAKER: I shall now put the clauses to vote. There are no amendments to Clauses 2 to 29, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2 to 29, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was adopted and Clauses 2 to 29, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER: I shall now request the Minister for Animal Husbandry, Dairy Development and Fisheries to move the motion for passing the Andhra Pradesh Fish Feed (Quality Control) Bill, 2020.

DR. SEEDIRI APPALARAJU (MINISTER FOR ANIMAL HUSBANDRY, DAIRY DEVELOPMENT AND FISHERIES): Sir, I beg to move:

"That the Andhra Pradesh Fish Feed (Quality Control) Bill, 2020 be passed."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Fish Feed (Quality Control) Bill, 2020 be passed."

(PAUSE)

The motion was adopted and the Bill was Passed.

(అంతరాయం)

(తెలుగుదేశం పార్టీ సభ్యులు షేమ్, షేమ్ అన్నారు)

ఈరోజు చాలా బిల్లులున్నాయి, ప్రభుత్వ బిజినెస్ చాలా ఉంది. మీరు మీ సీట్లకు వెళ్లాలి.

(అంతరాయం)

మీరు మీ సీట్లకు వెళ్లాలి. చాలా బిజినెస్ ఉంది. సభ ముందుకు నడవాలి. ఈవిధంగా ప్రతిరోజూ అంతరాయం కలిగిస్తే మాత్రం ....

(అంతరాయం)

మీరిలా చేయడంవలన చాలామంది సభ్యుల హక్కులను హరిస్తున్నారు.

(అంతరాయం)

నేను కాదనడంలేదు, కూర్చోమంటే మీరు కూర్చోవడం లేదు. బుచ్చయ్యచౌదరిగారూ, చాలా బిజినెస్ ఉంది. మీరు వెళ్లి కూర్చోవాలి. సభ జరగాలి. చాలా బిల్లులు ప్రజలకు అత్యంత ప్రయోజనకరమైన బిల్లులున్నాయి. మీరు కూడా చర్చలో పాల్గొని మీ అభిప్రాయాలు కూడా చెప్పండి.

(అంతరాయం)

ఇది సరైన పద్ధతి కాదు, మీరెళ్లి మీ సీట్లలో కూర్చోండి. బిజినెస్ చాలా ఉంది. ఇది సరైన పద్ధతి కాదు. ప్రతిరోజు సభను ఈవిధంగా అడ్డుకోవడం మంచి పద్ధతి కాదు.

(మా పార్టీ సభ్యుడిని సభలోకి పిలిపించండి సార్ అని తెలుగుదేశం పార్టీ సభ్యులు గౌరవ సభాపతిని కోరసాగారు)

(ప్రధాన ప్రతిపక్ష నాయకునికి మైక్ ఇవ్వండి సార్ అని తెలుగుదేశం పార్టీ సభ్యులు గౌరవ సభాపతిని కోరసాగారు)

The House is adjourned for tea break.

(The House then adjourned at 10.44AM)

ఉ.11.58

(విరామానంతరం సభ తిరిగి ఉ.11.58 ని.లకు ప్రారంభమైంది – గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

MR.SPEAKER: I shall now request the Minister for Animal Husbandry, Dairy Development and Fisheries to move the motion for taking into consideration the Andhra Pradesh Seed (Quality Control) (Amendment) Bill, 2020.

DR.SEEDIRI APPALA RAJU (MINISTER FOR ANIMAL HUSBANDRY, DAIRY DEVELOPMENT AND FISHERIES): Sir, I beg to move:

"That the Andhra Pradesh Seed (Quality Control) (Amendment) Bill, 2020 be taken into consideration."

MR.SPEAKER: Motion moved. Now, Minister shall explain the salient features of the Bill.

శ్రీ సీదిరి అప్పల రాజు (SRI SEEDIRI APPALA RAJU) : ధన్యవాదాలు అధ్యక్ష. ఆంధ్రప్రదేశ్ ఆక్వాకల్చర్ (క్వాలిటీ కంట్రోల్)సీడ్ సవరణ చట్టం, 2020 – అధ్యక్షా, ఆక్వాకల్చర్‌లో బ్రహ్మాండమైన లాభాలు రావాలన్నా, నాణ్యమైన ఉత్పాదన రావాలన్నా ఆక్వాకల్చర్ సీడ్‌కు సంబంధించిన క్వాలిటీ సీడ్ అనేది చాలా ప్రాధాన్యమైన అంశం. ఈ రాష్ట్రంలో సుమారుగా 45,000 పోస్ట్ లార్వా అవసరమవుతుంది. దానిని సరఫరా చేయడానికి సుమారుగా 389 ష్రింప్ హ్యాచరీస్ ఉన్నాయి. అలాగే Napley Rearing Centres ఉన్నాయి. దీనితోపాటుగా మరొక 34 ఫిష్ హ్యాచరీస్ ఉన్నాయి. ఆక్వాకల్చర్ సీడ్‌కు సంబంధించి గతంలో ఆక్వా కల్చర్ సీడ్ క్వాలిటీ కంట్రోల్ 2006 చట్టం ఒకటుంది.

మ.12.00

ఈ చట్ట ప్రకారం ఏవైతే hatcheries ఉన్నాయో, Napley Raring Centres ఉన్నాయో, ఫిష్ hatcheries ఉన్నాయో వాటికి లైసెన్సులు ఇవ్వడానికి అవకాశం లేదు. గతంలో ఉన్న చట్టం ప్రకారం కేవలం నోటిఫైడ్ సీడ్‌ను మార్కెటింగ్ చేయడానికి, లైసెన్సు తీసుకోవడానికి ఈ చట్టం పర్మిట్ చేస్తుంది. ప్రాపర్‌గా accreditation ఇవ్వడం గానీ, లైసెన్స్ ఇవ్వడం గానీ, సర్టిఫికేషన్ ఇవ్వడంగానీ ఈ చట్ట పరిధిలో లేదు. అందుకని గతంలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిగారు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు, especially West Godavari, East Godavari, Krishna, Guntur, Prakasam జిల్లాల్లో పాదయాత్ర చేసిన సందర్భంలో, అనేక మంది ఆక్వా ఫార్మర్స్ ఆయన్ని కలిసి ఈ ఆక్వా ఫార్మర్స్‌కు ఉన్న ఇబ్బందులను గురించి వివరించడం జరిగింది. వాటిల్లో మొదటిగా నాణ్యమైన కరెంటును సబ్సిడీ మీద ఇవ్వండని కోరారు. అలాగే నాణ్యమైన సీడ్ ఇవ్వండని, నాణ్యమైన ఫీడ్ సరఫరా అయ్యే విధంగా చూడమని, ఎక్స్‌పోర్టు ప్రాపర్‌గా ఉండే విధంగా చూడాలని, మినిమమ్ సపోర్ట్ ప్రైస్ రైతులందరికీ వచ్చే విధంగా చూడమని, అన్ని దశల్లో ప్రభుత్వ ఇంటర్ఫియరెన్స్ ఉండాలని వారు విన్నవించుకోవడం జరిగింది. ఆయా సమస్యలను పరిష్కరించాలనే ఆలోచనతో గత అసెంబ్లీ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆక్వా డెవలప్‌మెంట్ అథారిటీ చట్టాన్ని తీసుకొచ్చి, ఆక్వా రంగంలో సుస్థిరమైన అభివృద్ధి, సుస్థిరమైన విస్తృతి జరిగే విధంగా ఈ చట్టంలో అనేక రకాల సవరణలు చేయడం జరిగింది. దాని కొనసాగింపుగా ఇప్పుడే ఆక్వా ఫీడ్ చట్టాన్ని ఈ సభ ఆమోదించింది. దానికి ధన్యవాదాలను తెలియజేస్తూ సీడ్ క్వాలిటీ కంట్రోల్ విషయంలో గవర్నమెంటు ఇంటర్ఫియరెన్స్, మానిటరింగ్ ఉండే విధంగా, ఆక్వా కల్చర్ సీడ్ క్వాలిటీ కంట్రోల్ సవరణ చట్టం 2020ని ఈ సభలో ప్రవేశపెడుతున్నాము. ఈ సీడ్ ప్రొడక్షన్ మీద ప్రాపర్ మానిటరింగ్, ప్రాపర్ రెగ్యులేటరీ మెకానిజం లేకపోవడం వలన, un-known source of brood stock ఈ రాష్ట్రంలో విస్తృతంగా వ్యాప్తి చెందింది. ఈ un-known source

వల్ల చాలా ఇబ్బందులు ఉన్నాయి. There is a possibility for inbreeding and low quality of seed. దాని వల్ల వచ్చే ఇబ్బందులు ఆక్వా ఫార్మర్స్ మొత్తానికి తెలుసు. There is very low survival rate of that seed and very sluggish growth of that seed and also they are very much disease prone and very high feed conversion ratio ఉండటం వలన రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితులను అనేక సందర్భాల్లో చూడటం జరిగింది. ఇలాంటి illegal practices, un-ethical practices, mal-practices అన్నింటినీ నివారించడానికి, ఆక్వా కల్చర్ సీడ్ బిజినెస్‌లో నాణ్యత, నియంత్రణా చర్యలను అమలు చేయడానికి ఈ చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ ప్రభుత్వం భావించి, ఆక్వా రైతుల ప్రయోజనాలను పరిరక్షించడానికి ఆక్వా కల్చర్ సీడ్ క్వాలిటీ కంట్రోల్ సవరణ చట్టాన్ని ఈ సభకు ప్రతిపాదించడం జరిగింది. ఈ చట్టం ప్రధానమైన లక్ష్యం ఏమంటే, ఆక్వా కల్చర్ సీడ్ బిజినెస్ ఆపరేటర్లు ఎవరైతే ఉన్నారో, వాళ్లందరినీ చట్ట పరిధిలోకి తీసుకొచ్చి లైసెన్సును ఇవ్వడం, accreditation ఇవ్వడం, అలాగే లార్వా పెంపకం ఉన్న హేచరీస్‌కు సంబంధించిన సర్టిఫికేషన్ ఇవ్వడం, క్వాలిటీ సీడ్ విషయంలో ఖచ్చితంగా నాణ్యతా ప్రమాణాలను పాటించే విధంగా చూసేందుకు దీని కోసం ఒక ప్రత్యేక తనిఖీ యంత్రాగాన్ని ఈ డిపార్ట్‌మెంటులో ఏర్పాటు చేసే విధంగా ఈ చట్టం ప్రతిపాదిస్తుంది. అత్యంత ముఖ్యమైన అంశమేమంటే, ఏ రైతూ నష్టపోకుండా ఉండటం కోసం pathogen free seed రావాలి, antibiotic free seed రావాలి, తద్వారా ఈ రాష్ట్రం వెలుపలి నుంచి గానీ, ఇతర దేశాలకు ఎక్స్‌పోర్టు చేసేటప్పుడుగానీ, ఒక మంచి సీడ్ వెళ్లాలి. ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెరిగే విధంగా ఈ చట్టం నియంత్రణా చర్యలను తీసుకుంటుంది. ఈ చట్టంలో 24 అధ్యాయాలను పొందుపరచాము. దీని కోసం రాష్ట్ర స్థాయిలో Special Chief Secretary of Animal Husbandry and Fisheries అలాగే ఫిషరీస్ కమీషనర్ కార్యదర్శిగా ఉంటూ ఒక ఆక్వా కల్చర్ సీడ్ కమిటీని మనము ప్రతిపాదించడం జరిగింది. అలాగే నిర్ణయాలను తీసుకోవడానికి ఒక కమిటీని ఈ చట్టం Constitute చేస్తుంది. అలాగే రాష్ట్ర స్థాయిలో సీడ్ కంట్రోలింగ్ అథారిటీగా మత్స్యశాఖా కమీషనర్ ఉంటారు. జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టరు, ఈ అధికారాలన్నింటిని మానిటర్ చేస్తారు. అలాగే ఫీల్డ్ లెవల్లో కూడా ఒక సీడ్ ఇన్స్‌పెక్టర్‌ని ఫీల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గా నియమిస్తున్నాము. ఈ రాష్ట్రంలో విక్రయించబడిన, విక్రయించదలచిన అన్ని ఆక్వా కల్చర్ సీడ్ నాణ్యతా ప్రమాణాలకు అనువుగా ఉండే విధంగా, వీటన్నింటిని ఈ చట్టం పరిధిలోకి తీసుకురావడం జరిగింది.

అలాగే చాలా ముఖ్యమైన అంశాన్ని ఈ బిల్లులో పొందుపరచాము. అదేమంటే Natural resources లో ఉన్న brood stock ని ఎవరు కూడా ఇల్లీగల్‌గా వేట చేయకుండా, దాని ద్వారా బిజినెస్ చేయకుండా ఈ చట్టంలో కొన్ని నియమనిబంధనలను పొందుపరచడం జరిగింది. తద్వారా సహజ జలవనరులను పరిరక్షించే విధంగా natural brood stock కి ఇబ్బంది రాకుండా, స్థానిక జాతుల జనాభా పెరుగుదలను ప్రోత్సహించే విధంగా ఈ బిల్లులో కొన్ని నియమాలను సైతం పొందపరచాము. సీడ్ క్వాలిటీని మనం టైమ్‌లీ చెక్ చేయడానికి రీజనల్ ఆక్వా సీడ్ యనాలసీస్ ల్యాబోరేటరీని, అలాగే ఒక రెఫరల్ ఆక్వా కల్చర్ ల్యాబోరేటరీని కూడా ఈ ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది. బిజినెస్

ఆపరేటర్స్ అందరూ ఈ చట్టం ద్వారా లైసెన్సులను పొందవచ్చు. It is a onetime licence. రెన్యువల్ చేసుకునే విషయంలో కూడా onetime renewal కు అవకాశమిస్తూ, ఎవరైనా ఈ చట్టాన్ని అతిక్రమించినట్లయితే చట్టబద్ధంగా చర్యలు తీసుకునే విధంగా ఈ బిల్లు అవకాశం కల్పిస్తుంది. ఈ బిల్లుని ఈ సభ ఆమోదించాలని గౌరవ సభ్యులను తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ మంతెన రామరాజు (కలవపూడి రాంబాబు) (SRI MANTENA RAMARAJU) (KALAVAPUDI RAMBABU) (ఉండి): అధ్యక్షా ఇంతకు ముందు మేతల అమ్మకందారులు, మేతలను తయారు చేసే కంపెనీలు మరియు హ్యాచరీస్ మీద నాణ్యతా, నియంత్రణకు సంబంధించిన బిల్లును తీసుకురావడం జరిగింది. ముందుగా ఈ బిల్లును తీసుకొచ్చినందుకు ప్రత్యేకమైన కృతజ్ఞతలను తెలియజేసుకుంటూ, చేపలు, రొయ్యలను ప్రపంచ దేశాలలోనే అత్యధిక శాతం మన దేశం ఉత్పత్తి చేస్తోంది. అగ్రగామిగా ఉన్న ప్రపంచ దేశాలలో మన దేశం రెండవ స్థానంలో ఉన్నందుకు మన రైతులు, మనం గర్వపడాల్సిన విషయం. అదే విధంగా మన రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో ఉండటం, సముద్ర ఉత్పత్తుల్లో సుమారుగా 30 నుంచి 40 శాతం రొయ్యల ఎగుమతి జరుగుతుందని ప్రభుత్వ లెక్కలు ఉన్నప్పటికీ, వ్యక్తిగతంగా నా ఆలోచన ప్రకారం, సముద్ర ఉత్పత్తుల్లో అధిక శాతం సుమారు 60 నుంచి 70 శాతం మన ఆంధ్రరాష్ట్రం నుంచే ఎగుమతి కావడం జరుగుతోంది. దీనికి కారణం ప్రతిరోజు మన రాష్ట్రం నుంచి నాలుగైదు ఇతర రాష్ట్రాలలో ఉన్న ప్రాసెసింగ్ ప్లాంట్లకు మన మెటీరియల్ వెళ్లడం, ఆ మెటీరియల్‌ను ప్రీప్రాసెస్ చేసి ఎక్స్‌పోర్ట్ చేయడం జరుగుతోంది. సదరు విషయంలో మన రాష్ట్రం చూపిస్తున్న లెక్కలు కరెక్టుగా లేవనేది నా అంచనా. మొదటి నుంచి ఈ ఆక్వా రంగానికి ప్రభుత్వం నుంచి పది ఇరవై శాతం మాత్రమే సపోర్టు ఉంటుంది. అయినప్పటికీ ఈ నిరుపేద రైతులందరూ ఎక్కడైతే బీడు భూములు, చౌడు భూములు, శివారు ప్రాంత భూములున్నాయో, ఆ భూములలో ఆక్వా కల్చర్ నిమిత్తం వాడే వాటర్ మొత్తం వ్యవసాయ రంగంలో వేస్ట్ అయ్యి సముద్రంలో కలుస్తున్న నేపథ్యంలో చాలా చోట్ల కల్చర్ చేసి డెవలప్ చేయడం జరిగింది. రైతులకు ఈ బిల్లు.. ఏదైనా ఒక చట్టం చేసినప్పుడు ఆ చట్టం గ్రౌండ్ లెవల్లో ప్రభుత్వం గానీ, ప్రభుత్వ అధికారులు గానీ రియల్‌గా పని చేస్తేనే పూర్తి నియంత్రణ వస్తుంది. ఆల్‌రెడీ మనం అగ్రికల్చర్ విషయంలో చూస్తున్నాము. చాలాచోట్ల ఎరువులు, పురుగు మందుల పరంగా ఎప్పటి నుంచో ప్రభుత్వ నియంత్రణ ఉంది. ఉన్నప్పటికీ రైతుల్లో చాలా ఇబ్బందికరమైన వాతావరణం ఏర్పడుతోంది. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని రైతులకు ఏదైతే మేలు జరుగుతుందో, ఆ మేలు జరిగే విధంగా ప్రభుత్వాధికారులు పని చేయాలి. అలాగే ఎఫ్‌డీఓస్‌ని వేయడం జరిగిందని ఇప్పుడే మంత్రిగారు చెప్పడం జరిగింది. వారు పారదర్శకతతో పని చేస్తేనే ఈరోజు రైతులకు మేలు జరిగే పరిస్థితి ఉంటుంది.

మ.12.10

అదే విధంగా ఆక్వా రంగంలో దేశంలోనే మన రాష్ట్రం మొట్టమొదటి స్థానంలో ఉన్నప్పటికి కూడా ఎన్.ఎఫ్.డి.బి. (National Fisheries Development Board) ఏదైతే ఏర్పాటై ఉందో ఆ బోర్డ్ తెలంగాణ రాష్ట్ర పరిధిలోకి వెళ్లడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనే ఆ బోర్డ్‌ను వేయడం జరిగింది. దాన్ని మన రాష్ట్రానికి తీసుకురావడానికి కూడా ప్రభుత్వం ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉంది. దానితో పాటు మన రాష్ట్రానికి ఒక రీజనల్ ఆఫీస్‌తో పాటు హెడ్ ఆఫీస్‌ను అమరావతికి తీసుకురావడానికి ప్రభుత్వం ప్రయత్నించవల్సిన అవసరం ఉంది. అదే విధంగా రైతులు పండించిన రొయ్యల పంట ఏదైతే ఉందో ఆ పంటను రక్షించుకోవల్సిన అవసరం ఉంది. ఆక్వా పంట పండించే దగ్గర ఎక్కువగా సీజనల్ వైరస్ వస్తుంది. Climate variation వచ్చినప్పుడు ఆక్వా సాగుకు వైరస్ రావడం జరుగుతుంటుంది. ఆ సమయంలో అత్యధిక ఆక్వా సాగు రావడం జరుగుతుంది. అందువల్ల పంటను కాపాడుకోవడానికి గానూ ఆక్వా రైతులకు సంబంధించిన ఆక్వా కోల్డ్ స్టోరేజీలతో పాటు ఆక్వా ప్రాసెస్ ప్లాంట్స్ విరివిగా ఏర్పాటు చేయవల్సిన అవసరం ఉంది. ఇప్పటి వరకు కూడా మన దేశం నుండి వెళ్లే ఎగుమతుల్లో 30-40% only Value Added Tax రూపంలో వెళ్లకుండా కేవలం చైనా, వియత్నాం వంటి దేశాలకే ఎగుమతులు జరుగుతున్నాయి. అమెరికా, యూరప్ దేశాలకు డైరెక్టుగా మన రాష్ట్రం నుండే ఉత్పత్తులు ఎగుమతి జరిగితే తప్ప రైతులకు ప్రయోజనం చేకూరదు. అన్నింటినీ ప్రభుత్వం దృష్టిలో ఉంచుకుని ఆక్వా రైతుకు సహకారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

అదే విధంగా గుజరాత్ రాష్ట్రంలోని మెపాడ సముద్ర ప్రాంతంలో ఆక్వా సాగుచేసే రైతులున్నారు. ముఖ్యంగా కొచ్చిన్‌లో అంటే సముద్ర ఉత్పత్తుల్లో తక్కువ శాతం పంటను పండించి వ్యవసాయ రంగంలో ముందు ఉన్నది అప్పట్లో, ఇప్పట్లో కొచ్చిన్‌లోనే. అందుకే అక్కడే సముద్ర ఉత్పత్తులకు సంబంధించిన సంస్థలన్నింటినీ ఏర్పాటుచేయడం జరిగింది. ప్రస్తుతం మనకు కొన్ని ఆఫీస్‌లు ఉన్నప్పటికీ ప్రధాన కార్యాలయాలన్నీ అమరావతి రాష్ట్రానికి తీసుకువచ్చి ఏర్పాటుచేసుకునే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. అదే విధంగా రైతులు చాలా మంది గ్రౌండ్‌లెవెల్‌లో కొన్ని ఇబ్బందులు పడుతున్నారు. చాలా మంది ఇతర ప్రాంతాలు, రాష్ట్రాల నుంచి మన రాష్ట్రానికి వచ్చి రొయ్యలు, చేపలు కొనుగోలు చేస్తున్నారు. తద్వారా పేమెంట్ ఇచ్చే సమయానికి కొనుగోలు చేసిన వ్యక్తులు పేమెంట్ ఇవ్వక ఇబ్బందులు పెట్టి, వారి వారి ప్రాంతాలకు పారిపోవడం జరుగుతోంది. సుమారుగా మన రాష్ట్రంలో ప్రతి సంవత్సరం రూ. 100 కోట్ల వరకు రైతులు నష్టపోవడం జరుగుతోంది. అంటే అంచెలంచెలుగా కొనుగోలు విధానం అనేది జరుగుతోంది. ఏజెంట్ దగ్గర, ట్రేడర్ దగ్గర, ఇతర రాష్ట్రాల్లో గానీ పేమెంట్స్ ఆగిపోయిన కారణంగా చాలా మంది చెప్పుకోలేని పరిస్థితుల్లో చివరకు వాళ్ల ఆస్తులు కూడా అమ్ముకునే పరిస్థితిలో రైతాంగం ఉంది కాబట్టి అందు నిమిత్తం జిల్లాకు ఒక పోలీస్ స్టేషన్ లాంటిది ఏర్పాటుచేసి రైతులు ఇచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించే విధంగా

ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. పేమెంట్ చెల్లించకుండా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వ్యక్తులు ఎవరైతే ఉన్నారో వారికి శిక్ష వేసి, రైతులకు పేమెంట్ వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. మన రాష్ట్రం నుంచి దేశంలోని సుమారు పదహేను రాష్ట్రాలకుపైగా చేపలు, రొయ్యల వర్తకం జరుగుతోంది. ఎగుమతులు జరుగుతున్నాయి. ఆ విధంగా ఎగుమతులు జరిగిన కారణంగా ట్రేడర్స్ పేమెంట్ చేయకపోవడం వల్ల ఇబ్బందులు పడుతోన్న ఆక్వా రైతులకు సంబంధించి పేమెంట్ జరిగే విషయంలో ప్రత్యేకంగా పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటుచేసి, డబ్బులు ఇవ్వకుండా ఇతర రాష్ట్రాలకు పారిపోయిన వ్యక్తులను తీసుకువచ్చి శిక్షించి రైతులకు అందవల్సిన డబ్బు అందించే విధంగా ఈ చట్టంలో ప్రభుత్వం చర్యలు తీసుకునే విధంగా ప్రత్యేకంగా పోలీస్ స్టేషన్స్ ఏర్పాటును పొందుపర్చవల్సిందిగా కోరుతున్నాను. వ్యవసాయంలో వచ్చే వేస్టేజీని వ్యవసాయ అనుబంధ రంగాలకు ఉపయోగించే విధానం ఒకప్పుడు ఉండేది. ఒకప్పుడు వ్యవసాయంలో D.O.R.B. (De Oiled Rice Bran) రైస్ బ్రాన్ అనేది వచ్చేడిది. ఆ విధంగా వచ్చిన రైస్ బ్రాన్ నుంచి ఆయిల్ తీయడం కోసం కూడా కంపెనీలు నడిచేవి. ఈరోజున అటువంటి వేస్ట్ నుంచి ఒకవైపు వ్యవసాయదారులు ఎంతో మందికి ముఖ్యంగా మొక్కజొన్న, తెల్లజొన్న రైతులతో పాటు వ్యవసాయం చేసే రైతులకు సంబంధించిన బైప్రొడక్ట్స్‌ను ఆక్వా రంగ అభివృద్ధికి ఉపయోగించుకుని ఆక్వా పంటను పండించుకుంటున్నారు. అన్ని విధాలుగా ఆక్వా రైతులకు ప్రయోజనం చేకూరే విధంగా ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అదే విధంగా ఫీడ్ యాక్ట్ గురించి కూడా సభలో ప్రస్తావన వచ్చింది.

అధ్యక్షా, ఈరోజున నాకు మాట్లాడే అవకాశం వచ్చింది కాబట్టి ఆ అంశం పైన కూడా నేను మాట్లాడదలిచాను. ఏదైతే ఫీడ్ ఉందో ఆ ఫీడ్‌లో సుమారు పది రకాలుగా మేతలు ఉంటాయి. చేపలకు, రొయ్యలకు పది రకాల మేతలుపెట్టి రైతులు మేపుతారు. రొయ్యలకైతే ప్యాలెట్ రూపంలో ముఖ్యంగా సింకింగ్ ప్యాలెట్ రూపంలో ఒక రకంగా మేపుతారు. చేపల విషయానికొస్తే పది రకాల మేతలు పెట్టి వాటిని మేపడం జరుగుతుంది. ఏదైతే సింకింగ్ ప్యాలెట్ ఉందో ఆ ప్రొడక్ట్‌కు సంబంధించిన బ్యాగ్ మీద ఏయే మోతాదులో వాడాలనే వివరాలైన ప్రోటీన్, ఫైబర్, ఫ్యాట్, యాష్ ఎంత మోతాదు అనే వివరాలను ఉత్పత్తిదారులు వేస్తున్నారు. అలాగే చేపలకు సంబంధించిన మేతలో కూడా ఫ్లోటింగ్ పిల్లెట్స్ నుంచి అలాగే సింకింగ్ పిల్లెట్స్ కూడా వాడతారు. దాని మీద కూడా ప్రోటీన్, ఫ్యాట్, ఫైబర్, యాష్ ఏ మోతాదులో వాడాలనే వివరాలను బ్యాగ్ పైన ఉత్పత్తి సంస్థలు ముద్రిస్తున్నారు. కానీ డి.ఒ.ఆర్.బి. అనేది మేజర్‌గా వైట్ ఫిష్‌కు, ఫంగస్ ఫిష్‌కు ఎక్కువగా వాడే విధానం ఉంది. రైతాంగం అంతా ఎక్కువగా డి.ఒ.ఆర్.బి. వాడతారు. డి.ఒ.ఆర్.బి. సుమారుగా average price every year తీసుకుంటే కేజి రూ. 14/- ల నుంచి రూ. 15/- ల వరకు ధర ఉంటుంది. కానీ ఆ బ్యాగ్ మీద ఎక్కడ కూడా ప్రోటీన్, ఫ్యాట్, ఫైబర్, మావిచర్ ఏ మోతాదులో ఉపయోగించాలనే వివరాలను ముద్రించడం లేదు. అదే విధంగా కంపెనీల వాళ్లు ప్రతి సంవత్సరం రెండు, మూడు దశల్లో రైతులకు ఫార్వర్డ్ బుకింగ్ ద్వారా ఫిష్ ఫీడ్ అమ్మడం జరుగుతుంది. ఆ విధంగా జరిగే ఫార్వర్డ్ బుకింగ్‌లోని రేటు ఏదైతే ఉందో ఉదాహరణకు సుమారుగా ఒక కేజీ ఫీడ్ ధర రూ. 15/- లుగా నిర్ణయించినప్పుడు, ఆ ప్రకారంగా ఒక టన్ను ఫీడ్ ధర

రూ.1.50 లక్షలు ఉంటుంది. ఆ విధంగా ధర ఉన్న ఫీడ్‌ను ఫార్వర్డ్ బుకింగ్ ఫార్మర్ కొంటే కనుక ఆ రోజున ఉన్న మార్కెట్ ధర తగ్గితే **same quality of feed** ఇస్తున్నారని, అదే మార్కెట్ రేటు పెరిగితే మాయిచర్ పెంచడమో, ఫైబర్ పెంచడమో వంటి పనులకు పూనుకుని తద్వారా రైతుకు నష్టం కల్గే విధంగా డి.ఒ.ఆర్.బి. ప్లాంట్స్ ఉన్న చాలా చోట్ల వారి చర్యలు జరుగుతున్నాయి. అదొక్కటే కాకుండా ఈరోజున జి.ఎన్.డి.ఒ.సి. (Groudnut De Oiled Cake), జి.ఎస్. కేక్, కాటన్ కేక్, సన్‌ఫ్లవర్ డి.ఒ.సి. వంటి ప్రొడక్ట్స్ ఏవైతే ఉన్నాయో వాటి మీద మోతాదులు తెలిపే వివరాలు ముద్రించడం లేదు. ఉదాహరణకు జి.ఎస్. కేక్ ధర కేజి రూ. 30/- లు ఉంటుంది. ఆ ధర ఉన్న బ్యాగ్ మీద ఎక్కడ కూడా ప్రొటీన్ శాతం, ఫైబర్, ఫ్యాట్, మాయిచర్ ఎంత అనే వివరాలు ప్రింట్ చేయడం లేదు. రైతులకు అవసరమైన వివరాలు ఏవైతే ఉండాల్సిన అవసరముందో, ఆ వివరాలు బ్యాగ్ పైన ఉండే విధంగా తద్వారా రైతులు నష్టపోకుండా ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

అదే విధంగా ఈరోజున ప్రతి రైతు కూడా పంటకు సంబంధించిన ప్రొడక్షన్ పెంచేందుకు పాటుపడుతుంటాడు. ప్రభుత్వపరంగా కొద్దిపాటి సహాయం అందించినా సుమారు 10-20 శాతం మేరకు ప్రభుత్వం నుంచి సహాయం అందించినా రైతులు ప్రొడక్షన్ పెంచేందుకు కృషి చేస్తుంటారు. రెండు మూడు సంవత్సరాల నుంచి తప్పితే ప్రొడక్షన్ చేయడమనేది పెద్ద ఇష్యూ కాదు. రైతు దగ్గర పంటను పండించే శక్తి ఉంది. తప్పకుండా ప్రొడక్టివిటీ అనేది రైతులు పెంచుతారు. ఆ సామర్థ్యం రైతు దగ్గర ఉంది. అందుకు తగ్గట్టుగా మార్కెట్ ఫెసిలిటీస్ పెంచాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. ఆ బాధ్యత మనందరిపైన కూడా ఉంది. ఈరోజున మనకు అవసరాల కంటే చేపల్లో ఉత్పాదకత ఎక్కువగా ఉంది. కానీ రొయ్యల్లో ఉండదు, లేదు. ఎందుకంటే వైరస్ ఉండటం వల్ల రొయ్య పంటలో మన అవసరాల కంటే ఎక్కువగా పండించలేకపోతున్నాం, అవసరానికంటే తక్కువే మనం పండించగల్గుతున్నాం. చెరువుల్లోనైతే చేపల ఉత్పాదకతలో అవసరానికంటే మనం ఎక్కువగా పండించడం వల్ల ఈరోజున ఫంగస్ ఫిష్ ఫార్మర్స్ విరివిగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నారు. సుమారుగా గత మూడు సంవత్సరాల నుంచి కేజీ సైజ్ చేపను రూ.60/- లకు అమ్ముతుండగా ఈరోజున ఒక ఫీడ్ ధర సుమారుగా రూ. 40/- లు ఉంది. ఇంచుమించుగా ఫ్లోటింగ్ పిల్లెట్ ధర కేజీ ఒక్కింటికి రూ. 35/- లు ఉంది. అటువంటిది ఫీడ్ ధర టన్ను రూ. 1.60 లక్షల నుంచి రూ. 1.80 లక్షల వరకు ఉంటుంది. ఆ విధంగా In time లో మార్కెటింగ్ దొరక్కపోతే కనుక చివరకు రూ. 2.50 లక్షల వరకు కూడా టన్ను ఫీడ్ ధర పోతుంది. ఆ విధంగా లెక్కలేసుకుంటే ప్రొడక్షన్ కాస్ట్ పెరుగుతుంది. చివరకు అమ్మే సమయానికి కేజీ నుంచి కేజీన్నర మేరకు రొయ్యలు అమ్మితే రూ.60/- ల నుంచి రూ. 70/- ల వరకే ధర పలుకుతుంది. తద్వారా రైతులు చాలా ఇబ్బందులు, నష్టాల్లో ఉన్నారు. గతంలో విద్యుత్తు యూనిట్ ధర రూ. 3.75 పైసలు ఉన్న సమయంలో ముఖ్యంగా 2018వ సంవత్సరంలో యూనిట్ విద్యుత్తు ధర రూ.2/- లకే ఆనాటి ప్రభుత్వం రైతులకు సరఫరా చేసేడిది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత కూడా అదనంగా మరో యాభై పైసలిచ్చి మొత్తం పవర్‌ను సబ్సిడీ క్రింద రైతులకు విద్యుత్తును సరఫరా

చేస్తోంది. అటువంటి సహాయం ఈ ప్రభుత్వ హయాంలో రైతులకు జరుగుతోంది. ప్రభుత్వ సహాయం అంటూ ఉంటే అదొక్కటే రైతాంగానికి కనిపిస్తోంది కాబట్టి గతంలో అంటే 2018లో 05.09.2018వ తేదీన రూ.1.75 పైసల చొప్పున విద్యుత్తును యూనిట్ ధరగా ప్రభుత్వం నిర్ణయించి రైతులకు అందించడం జరిగింది. ఆ తరవాత అదనంగా మరో యాభై పైసలు కలిపి మొత్తం యూనిట్ విద్యుత్తు ధర రూ. 2.25 పైసలకు రైతులకు సరఫరా చేయడం జరిగింది.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా..

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మంత్రి గారూ.........

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా, గౌరవ సభ్యులు సిస్టమ్స్, ప్రొసీజర్స్ గురించి అంతా బాగానే చెబుతున్నారు గానీ కొన్ని వాస్తవాలను అవాస్తవంగా చెబుతున్నారు. ప్రతిపక్షం రైతులకు సంబంధించిన ప్రకటనలు ఎప్పుడు చేసిందంటే కేవలం ఎలక్షన్స్‌కు ముందే. అంటే పాలించిన ఐదు సంవత్సరాల పాటు రైతులను పట్టించుకోలేదు గత పాలకులకు ఎన్నికలకు ముందు మాత్రమే రైతుల పట్ల ప్రేమ పుట్టుకు వచ్చింది. ఐదు సంవత్సరాల పాటు వాళ్లను పట్టించుకున్న పాపాన పోలేదు. వాళ్లు ప్రస్తుతం ప్రస్తావిస్తోన్న స్కీమ్స్ అన్నీ 2019 ఫిబ్రవరి మాసం నుండే మొదలవుతాయి. 2014 నుండి 2019 ఫిబ్రవరి మాసం వరకు వాళ్లకు ఏదీ గుర్తుకు రాదు, కరెక్టుగా ఎన్నికలకు రెండు నెలల ముందు మాత్రం ప్రతి స్కీమ్ గుర్తుకు వచ్చింది. అందులో పసుపు కుంకుమ, రొయ్యల పెంపకం, కరెంటు ఛార్జీలు వగైరా వన్నీ వాళ్లకు గుర్తుకు రావడం జరిగింది. కానీ ఏ ఒక్క స్కీమ్‌కు కూడా బడ్జెట్‌లో కేటాయింపులనేది జరగలేదు, ఉండదు. ఏ ఒక్క స్కీమ్‌కు కూడా బడ్జెట్‌లో నిధుల కేటాయింపు అనేది ఉండదు. అన్ని స్కీమ్స్‌ను వారి హయాంలో, చివర్లో మొదలుపెట్టడం జరిగింది. వాళ్లు మొదలుపెట్టి మిగిల్చిన స్కీమ్స్‌ను మళ్లీ మేం అన్నింటినీ తిరిగి తోడి వాటికి నిధులు కేటాయించుకోవడం, పెండింగ్ బిల్లులను చెల్లించడమే ప్రస్తుతం జరుగుతోంది. ఇదే పని మీద మా ప్రభుత్వం ఉంది. గౌరవ సభ్యులు ప్రస్తావించినట్టుగా రైతులకు సంబంధించిన విద్యుత్తు రేటు అంశాన్ని విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): రామరాజు గారూ, మాట్లాడండి.

శ్రీ మంతెన రామరాజు(కలవపూడి రాంబాబు) (SRI MANTENA RAMARAJU) (KALAVAPUDI RAMBABU): సార్, నేను రెండూ చెప్పాను. గతంలో ఏమి జరిగింది, ప్రస్తుతం జరిగేది చెప్పాను. ప్రభుత్వం ఇటువంటి బిల్లును సభ ముందు ఆమోదం నిమిత్తం ఉంచినందుకు కూడా నేను కృతజ్ఞతలు తెలియజేశాను. నేను చెప్పిన అంశాల్లో ఏమైనా వ్యత్యాసం ఉంటే కనుక, అవాస్తవాలు ఏమైనా ప్రస్తావించారని గౌరవ మంత్రి గారు అనుకున్నట్లైతే, మరింత పూర్తి సమాచారాన్ని ప్రభుత్వానికి అందజేస్తాను. 05.09.2018వ తేదీన ఆనాటి ప్రభుత్వం జారీ చేసిన జి.వొ. ప్రతిని, ఇప్పటి ప్రభుత్వం జారీ చేసిన జి.వొ. ప్రతిని కూడా జతపరచి గౌరవ మంత్రి గారికి పంపుతాను. జి.వొ. లోని

అంశాలే నేను ప్రస్తావించాను. ఈరోజున ఆక్వా రైతుల వల్ల ప్రభుత్వానికి సుమారుగా ప్రత్యక్షంగా, పరోక్షంగా లబ్ధి చేకూరుతోంది. ఒక్కో ఆక్వా రైతు వల్ల ప్రభుత్వానికి సుమారుగా రూ. 50 వేల వరకు సంవత్సరానికి లాభం చేకూరే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. అన్నింటినీ మనం దృష్టిలో పెట్టుకుని రాబోయే కాలంలో ఎవరైతే రైతులు నష్టపోతున్నారో, నష్టపోయే రైతులను కాపాడేందుకు, వాళ్లకు లాభం చేకూర్చే విధంగా ప్రభుత్వం తోడ్పాటు అందించాలని కోరుతున్నాను. ఉదాహరణకు ఈరోజున బ్రూడ్ స్టాక్ ఉంది.

మ.12.20

బ్రూడ్ స్టాక్ చేప రకాన్ని ఇప్పటికీ అమెరికా నుండి దిగుమతి చేసుకోవలిసి వస్తోంది. మత్స్యశాఖ ఉన్నప్పటికీ 1957 నుండి బంగీ ఫిష్ తప్ప వేరే జాతి చేపరకాన్ని తీసుకు రాలేదని తెలియజేసుకుంటున్నాను.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పేటివన్నీ కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రతిపక్ష నాయకులుగా పనిచేసిన కాలంలో వారు చేసిన పాదయాత్రలో మత్స్యకారులు, ఆక్వా రైతుల కష్టాలు తెలుసుకుని లక్షలాది మంది ప్రజలను కలిసి మేము అధికారంలోకి వచ్చిన తరువాత ఆ కష్టాలను తీర్చగలను అని ప్రకటించిన తరువాతనే అప్పటి ప్రభుత్వానికి ఆక్వారైతులు గుర్తుకొచ్చారు. సెప్టెంబర్ 2018 అనగా సాధారణ ఎన్నికలకు ఐదారు నెలలు ముందు గుర్తుకొచ్చింది. మిగతా స్కీమ్‌లు కేవలం రెండు నెలలు ముందే గుర్తుకు వచ్చాయి. వాటిలో ఏ ఒక్కదానికి కూడా బడ్జెట్ కేటాయింపులు ఉండవు. ప్రభుత్వం ప్రజలకు ఏదైనా మేలు చేయాలనుకున్నప్పుడు ఆ స్కీమ్‌కు సంబంధించిన బడ్జెట్ కేటాయింపులు చేసుకుంటారు. అప్పటికప్పుడు విద్యుత్ కంపెనీల పేరుతో డబ్బు తీసుకువచ్చి పసుపు కుంకుమకు ఖర్చుచేసేది. పౌరసరఫరాల శాఖకు సంబంధించిన కేటాయింపులు తీసుకొచ్చి మరోచోట ఖర్చు చేసే కార్యక్రమం గత ప్రభుత్వం చేసింది. రాష్ట్రంలో ఎక్కడపట్టినా మోసము, దగా ఏంటయ్యా అంటే పసుపు కుంకుమ అంటున్నారు. ఆ స్థాయికి తీసుకువచ్చారు.

(ప్రతిపక్ష నాయకులు తమ స్థానం నుండి లేచి మైకు ఇవ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరారు.)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGAN MOHAN REDDY) : అధ్యక్షా, సభ్యుల మాటలకు ప్రభుత్వం నుండి వివరణ ఉంటుంది. Next it goes to the person once again whose name is in the debate అంతేకానీ చర్చలో పాల్గొంటున్న సభ్యులను కూర్చోపెట్టి నేను ఉన్నానంటూ ఈయన మళ్లా మొదలు పెట్టడం అన్నది ఎంత వరకు సమంజసం ? మా సభ్యులు సరిపోరా నేను మాట్లాడుతానంటుంటే ఎలా? ప్రతిపక్ష పార్టీ నుండి చంద్రబాబు నాయుడు గారినే మాట్లాడమనండి మేము సంతోషపడతాం.

(ప్రతిపక్ష నాయకులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు తమ స్థానం నుండి లేచి మీరు చేసేటివి దగా, మోసాలు మీ దగ్గరా మేము నేర్చుకునేది అన్నారు.)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): దయచేసి కూర్చోండి. రామరాజు గారు మాట్లాడండి.

శ్రీ మంతెన రామరాజు(కలవపూడి రాంబాబు) (SRI MANTENA RAMARAJU) (KALAVAPUDI RAMBABU): అధ్యక్షా, పూర్వం పశ్చిమ బంగాలో H.L.Chaudhary and K.H.Alikunhi జులై 1957వ సంవత్సరంలో Indian Major carp అనే ఒక చేప రకాన్ని తీసుకు రావడం జరిగింది ఇప్పటి వరకు మనకు మరో సీడ్ లేదు. వ్యాధి సోకిన చేపకు వెంటనే ఏ మందులు వాడాలంటే అందుకు ముందుగా మందుల వాడకాలపై రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ చేయాల్సిన బాధ్యత ఉంది. కాబట్టి ముందుగా రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్స్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. వ్యాధి సోకిన చాపలు, రొయ్యలకు పశువులకు వాడే మందులనే వాడుతున్నాం. కానీ చేపలు, రొయ్యలకు సోకే వ్యాధులకు ప్రత్యేకించి మందులు లేవు. నాణ్యమైన సీడ్ ఇవ్వాలంటే ప్రభుత్వ లేబొరేటరీస్ ఏర్పాటు అవసరం. 2018వ సంవత్సరంలో సుమారు రూ.2.00 కోట్లతో ఎల్‌జీఎంసీ, జీజీఎంఎస్, పీజీఆర్ లేబొరేటరీస్ శ్రీ వేంకటేశ్వర వెటర్నరీ యూనివర్శిటీ ద్వారా ఉండి కేవీకెలో ఏర్పాటుచేయడం జరిగింది. అక్కడ కూడా ఏవిధమైన మందులు, మ్యాన్ పవర్ లేదు. ప్రభుత్వ లేబొరేటరీస్‌ను భీమవరం, ఏలూరు, ఆకివీడులలో ఉన్నప్పటికీ ఎక్కడా ప్రొటీన్, ఫ్యాట్ చెక్ చేయడానికి వీలుగా లేవు. ప్రైవేట్ లేబొరేటరీస్‌పై ఆధారపడవలసి వస్తోంది. చేపల మేత విత్తనాలు, విక్రయదారులు, సీడ్ విక్రయదారులతో పొల్యూట్ అయినట్లైతే ఆక్వా రైతులకు మరెక్కడా న్యాయం జరిగే పరిస్థితి ఉండదు. కాబట్టి వెంటనే రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్స్‌ను ప్రారంభించాలి. అందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాల్సిందిగా తమద్వారా కోరుతున్నాను. ఆక్వా సాగుబడికి స్వచ్ఛమైన నీరు కావాలి. అందుకు పోలవరం ప్రాజెక్టు పూర్తయి నీరు అందితే కృష్ణా, పశ్చిమ గోదావరి డెల్టాలో శివారు ప్రాంతానికి సాగు నీరు అందించే అవకాశాలు ఉన్నాయి కాబట్టి దానిపై కూడా దృష్టి సారించాలని కోరుకుంటున్నాను. ప్రస్తుతం ఆక్వాసాగుకు సముద్రములో కలిసే డ్రైన్ వాటర్‌ను వాడుకుంటున్నారు. పంటల సాగుబడికి ఇచ్చే నీరు ఆక్వా సాగుకు కూడా అందించాల్సిందిగా ప్రభుత్వాన్ని తమద్వారా కోరుతున్నాను. నాణ్యా మైన చేపలు ప్రపంచ దేశాలన్నింటికీ అత్యధికంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండే చేరుతున్నాయి. చేపలు దిగుమతి దారులుకు చేరే సమయం కనీసం 36 గంటలు పడుతుంది ప్రాసెసింగ్ సెంటర్స్ మన రాష్ట్రంలోనే ఏర్పాటు చేసినట్లైతే క్వాలిటీని కూడా పెంచినట్లౌతుంది. కోవిడ్ కారణంగా ఎగుమతులు తగ్గి చేపలు, రొయ్యల ధరలు తగ్గాయి. ప్రభుత్వ జోక్యంతో కొంత మేరకు ధరల తగ్గుదలను నియంత్రించినప్పటికీ మ్యాన్ పవర్‌తో ఆధారపడిన పరిశ్రమ చేపల పరిశ్రమ. కోవిడ్ ప్రభావంతో నష్టపోతున్నందుకు ప్రభుత్వం ముందుకు వచ్చి కనీస మద్దతు ధర కేజీ చేప రూ.115 గా నిర్ణయించడం జరిగింది అయినప్పటికీ కిలో చేప ధర రూ.80 లకే విక్రయించడం కూడా జరిగింది. ఇటీవల సంభవించిన వరదలు, తఫానుల కారణంగా కొల్లేరు ప్రాంతంలోని చేపలు, రొయ్యల చెరువుల సాగుదార్లు

నష్టపోయారు, వారికి కూడా ప్రభుత్వం సహాయం చేయవలసిందిగా ప్రభుత్వాన్ని తమద్వారా కోరుకుంటున్నాను. అక్కడ వారంతా రుణాలు పొందుతారు కానీ బీమా చేయరు ఎందుకంటే బీమా చేసినప్పటికీ రైతులకు బీమా సొమ్ము అందని సందర్భాలు చాలా ఉన్నాయి. ఎందుకంటే బీమా కంపెనీ ప్రతినిధి వచ్చి చూసి వ్యాధితో చేప చనిపోయినట్లు గుర్తించే సమయంలోగా చనిపోయిన చాపను బయటకు తీయకుండా అక్కడే ఉంచినట్లైతే చెరువులోని మిగిలిన చేపలు కూడా చనిపోతాయి. అందువల్ల బీమా పొందేందుకు ఏ ఆక్వా రైతుకు అవకాశం లేదు. కొల్లేరు, కైకలూరు, దెందులూరు, ఉంగుటూరు, ఏలూరు ప్రాంతంలో సుమారు 10వేల ఎకరాలు ముంపుకు గురి అయిన కారణంగా చాలా మంది ఆక్వా రైతులు నష్టపోయారు.

మ.12.30

దానికి కారణం కొల్లేరులోని కాంటూర్‌లో కొన్ని చెరువులు తవ్వారు. ఎప్పుడో జలగం వెంగళ్రావుగారి సమయం నుంచీ కూడా అక్కడ చేపల చెరువులు ఉండటం జరిగింది. సుమారుగా 1965-66 తరవాత అత్యధిక వర్షపాతం అక్కడ నమోదవ్వడం జరిగింది. 1965 సమయంలో కొల్లేరు కాంటూర్‌లో 10.5టిఎంసీల వాటర్ వచ్చింది. తరవాత ఇప్పుడు 11.7టిఎంసీలు, అంటే ఇంచుమించుగా 1.2 అదనంగా వచ్చింది. అందుకనే రైతులు కూడా మునిగిపోవడం జరిగింది. (బెల్) అదేవిధంగా ఉప్పుటేరు కూడా ప్రక్షాళన చేయాల్సిన పరిస్థితి ఉంది. అక్కడ రైతులందరూ బాగుండాలంటే, అక్కడ మొన్న రైల్వే వాళ్లు బ్రిడ్జిను కట్టారు. అంటే దానికీ ఈ బిల్లుకు సంబంధం లేదు గానీ ఆక్వాకు సంబంధం ఉంది కాబట్టి చెబుతున్నాను. అక్కడ 40 X 40 పిల్లర్స్‌తో డ్రెయిన్స్ వేయటం వల్ల ఇన్‌ఫ్లో వెళ్లడం లేదు. ఆక్వా రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని, మాకు ఇంకొక్కసారి అవకాశం ఇవ్వండి. ఆక్వా రైతుగా నాకు కూడా కొంత అనుభవం ఉంది. అనుభవంలో నేను కూడా దీంట్లో షేర్ చేసుకొని రైతులకు మేలు జరిగేవిధంగా, పారదర్శకతతో ప్రభుత్వం, అధికారులు వందకు మూడు వందల శాతం చేస్తేనే ఈ బిల్లు వలన ఉపయోగం ఉంటుంది లేకపోతే చాలా కష్టం. ఇందాక కూడా చెప్పడం జరిగింది. వ్యవసాయంలో ఈరోజుకి కూడా పెస్టిసైడ్స్ క్వాలిటీ లేవు. డ్రగ్ కంట్రోల్ ఉంది, డ్రగ్ ఇన్‌స్పెక్టర్స్ ఉన్నారు, దీనికి సంబంధించిన అధికారులు ఉన్నారు, కానీ ఎరువుల్లో క్వాలిటీ లేదు. ఈరోజు రైతు భరోసా కేంద్రాలు ప్రతి గ్రామంలో పెట్టడం జరిగింది. అదేవిధంగా వీటికి సంబంధించి మండలానికి ఒక PCR, LCMS Labs పెట్టాలి. ఆక్వా రంగం ఉన్న ఏరియాల్లో ఎవరికీ కూడా అందుబాటులో ల్యాబ్స్ ఉండవు. కాబట్టి తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఈ ఆక్వా రంగాన్ని ఇంకా ముందుకు తీసుకెళ్లడానికి రైతులు కూడా సంసిద్ధంగా ఉన్నారు. వారికి కావలసిన మౌలికవసతులు, రోడ్లు, కరెంటు ఏర్పాటుచేయాలి. రైతులకు ఉచిత విద్యుత్ కనీసం ఆరు నెలల ఇచ్చేందుకు ట్రాన్స్‌ఫార్మర్లు ఇవ్వలేకపోతున్నాము. గతంలో కూడా కొంచెం సమస్య ఉండేది. ఈమధ్య కాలంలో ఇంకా పెరిగింది. ట్రాన్స్‌ఫార్మర్ల కొరకు అప్లికేషన్ పెట్టుకున్న తరవాత ఇన్‌టైంలో ఇవ్వలేక సెకెండ్ హేండ్ అంటే ఒకసారి వాడేసిన ట్రాన్స్‌ఫార్మర్ తీసుకొచ్చి ఆక్వా రైతులకు పెడుతున్నారు. ఆక్వాలో ప్రాన్‌కు విపరీతమైన

ఆక్సిజన్ కావాలి. ఆ ఆక్సిజన్ ఏరియాలో తిరిగితే గానీ రొయ్య ఉండదు. లేకపోతే జనరేటర్ మీద వెళ్లాలి. ఇవాళ డీజిల్ ధర కూడా చాలా ఎక్కువగా ఉంది కాబట్టి జనరేటర్ మీద రైతు పండిస్తే వచ్చే డబ్బులు వాళ్లకు సరిపోవు, పైగా రొయ్యల పంటకు పూర్తిస్థాయిలో ఎక్కడా కూడా గ్యారంటీ లేదు. ఇదేదో షాపుకెళ్లి ఒక లాటరీ టిక్కెట్టు కొనుక్కుంటే తగిలితే అదృష్టం, తగలకపోతే అన్నట్టు. ఇందులో Excess Rate 20 to 30 percent కూడా లేదు. ఎప్పటినుంచో అంటున్నాను, అప్పుడు కూడా అన్నాను. అందరూ ఇలానే చేస్తున్నారు, ఒక ట్రిప్పు పోయినా ఒక ట్రిప్పు పంట వస్తుందనే ఆశతో రైతులు చేస్తున్నారు. కాబట్టి ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని, (బెల్) బ్యాంకు రుణం తీసుకున్నప్పుడు కూడా మార్టుగేజ్ చార్జీలు ఎక్కువ తీసుకోవడం జరుగుతోంది. అదేవిధంగా రైతులందరం కూడా agriculture allied sector లో ఉన్నాము. దీనికి ఇన్‌కం ట్యాక్స్ కూడా కడుతున్నాము, మనకు NFDB (National Fisheries Development Board) Funds కూడా బోలెడు ఉన్నాయి, కాబట్టి సెంట్రల్ గవర్నమెంట్ ఆఫీస్‌ను ఇక్కడికి తీసుకొచ్చి...

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ మంతెన రామరాజు (కలవపూడి రాంబాబు) (SRI MANTENA RAMARAJU) (KALAVAPUDI RAMBABU): థ్యాంక్యూ సార్. ఈ రంగాన్ని ఇంకా ముందుకు తీసుకెళ్లాలని, కాకపోతే పారదర్శకతగా చేస్తేనే గానీ ఇది పూర్తి స్థాయిలో అవ్వదు అని మీద్వారా తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): కొట్టు సత్యన్నారాయణగారు.

(గౌరవ మంత్రివర్యులు డా. సీదిరి అప్పల రాజు మాట్లాడుతూ చిన్న క్లారిఫికేషన్ చెబుతానని గౌరవ సభాపతిని అవకాశం అడిగారు)

మీ రిప్లైలో లాస్ట్‌లో చెప్పొచ్చు.

శ్రీ సీదిరి అప్పల రాజు (SRI SEEDIRI APPALA RAJU): అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడిన మాటలు ఒక చక్కటి సాక్ష్యం. గౌరవ సభ్యులు మాట్లాడిన అంశాలు, ఇదేదో ఈరోజే ఆయన అనుకున్న అంశాలు కాదు. కొన్ని సంవత్సరాలుగా, కొన్ని దశాబ్దాలుగా ఆయన మనసులో ఉన్న ఆలోచనలను, గత ప్రభుత్వంలో ఇలాంటివి చేస్తే బాగుండేమో అన్న ఆలోచనలను ఈరోజు ఆయన ఒక ప్రెజెంటేషన్ రూపంలో చెప్పారు. చాలా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఆయన చెప్పిన కొన్ని అంశాలను, ఈరోజు ఆక్వా రంగానికి ఈ ప్రభుత్వం చేస్తోన్న ప్రయోజనాలను ఒకసారి reiterate చేస్తాను. అత్యంత ప్రధానమైనది whatever the State of the affair. ప్రస్తుతమున్న ఆక్వా బిజినెస్ ఏదైతే ఉందో ఇప్పటివరకూ జరిగినది it is entirely depends on Sheer Private Entrepreneurship. ఇంతవరకూ ఏ ప్రభుత్వం కూడా ఆక్వా రంగానికి సహాయం చేస్తున్నట్టు గాని,

ప్రాపర్గా మానిటర్ చేస్తున్నట్టు గానీ గతంలో ఎప్పుడూ లేదు. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్మోహన్రెడ్డి అనే ఒకే ఒక వ్యక్తి రూ.720కోట్లు ఎలక్ట్రిసిటీ సబ్సిడీ రూపంలో ఇచ్చి ఈరోజు ఈ ఆక్వా రంగానికి ప్రాణాలను నిలబెట్టే అవకాశం ఇచ్చారు.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అలాగే కొవిడ్ సమయంలో కూడా ఎంఎస్పి అనౌన్స్ చేసిన ఏకైక రాష్ట్రం మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. అసలు దేశం మొత్తం తీసుకోండి. కొవిడ్ సమయంలో అన్ని రంగాలు కూడా కుదేలు అయిపోయాయి. దేశం మొత్తం మీద, ప్రపంచం మొత్తం మీద నష్టపోని రంగం ఏదైనా ఉందీ అంటే ఆంధ్రప్రదేశ్లోని ఆక్వా రంగమే. అన్ని రాష్ట్రాల్లో కాదు, ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఆక్వా రంగం మాత్రమే కొవిడ్ పరిస్థితిని సైతం తట్టుకుని నిలబడగలిగింది అంటే కేవలం జగన్మోహన్రెడ్డిగారి ముందు చూపేనని ఈ సందర్భంగా సభ దృష్టికి తీసుకొస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, గౌరవ సభ్యులు ఒక మంచి మాట చెప్పారు. ఈ బిల్లు చేస్తున్నారు చాలా బ్రహ్మాండంగా ఉంది, దీనిని అమలుచేయటానికి గ్రౌండ్ లెవల్లో అవసరమైన సిబ్బంది ఉన్నారా లేదా అని అడిగారు. ఇలాంటి ఇబ్బందులు రాకూడదనే గౌరవ ముఖ్యమంత్రిగారు రాష్ట్ర వ్యాప్తంగా అగ్రికల్చర్, ఆక్వా, యానిమల్ హజ్బెండరీ వీటన్నిటినీ ఇంటిగ్రేట్ చేస్తూ రైతు భరోసా కేంద్రాలు అని ఒక గొప్ప బ్రహ్మాండమైన వ్యవస్థను తీసుకొచ్చారు.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఈ రైతు భరోసా కేంద్రాలలో గతంలో ఉన్న ఫిషరీర్ డెవలప్మెంట్ ఆఫీసర్స్కు అదనంగా 725మంది విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్లను ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రిక్రూట్మెంట్ చేశాము. గ్రౌండ్ లెవల్లో వాళ్లకు ఇచ్చిన టాస్క్లు, అసైన్మెంట్లు చాలా బ్రహ్మాండంగా చేస్తున్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రియల్ టైం మానిటరింగ్ జరుగుతోంది. VFA's (Village Fisheries Assistants) కాకుండా క్వాలిటీ ఫీడ్, క్వాలిటీ సీడ్, సర్టిఫైడ్ ఫీడ్ అండ్ సీడ్ సప్లై చేయటానికి, అక్కడే కొనుగోలు అమ్మకాలు జరిగే విధంగా మనం కార్యాచరణ చేయటం జరిగింది. ఆంధ్రప్రదేశ్లో ప్రవేశపెట్టిన రైతు భరోసా కేంద్రాలు భవిష్యత్తులో దేశానికి దిక్సూచిగా మారబోతున్నాయని చెప్పడానికి ఇదొక నిదర్శనం.

మరో ముఖ్యమైన అంశం. చాలా చోట్ల ల్యాబ్స్ లేవు, ఈ ఫీడ్, సీడ్ను తనిఖీ చేయటానికి అవసరమైన ఇన్ఫ్రాస్ట్రక్చర్ లేదు అని గౌరవ సభ్యులు ఈ సభ దృష్టికి తీసుకొచ్చారు. దీనిని సైతం గౌరవ ముఖ్యమంత్రిగారు అడ్రెస్ చేయటానికి ఈ రాష్ట్రంలో ఉన్న తొమ్మిది కోస్టల్ జిల్లాలలో 35 ఇంటిగ్రేటెడ్ ఆక్వా ల్యాబ్స్ను మనం నెలకొల్పుతున్నాం.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అలాగే అక్కడ Research and Development Centres లేవు అని చెప్పారు. Research and Development Centres లేవు అనేది వాళ్లకూ తెలుసు. దీనిని అడ్రెస్ చేయటం కోసం మనం ఒక ఫిషరీస్ యూనివర్సిటీని నెలకొల్పేందుకు మరొక బిల్లును కూడా ప్రవేశపెట్టబోతున్నాము. ఫిషరీస్ యూనివర్సిటీకి అటాచ్డ్‌గా ఒక ఇంక్యుబేషన్ సెంటర్, ఒక నాలెడ్జ్ హబ్, ఒక Research and Development Centreను కూడా నెలకొల్పేందుకు ఈ రాష్ట్రంలో ఉన్న ఆక్వా రంగం మరింత సుస్థిరమైన అభివృద్ధి సాధించాలని గౌరవ ముఖ్యమంత్రిగారు అనుమతి ఇవ్వటం జరిగిందని కూడా ఈ సభ దృష్టికి తీసుకొస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, ఈ రంగంలో ఉన్న అన్ని ఇబ్బందులను అధిగమించడానికే AP State Aqua Development Authority followed by Aqua Culture Seed Act and Aqua Culture feed Act అని ఈ సభకు తీసుకురావడం జరిగింది.

అధ్యక్షా, చాలా ముఖ్యమైన మాట గౌరవ సభ్యులు తెలియచేశారు. ఈ రాష్ట్రంలో సుమారుగా 41లక్షల టన్నుల ఆక్వా ఉత్పత్తి సంవత్సరానికి వస్తుంటే దీనిలో కేవలం 4.36లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే మన రాష్ట్రంలో వినియోగిస్తున్నాము. కొవిడ్ పరిస్థితులు మనకు చాలా మంచి పాఠాలు నేర్పించాయి, domestic marketing improve అయితే తప్ప రైతుకు లాభం జరగదు అన్న విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు ముందే గుర్తించి ఈ రాష్ట్రంలో domestic marketing, domestic consumption ను ఇంప్రూవ్ చేయటానికి సుమారు 145 ఆక్వా హబ్స్‌ను రాష్ట్ర వ్యాప్తంగా మంజూరు చేశారని ఈ సభ దృష్టికి తీసుకొస్తున్నాను.

మొన్ననే World Fishermen Day నాడు 20 ఆక్వా హబ్స్‌కు శంకుస్థాపన కూడా చేశారన్న విషయాన్ని కూడా గౌరవ సభ్యుల దృష్టికి తీసుకొస్తున్నాను. ఈ ఆక్వా హబ్‌లకు అనుసంధానంగా ప్రతి రైతు భరోసా కేంద్రం పరిధిలో జనతా బజార్లను పెట్టడం... గౌరవ ముఖ్యమంత్రిగారు ఆలోచన చెబుతూ ఉంటేనే నాకు goose bumps వస్తున్నాయి. జనతా బజార్లతో రేపు పొద్దున్న రూరల్ ఎకానమి ఎలా ఉంటుందనేది మనం ఒకసారి ఊహించుకోవచ్చు.

అలాగే మరో ముఖ్యమైన అంశం. ఆక్వా రైతులందరికీ మనం కిసాన్ క్రెడిట్ కార్డులు అందుబాటులోకి తీసుకొచ్చాం. మరో ముఖ్యమైన అంశం ఈ సభ దృష్టికి తీసుకురావాలి.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మినిస్టర్ గారూ, ఇంకా ఇద్దరు సభ్యులు మాట్లాడేవాళ్లు ఉన్నారు. మీ రిప్లైలో చెప్పొచ్చు.

శ్రీ సీదిరి అప్పల రాజు (SRI SEEDIRI APPALA RAJU): అధ్యక్షా, అయిపోయింది, ఇది వెంటనే తెలియాలని, Brood stock కు సంబంధించిన ఇబ్బందులు ఆయన సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ రాష్ట్రంలో Aquatic quarantine facility at నక్కపల్లి విశాఖపట్టణంలో రూ.36.50కోట్లతో గౌరవ ముఖ్యమంత్రి మంజూరు చేశారు. Now it is ready to float the tenders.

మ.12.40

36 ఎకరాల భూసేకరణ చేశాం, దాని కోసం రూ.36.50 కోట్లు గౌరవ ముఖ్యమంత్రి గారు మంజూరు చేశారు. It is ready for tenders Aquatic Quarantine facility for Onami Shrimp and also Sea bass and Mud crab hatchery మంజూరు చేశారు. Chief Minister sanctioned Rs.23.50crores for Sea bass hatchery & Rs.14.2crores for Mud crab Hatchery. ఇవి గుంటూరు జిల్లా నిజాంపట్నం మండలంలోని పరిశవారిపాలెంలో నెలకొల్పుతున్నాం. Indian Major Carps గురించి చెప్పారు, దీని కోసం గౌరవ ముఖ్యమంత్రి గారు రూ.5.2 కోట్లు మంజూరుచేశారు. దీన్ని పశ్చిమ గోదావరి బాదంపుడి దగ్గర నెలకొల్పుతున్నాం.

వ్యవసాయానికి సంబంధించి విత్తనం వేసిన దగ్గర నుంచి కోత వరకు ప్రతి దశలో గౌరవ ముఖ్యమంత్రి గారు కల్పించుకొని వ్యవసాయాన్ని నిలబెట్టేటట్లుగా ఆక్వా రంగాన్ని, అందులో ఉన్న అన్ని అంశాల్ని కూడా అభివృద్ధి చేయాలని కోరుతున్నాను. మన రాష్ట్రానికి ఆక్వా రంగం అనేది గ్రోత్ ఇంజన్.

వ్యవసాయంలో Double Digit Growth వచ్చిందని గతంలో చంద్రబాబు నాయుడు గారు చెప్పారు. Got 11 per cent Double Digit Growth because of Aqua Industry, ఆక్వా రంగం నుంచి వచ్చిన పెరుగుదలను వ్యవసాయంలో చూపించి ఆనాడు Double Digit Growth అని ప్రతిపాదించారు. ఆక్వా రంగంలో సుమారు 8.7 శాతం Gross value added (GVA) కేవలం ఆక్వా రంగం నుంచి వస్తుంది. దీన్ని సుస్థిరంగా అభివృద్ధి చేయడానికి ఇన్ని స్టెప్స్ తీసుకోవడం జరిగిందని సభ దృష్టికి తీసుకొస్తున్నాను, ధన్యవాదాలు అధ్యక్ష.

శ్రీ కొట్టు సత్యనారాయణ (SRI KOTTU SATYANARAYANA) (తాడేపల్లిగూడెం): గ్రామీణ ప్రాంతాలకు సంబంధించిన ప్రధానమైన బిల్లుపై మాట్లాడడానికి అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అధ్యక్ష. The Andhra Pradesh Animal Feed (Regulation of Manufacture, Quality Control, Sale and Distribution) Bill, 2020 కు సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఎంతో సూక్ష్మదృష్టితో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న 70 శాతం కుటుంబాలు పాడి పరిశ్రమ, పశుసంపద, పశు ఉత్పత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. పశువుల గ్రాసానికి పచ్చికబయళ్లు గతంలో విరివిగా ఉండేవి, ప్రస్తుతం పరిస్థితుల్లో మార్పు వస్తోంది. పశువులపై ఆధారపడిన వారి జీవన స్థితిగతులు అభివృద్ధి వైపు నడవాలంటే, పశువుల మేతకు సంబంధించి అనేక

మోసాలు, కల్తీలతో ఫీడ్ దొరుకుతున్నందున రైతులు నష్టపోతున్నారన్న విషయాన్ని ముఖ్యమంత్రి గారు దృష్టిలో పెట్టుకొని మంచి పోషకాలతో ఉన్న ఫీడ్‌ను సరఫరా చేయాలనే ఉద్దేశంతో ఈ బిల్లు తీసుకువచ్చారు.

మన రాష్ట్రంలో 46 లక్షల ఆవు సంపద, 64 లక్షల గేదెల పశు సంపద 1.76 కోట్ల గొర్రెలు, 56 లక్షల మేకలు 10.75 కోట్లు కోళ్లు, వీటిపై లక్షలాది కుటుంబాలు ఆధారపడి ఉన్నాయి. పాలు, మాంసం ఉత్పత్తిలో మన రాష్ట్రం నాల్గవ స్థానంలో ఉంటే, కోడిగుడ్లకు సంబంధించి మొదటి స్థానంలో ఉంది, దీని నుంచి సుమారు రూ.52,397 కోట్ల ఆదాయం GSDPలో కలుస్తుంది. ఇంతటి విలువైన పశు సంపదను బాధ్యతాయుతంగా పోషించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్న విషయాన్ని ముఖ్యమంత్రి గారు గుర్తించి ఈ పశు మేతల నియంత్రణ చట్టం-2020 ని తీసుకొచ్చి రైతులకు చాలా ఉపయోగపడేలాగా ప్రభుత్వం ఆలోచన చేసి బిల్లు పెట్టింది.

మార్కెట్‌లో అనేక రకాలైన నాసిరకాలకు సంబంధించి ఫీడ్ లభిస్తుంది. ఏదైతే బ్రాండ్ ప్రముఖంగా ఉంటుందో దానికి ఇష్టమొచ్చినట్లు రేట్లు నిర్ణయించి రైతులకు అమ్మే పరిస్థితులు ఉన్నాయి. దీనివల్ల కల్తీ ఎరువులు పశువులకు ఫీడ్ చేయడం వల్ల, పశువులకు సంబంధించిన ఉత్పత్తుల్లో కూడా కల్తీల ప్రభావం ఉండడం, ఆయా ఉత్పత్తులను మానవాళి ఉపయోస్తే, మనుషుల ఆరోగ్యంపై ప్రభావం ఉంటుందన్న విషయాన్ని గ్రహించి Feed Regulations ను తప్పనిసరిగా పాటించేవిధంగా ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది.

ముఖ్యంగా పశు మేత తయారుచేసేటప్పుడు వాటిలో కలిపే ముడి పదార్థాలకు సంబంధించిన పోషక విలువల శాతం పొందుపరచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పశువులకు వేసే మేతలో తేమ 14 శాతంలోపు కచ్చితంగా నిర్వహించాలి. 14 శాతం దాటితే Aflatoxin అనే విష పదార్థం అభివృద్ధి చెంది, ఆ పదార్థాలను ఉపయోగించే మనుషులపై కూడా ప్రభావం పడుతుందని నిపుణులు చెబుతున్నారు. పశువులకు వేసే మేతలో 14 శాతంలోపు తేమను కంట్రోల్ చేసి ఫీడ్ ఇవ్వాలి. దాణా తయారీదారులు కచ్చితంగా రెగ్యులేషన్స్ పాటిస్తే గ్రామీణ ప్రాంతాల్లో పశువులపై ఆధారపడిన కుటుంబాలకు మేలు జరుగుతుంది. ఆ ఉత్పత్తులను మనం ఉపయోగిస్తున్నాము. కనుక మనకు కూడా అన్ని రకాలుగా మేలు జరుగుతుంది.

లక్షలాది కుటుంబాలు, నూటికి డెబ్బై శాతం మంది గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయంపై ఆధారపడిన జీవిస్తున్నారు. ప్రతి కుటుంబం కూడా చేదోడు వాదోడుగా ఉంటాయని పశువులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. రైతుల దగ్గర పశు సంపద తక్కువగా ఉన్నా, సాగుచేసే రైతులు, భూమి లేని రైతు కుటుంబాలు, కౌలుదారులు పశు సంపదపై ఎక్కువగా ఆధారపడిన వారు ఉన్నారు. పశు మేతకు సంబంధించి సరైన ధరకు, సరైన పోషకాలతో ఉన్న ఫీడ్ లభించినట్లైతే వాటిని ఉపయోగించి పశు పోషణ చేయడం వల్ల కొంత లబ్ధి చేకూరుతుంది ఆ కుటుంబాల ఆదాయం

పెరుగుతుంది, వారికి అన్ని రకాలుగా మేలు జరుగుతుందనేది ఈ బిల్లులో ఉన్న ప్రధాన అంశాలు. దీనివల్ల నాణ్యమైన, పోషక విలువలతో కూడిన దాణా తయారుచేయగల్గుతాం, తక్కువ ధరకు దాణా లభిస్తుంది, కల్తీని నిర్మూలించడానికి అవకాశం ఉంటుంది, నాణ్యమైన పశు ఉత్పత్తులను తయారుచేయడానికి అవకాశం కలుగుతుంది. రైతుల ఆదాయాన్ని పెంచడానికి అవకాశం ఉంటుంది. దాణా యూనిట్లను రైతు భరోసా కేంద్రాల ద్వారా ఏర్పాటు చేసి ఆ గ్రామాల్లో ఉన్న నిరుద్యోగ యువతకు ఆదాయ వనరుగా ఏర్పాటుచేసినట్లైతే అన్ని రకాలుగా బాగుంటుందన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఆలోచించాల్సిందిగా కోరుతున్నాను.

దాణా తయారీ కర్మాగారాలు Co-operative Sector లో అభివృద్ధి పరిస్తే బాగుంటుంది. పాలు ఉత్పత్తి చేసే రైతాంగ పొట్టగొట్టి Co-operative Sector ను గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. వారి స్వార్థానికి రాష్ట్రంలో ఉన్న Co-operative Milk Societies ను నిర్వీర్యం చేశారు. వారి కంపెనీలను వృద్ధి చేసుకోడానికి రాష్ట్ర ప్రజల్ని తాకట్టు పెట్టిన ప్రభుత్వాన్ని మన ఆంధ్రప్రదేశ్‌లో చూశాం. అటువంటి పరిస్థితుల నుంచి ముఖ్యమంత్రి గారు ఎంతో దూరదృష్టితో ఆలోచన చేసి, ప్రపంచానికి ఆదర్శవంతమైన గుజరాత్ రాష్ట్రంలో Milk Growers Co-operative Societies, Amul form ను మన రాష్ట్రానికి తీసుకొచ్చి, స్థానికంగా ఉన్న డెయిరీలు రైతులకు ఇస్తున్న రేట్లకు ఒక లీటర్‌కు రూ.5 నుంచి రూ.8 వరకు రేట్లు పెంచి ఇప్పించే ఏర్పాటు చేయడం వలన ఈ రాష్ట్రంలో దోపిడి ఏ స్థాయిలో ఉందో, గత ప్రభుత్వం ఐదేళ్లు రైతుల్ని ఎంత పెద్దయెత్తున మోసం చేశారో ఈరోజు ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయం వల్ల రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు. దాణాకు సంబంధించి నిరంతరం నిఘా పెట్టి, దాణాను తయారుచేసే వాటిల్లో యువతకు శిక్షణ ఇచ్చి, ప్రయివేట్ సెక్టార్‌లో చేసుకునే వారిని కంట్రోల్ చేయడానికి ఈ బిల్లు ఎంతో ఉపయోగపడుతుందని నేను భావిస్తున్నాను.

మ.12.50

60శాతం పశుగ్రాసం మీద ఆధారపడ్డాం. ఎక్కడా పశుగ్రాసం కనపడటంలేదు, జనవరి నుంచి జూన్ వరకు పశుగ్రాసం దొరకదు, జూన్ నుంచి డిసెంబర్ వరకు పశుగ్రాసం గ్రామాల్లో కొంతవరకు దొరకుతుంది. గతంలో పచ్చిక బయళ్లకు కొంత ఏరియా వదిలేసేవారు. ఆ ఏరియాల్లోకి ప్రతి ఒక్కరూ గేదెలను,పశువులను, మేకలను తీసుకెళ్లి మేపుకునేవారు. ఎక్కడికక్కడ సాగు పెంచుకుంటూ వెళుతున్నారు. భూమి మీద వచ్చే ఆదాయం కోసం పచ్చికబయళ్లు లేకుండా పోయాయి. దానితో చిన్న, సన్నకారు రైతులు, రైతు కూలీ కుటుంబాలు పాడి పరిశ్రమల మీద ఆధారపడిన వాళ్లు మేత కొరకు చాలా ఇబ్బంది పడే పరిస్థితి ఉంది. వాళ్లందరికి కూడా సరసమైన రేటుతో పశుగ్రాసం అందించినట్లయితే చాలా సౌకర్యంగా ఉంటుందన్న విషయాన్ని ఈ సందర్భంగా సభకు గుర్తు చేస్తున్నాను.

అలాగే ఎండుమేత, దాణా, పచ్చిక కొరతను దృష్టిలో పెట్టుకుంటే కొంత రైతు భరోసా కేంద్రాల ద్వారా అవకాశమున్న ఖాళీ ప్రదేశాల్లో పచ్చిక బయళ్లను ఏర్పాటుచేసే ఆలోచన కూడా ప్రభుత్వం

చేయాలని సూచిస్తున్నాను. సామాజిక పశుగ్రాస క్షేత్రాలు అభివృద్ధి చేయడానికి రైతు భరోసా కేంద్రాలు కొంతవరకు ఉపయోగపడతాయనే విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. అలాగే ఇవాళ అన్నిరకాలుగా పశుగ్రాసానికి సంబంధించిన గ్రాస్ సీడ్ డెవలప్ చేశారు. super Napier grass, Jury grass, KFs-3129 (Karl Foerster - Feather Reed Grass) అభివృద్ధి చేశారు. దీనిని నాటుకోవాలంటే వాళ్లకు కొద్దిపాటి నేల అవసరముంటుంది కాబట్టి కొంచెం దృష్టి పెట్టాలి. చెరువుగట్లు, కాలవ గట్లు, అలాగే కొన్ని ఖాళీ ప్రదేశాల్లో పశుగ్రాసం పెంచడానికి రైతుభరోసా కేంద్రాల ద్వారా, ఇతరత్రా అభివృద్ధి చేసే విధంగా ప్రభుత్వం దృష్టిసారించాలని నేను కోరుకుంటున్నాను.

హార్టీకల్చర్ క్రాప్స్ అనగా మామిడి, నిమ్మ, కొబ్బరి, అరటి అంతరపంటల సాగులో ద్వారా పశుగ్రాసం అభివృద్ధి చేయడానికి అవకాశముంటుంది. అన్‌జాన్‌గడ్డి, రోడ్స్ గడ్డి అని, స్టైల్ ఇమటం, మామిడి తోటలు, జామ తోటలు, కొబ్బరి, పిల్లి పెసర ఈవిధంగా చేయడం వలన రైతులకు సరైన పశుగ్రాసం దొరికేందుకు అవకాశముంటుంది. ఫాడర్ బ్యాంకులను కూడా ఏర్పాటు చేయవలసిన అవసరముంటుంది.

గతంలో వరి పంటను కోసి మార్చడం వలన గడ్డి విరివిగా దొరికేది, ఇవాళ అంతా కూడా కటింగ్ మెషీన్స్ ద్వారా చేయడం మూలాన గడ్డి మొత్తం గడ్డి కట్ అయిపోయి ట్రాన్స్‌పోర్టులో తీసుకెళ్లే అవకాశం లేకుండా ఎక్కడికక్కడ వదిలి వేస్తున్నారు. దీనికి సంబంధించి ఫాడర్ బ్యాంకులను ఏర్పాటు చేయడమే గాకుండా బాలింగ్ మెషీన్స్ సబ్సిడీ రేట్లకు ఇప్పించి గడ్డి వృథా అవకుండా, పశువుల దాణాకు ఉపయోగపడేలా బాలింగ్ మెషీన్స్ కూడా ఏర్పాటు చేసి రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అందించే ఏర్పాటు చేయాలని దాని ద్వారా వేస్ట్‌గా పోతున్న గడ్డి బాలింగ్ చేస్తే కొరత నివారణ తీర్చాలని సూచిస్తున్నాను. అలాగే గడ్డి కత్తిరించే చాప్ కట్టర్ వంటివి రైతులకు అందజేసినట్లయితే ఉపయోగపడుతుంది. నిజంగా ఎంతో దూరదృష్టితో రైతులకు ఉపయోగపడుతుంది, 70శాతం ఆధారపడిన కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని రూపొందించిన ఈ బిల్లు నిజంగా ప్రతి ఒక్కరికి ఉపయోగపడే అవకాశాన్ని ముఖ్యమంత్రిగారు గుర్తించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ బిల్లును నేనుసమర్థిస్తున్నాను.

శ్రీ గద్దె రామమోహన్ (SRI GADDE RAMAMOHAN): స్పీకర్ సర్, క్వాలిటీ సీడ్ రైతుకు అందించాలనే కాన్సెప్ట్‌ని అందరూ కోరుకునేదే. కానీ బిల్లు ప్రిపరేషన్‌లో చిత్తశుద్ధి లోపించిందనే భావన కలుగుతుంది. నేను రాజకీయంగా మాట్లాడటంలేదు. నేను రాజకీయాల్లోకి రాకముందు ఒక మల్టీనేషనల్ కంపెనీలో సైంటిస్టుగా కొన్ని సంవత్సరాలు పనిచేశాను. 1999లో చంద్రబాబునాయుడుగారు నన్ను విజయవాడ పార్లమెంట్ సభ్యుడిగా ఎంపిక చేసి, నన్ను గెలిపించి నన్ను పార్లమెంట్‌కు పంపించినప్పుడు, నేను ఆక్వాకల్చర్ మీద యాక్ట్ తీసుకురావడానికి ఆరోజు నాకున్న అనుభవం, నా క్వాలిఫికేషన్‌కి పార్లమెంట్ అంతా ఏకగ్రీవంగా నన్ను MPEDA కి advisor గా

నియమించడం వలన నాకు నాలుగు సంవత్సరాలు advisor గా అవకాశం వచ్చింది. ఆ సమయంలో Coastal Aqua Culture Act ని స్టడీ చేసి భారతదేశంలో ఎక్కడెక్కడ ఆక్వాకల్చర్ ఉందో ఆ ఏరియాలను పరిశీలించి, అందరి అభిప్రాయాలను తీసుకొని బిల్లును తయారు చేయడం జరిగింది. Coastal Aqua Culture Act 2004 నుంచి అమలయ్యింది. ఈరోజు రాష్ట్రప్రభుత్వం ప్రాన్ హాచరీస్‌కి సంబంధించిన బిల్లు ప్రవేశపెట్టింది. ఒక 500 హాచరీలు ఉంటే దాంట్లో 470 హాచరీలు కోస్టల్ రెగ్యులేషన్ జోన్‌లో ఉంటాయి. దాని మీద రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి ఆధీనం లేదు. అవి అంతా సెంట్రల్ గవర్నమెంట్ ఆధీనంలో ఉంటాయి, అక్కడ ఏమి చేయాలన్నా కూడా వాళ్ల పర్మిషన్ ఇవ్వాలి. ఇవాళ ఒక హాచరీని నెలకొల్పాలంటే ఆ సంస్థ నుంచి మెంబర్లు వస్తారు, ఆ ప్రాంతంలో ఉన్న ఎమ్మార్వోగాని, రాష్ట్ర ప్రభుత్వంని కలుపుకొని క్షుణ్ణంగా రెండు రోజులు inspect చేసి, ఆ హాచరీల్లో సదుపాయాలన్ని ఉన్నప్పుడు మాత్రమే ఆ హాచరీకి పర్మిషన్ ఇస్తారు, ఆ పర్మిషన్ కోసం రూ.10,000 నామినల్ ఫీజు తీసుకొని, ఆ పర్మిషన్ వచ్చిన తరవాత కేంద్రప్రభుత్వం MPEDA ద్వారా ఆ హాచరీకి రూ.5,00,000 సబ్సిడీ ఇస్తుంది, ఆవిధంగా హాచరీలన్ని అభివృద్ధి అవుతాయి. 2009లో 80వేల మెట్రిక్ టన్నులు మన రాష్ట్రం నుంచి ఎగుమతి జరిగితే, 2018లో 8,00,000 మెట్రిక్ టన్నులు ఎగుమతి చేయడం జరిగింది. 80వేలకు, 8లక్షలకు ఎంత వ్యత్యాసం ఉందో ఆలోచన చేసుకోవాలి. ఈరోజు వారు ప్రవేశపెట్టిన బిల్లులో లోపాలు ఉన్నాయి. ఈ బిల్లులో అంతరించిపోయిన టైగర్ ప్రాన్‌కి సంబంధించిన స్టాండర్డ్స్ ఇచ్చారు. Marketable Size PL - 20 అని మెన్షన్ చేయడం జరిగింది. అది 15సంవత్సరాల క్రితం టైగర్ ప్రాన్ స్టాండర్డ్ సీడ్ ప్రొడ్యూస్ చేసే వాళ్లు గానీ, లేదా దాన్ని కల్చర్ చేసే వాళ్లు గానీ ఎవరూ లేరు. ఇవాళ కల్చర్ చేస్తున్న Venami కి PL - 9 is the marketable size. ఈ బిల్లులో సీడ్ ఇన్‌స్పెక్టర్‌ని పెట్టారు. నాకు తెలిసి రాష్ట్రంలో చేపల వరకు knowledgeable persons ఉన్నారు కానీ రొయ్యలకు knowledgeable persons కొరత ఉందని నేను అనుకుంటున్నాను. ఎందుకంటే ఇవాళ brood stock ని సుమారు 2018లో 2,40,000 పీస్‌లను మనం దిగుమతి చేసుకోవడం జరిగింది. CII (Confederation of Indian Industry) వాళ్లు ఒక హాచరీస్‌కి పర్మిషన్ ఇచ్చేటప్పుడు ఆ హాచరీకి ఎన్ని క్యూబులు పేరంట్స్‌కి అనుమతి ఉంటుందో అంతవరకే మనం ఇంపోర్టు చేసుకోవాలి.

మ.01.00

కరోనా వచ్చిన తరవాత మూడు విషయాల గురించి ఎక్కువగా మనం మాట్లాడుకుంటున్నాం. అవి క్వారంటైన్, శానిటైజేషన్, మాస్క్, మనం రొయ్యల పరిశ్రమలలో, హేచరీస్‌లలో క్వారంటైన్ సిస్టమ్, శానిటైజేషన్ 20 సంవత్సరాల నుంచి పాటిస్తున్నాం. విదేశాల నుంచి brood stock ఏవైతే పేరంట్స్ ఉన్నాయో అవి దిగుమతి చేసుకుని దానిని కేంద్రప్రభుత్వం అధీనంలో ఉన్న క్వారంటైన్ సెంటర్‌కు మనం అప్పచెబుతాం. వాళ్లు 15రోజుల పాటు దానిని క్షుణ్ణంగా పరీక్షలు చేసి, దానిని సంరక్షించి దానిలో రోగమున్న యానిమల్ ఉంటే చంపి మంచి యానిమల్‌ని మనకు ఇస్తారు. ఆవిధంగా అభివృద్ధి చెందింది. అందుకే 80వేల మెట్రిక్ టన్నుల నుంచి 8లక్షల మెట్రిక్ టన్నులు సప్లై అవుతోంది. నేను

రాజకీయాలు మాట్లాడదలుచుకోలేదు. ఇందాక ఆర్థికశాఖామంత్రిగారు మాట్లాడుతూ కొన్ని విషయాలు చెప్పారు. 2014లో నేను కూడా శాసనసభ్యుడుగా ఉన్నాను. ఆ ఐదు సంవత్సరాల పాటు విడిపోయిన ఆంధ్రరాష్ట్రానికి ఆర్థికంగా prawn culture జీవనాడి. Prawn culture జీవనాధారం అనే భావనతో ఆనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు చెరువులు తవ్వుకోవడానికి అనేక సరళీకరణలు ఇచ్చారు. గతంలో 2014కి ముందు చెరువులు రిపేర్ చేసుకోవడానికి కూడా అనేక రకాల ఆంక్షలు ఉండేవి. చెరువులను రిపేర్ కూడా చెయ్యనిచ్చేవారు కాదు. అలాంటిది అన్ని ఆంక్షలు తొలగించి కొంచెం లిబరలైజ్ చెయ్యడం జరిగింది. అదేవిధంగా కరెంట్ యూనిట్ ధర రూ.2లు చేసి దానిని ప్రకటించడం, జీవో ఇవ్వడం జరిగింది. విడిపోయిన రాష్ట్రం, కొత్తగా ఏర్పడిన రాష్ట్రం, ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఉన్న రాష్ట్రం అన్నీ కూడ కట్టుకోవాలి అని ఏ పరిశ్రమకైతే ప్రాముఖ్యత ఇవ్వాలో ఇచ్చుకుంటూ దానిని ఒక సిస్టమ్యాటిక్‌గా చెయ్యాలనే ఉద్దేశంతో దానికి సదుపాయాలు కల్పించడం వలన గణనీయంగా ఉత్పత్తి పెరిగింది. ఇది రాజకీయ ఉద్దేశం కాదు. దానికి సంబంధించిన లెక్కలు కూడా ఉన్నాయి. ఈ బిల్లులో ఏవైతే సీడ్ ఇన్స్‌పెక్టర్‌కు రూల్స్ పెట్టారో అవన్నీ కూడా మనకి కల్చర్‌లో లేని ఆర్డినెన్స్ పెట్టారు తప్ప బిల్లుకు పెట్టలేదు. ఇందాక మంత్రిగారు చాలా టెస్టింగ్ లేబరెటరీలు శాంక్షన్ చేశామని చెబుతున్నారు. కాని ఏ లేబరెటరీ కూడా శంకుస్థాపన స్టేజ్‌లో లేదని నేను అనుకుంటున్నాను. ముఖ్యంగా ఈ పరిశ్రమను అభివృద్ధి పరచాలన్నా ఈ పరిశ్రమ ద్వారా జిడిపి కానివ్వండి లేదా కేంద్రప్రభుత్వానికి కానివ్వండి, ఎగుమతి కానివ్వండి..... ఈరోజు పండించే రొయ్యల్లో 99.99 శాతం మొత్తం ఎక్స్‌పోర్ట్ చేస్తున్నాం అనే విషయం మనందరం తెలుసుకోవాలి. అది తినడానికి చాలా కాస్ట్లీ అంత కాస్ట్లీది ఈ ప్రాంతంలో afford చెయ్యరు. మొత్తం ఎక్స్‌పోర్ట్‌కు వెళ్లిపోతుంది. ఎక్స్‌పోర్ట్ ద్వారా భారతదేశానికి అనేకమైన విధానాలు వస్తాయి కాబట్టి కేంద్రప్రభుత్వం కూడా ఒక నిర్ణయం తీసుకుంది. రానున్న ఐదు సంవత్సరాలలో ఇప్పుడున్న అక్వా ప్రొడక్షన్‌ని మూడింతలు పెంచాలి అనే దానితో వాళ్లు కొన్ని స్కీమ్‌లు అనౌన్స్ చేశారు. వాటిని రాష్ట్ర ప్రభుత్వం కూడా వినియోగించుకుంటోంది. ఈరోజు దానిని స్పీడ్అప్ చేసి, అలాగే క్వారంటైన్ సెంటర్లు రెండో, మూడో శాంక్షన్ చేశామన్నారు. ఈరోజు చెన్నై క్వారంటైన్ సెంటర్ మీద మనం ఆధారపడవలసి వస్తోంది. అది నెల్లూరుకో, లేదా విశాఖపట్నంకో వాటిని సత్వరమే తీసుకురావాలి. ఎందుకంటే రొయ్యల పరిశ్రమ విషయంలో రైతు 24 గంటల ముందు హేచరీకి వచ్చి ఆ పిల్లని తీసుకువెళ్లి ఆయనకు తెలిసిన లేబరెటరీలో టెస్ట్ చేసుకుని అది నచ్చితేనే బేరం మాట్లాడుకుంటారు. అంతేకాదు ఈరోజు హేచరీలో నాణ్యమైన సీడ్ తయారైనా కానీ మన చెరువులో నీటి క్వాలిటీని మనం సరిగా చూసుకోలేకపోతే అది వేసిన 24 గంటల్లో సీడ్ అంతా చచ్చిపోతుంది. ఈరోజు రైతు తన చెరువులోని నీటిని హేచరీ దగ్గరకు ఒక బకెట్లో తెచ్చుకుని ఆ పిల్లలు వేసుకుని 24 గంటలు ఆ పిల్లలను పరిశీలించుకుని అప్పుడు రైతు కొనడం జరుగుతోంది. దీనికి ఈరోజు సీడ్ ఇన్స్‌పెక్టర్లు.. కాన్సెప్ట్ మంచిదే.. కాని వాళ్లకి సమగ్ర శిక్షణ లేకుండా వాళ్లకు అందుబాటులో లేబరెటరీలు, క్వారంటైన్ సెంటర్లు లేకుండా బిల్లుని ఇంత తొందరగా... నేను అనుకోవడం ఈ బిల్లుపై వారు ఏ హేచరీ అసోసియేషన్‌తో కానీ, రైతులతో కానీ ఎక్కడ చర్చించినట్లు అనిపించలేదు. ఎందుకంటే నేను ఎంపీగా

ఉన్నప్పుడు దేశమంతా కూడా ప్రజలతో మాట్లాడి ఆ చట్టాన్ని రూపొందించడం జరిగింది. దాని ఫలితాలు కూడా కనపడుతున్నాయి. అందువల్ల దీనిని హడావిడి బిల్లుగా కాకుండా దీనిపై ఒకసారి హేచరీ అసోసియేషన్లతో సంప్రదించాలి. ఈరోజు హేచరీలు బాగుండాలంటే రైతుకు మంచి yield వస్తేనే హేచరీలు బాగుంటాయి. అందరూ కూడా రైతు శ్రేయస్సే కోరుకుంటారు. ఆ రైతుకు మంచి yield రావడానికి అనేకమైన సదుపాయాలు ప్రభుత్వాలు మాత్రమే కల్పించగలుగుతాయి. నీరు, సబ్సిడీ మొదలగు సదుపాయాలు రైతుకు కల్పించాల్సిన అవసరం ఉంది. అందువల్ల ఈ క్వారంటైన్ సెంటర్లు వెంటనే ఏర్పాటు చేసుకోవలసిన అవసరం ఉంది. అదేవిధంగా ప్రత్యేకంగా చాలా లేబరెటరీలు మనం నిర్మాణం చేసుకోవలసిన అవసరం ఉంది. వీటన్నింటిని మనం తొందరగా రైతులకు కల్పించి ఈ బిల్లుని తీసుకువస్తే బాగుంటుంది. ఈ బిల్లులో ఏవైతే రూల్స్ పెట్టారో వాటిలో చాలా తప్పులున్నాయి. ప్రతి పాయింట్లో కూడా తప్పులన్నాయి. సెంట్రల్ గవర్నమెంట్ CAA(Coastal Aqua Authority) ద్వారా ఒక licence ఇస్తున్నపుడు, వాళ్లు రూ.10,000 ఫీజు ఇస్తునపుడు మరలా వాళ్లని endorsement అని రాష్ట్ర ప్రభుత్వం అడగడంలో మనం వాళ్లని consult చేశామో లేదో నాకైతే ఐడియా లేదు. ఎక్కడా కూడా పొందు పరచలేదు. Forest area లో ఏదైనా నిర్మాణం చెయ్యాలంటే రాష్ట్ర ప్రభుత్వం చెయ్యలేదు. అది మన రాష్ట్రంలో ఉండాలి. అది ఖచ్చితంగా కేంద్రప్రభుత్వం పర్మిషన్ తీసుకోవాలి. ఈ బిల్లుకు పర్మిషన్ తీసుకున్నారో లేదో మంత్రిగారు చెప్పాలి. లేకపోతే దీనిని లీగల్‌గా కూడా తప్పుబడతారు. అనేక రకమైన ఇబ్బందులు మనం ఎదుర్కోవలసి వస్తుంది. (బెల్) అందువల్ల వీటంన్నింటినీ దృష్టిలో పెట్టుకుని నా రిక్వెస్ట్ ఏమిటంటే దీనిని మరొక్కసారి పరిశీలన చేసి దీనిలో stakeholders ఉంటారు. వాళ్లందరినీ కూడా పిలిచి సమగ్రమైన చర్చను జరపాలి. ఎందుకంటే పోలవరం ఈ రాష్ట్రానికి ఏ విధంగా జీవనాడో ఈ రొయ్యల పరిశ్రమ కూడా విడిపోయిన ఆంధ్రరాష్ట్రానికి చాలా ముఖ్యం. చేపల పరిశ్రమకు, రొయ్యల పరిశ్రమకు చాలా తేడా ఉంది. ఇప్పుడు రెండు బిల్లులు కలిపి పెట్టేశారు. చేప పిల్ల యొక్క బ్రీడింగ్ విధానం వేరు. రొయ్య పిల్ల యొక్క బ్రీడింగ్ విధానం వేరు. ఇంకొక ముఖ్యమైన పాయింట్ సార్. ఈరోజు మనం ఉత్పత్తి చేస్తున్న రొయ్యపిల్ల స్టేజ్ PL-9. ఈ రొయ్యపిల్లను 24 గంటల్లో రైతు తీసుకెళ్లి తన చెరువులో వెయ్యకపోతే అది చచ్చిపోతుంది. లేకపోతే దానిని drain గా వదిలెయ్యడమే. దానిని చేప పిల్లలాగా నిల్వ ఉంచలేం. చేప పిల్ల తయారైన తరవాత సంవత్సరం పాటు కూడా నిల్వ ఉంచవచ్చు. దానికి ఏమీ కాదు. కాని రొయ్యపిల్లకి గంటలు మాత్రమే. ఈ సమయంలో ఒక ఇన్స్పెక్టర్ వచ్చి తనకు ఉన్న అధికారంతో హడావుడి చేస్తే ట్రాన్స్‌పోర్ట్ చేసే రైతుకు ఈయన చెప్పేది అతనికి అర్థం కాక ఆ పిల్లలంతా మరణించే అవకాశం ఉంటుంది. చాలా కష్టం. ఇది చాలా చాలా సెన్సిటివ్. వీటి ద్వారా మనకు ఎకరానికి కొన్ని లక్షల ఆదాయం వచ్చే అవకాశం ఉంది. లక్షలాది మంది రైతులు దీనిమీద ఉపాధి పొందుతున్నారు. ఈరోజు స్వయం ఉపాధిగా ఎంప్లాయిమెంట్ కొరకు రకరకాలుగా ఈ పరిశ్రమ మీద ఆధారపడి ఉన్నారు. దీనిపై సమగ్రంగా ఆలోచన చేయాలని నేను మీ ద్వారా ప్రభుత్వానికి రిక్వెస్ట్ చేస్తున్నాను. (బెల్) అంత హడావుడిగా బిల్లుని తీసుకువస్తున్నారు కానీ దీంట్లో చాలా lapses ఉన్నాయి. మీరు CAA వాళ్లతో కూడా మాట్లాడండి. వాళ్లను పిలిపించి వాళ్ల consultation కూడా

తీసుకోండి. 95శాతం హేచరీస్ వాళ్ల regulation లో ఉన్నాయి. వాళ్లు దానిని ఆల్‌రెడీ regulate చేస్తామన్నారు. అందువల్ల దీనిపై ఒకసారి ఆలోచించమని కోరుతున్నాను. అదేవిధంగా ఒక ఎకరానికి రైతులకు దగ్గరదగ్గర లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది. ఇటీవల వరదల వలన రైతులు చాలా ఇబ్బంది పడ్డారు. ఎకరానికి రైతుకు రూ.లక్షన్నర ఇచ్చినా చాలా తక్కువ ఇచ్చినట్లు. ఈ పరిశ్రమ మనకు ఉపాధి, ఈ రాష్ట్రానికి చాలా ఉపయోగపడుతుంది కాబట్టి కేంద్రప్రభుత్వంతో కూడా సంప్రదించి వాళ్లకు నష్టపరిహారం భారీగా ఇవ్వాలని కోరుతున్నాను. (బెల్) అదేవిధంగా యూనివర్శిటీ కూడా పెడుతున్నారు. దానికి నేను అభినందిస్తున్నాను. పక్కనున్న కేరళ రాష్ట్రంలో యూనివర్శిటీలలో 30శాతం ఎంప్లాయిమెంట్, విద్యార్థులకు 30శాతం సీట్లు ఈ ఫిషర్‌మెన్ ఫ్యామిలీస్‌కు ఇవ్వడం జరుగుతోంది. అలాంటిది ఏదైనా మీరు కూడా వాళ్లకు ప్రత్యేకంగా 30శాతం రిజర్వేషన్ గానీ, ఇంకా ఎక్కువైనా పెట్టి యూనివర్శిటీ వాళ్లకు ఉపయోగపడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ దీనిని సెలక్ట్ కమిటీకి పంపించమని వ్యక్తిగతంగా నేను మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాను.

శ్రీ సీదిరి అప్పల రాజు (SRI SEEDIRI APPALA RAJU): ధన్యవాదాలు అధ్యక్షా, గౌరవసభ్యులు ఒక ముఖ్యమైన పాయింట్ లేవనెత్తారు. Coastal Aqua Authority అలాగే మన రాష్ట్రంలో మనం పెట్టుకున్నటువంటి APSADA అంటే (Andhra Pradesh State Aquaculture Development Authority) సంబంధించినది. కోస్టల్ ఆక్వా అథారిటీ అనేది ప్రధానంగా ఎన్విరాన్‌మెంటల్ influence ఎంతవరకూ ఉంది, particular hatchery వల్ల కాని లేకపోతే shrimp pond, fish pond వల్ల ఉన్నటువంటి దాన్ని వెరిఫై చేసుకుని అవసరమైన అనుమతులు mainly environmental protection based లో ఇస్తుంది.

మ.1.10

APSADA(Andhra Pradesh State Aquaculture Development Authority) అన్నది It is a comprehensive Development Action Plan. అంటే మనం జిల్లా స్థాయి కమిటీలో లైసెన్స్‌లు ఇచ్చిన దగ్గరనుంచి వాటిని రెగ్యులేట్ చేసేందుకు, క్షేత్రస్థాయి సిబ్బంది ఇన్‌స్పెక్ట్ చేసేందుకు, జిల్లా స్థాయి కమిటీలోనే పదిహేను రోజుల్లో అనుమతులు వచ్చే విధంగా, in case if you fail to give any permission within 15days it is deemed to be permitted అన్నట్లుగా కొంత సరళీకృతం చేసి ఈ రంగాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లడానికి చేసిన చట్టం ఇది. సీఏఏలో గతంలో ఆయన పనిచేశారని చెబుతున్నారు. కాబట్టి దానికి సంబంధించి వారికి బాగా తెలిసి ఉండాలి. అలాగే ల్యాబ్‌ల గురించి ఒక పాయింట్ లేవనెత్తారు. ఇప్పటికే 8 ల్యాబ్‌లున్నాయి, మరో 27 కొత్త ల్యాబ్‌లు ఏర్పాటుచేయడానికి ప్రతిపాదించాం. ఈలోపు ఎక్విప్‌మెంట్ ప్రొక్యూర్ చేసుకుంటున్నాం కాబట్టి ఈలోపు అవసరాల మేరకు కొన్ని ప్రైవేట్ ల్యాబ్‌లను ఎంప్యానల్ చేశాం. ఆ ప్రైవేట్ ల్యాబ్‌లలో టెస్టింగ్, మానిటరింగ్ జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఇంతకు ముందు గౌరవసభ్యులు మాట్లాడుతూ పేమెంట్ ప్రొటెక్షన్ లేకపోవడంవలన ఇంతకుముందు చాలామంది డిఫాల్ట్ పర్చేజర్స్

ఉన్నారని తెలిపారు. అందుకోసం ఒక పేమెంట్ ప్రొటెక్షన్‌కు డెడికేట్ చేస్తూ ప్రతి జిల్లాలో వ్యవసాయదారులకు, ఆక్వా సాగుదారులకు ఒక డెడికేటెడ్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుచేస్తామని ఇపుడే ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఈ క్లాజులను ఆక్వా, వ్యవసాయదారులను కూడా కలపమని చెప్పినందుకు ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కృతజ్ఞతలు.

శ్రీ మంతెన రామరాజు(కలవపూడి రాంబాబు) (SRI MANTENA RAMARAJU) (KALAVAPUDI RAMBABU): అధ్యక్షా, నాకు మరోసారి అవకాశం కల్పించినందుకు మీకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ఇంకా మనకు మూడు బిల్లులున్నాయి.

శ్రీ మంతెన రామరాజు(కలవపూడి రాంబాబు) (SRI MANTENA RAMARAJU) (KALAVAPUDI RAMBABU): అధ్యక్షా, మూడు నిమిషాలలో ముగిస్తాను. ఇంతకు ముందు గౌరవ మంత్రిగారు మాట్లాడుతూ ఒక విషయాన్ని తెలియజేశారు. కోవిడ్ సమయంలో మన రాష్ట్రంలో నష్టపోని రంగం ఏదైనా ఉందంటే అది ఆక్వారంగం అని చెప్పారు. కానీ ఆక్వా రైతులు ఆ సమయంలో చాలా నష్టపోయారు. ఆ విషయాన్ని మంత్రిగారు దృష్టిలో పెట్టుకోవాలి. ఆక్వా సాగు పూర్తి అయిన తరవాత అనగా వరి, మొక్కజొన్న ఇతర పంటలలాగా వాటిని నిల్వ చేసుకోలేం, పచ్చి సరకును వెంటనే అమ్ముకోవాలి. సాగు చేసిన రొయ్యలను ప్రతి నెలా తప్పకుండా పట్టవలసిందే. స్టాక్ పెట్టుకోవడానికి కూడా అవకాశం ఉండదు. రొయ్యకు వైరస్ వస్తే వెంటనే పట్టాలి. కనీస మద్దతు ధర ప్రకటించినా కూడా చేపలు, రొయ్యలు సాగుచేసిన రైతులకు ఎక్కడా కనీస న్యాయం జరగడంలేదని మీద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేస్తున్నాను. ప్రభుత్వం కేజీకి రూ.115 ప్రకటించినా ఆ ధరకు కొనుగోలు చేసిన దాఖలాలు ఎక్కడా లేవు. చేపలలో రొహు కేజీ ఉంటే కట్ల చేప రెండు కేజీలు, రెండు కేజీలు శీలావతి ఉంటే కట్ల నాలుగు కేజీలుగా బేస్ ఉంది. కానీ మార్కెట్‌లో బేస్ సైజ్ కేవలం రూ.82 నుంచి రూ.84వరకు మాత్రమే ధర పలుకుతుంది. అదేవిధంగా రొహు, కట్ల చేపలు కేజీ, రెండు కేజీల సైజు ఉంటే కేవలం రూ.79నుంచి రూ.80 వరకే రేటు కట్టడం జరిగింది. కొవిడ్ వలన మూడు నెలలపాటు ఆక్వారైతులు చాలా నష్టపోయారు. దానితోబాటు అంతర్జాతీయ విమానాలు తిరగకపోవడంవలన తల్లి రొయ్యలు దిగుమతి కాకపోవడంవల్ల ఉన్న తల్లి రొయ్యలను రెండోసారి, మూడోసారి ఇన్‌బ్రీడ్ చేయడంవల్ల క్వాలిటీ సీడ్‌రాక ఆక్వా రైతులు ఎక్కువగా నష్టపోయారు. రన్నింగ్ మోర్టాలిటీవల్ల, ఇతర సమస్యవల్ల కూడా ఆక్వారైతులు చాలా నష్టపోయారు. రైతులందరికీ సహాయం చేస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నది కాబట్టి మా ఆక్వా రైతులకు కూడా రుణమాఫీ చేయమని కోరితే అది సాధ్యం కాదని చెబుతున్నారు. కనీసం రుణాలపై వడ్డీని మాఫీ చేయమని మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. అదేవిధంగా సీఏఏ గురించి మాట్లాడినపుడు కేవలం ఎన్విరాన్‌మెంట్ గురించి మాత్రమే వారికి హక్కులున్నాయని చెప్పారు. బ్రాకిష్ వాటర్ అంటే సముద్రపు నీటితో హేచరీస్ నడిపేవారందరికీ కోస్టల్

ఆక్వాకల్చర్ అథారిటీ నుంచి ఎంపెడా నుంచి అనుమతులు తీసుకుంటాం. ప్రెష్‌వాటర్ ఆక్వాసాగుకు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం అనుమతులిస్తుంది. పశ్చిమగోదావరి జిల్లాలో బాదంపూడిలో అనుమతులివ్వడం జరిగిందని చెప్పారు. బాదంపూడిలో చాలాకాలం క్రితమే హేచరీ పెట్టారు. ఆక్వారంగంలో ఆథరైజ్డ్‌గా సుమారుగా రెండు లక్షల హెక్టార్లు ఉంది.

అనాథరైజ్డ్‌గా సుమారు 50వేల నుంచి 75వేల హెక్టార్లు ఉంది. వారికి లీగల్‌గా సమస్య ఉంది. అంటే ఆ ప్రాపర్టీకి క్లియర్ టైటిల్ లేకపోవడంవలన సుమారు 75వేల హెక్టార్ల వరకు సాగులో ఉంది. పీతల సాగు, పండుగప్ప సాగు, రొయ్యల సాగు, చేపలసాగులో ఉంది. కాబట్టి వాటినన్నింటినీ దృష్టిలో పెట్టుకొని రైతులకు మేలు కలిగే విధంగా చేయమని కోరుతున్నాం. అదే విధంగా ఆక్వా ఎగుమతులు చేసేటప్పుడు కేంద్ర ప్రభుత్వం ఎగుమతిదారులకు 9శాతం ఇన్సెంటివ్ ఇస్తుంది. ఆ ఇన్సెంటివ్ కలిపి రైతులకు ఇచ్చే విధంగా చేస్తే రైతులకు కొంత మేలు జరుగుతుంది. ఈమధ్య ఎగుమతి ఇన్సెంటివ్‌ను కూడా కేంద్ర ప్రభుత్వం తగ్గించింది. ఆ తగ్గించిన మొత్తం వ్యాపారులకు, ఎగుమతిదారులకు పోకుండా రైతులకు కౌంట్ అవుతుంది. ఆ ఎగుమతి ఇన్సెంటివ్ కూడా కలిపి రొయ్యల ధర నిర్ణయించుకుంటారు. దానిలో కూడా ఒక ప్లాంట్‌కు కేవలం రెండు కోట్ల రూపాయలే వచ్చే విధంగా పెట్టారు. దానిని పెంచకపోతే ఎగుమతిదారుకు వచ్చే నష్టం లేదు కానీ రైతులు నష్టపోతారు. దానిని కూడా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి దానిని కూడా పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని మీద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ఇందులో నాలుగు కమిటీలలో కూడా రైతులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

MR.SPEAKER: Now, the question is:

"That the Andhra Pradesh Aquaculture Seed (Quality Control) (Amendment) Bill, 2020 be taken into consideration."

(PAUSE)

The motion was adopted and the Bill was Considered.

MR.SPEAKER: I shall now put the clauses to vote. There are no amendments to Clauses 2 to 29, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2 to 29, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was adopted and Clauses 2 to 29, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER: I shall now request the Minister for Animal Husbandry, Dairy Development and Fisheries to move the motion for passing the Andhra Pradesh Aquaculture Seed (Quality Control) (Amendment) Bill, 2020.

DR. SEEDIRI APPALARAJU (MINISTER FOR ANIMAL HUSBANDRY, DAIRY DEVELOPMENT AND FISHERIES): Sir, I beg to move:

"That the Andhra Pradesh Aquaculture Seed (Quality Control) (Amendment) Bill, 2020 be passed."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Aquaculture Seed (Quality Control) (Amendment) Bill, 2020 be passed."

(PAUSE)

The motion was adopted and the Bill was Passed.

8. THE ANDHRA PRADESH FISHERIES UNIVERSITY BILL, 2020 (L.A.BILL NO. 18 OF 2020)

MR.SPEAKER: I shall now request the Minister for Animal Husbandry, Dairy Development and Fisheries to move the motion for taking into consideration The Andhra Pradesh Fisheries University Bill, 2020.

DR. SEEDIRI APPALARAJU (MINISTER FOR ANIMAL HUSBANDRY, DAIRY DEVELOPMENT AND FISHERIES): Sir, I beg to move:

"That the Andhra Pradesh Fisheries University Bill, 2020 be taken into consideration."

MR.SPEAKER: Motion moved. Now, discussion on the Bill.

మ.1.20

శ్రీ సీదిరి అప్పల రాజు (SRI SEEDIRI APPALA RAJU): అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుమారుగా 974 కిలోమీటర్ల కోస్తా తీర ప్రాంతం ఉంది. 1,74,000 హెక్టార్ల ఉప్పునీటి భూములున్నాయి. 8 లక్షల హెక్టార్ల మంచి నీటి వనరులున్నాయి. సుమారుగా 2 లక్షల హెక్టార్లలో ఆక్వా రంగం బాగా అభివృద్ధి చెందింది. అలాగే జీడీపీలో దాదాపుగా 7.40 శాతం వాటా కలిగిన ఈ ఆక్వా రంగంలో ఒక్క మాటలో చెప్పాలంటే 27 శాతం వాటాతో ష్రింప్‌కు సంబంధించి దేశంలోనే మనం మొదటి స్థానంలో ఉన్నాము. సుమారుగా 27 లక్షల మంది ప్రజలకు ఇది ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తోంది. 2019-20 సంవత్సరానికి గాను 42 లక్షల మెట్రిక్ టన్నుల చేపలు, రొయ్యల ఉత్పత్తిని సాధించి రూ.50,600 కోట్ల GVA ని ఆర్జించడం జరిగింది. అలాంటి ఈ రంగంలో అనేకమైన అవకాశాలున్నాయి. అనేకమైన హర్డిల్స్ ఉన్నాయి. అత్యంత ప్రధానమైన విషయం నీటి వనరులు పూర్తి సామర్థ్యాన్ని వినియోగించుకోలేని పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉంది. అనేకమైన ప్రొఫెషనల్ గ్రాడ్యుయేట్స్ గానీ, డిప్లమా హోల్డర్స్ లాంటి మ్యాన్ పవర్ లేని లోటు ఈ రాష్ట్రంలో ప్రధానంగా కనిపిస్తోంది.

మన రాష్ట్రంలో ఇప్పటి వరకూ ఒకే ఒక కాలేజీ నెల్లూరులోని ముత్తూకూరులో 1992 సంవత్సరంలో స్థాపించడం జరిగింది. ఆ కాలేజీ నుంచి సంవత్సరానికి 40 మంది గ్రాడ్యుయేట్లు బయటకు వస్తున్నారు. ఇప్పటి వరకూ మొత్తంగా 600 మంది గ్రాడ్యుయేట్స్‌ని మనం ఈ కాలేజీ ద్వారా తయారు చేసుకోగలిగాము. టెక్నికల్ ఎస్టిమేట్స్ ప్రకారంగా 2025 నాటికి సుమారుగా 11,900 మంది ఫిషరీస్ డిప్లమా హోల్డర్స్ అవసరముంది. 6118 మంది గ్రాడ్యుయేట్ హోల్డర్స్ అవసరం ఫిషరీస్‌లో ఉంది. 2500 పైబడి మాస్టర్స్ డిగ్రీ హోల్డర్స్ అవసరముంది. 2030 సంవత్సరానికి ఈ సంఖ్య సుమారుగా రెట్టింపు అయ్యే అవకాశం ఉంది. ఆక్వా రంగం కూడా బ్రహ్మాండంగా అభివృద్ధి చెందడం వలన మ్యాన్‌పవర్ అవసరం చాలా ఎక్కువగా ఉంది. ఈరాష్ట్రంలో అనేకమైన ఫిషరీస్ పాలిటెక్నిక్ కాలేజీలను ఏర్పాటు చేయవలసిన అవసరం కూడా ఉంది. మానవవనరుల కొరతను అధిగమించడానికి అవసరమైన ప్రొఫెషనల్ వ్యక్తులను అందుబాటులోకి తీసుకుని రావడానికి ఒక ప్రత్యేక యూనివర్సిటీ అవసరాన్ని ఈ ప్రభుత్వం గుర్తించింది. అందులో భాగంగా పశ్చిమగోదావరి జిల్లాలో ఆంధ్రప్రదేశ్ ఫిషరీస్ యూనివర్సిటీని స్థాపించడానికి ఈ ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిగారి నేతృత్వంలో ఒక నిర్ణయం తీసుకుందని ఆ మేరకు ఆంధ్రప్రదేశ్ ఫిషరీస్ చట్టం, 2020 ని ఈ సభకు తీసుకుని వచ్చామని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, ఫిషరీ సైన్సులో టెక్నికల్ పర్సన్స్‌ని అందుబాటులోకి తీసుకుని రావాలన్నది ఈ బిల్లు ప్రధానమైన లక్ష్యం. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న మత్స్యకారులకు, ఆక్వా రైతులకి ఈ టెక్నికల్ పర్సన్స్‌కి సంబంధించిన సేవలను విస్తృతపరచేందుకు, ఆక్వా రంగంలో ఏవైతే విధానాలున్నాయో, ప్రాసెసింగ్ గానీ, ప్రీప్రాసెసింగ్ గానీ, ప్రొక్యూర్‌మెంటు గానీ, పెట్టుబడులు గానీ, మార్కెటింగ్ గానీ వీటన్నింటికీ సంబంధించి R&E సెన్సెస్ నెలకొల్పడానికి విస్తృతమైన కార్యక్రమాలు ప్రోత్సహించడానికి ఈ యూనివర్సిటీ దోహదపడుతుందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఇప్పటికే ఉన్న కొన్ని ఇన్‌స్టిట్యూట్స్‌ని ఈ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకుని వస్తాము. నెల్లూరు జిల్లాలోని ముత్తూకూరులో ఉన్న ఫిషరీసైన్స్ కాలేజిని, కృష్ణా జిల్లాలో ఉన్న మండలి వెంకట కృష్ణారావు ఫిషరీస్ కాలేజీని కూడా ఈ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకుని వస్తున్నాము. కాకినాడలో ఉన్న మత్స్యపరిశోధన కేంద్రం, పశ్చిమగోదావరి జిల్లా ఉండిలో ఉన్న మత్స్యపరిశోధనా కేంద్రం, తూర్పుగోదావరి జిల్లాలోని బాలభద్రాపురంలో ఉన్న బోధన మరియు పరిశోధన ఆక్వా ఫార్మ్‌ని కూడా ఈ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకు వస్తున్నాం. యాంటీబయటిక్ రెసిడ్యుయస్‌ని గుర్తించడానికి ఒక ల్యాబ్ విశాఖపట్టణంలో ఉంది. దానిని కూడా ఈ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకుని వస్తున్నాము.

పశ్చిమ గోదావరి జిల్లా, ఉండిలో ఉన్న అడ్వాన్స్‌డ్ డయాగ్నస్టిక్ లేబరొటరీని కూడా ఈ ఆక్వా యూనివర్సిటీ పరిధిలోనికి తీసుకువస్తున్నాము. ఈ ఆక్వా యూనివర్సిటీ ఆధ్వర్యంలోనే పశ్చిమ గోదావరి జిల్లాలో ఒక ఆక్వా కల్చర్ బిజినెస్ ఇంక్యుబేషన్ సెంటర్‌ని కూడా ఏర్పాటు చేయబోతున్నాం. ఆక్వా పార్కుని అభివృద్ధి చేయబోతున్నాం. నాలెడ్జ్ పార్కుని కూడా అందుబాటులోకి తీసుకుని

వస్తున్నాం. ఈ యూనివర్సిటీని APSADA తో అవగాహనా ఒప్పందాలు, జాయింట్ వెంచర్‌లోకి వెళ్లడానికి కూడా అవకాశం ఇస్తూ అన్ని మౌలిక సదుపాయాలతో ఒక ప్రొఫెషనల్ యూనివర్సిటీని తయారు చేయడానికి గౌరవ ముఖ్యమంత్రి గారు ఇప్పటికే వంద కోట్ల రూపాయలు బడ్జెట్ రిలీజింగ్ ఆర్డర్ కూడా ఇచ్చారు. దీనికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు కూడా సిద్ధంగా ఉన్నాయని, యానిమల్ హజ్బెండరీ అండ్ ఫిషరీస్ డిపార్ట్‌మెంటు స్పెషల్ చీఫ్ సెక్రటరీని దీనికి స్పెషల్ ఆఫీసర్‌గా వేసి ఒక ఓఎస్‌డి మరియు మరొక అడిషనల్ ఓఎస్‌డీని కూడా నియమించి, డిజైన్ డెవలప్ చేసే స్టేజ్‌లో ఉంది. రాబోయే మూడు నెలల్లో టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ఆదేశించారని ఈ సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ధన్యవాదాలు.

MR.SPEAKER: Now, the question is:

"That the Andhra Pradesh Fisheries University Bill, 2020 be taken into consideration."

(PAUSE)

The motion was adopted and the Bill was Considered.

MR.SPEAKER: I shall now put the clauses to vote. There are no amendments to Clauses 2 to 57, Schedule, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. Now, the question is:

"That Clauses 2 to 57, Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was adopted and Clauses 2 to 57, Schedule, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

(At that juncture, Hon'ble Member Sri Mudunuri Prasada Raju requested Hon'ble Speaker to give him chance to talk about the Bill)

MR.SPEAKER: Had given your name earlier, you would got chance to talk. Now, consideration stage of the Bill is completed. Anyway, after passing the Bill, I will give you chance.

I shall now request the Minister for Animal Husbandry, Dairy Development and Fisheries to move the motion for passing the Andhra Pradesh Fisheries University Bill, 2020.

DR. SEEDIRI APPALARAJU (MINISTER FOR ANIMAL HUSBANDRY, DIARY DEVELOPMENT AND FISHERIES): Sir, I beg to move:

"That the Andhra Pradesh Fisheries University Bill, 2020 be passed."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Fisheries University Bill, 2020 be passed."

(PAUSE)

The motion was adopted and the Bill was Passed.

శ్రీ ముదినూరి ప్రసాదరాజు (SRI MUDINURI PRASADA RAJU) (నరసాపురం): అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఫిషరీస్ యూనివర్సిటీని స్థాపించాలని నిర్ణయం తీసుకున్నందుకు ముందుగా గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. పశ్చిమగోదావరి జిల్లాలోని మా తీర ప్రాంతంలో యూనివర్సిటీని ఏర్పాటు చేయడం ఆక్వా రైతాంగానికి, రాష్ట్రానికి ఉపయోగపడుతుందని తెలియచేస్తూ హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఎందుకంటే ఆంధ్ర రాష్ట్రంలో ఆక్వాసాగు గత 20, 30 సంవత్సరాల నుంచి జరుగుతున్నది. కానీ సరియైన ప్రోత్సాహం, సరియైన తోడ్పాటు లేక రైతుల్లో కొంత వెనుకబాటు ఉంది. సరియైన పరిజ్ఞానం లేక ఇంకా వెనుకబడి ఉన్నారు. ఆక్వా పరిశ్రమలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 27 శాతం వాటాతో భారతదేశంలో మొట్టమొదటి స్థానంలో ఉంది. మన రాష్ట్రంలో సుమారు 2 లక్షల హెక్టార్లు ఇంతవరకూ సాగులో ఉంది. సుమారు 26 లక్షల మంది దీనిమీద ఆధారపడి ఉన్నారు. గత సంవత్సరం సుమారు 42 లక్షల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారతదేశంలో ముందుంది. సుమారు రూ.50,000 కోట్ల ఆదాయాన్ని సాధించింది. గత ప్రభుత్వాలు ఎప్పుడూ కూడా ఆక్వా పరిశ్రమను పట్టించుకోలేదు. వ్యత్యాసం చూసుకుంటే వ్యవసాయకంగా మన రాష్ట్రం ఎక్కువగా విస్తరించి ఉన్నా 2 లక్షల హెక్టార్లలోనే ఆక్వా పరిశ్రమ ఉన్నా ఎక్కువ ఆదాయం ఆంధ్ర రాష్ట్రానికి వస్తోంది. భవిష్యత్తులో మరింత విస్తరించినట్లైతే సుమారు 8 లక్షల హెక్టార్లలో ఆక్వా పరిశ్రమను విస్తరించడానికి మన రాష్ట్రంలో అవకాశం ఉంది.

మ.1.30

ఎందుకనంటే గతంలో ఎన్నికల ముందు జగన్‌మోహన్‌రెడ్డిగారు ఆక్వా రైతాంగమంతటికీ ఒక భరోసాను ఇవ్వడం జరిగింది. భవిష్యత్తు రోజుల్లో తప్పకుండా ఆక్వా రైతులను ఆదుకుంటామని ఆ రోజున చెప్పడం జరిగింది. అదేవిధంగా ఎన్నికలు ముగిసిన తర్వాత, సుమారు 3.86 పైసలు ఉన్న యూనిట్ ధరను రూ.1.50 పైసలకే తీసుకురావడం వల్ల రూ.720 కోట్లను సబ్సిడీగా ఈ ఆక్వా రైతులకు ఇవ్వడం జరుగుతోంది. సుమారు 56 వేల మంది ఆక్వా రైతులు దీని వల్ల లబ్ధి పొందుతున్నారు. ఎందుకంటే పాదయాత్ర సందర్భంలో గౌరవ ముఖ్యమంత్రిగారు పశ్చిమగోదావరి జిల్లాకు వచ్చినప్పుడు, జూలై మాసంలో ఆ రోజున ప్రకటించడం జరిగింది. ఆ రోజున అధికారంలో ఉన్న ప్రభుత్వం నేను కూడా రెండు నెలలకు కరెంటు సబ్సిడీని ఇస్తానని ప్రకటించి ఉన్నారు. మరి ఈరోజున ఆక్వా అథారిటీని ఏర్పాటు చేస్తూ ఈ బిల్లును తీసుకురావడం జరిగింది. ఫీడ్ నియంత్రణా చట్టం గానీ, సీడ్ నియంత్రణా చట్టంగానీ, అలాగే మొన్న కరోనా సమయంలో ఆక్వా రైతాంగం మార్కెటింగ్ చేయలేని ఇబ్బందుల్లో ఉన్నప్పుడు ఈ ప్రభుత్వం భరోసాగా నిలబడింది. ఎంఎస్‌పి ఇచ్చి ఆరోజున రైతులతోగానీ, ఆక్వా

ఎక్స్‌పోర్టర్స్‌తోగానీ ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి మా ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని చెబుతూ వారికి ఇచ్చిన ధైర్యం ఆ రైతులకు ఎంతగానో ఉపయోగపడింది. ఈ విధంగా రైతులకు సంబంధించి గ్రామాల్లో కూడా ఆక్వా ల్యాబ్‌లు, ఇంటిగ్రేటెడ్ ఆక్వా ల్యాబ్‌లను ఏర్పాటు చేయడంగానీ, చిన్న రైతులుగా ఉన్న వారందరు సాయిల్ టెస్ట్ చేయించుకునేందుకు రైతు భరోసా కేంద్రాలు ఉపయోగపడుతున్నాయి. అదే విధంగా జనతా బజార్లు, ఇప్పుడు మనం చేసిన సాగు అంతా ఎక్స్‌పోర్టు చేయాల్సిన పరిస్థితి. ఈరోజు జగన్‌మోహన్‌రెడ్డి గారు తీసుకున్న నిర్ణయం వల్ల స్థానికంగా ప్రతి నియోజకవర్గంలో ఉన్న జనతా బజార్ల ద్వారా ఆక్వా, చేపల సాగుని అమ్ముకునే ఏర్పాటు చేయడం వలన చిన్న రైతులందరికీ అది ఎంతగానో దోహదపడుతుంది. మరి ఈ రోజు టెక్నాలజీలో మనం వెనుకబడి ఉన్నాము. ఎందుకంటే చైనా, వియత్నాం, థాయ్‌లాండ్ దేశాలను చూస్తే తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ ఆదాయం పొందుతున్నారు. ఆ టెక్నాలజీని పెంపొందించుకోవడానికి, ఎక్కువ మందిని పోస్టు గ్రాడ్యుయేషన్, అండర్ గ్రాడ్యుయేషన్, డిప్లమా చదివే విద్యార్థులను ఈ యూనివర్శిటీ ద్వారా తయారు చేయడం వలన భవిష్యత్తు రోజుల్లో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఈ ఆక్వా కల్చర్‌ను అభివృద్ధి చేయడానికి ఈ యూనివర్శిటీ ఎంతగానో ఉపయోగపడుతుంది. ఇందాక గౌరవ మంత్రిగారు చెప్పినట్లు రాబోయే ఐదారు సంవత్సరాల్లో ఆక్వా రంగాన్ని అభివృద్ధి చేయు నిమిత్తం సుమారు 20 వేల మందిని విద్యావంతులను చేయడానికి ఈ యూనివర్శిటీ ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ యూనివర్శిటీ పరిధిలో ఆక్వా పార్కును, నాలెడ్జ్ పార్కును, ఒక ఆక్వా బిజినెస్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేయాలనుకోవడం, ఇవన్నీ ఈ యూనివర్శిటీ పరిధిలోకి రావడం జరుగుతోంది. అలాగే ఇంతవరకు మత్స్య పరిశోధనా కేంద్రాలు మాత్రమే ఉండటం జరిగింది. కానీ ఈరోజు ఈ కళాశాలలన్నింటిని ఈ యూనివర్శిటీ పరిధిలోకి తీసుకొస్తూ మా జిల్లాలో ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలను తెలియజేసుకుంటూ, భవిష్యత్తు రోజుల్లో మామూలు రైతాంగానికి ఈ ప్రభుత్వం ఏ విధంగానైతే అండగా ఉందో రాబోయే రోజుల్లో ఆక్వా రైతాంగానికి కూడా అదే రకమైన భరోసాను ఇస్తునందుకు, ఈ యూనివర్శిటీ ద్వారా భవిష్యత్తులో ఆక్వా కల్చర్ విస్తరించడం ద్వారా మన రాష్ట్రానికి, మన రైతాంగానికి మేలు జరుగుతున్నందుకు హృదయపూర్వకంగా ఈ చట్టాన్ని సమర్థిస్తూ ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

9. THE ANDHRA PRADESH GAMING (AMENDMENT) BILL, 2020 (L.A.BILL NO.20 OF 2020)

MR.SPEAKER: I shall now request the Minister for Home and Disaster Management to move the motion for taking into consideration the Andhra Pradesh Gaming (Amendment) Bill, 2020.

SMT. MEKATHOTI SUCHARITHA (MINISTER FOR HOME AND DISASTER MANAGEMENT): Sir, I beg to move:

"That the Andhra Pradesh Gaming (Amendment) Bill, 2020 be taken into consideration."

MR.SPEAKER: Motion moved. Now, discussion on the Bill.

శ్రీమతి మేకతోటి సుచరిత (SMT. MEKATHOTI SUCHARITHA): అధ్యక్షా ఆంధ్రప్రదేశ్ గేమింగ్ చట్టం-1974లో రూపొందించబడి ఇప్పటివరకు అదే చట్టం అమలులో ఉంది. అప్పటి నుంచి ఇప్పటివరకు గేమింగ్ వ్యవస్థలో అనేకమైన మార్పులు చోటు చేసుకోవడం, గతంలో క్లబ్బుల్లో కానివ్వండి, సొసైటీలలో లేదా ఏదైనా టెంట్లలో జూదాన్ని నిర్వహించడం జరిగేది. ఇప్పుడు క్రొత్తగా సైబర్ స్పేస్‌ను కూడా చేర్చడం జరిగింది. జరిగే గేమ్ ఏదైనా గానీ సైబర్ స్పేస్‌లో గేమింగ్ హౌస్‌గా మారింది. గతంలో మనకు ఆన్‌లైన్ గేమ్స్ ఉండేవి కావు. ప్రస్తుతం ఆన్‌లైన్ గేమ్స్, బెట్టింగ్స్ సర్వసాధారణంగా మారిన పరిస్థితులు ఉన్నాయి. ఈ విధానంలో అనేక మంది విద్యార్థులు, యువత దీని బారినపడి తమ భవిష్యత్తును నాశనం చేసుకోవడం జరుగుతోంది. అంతేకాకుండా కొంత మంది ఈ జూద ప్రక్రియలో పాల్గొనడం కోసం, డబ్బు కోసం నేరస్తులుగా మారుతున్న పరిస్థితులను గమనించడం జరుగుతోంది. దొంగతనాలను చేయడం, బెదిరించడం, తల్లిదండ్రులను బాధించి డబ్బులు తీసుకోవడం, చాలా రకాల నేరాలకు పాల్పడుతున్న పరిస్థితుల్లో డబ్బులను కోల్పోయి, ఆ నిర్వాహకులు పెట్టే ఒత్తిళ్ల వలన ప్రాణాలను తీసుకుని బలవన్మరణాలకు పాల్పడుతున్న పరిస్థితులను గమనించడం జరుగుతోంది. కొంతమంది ఓడిపోయిన బాధతో, డిప్రెషన్‌కి గురై మానసిక వ్యాధులకు గురవుతున్న పరిస్థితులను మనం గమనిస్తున్నాము. మరీ ముఖ్యంగా కరోనా వ్యాప్తి సమయంలో లాక్‌డౌన్ కారణంగా, అనేక మంది పిల్లలు ఆన్‌లైన్ గేమింగులకు బానిసలుగా మారిన పరిస్థితులను గమనించడం జరిగింది. మారిన కాలమాన పరిస్థితులకు అనుగుణంగా క్రొత్త గేమింగ్ చట్టాన్ని రూపొందించాల్సిన ఆవశ్యకత ఇప్పుడు ఏర్పడింది. దీంట్లో భాగంగా క్రొత్తగా క్లబ్బులు, సొసైటీలతోపాటుగా సైబర్ స్పేస్‌ను కూడా చేర్చడం జరిగింది. గతంలో ఈ జూద గృహాలు కొంత సమయం మాత్రమే పని చేస్తుండేవి. ఈ సైబర్ స్పేస్ వలన 24X7, 365 రోజులు అందుబాటులోకి రావడం జరిగింది. చాలా ఇంటర్నెట్లు, వెబ్‌సైట్లలో ఈ గ్యాంబ్లింగ్ గేమింగ్స్‌ను ప్రొవైడ్ చేస్తూ వాటికి ప్రామాణికంగా చట్టబద్ధత లేకపోవడం వలన వినియోగదారులను మోసం చేయడం చాలా సులభతరంగా మారింది. ఇంటర్నెట్ జూదం మార్కెట్లో వేగంగా విస్తరిస్తున్న కారణంగా నియంత్రించడానికి ఆన్‌లైన్ జూదాన్ని కూడా, జూదాల చట్ట పరిధిలోకి, నియంత్రణలోకి తీసుకురావాల్సిన అవసరం ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్ నేరపరిశోధనా శాఖకు వస్తున్న వివిధ రకాలైన ఇబ్బందులను ఎదుర్కోవడాన్ని గమనించిన పిమ్మట 1974 గేమింగ్ చట్టానికి సవరణలను ప్రతిపాదించడం జరిగింది. కామన్ గేమింగ్ హౌస్‌కు ఆన్‌లైన్ గేమింగ్‌ను కూడా జోడించి గతంలో ఉన్న శిక్షలను పెంచుతూ ఈ చట్టాన్ని తీసుకురావడం జరుగుతుంది. గతంలో మొదటి నేరం చేస్తే శిక్షా కాలం ఒక నెల నుండి ఆరు నెలల పాటు ఉండేది. జరిమానాలు కూడా తక్కువగా ఉండేవి. దానిని మనం పెంచుతూ కనీస శిక్షా కాలం మూడు నెలల నుండి సంవత్సర కాలం వేయడం జరుగుతుంది. జరిమానాలు కూడా రూ.3 వేల నుండి రూ.5 వేల వరకు పెంచడం జరిగింది. అంతేకాకుండా రెండోసారి మళ్లీ అదే నేరానికి పాల్పడినట్లయితే ఆరు నెలల కనీస శిక్షా కాలం, రెండు సంవత్సరాల వరకు గరిష్ఠ శిక్షా కాల పరిమితిని పెంచడం జరిగింది. అదేవిధంగా రూ.5 వేల నుండి రూ.10 వేల వరకు

జరిమానా విధించడం జరుగుతుంది. అంతేకాకుండా మూడోసారి కూడా తిరిగి అదే నేరానికి పాల్పడినట్లయితే ఒక సంవత్సరం నుండి రెండు సంవత్సరాలకు తగ్గకుండా శిక్ష విధించి రూ.10 వేలకు తక్కువ కాకుండా జరిమానా విధించడం జరుగుతుంది. గతంలో అయితే ఎస్పై ర్యాంకు అధికారులకు ఆ ఖాతాలను స్తంభింపజేసే అవకాశం ఉండేది కాదు. కానీ ఈ చట్టంలో ఎస్సై ర్యాంకు అధికారులు గేమింగ్ హౌస్‌లోకి ప్రవేశించి దానికి సంబంధించిన ఖాతాలను స్తంభింపజేసే అవకాశాన్ని కల్పిస్తున్నాము. గౌరవ ముఖ్యమంత్రిగారు యువత వక్రమార్గాలు పట్టకుండా వాళ్లకు బంగారు భవిష్యత్తును కల్పించాలనే ఉద్దేశంతో ఈ చట్టంలో తీసుకురావాల్సిన మార్పులను గమనించి దానిని తీసుకురావడమన్నది గొప్ప విషయం. ప్రస్తుత కాలమాన పరిస్థితుల దృష్ట్యా ఈ చట్టంలో చేసిన మార్పులను ఆమోదించాల్సిందిగా కోరుతున్నాను. ధన్యవాదాలు.

మ.1.40

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): అనగాని సత్య ప్రసాద్ గారూ........

శ్రీ అనగాని సత్యప్రసాద్ (SRI ANAGANI SATYA PRASAD) (రేపల్లె): అధ్యక్షా.......

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU): అధ్యక్షా........

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మీ పార్టీ సభ్యుడు మాట్లాడుతున్నాడు, దయచేసి కూర్చోండి.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU): ఒక నిమిషం సమయం ఇవ్వండి సార్........

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): సరే చెప్పండి.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU): అధ్యక్షా, ఉదయం నుంచి మేము టిడ్కో ఇండ్లకు సంబంధించి చర్చను టేకప్ చేయమని మిమ్మల్ని అడిగాము. మధ్యలో సభ వాయిదా పడింది.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): బిల్లులపై చర్చ, ఆమోదం పొందిన తరవాత టిడ్కో ఇండ్లకు సంబంధించిన చర్చను టేకప్ చేయడం జరుగుతుంది. తొందరేమి ఉంది?

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU): సార్, ఒక నిమిషం నేను చెబుతాను. విషయం తెలిస్తే తరవాత ఎవరైనా నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుంది. సభ సజావుగా జరగాలనేదే అందరి కోరిక. ప్రతిపక్షం, అధికార పక్షం పరస్పరం మాట్లాడుకుని ఏమైనా చిన్న ఇబ్బందులుంటే సరిచేసుకుందామనే విధంగానే అందరం అనుకున్నాం. ఆ విషయాన్ని చీఫ్ విప్ గారు మా దృష్టికి తీసుకువస్తే సభ సజావుగా జరిపిద్దాం, ముందు రెండు బిల్లులను సభ ముందుకు తీసుకురండి, తరవాత టిడ్కోకు సంబంధించిన అంశాన్ని చర్చిద్దాం, మరొక పర్యాయం బిల్లులను సభ

ముందుకు చర్చకు తీసుకువచ్చినట్లైతే ప్రయోజనం చేకూరుతుందనే మా అభిప్రాయాన్ని చీఫ్ విప్ ముందు ఉంచితే అందుకు వారు కూడా ఒప్పుకున్నారు. తీరా మళ్లీ వచ్చి బిల్లులపైన చర్చించిన తరవాత టిడ్కో అంశం మీద చర్చిద్దామని అధికార పక్షం అంటోంది. సభ సజావుగా జరిగేదాంట్లో ప్రతి అంశంలో ప్రతిపక్షం సహకరిస్తుంది. బిల్లుల ఆమోదం విషయంలో కూడా ప్రతిపక్షం సహకరిస్తుంది. అన్నింటికీ ప్రతిపక్షం సహకరించేందుకు ముందుకు వస్తోంటే మాట ఇచ్చి తప్పుకోవడం అధికార పక్షం వంతైంది.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): అచ్చెన్నాయుడు గారూ, బిల్లులు కూడా అయిపోయినాయి. టిడ్కో అంశం మీద ఈరోజే చర్చిద్దాం, ఓ.కె.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU): బిల్లులు అన్నీ పాసైపోతాయి. ఆమోదం కాకుండా ఉండే బిల్లులేవి ఉండవు. టిడ్కో అంశం గురించి ఇప్పుడే అందరం అనుకున్నాం. అనుకున్నట్టుగానే అధికార పక్షం నిలబడకపోతే ఎలా, సార్? అటువంటప్పుడు సభ ఎలా జరుగుతుంది?

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ఓ.కె. చెప్పారు కదా ! టిడ్కో అంశం మీద సభలో ఈరోజే చర్చిద్దాం, దయచేసి కూర్చోండి. Yes, Chief Whip, Srikanth Reddy garu..........

శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి (SRI GADIKOTA SRIKANTH REDDY): సభలో సభ్యులు అడిగిన దానికి సమాధానం చెప్పాలి. మనకున్న ఐదు రోజులు సభకు సంబంధించిన బిజినెస్‌లో we have to send all these Bills to the Council. ఇప్పుడు బిల్లుల మీద మీరు చర్చకు అనుమతించినప్పుడు, ఆయా బిల్లుల మీద ప్రతిపక్ష పార్టీ సభ్యులే ఎక్కువ సమయం తీసుకుని చర్చలో పాల్గొనడం జరిగింది. ఆ పరిణామాన్ని మీరు కూడా చూశారు. ఉదాహరణకు ఆక్వా రంగానికి సంబంధించిన బిల్లుపైన మీ సభ్యులు ఎంత సమయం తీసుకుని చర్చలో పాల్గొన్నారో మీకు తెలుసు. మరో రెండు బిల్లులు సభ ముందు ఉన్నాయి, ఆ తరవాత మిగతా బిల్లులన్నీ కేవలం introduction మాత్రమే. మరో పది నిమిషాల్లో పూర్తి అవుతాయి. ఆ తరవాత we can start discussion on TIDCO. We are ready to discuss on Housing issue.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): చీఫ్ విప్ గారూ, ఇప్పుడు హోం డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన బిల్లుపై చర్చ almost ముగింపు దశకు చేరుకుంది. అనగాని సత్య ప్రసాద్ గారు ఇప్పుడు మాట్లాడతారు. అంతటితో బిల్లు ఆమోదింపబడుతుంది. తదుపరి మునిసిపల్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన బిల్లు మాత్రమే చర్చకు ఉంటుంది. అది పూర్తి కాగానే టిడ్కోపైన చర్చకు అనుమతించడం జరుగుతుంది.

ప్రతిపక్షపార్టీ సభ్యులు అచ్చెన్నాయుడు వెలిబుచ్చిన అభిప్రాయంతో నేను ఏకీభవిస్తూనే గౌరవ సభ్యులు వాళ్ల అభిప్రాయాలు చెబుతున్నారు. తద్వారా ప్రభుత్వానికి మంచి సలహాలు, సూచనలు

వస్తున్నాయనే అభిప్రాయంతో అందరం ఉన్నాం. అదేమి తప్పు కాదు. కాకపోతే నేను అనేదేమిటంటే, ఇవాళ టిడ్కో అంశంపైన చర్చ ఉంటుందనే నేనూ చెబుతున్నాను. ఈ క్షణమే చర్చించాలని మీరు అంటున్నారు. కొంత సమయం తీసుకుందాం. అంతట్లోనే ఏమైనా భూకంపాలు వస్తాయా? కొంత అటో, ఇటో అయితే ఏమౌతుంది. ఏమి కాదులేండి. సభ ఏమి టిడ్కో అంశం మీద చర్చించకుండా వాయిదా పడదు. టిడ్కో అంశం మీద చర్చ ముగిసిన తరవాతనే ఏమైనా జరుగుతుంది. No problem. Yes, సత్య ప్రసాద్ గారూ ....

శ్రీ అనగాని సత్యప్రసాద్ (SRI ANAGANI SATYA PRASAD): థ్యాంక్యూ, స్పీకర్ సార్. హోం మంత్రి గారు, సోదరి సుచరిత గారు బిల్లుకు సంబంధించి మంచి అమెండ్‌మెంట్స్ చేస్తూ గేమింగ్ యాక్ట్‌ను సభ ముందుకు ఆమోదం నిమిత్తం తీసుకువచ్చారు. ప్రత్యేకంగా నేను ఆవిడ గారికి అభినందనలు తెలియజేస్తున్నాను. వారు బిల్లుకు సంబంధించి వివరించారు. వివరణలో కూడా వారు ఒక మాట చెప్పారు. ఏమిటంటే "సదరు పరిణామం, జూదం తనకు మరియు ఇతరులకు తీవ్రమైన హానిని కలిగించే స్థాయిలో అతను జూదంలో పాల్గొనడం వంటి సమస్యలకు దారి తీస్తుందని" బిల్లులో పొందుపరిచారు. అంటే జూదం ఆడే వారితో పాటు వారి కుటుంబాలు కూడా రోడ్డు పాలౌతాయని, అలాగే జూదం కారణంగా సమాజంలో నేర ప్రవృత్తిని ప్రేరేపిస్తుందని, అదేవిధంగా అక్రమ ద్రవ్య వినియోగం, మోసాల వంటి అనేక వ్యవస్థీకృత నేరాలను చేస్తారనే విషయాన్ని కూడా బిల్లులో పొందుపర్చినట్టుగా గౌరవ మంత్రి గారు వివరించారు. చాలా సంతోషంగా ఉంది. ఎందుకంటే ముఖ్యంగా యువత భవిష్యత్తు గాడిలో ఉంటుంది. యువ శక్తే రాష్ట్రానికి, దేశానికి తోడుగా ఉంటుంది. అటువంటి యువత తప్పుదోవ పట్టకుండా ఉండేందుకు ఈ చట్టం తోడ్పడుతుంది. ఇది మంచి బిల్లుగా నేను భావిస్తున్నాను. అలాగే Amendment of Section 3 sub-section (1) ప్రకారం "Any person who opens, keeps, operates, uses or permits to be used any common gaming house of online gaming or conducts or assists in conducting the business of any common gaming house or advances or furnishes money for gaming therein, shall be punishable" అని చాలా చక్కగా చట్టంలో పొందుపర్చబడింది. దాన్ని కూడా నేను స్వాగతిస్తున్నాను.

అయితే దీంట్లో ఒకటి ఉంది. Organizing gaming ఏదైతే ఉందో అది సామాన్యంగా మన ఇంట్లో ఆడుకునే గేమింగ్ వంటి గేమింగ్‌తో పాటు రకరకాలుగా గేమింగ్స్ ఉంటాయి. నేను ఒకటే ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను. ఏదైతే అవినీతిరహిత పరిపాలనను అందిస్తానని జగన్మోహన్ రెడ్డి అనే నేను అని వారు చెబుతూ ప్రజల ముందు ప్రమాణం చేశారో, అధికారం చేపట్టిన గత 18 మాసాల్లో వారి పరిపాలనకు, వారి కాళ్ల క్రిందకు నీళ్లు తెస్తున్నది వాళ్ల నాయకులు కాదా అని నేను వారిని అడుగుతున్నాను. ఎందుకంటే ఆన్‌లైన్ గేమింగ్ రద్దు చేస్తామని చెబుతూ ఆఫ్ లైన్లో వారి పార్టీ నాయకులు ఈ రాష్ట్రం నలుమూలల్లో అంటే దాదాపుగా వంద చోట్ల

నాయకులు జూద గృహాలను నడిపిస్తున్నారా, లేదా అని నేను అడుగుతున్నాను. ఈ రాష్ట్రంలో కావొచ్చు, ప్రక్క రాష్ట్రంలో కావొచ్చు, జూద గృహాలు నడుస్తున్నాయి.

శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి (SRI GADIKOTA SRIKANTH REDDY): ఆధారాలు ఉంటే ప్రూవ్ చేయండి, నిరూపించండి, సభ ముందు పెట్టండి. ఆధారాలు మీ దగ్గర ఉంటే చూపించండి.

శ్రీ అనగాని సత్యప్రసాద్ (SRI ANAGANI SATYA PRASAD): ఆధారాలు ఉన్నాయి. చూపిస్తాను. Please let me talk. శ్రీకాంత్ రెడ్డి గారూ దయచేసి మాట్లాడనీయండి. సార్, గుంటూరు జిల్లా నిజాంపట్నం మండలంలో ఉదంతం జరిగింది. ఆ విషయం గురించి మాట్లాడండి. Let me talk.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): సత్య ప్రసాద్ గారూ . You cannot directly cross talk with the Member. మీ అభిప్రాయం మీరు చెప్పండి. వాళ్లు చెప్పాల్సింది కూడా చెబుతారు. శ్రీకాంత్ రెడ్డి గారూ, మీరు మాట్లాడండి.

శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి (SRI GADIKOTA SRIKANTH REDDY): అధ్యక్షా, మహిళల జీవితాల్లో వెలుగుచూడాలనే ఉద్దేశంతో, మహిళల జీవితాలు నాశనం అవుతున్నాయనే మంచి ఉద్దేశంతో ప్రభుత్వం ఆన్‌లైన్ గేమింగ్‌ను రద్దు చేసే ప్రక్రియలో బిల్లును సభ ముందు ప్రవేశపెడితే, సదుద్దేశంతో ప్రభుత్వం ముందుకు వస్తుంటే ప్రతిపక్షం సహకరించకపోగా దురుద్దేశంతో అడ్డుకునే ప్రయత్నం చేస్తోంది. ఆన్‌లైన్ గేమింగ్ వల్ల చాలా మంది అలవాటుగా మార్చుకున్న కారణంగా కొన్ని వేల కుటుంబాలు కృంగి కృశించి కూలి పోతున్నాయనే మంచి కాన్సెప్ట్‌తో ప్రభుత్వం సభ ముందుకు తీసుకువచ్చిన బిల్లు పైన గౌరవ సభ్యులు ఆ బిల్లును స్వాగతిస్తున్నానని చెబుతూ మళ్లీ వారే రాజకీయ కోణంలో చెబుతున్నారు. నేను హౌస్‌లో ఛాలెంజ్ చేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక మాట చెప్పారు. పార్టీలను చూడను, వ్యక్తులను చూడను, జెండాలు చూడను. సామాన్యులకు న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యం అనే విషయాన్ని క్లియర్‌కట్‌గా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం. కానీ ఆయన అంటున్నాడు. ఈ పార్టీకి సంబంధించిన వాళ్లేదో ఆఫ్‌లైన్ గేమింగ్ ఆడిపిస్తున్నారని ఆయన చెబుతున్నాడు. ఎక్కడ జరుగుతుందో ఆధారాలతో నీవు చూపించు. ఆ తరవాత within one hour, the Government will take action. అంతేగానీ ఊరికే baseless గా allegations చేస్తే ఎట్లా? ప్రతిపక్షపార్టీ సభ్యులే సభను సజావుగా జరిపించుకుందామని చెబుతారు మళ్లీ ఇట్లా baseless allegations చేసి గొడవ పెట్టుకునేందుకు ముందుకు వస్తుంటారు.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): సత్య ప్రసాద్ గారూ, స్వీపింగ్ రిమార్క్స్ కాకుండా, if you have any glaring examples or any evidences మీ దగ్గర ఉంటే సభకు సమర్పించండి. The Government is here only. They will take action. Please....... చెప్పండి.

శ్రీ అనగాని సత్యప్రసాద్ (SRI ANAGANI SATYA PRASAD): థ్యాంక్యూ సార్. సార్, ఇంటెలిజెన్స్ వ్యవస్థ ఎంతో స్ట్రాంగ్‌గా ఉందని నేను నమ్ముతున్నాను. ఉదాహరణకు ప్రక్క రాష్ట్రంలో ఎవరు కూర్చున్నా కూడా చెప్పగల్గే ఇంటెలిజెన్స్ వ్యవస్థ ఉన్నప్పుడు, ఇక్కడ లేదంటే నేను ఒప్పుకోను. ఇప్పుడు కూడా నేను గౌరవ ముఖ్యమంత్రి గారికి ఒక విషయం గురించి చెబుతున్నాను. గుంటూరు జిల్లా నిజాంపట్నం మండలంలో పెద్ద యెత్తున షెడ్లు వేసి రోజుకు రెండు వందల కార్లు అక్కడకు వచ్చి జూదం ఆడుతున్నారు. అది కూడా కోవిడ్ తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలోనే జరిగింది. పేపర్లల్లో కూడా కథనాలు ప్రచురితమైనాయి. ఆ విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందో, లేదో కూడా వాళ్లనే చెప్పమని చెప్పండి. నేను కూడా ఒకటి చెబుతున్నాను. పోలీస్ వింగ్‌లో కూడా చాలా మంది గొప్ప గొప్ప స్టార్‌వార్స్ ఉంటారు. అందులో ఎటువంటి అనుమానం లేదు. గతంలో కూడా రాష్ట్రం సమైక్యంగా ఉన్న కాలంలో చాలా మంది పోలీస్ అధికారులు పనిచేశారు. చాలా బాగా విధులు నిర్వర్తించిన పోలీస్ అధికారులు ఉన్నారు. అందులో సురేంద్రబాబు గారు, రాముడు గారు, స్టీఫెన్ రవీంద్ర గారు, అలాగే గౌతమ్ సవాంగ్ గారు కావొచ్చు. గతంలో గౌతమ్ సవాంగ్ గారు కూడా చాలా బాగా విధులు నిర్వర్తించారు కానీ ఇప్పుడు ఇక్కడి నాయకుల ఒత్తిడి మూలంగా వారు డి.జి.పి. విధులు నిర్వర్తించలేకపోతున్నారని నేను భావిస్తున్నాను. నేను నిక్కచ్చిగా చెబుతున్నాను. ఈ రాష్ట్రంలో గతంలో పనిచేసిన మాజీ మంత్రులు కావొచ్చు, ప్రస్తుత మంత్రులు కావొచ్చు చాలా మంది రాజకీయ నాయకుల కనుసన్నల్లో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ గేమింగ్స్ నేటికి జరుగుతున్నాయి. వాటి మీద ఫోకస్, టార్గెట్ పెట్టకుండా కేవలం కక్ష సాధింపుతో ఆర్గనైజ్డ్‌గా ఇతరులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు.

శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి (SRI GADIKOTA SRIKANTH REDDY): మీ దగ్గర ఆధారాలు ఉంటే సభ ముందు ఉంచండి.

శ్రీ అనగాని సత్యప్రసాద్ (SRI ANAGANI SATYA PRASAD): అదే విషయం చెబుతున్నాను అన్న. గేమింగ్ నడుస్తోందని చెబుతున్నాను. I am telling you openly. I will resign from here and go if you prove that it is not running in Nizampatnam or in any other part of Andhra Pradesh State. I will resign and go..... పేపర్లల్లో కథనాలు ప్రచురితమైనాయి. కోడి పందేలు, జూదం వంటివి నిజాంపట్నంలో జరుగుతున్నాయనే కథనాలు వెలువడ్డాయి.

శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి (SRI GADIKOTA SRIKANTH REDDY): అధ్యక్షా....

శ్రీ అనగాని సత్యప్రసాద్ (SRI ANAGANI SATYA PRASAD): శ్రీకాంత్ రెడ్డి గారూ, దయచేసి నన్ను మాట్లాడనీయండి.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): సత్య ప్రసాద్ గారూ, ఒక నిమిషం శ్రీకాంత్ రెడ్డి గారు మాట్లాడతారు. దయచేసి మీరు కూర్చోండి.

శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి (SRI GADIKOTA SRIKANTH REDDY): అధ్యక్షా, ప్రతిపక్ష పార్టీకి ఎక్కడా మైలేజీ రావడం లేదనే ఉద్దేశంతో ఇట్లాంటి ఆన్‌లైన్ గేమింగ్ వంటి అంశం మీద బురద చల్లడం సమంజసం కాదు. ప్రజల జీవితాలు బాగుపడాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మంచి చట్టాలను తీసుకువస్తున్నప్పుడు కూడా దాన్ని చూసి ఓర్వలేకే ప్రతిపక్ష పార్టీ సభ్యులు ఇట్లాంటి మాటలు మాట్లాడుతున్నారు. చివరకు పోలీస్ అధికారుల పైన కూడా ఆయన ఇష్టమొచ్చినట్టు నిందలు వేశారు. మళ్లీ క్లారిటీగా నేను చెబుతున్నాను. ఆయన రిజైన్ చేసి పోతానని అంటున్నాడు. వారు ఊరికె ఆరోపణలు చేయడమే కాకుండా ఆధారాలతో నిరూపించండి. Our Police Officials are ready to take any action. అంతేగానీ ఎక్కడో జరిగినాయని ఇక్కడ ఆరోపించడం తగదు. అటువంటి గేమింగ్ మీరే ఆడిస్తూ ఉండొచ్చు. కేవలం ప్రభుత్వం మీద బురద చల్లే కార్యక్రమమే మీరు చేస్తుండవచ్చు. మీకు తెలియకుండానే తెలిసినట్టుగా మాట్లాడటం సబబు కాదు. అటువంటి గేమ్స్ మీరు ఆడినా ప్రభుత్వం వదలదు. అంతేకాకుండా రాష్ట్రంలో ఎక్కడైనా కూడా ఈ సమాజానికి నష్టం కల్గించేవారి పైన, చట్టానికి వ్యతిరేకంగా నడుచుకునే వారెవరైనా సరే, ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవడమే కాకుండా కఠినంగా శిక్షిస్తుంది. ఆ విషయాన్ని మీరు మరొకసారి దృష్టి లో ఉంచుకోవాల్సిన అవసరం ఉంది. కేవలం ప్రభుత్వం మీద ఆరోపణలు చేయాలనే ప్రయత్నం మాత్రం చేయకండి.

MR. SPEAKER: Satya Prasad garu, it is good for the Society. This Act is introduced for promoting good in the society irrespective of Parties, cutting the political party lines, దీని మీద ప్రభుత్వం ఒక మంచి చట్టం చేసింది. దాని ద్వారా తప్పు చేసిన వాళ్లను శిక్షిస్తామని అంటున్నారు. O.K. might be ఎక్కడైనా, ఏమైనా జరిగితే జరిగి ఉండొచ్చు. ఆ విషయంలో the Government is very much particular to deal with iron foot అనేటువంటి ఆలోచనతో ఉన్నప్పుడు, అందుకు తగ్గట్టుగానే మీ దగ్గర ఆధారాలుంటే ప్రభుత్వానికి సమర్పించండి. సమాచారం ప్రభుత్వానికి పంపండి. కచ్చితంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

సార్, ముఖ్యమంత్రి గారూ ....

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGAN MOHAN REDDY): అధ్యక్షా, In fact, గౌరవ సభ్యులకు నేను కచ్చితంగానైతే ఒక మాట చెబుతున్నాను. ఎక్కడైనా ఎవరైనా తప్పు చేస్తే దయచేసి మా దృష్టికి తీసుకురండి. కచ్చితంగా తప్పు చేసిన వారిపైన ప్రభుత్వపరంగా యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది. తప్పు చేసిన ఎవ్వరినీ వదలిపెట్టే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేయదు. In fact so much so, కర్నూలు జిల్లాలో ఇదే మాదిరిగానే జరిగితే సాక్షాత్తు మా మంత్రే జయరామ్ గారికి సంబంధించిన cousin ఎవరోఒక బ్రదర్, కొంచెం distant బంధువు ఒకరు ఇదే మాదిరిగా ఒక గ్రామంలో ఇదే కార్యక్రమం చేస్తున్నారనే సమాచారం పోలీసుల దృష్టికి రాగా వెంటనే పోలీసులు రైడ్ చేయడమే కాకుండా మంత్రి గారికి దూరపు బంధువైనా కూడా లెక్క చేయకుండా పోలీసులు బంధువు పైన కూడా కేసు నమోదు చేయడం జరిగింది. In fact మరుసటి రోజే కర్నూలు జిల్లాకు చెందిన మంత్రి, జయరామ్ గారే జరిగిన సంఘటనను ఖండించినారు. ఖండిస్తూ ఎవరు తప్పు చేసినా కూడా,

నాకు దూరంగా ఉన్న బంధువు తప్పు చేసినాగానీ చేసిన తప్పు తప్పే, తప్పు చేసిన వాళ్లపైన మా ప్రభుత్వం యాక్షన్ తీసుకుంటున్నందుకు మేము గర్వపడుతున్నామని కూడా ఏకంగా మంత్రే స్పందిస్తూ ఆరోజున స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఎక్కడైనా కూడా తప్పు తప్పే.

మ.1.50

మరుసటి రోజునే ఆ మంత్రి గారు ఖండించారు. ఎవరు తప్పు చేసినా తప్పుతప్పే. మా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నందుకు నేను గర్వపడుతున్నాను అని కూడా గౌరవ మంత్రిగారు చెప్పారు. పొర పాటునా కూడా ఇటువంటివి ఉపేక్షించేది ఉండదు. తప్పు ఎక్కడ జరిగినా మా దృష్టికి తీసుకురండి. పోలీసులకు వెరీ స్ట్రిక్ట్ ఆదేశాలు ఇవ్వడం జరిగింది కచ్చితంగా చర్యలు తీసుకోవడం జరిగింది. అందు లోనే భాగంగా ఒక అడుగు ముందుకు వేస్తూ ఆన్ లైన్ జూదాన్ని కూడా నిషేధిస్తూ చట్టం తీసుకురావడం జరుగుతుంది. ఆన్‌లైన్ జూదం ఆడుతూ పిల్లల భవిష్యత్ నాశనం కాకూడద న్న ఉద్దేశంతో ఈ బిల్లు తీసుకువస్తున్నాం. గత ప్రభుత్వం అధికారంలో ఉండగా ఆన్‌లైన్ గురించి గొప్ప గొప్పగా చెప్పుకున్నారు. ఆన్‌లైన్ జూదం కళ్లెదుటే జరుగుతున్నా ఎందుకు చర్యలు తీసుకోలేక పోయారు? ఇటువంటి చట్టం తీసుకు వచ్చి ఆ జూదం ఆపాలన్న ప్రయత్నం ఆనాటి ప్రభుత్వంలో జరుగలేదు. ఈరోజు మంచి కార్యక్రమం జరుగుతుంటే స్వాగతించాల్సి ఉండగా స్వాగతిస్తున్నామని ఒకవైపు చెబుతూనే మరోవైపు రాజకీయంగా మలుపు తిప్పాలన్న దిక్కుమాలిన ఆలోచనలను చేస్తున్న తీరు బాగుగా లేదు, దానిని ఖండిస్తున్నాము.

శ్రీ అనగాని సత్యప్రసాద్ (SRI ANAGANI SATYA PRASAD): అధ్యక్షా, I am really appreciating the particular Amendment. నేను కూడా జరుగుతున్న పరిస్థితులన్నీ తెలుస్తున్నాయా లేదా చెప్పమన్నారు కాబట్టి I am requesting you to give directions to DGP or whoever concerned to take action and also give a toll-free number where anybody can call and tell because we can't get to you. నేను ఒక శాసనసభ్యునిగా డీజీపీ గారికి కాల్ చేసి మా ప్రాంతంలో జూదం జరుగుతోంది నాకు మీ అపాయింట్‌మెంట్ ఇవ్వమని కోరాను, ఇవ్వలేదు. ఒక మంచి ఆఫీసరు కూడా పనిచేయలేకపోతున్నారు. ఆన్‌లైన్ జూదంపై నిషేధం విధిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది, అలాగే ఎవరి అండదండలతో రాష్ట్రంలో ఆఫ్‌లైన్ జూదం జరుగుతోందో వారిపై చర్యలు తీసుకుని నిలుపుదల చేయాల్సిందిగా తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. విజయవాడ, గుంటూరు, వాల్తేరులలో సభ్యత్వంతో కూడిన క్లబ్స్ ఉన్నాయి. అటువంటివన్నీ కూడా మూసి వేయా ల్సిందిగా కోరుతున్నాను. ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, డీజీపీ గారితో ఓపెనింగ్ చేయించబడిన ప్రముఖ క్లబ్‌సను మూయించి అందరూ మా ఆఫ్‌లైన్ క్లబ్‌కే రావాలి అన్న తీరును బట్టి నేను ప్రభుత్వాన్ని తమద్వారా ఇటువంటివి భవిష్యత్‌లో జరుగకూడదని కోరుకుంటున్నాను. తెలిసీ తెలియని యువత ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. యువతకు అక్కడ మద్యం అలవాటు చేయడం వంటివి జరుగుతుంటాయి. నిజంగా చెబుతున్నాను, నిజాంపట్నంలో 24 గంటలూ జూదం జరుగుతోంది.

ఇప్పుడు వెళ్లి చూసినా జరుగుతూనే ఉంటుంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిచోటా జరుగుతోంది, నేను వ్యక్తిగతంగా వెళ్లదలచుకోలేదు. మనం ఉన్న ఈ జిల్లా, నా ప్రాంతంలో జరుగుతోంది కాబట్టి చెబుతున్నాను. ఇది నిజం కాకుంటే నేను నా సభ్యత్వానికి రాజీనామా చేయడానికి కూడా వెనుకాడను. కర్నూలులో జరిగిన సంఘటనపై చెప్పారు నేను కాదనను. కానీ ఇళ్లలో ఆడుకునే వారిపై కూడా దాడులు చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న పేకాట, కోడిపందాలు వంటి జూదాలను వెంటనే అరికట్టాలని ప్రభుత్వాన్ని తమ ద్వారా కోరుతున్నాను. I am requesting the Hon'ble Chief Minister to give open call to DGP garu.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): సత్యప్రసాద్ గారు మీరు ఏమి చెబుతున్నారో అదే ఉద్దేశంతో ఈ బిల్లును ప్రవేశపెట్టింది. బిల్లు చట్టరూపం దాల్చిన తరువాత పరిణామాలను గమనిద్దాం.

శ్రీమతి మేకతోటి సుచరిత (SMT. MEKATHOTI SUCHARITHA): అధ్యక్షా, పాత గేమింగ్ చట్టం 1974 అనంతరం గేమింగ్ వ్యవస్థలో వచ్చిన మార్పులకు అనుగుణంగా కొత్త చట్టాన్ని తీసుకురావాలనే చిత్తశుద్ధితో చేసిన ప్రయత్నంలో భాగమే ఈ బిల్లు. ఇది గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచన. ఈరోజు కుటుంబ వ్యవస్థ చక్కగా ఉండాలంటే మద్యం, జూదాలపై నియంత్రణ కావాలని మంచి బిల్లుని తీసుకురావడం జరుగుతోంది. గౌరవ ముఖ్యమంత్రి గారు మేము కులం చూడం, మతం చూడం, ప్రాంతం, పార్టీలు చూడం అని చెబుతుంటారు. ఆ మాటకు మేము కట్టుబడి ఉన్నాం. మా దృష్టికి వచ్చిన ఎవరైనా అందులో మా పార్టీకి చెందిన వారైనప్పటికి వారిపై కఠిన చర్యలు తీసుకోడానికి ఏమాత్రం సందేహించబోమని ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు టోల్ ఫ్రీ నంబరు కావాలని అడిగారు కచ్చితంగా వారికి టోల్ ఫ్రీ నంబరు ఇవ్వడం జరుగుతుంది. ఎక్కడైనా ఇటువంటి జూదం జరుగుతున్నట్లు తెలియవచ్చిన వెంటనే చర్యలు చేపట్టడం జరుగుతుంది. ఆ మేరకు ముఖ్యమంత్రి గారు ఇప్పుడే ఆదేశాలు ఇవ్వడం జరిగింది. గౌరవ సభ్యులకు మా ఫోన్ నంబరును కూడా ఇస్తాం, నేరుగా సమస్యను మా దృష్టికి కూడా తీసుకురావచ్చు. తక్షణమే చర్యలు చేపడతామని తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: The question is:

"That the Andhra Pradesh Gaming (Amendment) Bill, 2020 be taken into consideration."

(PAUSE)

The motion was adopted and the Bill was Considered.

MR.SPEAKER: I shall now put the clauses to vote. There are no amendments to Clauses 2 to 10, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. Now, the question is:

"That Clauses 2 to 10, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was adopted and Clauses 2 to 10, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER: I shall now request the Minister for Home and Disaster Management to move the motion for passing the Andhra Pradesh Gaming (Amendment) Bill, 2020.

SMT. MEKATHOTI SUCHARITHA (MINISTER FOR HOME AND DISASTER MANAGEMENT): Sir, I beg to move:

"That the Andhra Pradesh Gaming (Amendment) Bill, 2020 be passed."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Gaming (Amendment) Bill, 2020 be passed."

(PAUSE)

The motion was adopted and the Bill was Passed.

<u>10. THE ANDHRA PRADESH MUNICIPAL LAWS (SECOND AMENDMENT) BILL, 2020 (L.A. BILL NO. 20 OF 2020)</u>

MR.SPEAKER: I shall now request the Minister for Municipal Administration and Urban Development to move the motion for taking into consideration the Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 2020.

SRI BOTCHA SATYANARAYANA (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT): Sir, I beg to move:

"That the Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 2020 be taken into consideration."

MR.SPEAKER: Motion moved. Now, discussion on the Bill.

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA) : అధ్యక్షా, ఈ అమెండ్ మెంట్ ముఖ్య ఉద్దేశం రాష్ట్రంలోని స్థానిక సంస్థలను బలోపేతం చేయాల్సిందిగా కేంద్ర ప్రభుత్వం పలు సూచనలు చేసింది. ఆ సూచనలకు అనుగుణంగానే ఈ అమెండ్‌మెంట్‌ను తీసుకువస్తున్నాం. అంతేకాకుండా 15వ ఆర్థిక సంఘం నిధులు భవిష్యత్తులో మనకు అందించాల్సిన సందర్భంలో కొన్ని నార్మ్స్ సూచించారు. దానికి అనుగుణంగా కూడా బిల్లులో మార్పులు చేయడం జరుగుతుంది. ఈ బిల్లులోని ప్రధానమైన అంశం ఏమంటే ఇంటి పన్ను ఇంత వరకు వార్షిక రెంటల్స్ విలువపై ఆధారపడి ఉండగా, నెలసరి ఇంటి అద్దె రూ.1000/- గా ఉన్న ఇంటికి ఆ ఇంటి పన్ను రూ.3000/- నిర్ధారించడం ఇప్పటివరకు జరుగుతూ వస్తోంది. కానీ ఈ బిల్లు ప్రకారం ఆస్తి విలువ ఆధారంగా పన్ను నిర్ధారించాలన్నది ప్రతిపాదిస్తున్నాము. ఎంత పన్ను వేయాలన్న దానిపై పలు విధాలుగా ఆలోచించి

కమిటీని నియమించాము ఆ కమిటీ ఇతర రాష్ట్రాల్లోని పన్ను విధానాలను పరిశీలించిన తరువాత సూచించగలదు.

మ.2.00

ఆ కమిటీ పక్కనున్న అన్ని రాష్ట్రాలలో కూడా పరిశీలించిన తరవాత దీనిమీద ఒక నిర్ణయం తీసుకున్నాము. మన పక్కనే ఉన్న కర్ణాటకలో ఇప్పటికే ఇది అమలులో ఉంది. అలాగే మహారాష్ట్రలో కూడా అమలులో ఉంది. మధ్యప్రదేశ్‌లో ఈమధ్యనే దీనిని అమలులోకి తీసుకున్నారు. దానిప్రకారం ఆలోచన చేసినప్పుడు క్యాపిటల్ వాల్యూ మీద నివాస భవనాలకైతే 0.10 శాతం నుంచి 0.5శాతం వరకూ ట్యాక్స్ వేయడం జరుగుతుంది. అలాగే కమర్షియల్ ఏరియాలో 0.0శాతం నుంచి 0.20 శాతం అంటే 2శాతం వరకు ట్యాక్స్ వేయాలనేది ఒక నిర్ధారణగా ఈ బిల్లులో ప్రతిపాదించడం జరిగింది. అయితే ప్రస్తుతమున్న ట్యాక్స్ విధానం ప్రకారం క్యాపిటల్ వాల్యూ ఎక్కువగా వచ్చి, ఒకవేళ 500శాతమో లేక 1000 శాతమో వచ్చే పరిస్థితి ఉంటే ఏంటి అనే విషయం కూడా గౌరవ ముఖ్యమంత్రిగారి దగ్గర సమావేశం జరిగింది. ఒకసారి, రెండుసార్లు, మూడుసార్లు సమావేశం జరిగిన తరవాత సామాన్యులకు, మధ్యతరగతి వారికి, ఏ ఒక్కరికీ ఇబ్బంది కలిగే పరిస్థితి ఉండకూడదు అనే ఆలోచన చేస్తూ ప్రస్తుతమున్న 10శాతం ట్యాక్స్‌ను 15 శాతానికి మించకుండా ఉండాలని, ముఖ్యమంత్రిగారు దానికి అనుగుణంగానే తయారుచేయమని చెప్పడం జరిగింది. దానికి అనుగుణంగానే ఈరోజు ఈ బిల్లును ప్రవేశపెట్టాము.

అంతేకాకుండా ఎవరైతే సామాన్యులు ఉంటారో రాష్ట్రంలో 375 చదరపు అడుగుల ఇల్లు ఏదైతే ఉందో ఆ ఇంటిని కట్టుకునే సామాన్యులకు అధికభారం అవ్వకూడదని, వాళ్లకు హక్కు కూడా కల్పించాలనే ఉద్దేశంతో 375 చదరపు అడుగుల ఇల్లు ఉన్నవాళ్లకు సంవత్సరానికి రూ.50లు మాత్రమే పన్నుగా నిర్దేశించడం జరిగిందని తమరి ద్వారా సభ దృష్టికి తీసుకొస్తున్నాను. నామమాత్రమే. నేను చెబుతున్నవి ఇవన్నీ కూడా నెలకు కాదు, సంవత్సరానికి. ఇందాక చెప్పాను కదా, ఒక నెలకు ఎంత అయితే అద్దె వస్తుందో మూడు నెలల అద్దెను సంవత్సరానికి పన్ను కింద వేసేవారు. ఇప్పుడు అలా కాకుండా ఆస్తి విలువ మీద 0.10శాతం నుంచి 0.50శాతం వరకూ నివాస....

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ బిల్ కాపీలు ఇవ్వలేదని అన్నారు, టేబుల్ మీద పెట్టాలని, సెక్రటరీ టేబుల్ మీద కూడా బిల్లు కాపీలు ఉండాలన్నారు.)

(చీఫ్ విప్ శ్రీ గడికోట శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ అజెండాలో ఉంది కదా అన్నారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): బుచ్చయ్య చౌదరిగారూ, నిన్ననే వాటితోపాటు బిల్స్ కూడా ఇచ్చామని అంటున్నారు, this is the clarification from my Secretariat, please you verify once. నిన్నే ఇచ్చామంటున్నారు వాళ్లు, ఒకవేళ లేదంటే ఇప్పుడే గౌరవ సభ్యులకు ఇస్తారు.

సెక్రటరీగారు కాపీలు ఇవ్వండి, బుచ్చయ్య చౌదరిగారు బిల్లు మీద మాట్లాడతానన్నారు వారికి కాపీలు ఇవ్వండి.

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): అధ్యక్షా, అలాగే నివాస భవనాలకు, నివాసేతర భవనాలకు, వాటితోపాటు ఖాళీగా ఉన్న స్థలాలకు కూడా వేకెంట్ ల్యాండ్ ట్యాక్స్ కూడా ఇంతకుముందు నుంచే మన రాష్ట్రంలో అమలు జరుగుతోంది. ప్రస్తుతం ఏదైతే ఉందో దానినే కొనసాగిస్తాము, దాంట్లో ఏమీ మార్పు లేదు. కానీ ఎక్కడైనా సరే వేకెంట్ ల్యాండ్‌లో ఏదైనా వ్యర్థ పదార్థాలు వేసి దానినుంచి కాలుష్య నష్టం జరిగితే మాత్రం వాళ్లమీద అపరాధ రుసుము వేసి పెనాల్టీ కట్టడమనేది కూడా నిర్దేశించాము.

అదేరకంగా కొన్ని సందర్భాల్లో మాజీ సైనిక ఉద్యోగులు, ప్రభుత్వ సైనిక ఉద్యోగుల నివాస భవనాలు, అలాగే ప్రార్థనా స్థలాలు, సత్రాలు, గ్రంథాలయాలు, క్రీడా మైదానాలు, ప్రాచీన కట్టడాలు, స్వచ్ఛందంగా నిర్వహించే ఆసుపత్రులు, డిస్పెన్సరీలు, ప్రత్యేకించి కమ్యూనిటీ పర్పస్ కోసం, ఛారిటీలు ఏవైనా చేసుకునే పరిస్థితి వస్తే వాళ్లందరికీ కూడా మినహాయింపులు దీంట్లో ప్రతిపాదించాము. ఏదేమైనప్పటికీ కూడా ఎవరికీ ఏరకమైన ఇబ్బందులు ఉండకూడదనే ఉద్దేశంతోనే 10శాతానికి మించకుండా, ఈరోజు మొత్తం మన దగ్గర 33.67లక్షల అసెస్‌మెంట్లు ఉన్నాయి. అంటే నివాసయోగ్యమున్న ఇంటికి కడుతున్న ట్యాక్స్‌వి గాని, లేకపోతే కమర్షియల్ పరంగా ఉన్నవి గాని, వేకెంట్ ల్యాండ్ ట్యాక్స్ గాని మొత్తం 33.67లక్షల అసెస్‌మెంట్లు ఉంటే దాంట్లో సుమారుగా ఇందాక చెప్పాము కదా అధ్యక్షా, 375చదరపు అడుగులు ఉన్న ఇంటికి సంవత్సరానికి రూ.50లు మాత్రమే పన్ను ఉంటుందనే విషయాన్ని తెలియజేస్తున్నాను. అటువంటివి సుమారు 3,96,000 అసెస్‌మెంట్లకు సంబంధించి ఉన్నాయి. మొత్తం అన్నీ కలుపుకుంటే మొత్తం 33.67లక్షల అసెస్‌మెంట్లకు ఈరోజు వస్తున్న ఆదాయం రూ.1242.13కోట్లు. కానీ ఈ పెంచిన దానివల్ల ఈ మధ్య పత్రికల్లో 'ఆస్తి పన్నులో మార్పులు చేస్తే ప్రభుత్వం ఏదో ఆదాయం కోసమే చేస్తుందని, ప్రజల మీద ఎంతో భారం వేస్తున్నారు అని' వచ్చింది. ఈ ట్యాక్స్‌ల వలన, అంటే ఈ చట్టంలో చేసిన మార్పు వల్ల ఈ 33.67లక్షల అసెస్‌మెంట్ల ద్వారా అదనంగా రూ.186కోట్లు మాత్రమే వస్తోంది. దీనివల్ల ఏవిధమైన ఇబ్బంది లేదు. యూనిఫామ్‌గా దేశమంతా కూడా ఒకే పన్ను విధానం ఉండాలని కేంద్ర ప్రభుత్వ సూచనకు, దానితోపాటు 15వ ఆర్థిక సంఘం వాళ్లు ఇచ్చిన కొన్ని నిబంధనలకు, ఎఫ్ఆర్‌బిఎం నిబంధనలకు అనుగుణంగా, వాళ్లు ఇచ్చిన సలహాలకు అనుగుణంగా, మేము కూడా పరిశీలన చేసిన తరవాత ఈ విధానం మంచిది అవుతుందనే ఉద్దేశంతో, దానితోపాటు వచ్చే సంవత్సరం గాని ఆస్థి విలువ పెరిగినప్పుడు ఆటోమేటిక్‌గా అది కూడా దానితోపాటు పెరుగుతుంది. అయినప్పటికీ సమానంగా వచ్చిందనుకోండి, ఇప్పుడున్న విలువకు, ఇప్పుడున్న పన్ను ఈక్వల్ అయితే దానికి మాత్రం రెండు శాతం కంటే ఎక్కువ వేయకూడదని కూడా ఇవాళ నిర్దేశించాము. గౌరవ ముఖ్యమంత్రిగారు ఆలోచించి ఆ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. దయచేసి మీద్వారా ఈ సభకు, రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేస్తున్నాను. ఒక పద్ధతైన కార్యక్రమాన్ని

చేస్తున్నాము కాబట్టి దీనివల్ల స్థానిక సంస్థలు బలోపేతమవడమే కాకుండా స్థానికంగా ఆయా ప్రాంతాల్లో జరుగుతోన్న సీవరేజ్ వాటర్, శానిటైజేషన్‌కు, అభివృద్ధికి సంబంధించి వీటి నిధుల గురించి కూడా ఒక నిర్ణయం తీసుకున్నాము. ఇంతవరకూ ఇవన్నీ కూడా CFMS centralized funding వస్తే జరిగేవి. కానీ ముఖ్యమంత్రిగారు ముందుగా తీసుకున్న నిర్ణయం ఏమంటే వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ఇవన్నీ కూడా స్థానిక సంస్థలలోనే S.O. Accounts లో ఉండాలి, దానినుంచే అవన్నీ ఖర్చులు జరగాలి, ఆయా స్థానిక సంస్థలను వారు బలోపేతం చేసుకోడానికి, వారికి అనుగుణంగా రిజల్యూషన్స్ చేసుకుని వారి అవసరాలు తీర్చుకోడానికి ఈ నిధులు ఖర్చుపెట్టుకోవాలని వారు సలహాగా చెప్పారు. ఆ ప్రకారంగా చేయడానికే ఈ బిల్లును ప్రవేశపెడుతున్నాము కాబట్టి దయచేసి సభ అంతా దీనిని ఆమోదించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (SRI GORANTLA BUTCHAIAH CHOWDARY) : అధ్యక్షా, కరోనా కాలంలో మరో పిడుగుపాటు ప్రజల నెత్తిన వేయటం కోసం గౌరవ మున్సిపల్ శాఖామాత్యులు బొత్స సత్యనారాయణగారు ఈ బిల్లు తెచ్చారని అనుకొంటున్నాను. ఏదైతే స్థానికసంస్థలు బలోపేతం చేయటం కోసం కార్యాచరణ జరుగుతుందో దాని నిర్దేశిత లక్ష్యాల్ని ప్రతిబింబించేలా మాత్రం ఈ బిల్లు లేదు. ఎందుకంటే ఉన్నదే మనం మాట్లాడుకోవాలి. ఇవాళ హడావిడిగా బిల్లు పెట్టి దానిమీద ఏదైతే మార్కెట్ రేట్లను బట్టి పన్ను విధించే విధానం వస్తూ ఉంది.

(ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ గడికోట శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ హడావిడిగా బిల్లును పెట్టలేదని, నిన్ననే బిల్లును ప్రవేశపెట్టామని అన్నారు)

మార్కెట్ రేటు ఎప్పుడైతే పెరిగిందో.... అధ్యక్షా మీకు ఒక ఇల్లు ఉంది, మీరు ఏనాడో కొన్నారు. ఎప్పుడో నలభై సంవత్సరాల కిందట ఇల్లు కట్టారు. ఇవాళ ఏమంటారంటే, మార్కెట్ ధర పెరిగింది కాబట్టి దాని ప్రకారం పన్ను వేస్తామని అంటున్నారు. మీరు పెరగలేదు, అక్కడే ఉన్నారు, ఆ ఇంటిలోనే ఉన్నారు. ఇప్పుడు పెరిగే విధానంలో ఏమవుతుందంటే, అప్పుడు రూ.5,000కు కొన్నారు. ఇవాళ రూ.50,000లు ఉంది. రూ.50,000ల మీద పన్ను వేస్తామని అంటున్నారు. మీరు పెరగలేదు, మీరు ఆ ఇంట్లోనే ఉన్నారు. ఇవాళ ఈ విధానంలో చాలా నష్టపోబోతున్నారు. ఇవాళ డ్రైనేజ్ సెస్, నీటి తీరువా అంటున్నారు. అసలు మనం అర్బన్ ప్రాంతాల్లో ఎంతవరకు వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్లు మెయింటెయిన్ చేయగలుగుతున్నాము.

మ.2.10

కనీసం శుద్ధి చేసే ప్లాంట్లను మనం నిర్వహించగల్గుతున్నామా, మంచినీళ్లను సరఫరా చేయగల్గుతున్నామా, లైబ్రరీ సెస్‌ను వసూలు చేసి గ్రంథాలయాలను అభివృద్ధి చేయగల్గుతున్నామా అనేది ఆలోచన చేయండి. పన్నులు వేయడమే గానీ అభివృద్ధికి నోచుకోలేని పట్టణ ప్రాంతాలు ఎలా అభివృద్ధి చేయాలో ఆలోచన చేయమని కోరుతున్నాను.

Commercial complexes పై పక్కనే ఉన్న Residential Houses పై ఈ భారం పడుతుంది. ఒక అపార్ట్‌మెంట్ తీసుకుంటే కింద కమర్షియల్‌గా ఉండి పైన అద్దెకో, సొంతంగా ఉండడం జరుగుతున్నాయి. వాటిపై సమానమైన భారం వేసేటప్పటికీ ఎంత భారం పడబోతుందో ఒకసారి ఆలోచన చేయండి. హడావిడిగా బిల్లు పెట్టి మనం నష్టపోవడం కంటే ముఖ్యమంత్రి గారు కూడా ఒకసారి ఆలోచన చేయాలని కోరుతున్నాను.

ఏవైతే మునిసిపాలిటీలను బలోపేతం చేయాలనుకుంటున్నామో, ఆర్థికంగా పరిపుష్టం చేయాలనుకుంటున్నామో అంటే వాటి లక్ష్యానికి భిన్నంగా వెళ్లిపోతుంది, దీనివల్ల ఆందోళన కూడా కలుగుతుంది. దానివల్ల ప్రభుత్వానికి కూడా నష్టం జరుగుతుంది, దయచేసి ఆలోచించండి.

మామూలుగా పన్నులు పెంచేటప్పుడు లోకల్‌బాడీస్‌లో ఎంత ఆందోళన వస్తుందో ఇక్కడున్న మిత్రులందరికీ తెలుసు. ఇక్కడున్న సభ్యులు చాలామంది కౌన్సిల్స్‌ల్లో, మునిసిపల్ కార్పోరేషన్స్‌లో భాగస్వాములుగా ఉంటారు, వారి నుంచి ఏవిధంగా ఆందోళన వస్తుందో చూశాం. Water lines కు meters పెట్టగలుగుతున్నామా, నీటి వృథాను అరిగట్టగలుగుతున్నామా, ఎందుకు చేయలేకపోతున్నాం. ఇవన్నీ ప్రజల్లో ఎక్కువ వినియోగంలో ఉన్న సమస్యలు. ఈ బిల్లు తీసుకురావడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారు. ఇది కరెక్ట్ కాదని మేము సూటిగా చెబుతున్నాం. ఇంతవరకు రెంటల్ బేసిస్‌లో ఉన్నారు, పన్నులు వేస్తున్నారు, పన్నులను కొంత శాతం పెంచుకుంటే సరిపోయేది. ఈనాడు మార్కెట్ రేటు ప్రకారం ఏవిధంగా చేస్తామంటున్నారో, ఎవరైతే సొంత ఉపయోగం కోసం ఉన్నారో వారంతా నష్టపోతారు. గ్రాంట్ల మంజూరులో కూడా వైఫల్యం చెందుతున్నాం. కేంద్రప్రభుత్వ పథకాలకు నిధులను సకాలంలో మంజూరు చేయక ప్రాజెక్టులు నత్తనడకగా నడుస్తున్నాయి. ఈనాటికి కూడా మురికి కాలువలను అభివృద్ధి చేయలేకపోయాం.

ఆదాయం ఒక మార్గం అయితే, ఆదాయం వచ్చే మార్గాలను చూసుకుందాం. కమర్షియల్ కాంప్లెక్సులు ఉన్నాయి, ఈనాటికి కూడా నగరాల్లో స్ట్రీట్‌లైట్స్ కాలేదు, అవి ఆదాయాలు వచ్చే మార్గాలు. మురుగునీటి పారుదల రంగంలో చేయాల్సిన పనులు చాలా ఉన్నాయి. ఎటువంటి సౌకర్యాలు లేకుండా వీధిలైట్లపై, నీటి కుళాయిలపై, డ్రైనేజీపై, చెత్త తీసుకుపోవడానికి పన్నులు వేస్తున్నారు. అవి వినియోగం చేద్దాం, కానీ పేదరికంతో ఉన్న దేశంలో, పేదరికంతో ఉన్న రాష్ట్రంలో సామాన్యులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుంది. అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో పన్నులు వేసినా ఫరవాలేదు.

కొన్ని ప్రాంతాల్లో ఈమధ్యన భూరిజిస్ట్రేషన్ విలువ పెంచారు. పాతిక లక్షల రూపాయలు ఉన్న వాటికి గజాల లెక్కన యాభై లక్షల రూపాయాలు వేశారు. అక్కడ అభివృద్ధి చేయాల్సిన అవసరం కూడా ఉండదు. ఈమధ్య నేను చూశాను, ఎకరం రూ.20 లక్షలు కూడా చేయని భూమిని రూ.50 లక్షలు

మార్కెట్‌లో రేటు పెట్టి రిజిస్ట్రేషన్ చేయమంటున్నారు, తదుపరి conversion charges కడితే అభివృద్ధి అనేది ఎలా వస్తుందో నాకు అర్థం కావడం లేదు.

దయచేసి ముఖ్యమంత్రి గారు, మంత్రి గారు ఒకసారి ఆలోచన చేయాలని కోరుతున్నాను. తొందరేమీ లేదు, తదుపరి బడ్జెట్ సెషన్ వస్తుంది, దీనిపై సమగ్రమైన అవగాహన చేసుకొని బడ్జెట్ సెషన్‌లో బిల్‌ను తీసుకురండి. ప్రభుత్వ ఆదాయం పెరగాలి, పెరిగే మార్గం చూద్దాం, స్థానిక సంస్థలను బలోపేతం చేద్దాం, అందరం ఆ బిల్లును అంగీకరిద్దాం. ఈనాడు ప్రవేశపెట్టిన బిల్లు వల్ల ప్రజల నడ్డివిరిగిపోతుంది, దాని వల్ల మునిసిపల్ ప్రాంతాల్లో ఉన్న స్థానిక ఎమ్మెల్యేలపై కూడా ప్రభావం పడుతుంది. దయచేసి ఈ బిల్లును తక్షణమే విత్‌డ్రా చేసుకొని, అన్ని వర్గాలతో సంప్రదించి ఒక నిర్ణయం తీసుకొని బడ్జెట్ సెషన్‌లో పెడితే బాగుంటుందని ముఖ్యమంత్రి గారికి నేను సూచన చేస్తున్నాను. ఈ బిల్లును మేము పూర్తిగా వ్యతిరేకిస్తూ మేము నిరసన తెలియజేస్తున్నాం. మంత్రి గారు సమాధానం చెబితే దానినిబట్టి మా నిర్ణయం ఉంటుంది.

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): Sir, Annual rental నుంచి capital value అనేది వస్తుంది. ఇంతకు ముందే స్పష్టంగా చెప్పాను. ఈ ప్రభుత్వం సామాన్యుల కోసం ఉన్న ప్రభుత్వం. ముఖ్యమంత్రి గారు ఎటువంటి నిర్ణయం తీసుకున్నా, రాష్ట్రంలో ఎక్కువగా ఏ వర్గమైతే ఉన్నారో, ఆ వర్గానికి ఏదైతే మేలు జరుగుతుందో గత 18 నెలల నుంచి అదే చేసుకుంటూ వస్తున్న విషయం రాష్ట్రంలో అందరికీ తెలుసు. రైతులకు, రైతు కూలీలకు, సామాన్యులకు, మహిళలకు ఏ వర్గాన్ని తీసుకున్నా అందరికీ మంచి చేస్తున్నాం. అటువంటి పరిస్థితుల్లో వారిని ఇబ్బంది పెట్టే పనులు ఎందుకు చేస్తాం?

సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి గారికి నేను చెప్పింది అర్థం అయిందో లేదో నాకు తెలియడం లేదు. ఇవాళ capital value bill పెట్టినప్పటికీ ఏవైతే ఇంటికి, కమర్షియల్‌గా, వేకెట్ ల్యాండ్‌కు పన్ను కడుతున్నారో residential purpose for 375 sft కింద ఉన్న వారు ప్రతి ఒక్కరూ సంవత్సరానికి రూ.50 పన్ను కడితే ఒక్క రూపాయి కూడా పెరిగే సమస్య లేదు. Residential purpose for 375 sft కు పైన ఎవరైతే ఉంటారో ఇవాళ కడుతున్న పన్ను.. ఉదాహరణకు బుచ్చయ్య చౌదరి గారు రూ.1,000 కడుతున్నారనుకుంటే రూ.100 ఉన్నది రూ.150 వరకు పెరుగుతుంది తప్ప ఇంకో పైసా కూడా పెంచే సమస్య లేదు. పది శాతం నుంచి పదిహేను శాతం కంటే ఎక్కువగా పెంచే సమస్య లేదు.

కమర్షియల్ అయితే 20 శాతం పెరుగుతుంది, ఉదాహరణకు రూ.1,000 ఉంటే రూ.200 కంటే ఎక్కువగా పెంచే సమస్య లేదు. దీన్ని చాలా స్పష్టంగా చెబుతున్నాను. Asset value నేను 20 సంవత్సరాల కిందట రూ.5 లక్షలకు కొన్నాను, ఇవాళ రూ.50 లక్షలు అయితే దానిపై పన్ను చాలా అవుతుందని అంటే, వాటిపై పన్ను వేయడం లేదు. ఆనాడు రూ.5 లక్షలకు కొని ఇవాళ ఎంత పన్ను

కడుతున్నారో వాటిపై పది శాతం నుంచి పదిహేను శాతం కంటే ఎక్కువగా పెంచడం లేదు అన్న విషయాన్ని స్పష్టంగా చెబుతున్నాను. దానితోపాటు వాల్యూపై 0.10 శాతాన్ని వేయాలి, 0.5 శాతం మధ్యలో ఉండాలని నిర్ణయించాం. దీన్ని మహారాష్ట్రలో గానీ, కర్ణాటకలో గానీ వారు వాల్యూపై పన్ను వేస్తున్నారో మన రాష్ట్రంలో రూ.1,000 వేస్తున్న పన్నును పరిశీలించాం. మన రాష్ట్రంలో పన్ను రూ.1,000 కడుతున్న ఇంటికి కర్ణాటకలో రూ.5,000, మహారాష్ట్రలో రూ.7,000 కడుతున్నారు. అయినాసరే రూ.1,000 కడుతున్న ఇంటికి పది, పదిహేను శాతం కంటే ఎక్కువగా పెంచకూడదని నిర్దేశిస్తూ సభ ముందుకు ఈ బిల్లును తీసుకొచ్చాం. దీన్ని సామాన్యుల కోసం ఆలోచన చేసి చేశాం. 375 ఎస్.ఎఫ్.టీకి రూ.50 మాత్రమే, రూ.50 కంటే ఒక్క రూపాయి కూడా ఎక్కువగా తీసుకోకూడదు.

వారం క్రితం ఎవరో వాట్సప్‌లో కూడా నాకు పెట్టారు, ఫోన్ చేసి అడిగాను, తప్పుడు సమాచారాన్ని వాట్సప్‌లో పెట్టడం తప్పుకదా అని అడిగితే, ఇప్పుడు బుచ్చయ్య చౌదరి గారు మాట్లాడినట్లు వాళ్లు మాట్లాడారు. మీరు వస్తారా, నేనే వచ్చి సమావేశాన్ని ఏర్పాటుచేసుకొని మాట్లాడుదాం అన్నాను. రెండు రోజుల తరవాత Tax Association కు చెందిన President, Secretary వచ్చారు. ఎంత పెంచితే బాగుంటుందని నేను అడిగితే 20 శాతం పెంచినా మాకు అభ్యంతరం లేదని అన్నారు. ఇది వాస్తవం, ఇక్కడ చెబుతున్నదంతా రికార్డు అవుతుంది. Tax Association Bill పెట్టిన తరవాత రాష్ట్ర ప్రజానీకం గానీ ఏ Tax Association గానీ ఈ ప్రభుత్వం బిల్లు ప్రవేశ పెట్టడం వల్ల మాకు నష్టం జరుగుతుందని, ఈ ప్రభుత్వం ఇబ్బంది పెడుతుందని ఏ ఒక్కరు అన్నా ఛాలెంజ్ చేయవచ్చు. పక్క రాష్ట్రాలల్లో, దేశంలో చూసినా స్థానికసంస్థలు ఏ రకంగా బలోపేతం అవుతాయో ఇంతకు ముందే చెప్పాను రాష్ట్రానికి వస్తున్న ఆదాయం రూ.1,242 కోట్లు, ఈ బిల్లు పెట్టడం వల్ల పెరుగుతున్న ఆదాయం రూ.186 కోట్లు, కాదంటే ప్రతిపక్షం వద్ద ఎలాంటి లెక్కలు ఉన్నాయో, ఆదాయం ఏ రకంగా పెరుగుతుందో చెప్పమనండి. ప్రభుత్వ ఆథారిటీగా చెబుతున్నాం. అయినా కాదు అని అంటే ఏరకంగా చెప్పాలి?

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (SRI GORANTLA BUTCHAIAH CHOWDARY): నేను 1975లో రూ.40,000 ప్రకారం భూమిని కొన్నాను, దానిపై అప్పుడప్పుడు కలిపి రూ.20 లక్షలతో ఇల్లు కట్టాను. అందులో స్వయాన నేనే ఉంటున్నాను, నేను అమ్ముకోవడం లేదు, వ్యాపారానికి ఇవ్వడానికి కాదు. అక్కడ Registration Value Rs.50,000 పెట్టి పన్ను వేయబోతున్నారు. ఆ ఇంటిపై ఎంత పన్ను పడబోతుందో లెక్క వేయండి. దానికి నేనే ఉదాహరణ. రూ.40,000 లకు కొన్న దానిపై, ఇవాళ ఆరేడు కోట్లు వ్యాల్యూ పెరిగిందని దానిపై ప్రభుత్వం పన్ను వేయబోతున్నారు.

మ.2.20

నష్టపోయేది అదే. మీరు చెప్పినట్టుగా ఉండదు రేపు.

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): బుచ్చయ్యచౌదరి గారు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. నేను పదేపదే చెబుతున్నాను. మీ నాన్నగారు ఇల్లు కొన్నప్పుడు రూ.50వేలు ఉంది. ఇప్పుడు భగవంతుడి దయవల్ల రూ.5,00,00,000కు మీ ఆస్తి విలువ పెరిగింది, కానీ ఇప్పుడు పన్ను ఎంత కడుతున్నారు? రూ.50వేలు విలువ ఉన్న ఇంటికి పన్ను రూ.8000 కడుతున్నారు. ఆ రూ.8000పైన పన్ను 15శాతమంటే రూ.1200 మాత్రమే పెరుగుతుంది. అంత కంటే పైసా పెరిగే సమస్య లేదని అధికారపూర్వకంగా చెబుతుంటే మీరు కాదంటే ఎలా బుచ్చయ్య గారు?

(కమిటీ వాళ్లు మీరు కాదు అని ప్రతిపక్ష పార్టీ సభ్యులు అన్నారు)

ప్రభుత్వ విధానం ఏమిటనేది ఈ బిల్లులో పొందుపరిచాం. ఈ బిల్లు ప్రకారం రాబోయే రోజుల్లో పన్ను రూ.800 నుంచి రూ.1200 మాత్రమే పెరుగుతుందని చెబుతున్నాం. ఇంతకంటే క్లారిటీ ఏమి కావాలి? మేము సభలో ఒకటి, బయట ఇంకొకటి చెప్తామని అనుకుంటే ఎట్లా మీరు? మేము బాధ్యత గల సభ్యులం. మీకు ఎలాంటి అపోహలు వద్దు. దయచేసి ఈ బిల్లుకి సపోర్టు చేయండి.

శ్రీ పయ్యావుల కేశవ్ (SRI PAYYAVULA KESHAV)(ఉరవకొండ): అధ్యక్షా, మంత్రిగారు చాలా గట్టిగా పదేపదే చెప్పారు. 17 శాతం కాదు 25 శాతం అని ఎవరో చెప్పారు. కానీ ఈ బిల్లులో ఎక్కడా ఆ పదాన్ని మెన్షన్ చేయలేదు. ఈ బిల్లులో మంత్రిగారి హామీ ఎక్కడా లేదు. ఈ రాష్ట్రానికి ఒక అనుభవం ఉంది. పార్లమెంట్‌లో సాక్షాత్తూ ప్రధానమంత్రిగారు చట్టం కాదు నేను Special Category Status ఇస్తాను అని అంటే ఇవాళ రాష్ట్రం ఏమి అనుభవిస్తుందో కళ్లెదురుగా మనం చూస్తున్నాం. 22మంది ఎంపీలు ఉన్నా కూడా ఏమి చేయలేకపోతున్నాం.

(అధికార పక్ష సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు)

మంత్రి బొత్స సత్యనారాయణ గారు చెప్పింది జరుగుతుందా? బిల్లులో ఉన్నది అమలు అవుతుందా? బిల్లులో పెట్టండి ఆమోదిస్తాం, బిల్లులో వాళ్లు చెప్పింది లేదు, దయచేసి మంత్రిగారు చెప్పింది బిల్లులో పెట్టండి. మేము ఆమోదిస్తాం.

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): By and large వచ్చి పాలసీ వస్తుంది. రూల్స్ తోపాటు కొన్ని సబ్‌రూల్స్ కూడా ఉంటాయి. అవన్నీ బిల్లులో వస్తాయి. ఆ విషయం ఆయనకు తెలియనిది కాదు. ఆయన మంత్రిగా పనిచేయలేదు కానీ నేను ఇంతకుముందు మంత్రిగా పనిచేశాను.

(ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) : కేశవ్ గారూ దయచేసి మంత్రిగారు చెప్పేది వినండి.

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): గత ప్రభుత్వం లాగా సభలో ఒకటి చెప్పి బయట వేరొకటి చేసే అలవాటు మాకు లేదు. సభలో చెప్పిందే బయట అమలు చేస్తున్నాం. మేము బయట చెప్పిన కార్యక్రమాలే చేస్తున్నాం. మేము చర్చ ఎందుకు మానేస్తాం. By and large లో objectives వస్తాయి. ప్రభుత్వం తరపున ఏవి చెబుతున్నామో రూల్స్‌లో అవన్నీ వస్తాయి. The existing tax is required to be increased by more than 15 percent to lose the tax circulated at the capital value. Any increase shall be limited to 15 percent బుచ్చయ్యచౌదరి గారూ. ఈ కాపీని మీకు పంపిస్తాను చూసుకోండి.

(బిల్లుకు సంబంధించి కాపీలను సభలో పెట్టలేదని ప్రతిపక్ష సభ్యులు శ్రీ పయ్యావుల కేశవ్ అన్నారు)

బుచ్చయ్య చౌదరిగారు ఇంకొక విషయం మాట్లాడారు, ఆయన నాది ఐదు కోట్ల విలువ గల ఆస్తి నేను రూ.8000 పన్ను కడుతున్నాను, ఇంకా పెరిగిపోతుందని అంటున్నారు. ఐదు కోట్లరూపాయల విలువ గల ఇంట్లో ఉంటూ రూ.8000 టాక్స్ కడుతూ, ప్రభుత్వానికి ఇంకొక రూ.1,000 టాక్స్ పెరుగుతుంటే, ఆయనకు ఎంతో బాధ ఉంటుంది. చంద్రబాబునాయుడుగారికి ఆ ఇబ్బందే లేదు, ఆయనకు ఇల్లు లేదు వాకిలి లేదు, ఆయన గెస్ట్‌గా వచ్చి గెస్ట్‌గా వెళ్లిపోతారు, ఆయనకు ఏ ఇబ్బందీ లేదు. కానీ రాష్ట్రంలో ఉన్న 33లక్షల 42వేల మంది గురించి మాట్లాడుతున్నాం. చంద్రబాబునాయుడు గారి గురించి మాట్లాడటం లేదు. ఆయనకు ఇల్లు లేదు. ఆంధ్రరాష్ట్రంలో సొంత ఇల్లు కట్టుకొని ఎవరైతే ఉంటున్నారో వాళ్ల గురించి చెబుతున్నాను. బుచ్చయ్యచౌదరి గారి గురించి చెబుతూ అలాంటి పెద్ద వాళ్లతోపాటు పేదవాళ్ల గురించి కూడా చెబుతున్నాను. పన్ను 10శాతం నుంచి 15శాతం మాత్రమే పెరుగుతుంది. ఈ రాష్ట్రానికి ఇంటిపన్నుల ద్వారా ఆదాయం రూ.1,272కోట్లు వస్తుంటే అదనంగా రూ.186కోట్లు మాత్రమే ఇవాళ చట్టంలో ప్రతిపాదించిన బిల్లు ద్వారా రాష్ట్రానికి ఆదాయం వస్తుంది, ఇది స్థానిక సంస్థల బలోపేతం కొరకు చేస్తున్నాం. ప్రతీదానిని రాజకీయం చేయకుండా మనం కూడా బాధ్యత కలిగిన పౌరుడిగా ఆలోచన చేస్తూ, మన ప్రాంతాలను అభివృద్ధి చేసుకోవాలి, పరిసరాలను అభివృద్ధి చేసుకోవాలి, పరిశుభ్రంగా ఉంచుకోవాలి, ఒక మంచి దానిని ఈ ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి మనం కూడా తోడ్పడాలి, శానిటేషన్ బాగుండాలి, పారిశుధ్యం ఉండాలని కూడా ఆలోచన చేయాల్సిన బాధ్యత వారికి ఉంది. దయచేసి ఒక పెద్ద మనసుతో దీనికి ఏకగ్రీవంగా ఆమోదం తెలపాలి.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) : మినిస్టర్ గారు ఈ బిల్లుకు సంబంధించి క్లారిఫికేషన్ ఇచ్చారా?

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA) : క్లారిఫికేషన్ ఇచ్చాను సర్. ఇంకొక విషయం కూడా చెప్పాలి. పేదవారి ఇంటిపైన పడే పన్నును రూ.50లు తగ్గించాం. దీనివల్ల ఈ మూడు లక్షల పేదవారి మనుగడ కోసం రూ.12,68,00,000 పడే పన్ను భారాన్ని తగ్గించాం.

పేదవాడికి సంబంధించిన ఏ విషయమైనా కేబినేట్‌లో చర్చకు వచ్చినప్పుడు పేదవాడి గురించి ఆలోచించడం దేనికి ఇచ్చేయండని ముఖ్యమంత్రిగారు అన్నారు. వారికి మేలు జరిగేలా చూడండన్నారు. మనం ఇంకొక కార్యక్రమం నుంచి రాబడి తెచ్చుకుందామని చెప్పారు. ఏ ముఖ్యమంత్రి అయినా కూడా ఇలాంటి ఆలోచన చేయరు. ముఖ్యమంత్రిగారితో ఎన్నో విషయాలపైన చర్చకు వచ్చినప్పుడు ఆ kindness, ఆ కమిట్‌మెంట్, గమనంలోకి తీసుకొని కార్యక్రమాలు చేస్తున్నాం. బుచ్చయ్యచౌదరి గారు నన్ను అడిగితే నేను చెప్పే వాడిని కదా ! దయచేసి ఈ బిల్లుని సభ్యులందరూ ఆమోదించాలని కోరుతున్నాను.

(ప్రతిపక్ష పార్టీ సభ్యులు ఈ బిల్లును మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని చెబుతూ సభ నుంచి వాకౌట్ చేశారు)

మ.2.30

MR.SPEAKER: The Question is:

"That Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 2020 be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was Considered.

MR.SPEAKER: shall now put the Clauses to vote.

"There are no amendments to Clauses 2 to 7, Clause 1, Enacting Formula and Long Title and they are before the House."

Now, the question is:

"That Clauses 2 to 7, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

"The motion was adopted and Clauses 2 to 7, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill."

MR.SPEAKER: I shall now request the Minister for Municipal Administration & Urban Development to move the motion for passing the Bill.

SRI BOTCHA SATYANARAYANA (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT): Sir,I beg to move:

"That the Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 2020 be passed."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 2020 be passed."

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

(రెండు నిమిషాలు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి అని పోడియం వద్ద ప్రతిపక్షసభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు)

(ప్రతిపక్షసభ్యులు పోడియం వద్దకు వస్తూ మేము ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నాం, మేము వాకౌట్ చేస్తున్నాం అని సభ నుంచి వెళ్లిపోయారు)

(ఇది చాలా అన్యాయం సార్ అని పోడియం వద్ద ప్రతిపక్షసభ్యులు శ్రీ వెలగపూడి రామకృష్ణబాబు అన్నారు)

1. THE ANDHRA PRADESH ANIMAL FEED (REGULATION OF MANUFACTURE, QUALITY CONTROL, SALE AND DISTRIBUTION) BILL, 2020.

MR.SPEAKER: I shall now request the Minister for Animal Husbandry to move the motion for leave to introduce the Andhra Pradesh Animal Feed (Regulation of Manufacture, Quality Control, Sale and Distribution) Bill, 2020.

SRI PINIPE VISWARUPU (MINISTER FOR SOCIAL WELFARE): Sir, on behalf of Minister for Animal Husbandry I beg to move.

"That leave be granted to Introduce the Andhra Pradesh Animal Feed (Regulation of Manufacture, Quality Control, Sale and Distribution) Bill, 2020."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to Introduce the Andhra Pradesh Animal Feed (Regulation of Manufacture, Quality Control, Sale and Distribution) Bill, 2020."

(PAUSE)

The motion was adopted and the Bill was Introduced.

2. THE ANDHRA PRADESH FISCAL RESPONSIBILITY AND BUDGET MANAGEMENT (AMENDMENT) BILL, 2020.

MR.SPEAKER: I shall now request the Minister for Finance to move the motion for leave to introduce the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2020.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE AND PLANNING AND LEGISLATVE AFFAIRS): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2020."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2020."

(PAUSE)

The motion was adopted and the Bill was Introduced.

3. THE ANDHRA PRADESH STATE DEVELOPMENT CORPORATION BILL, 2020.

MR.SPEAKER: I shall now request the Minister for Finance to move the motion for leave to introduce the Andhra Pradesh State Development Corporation Bill, 2020.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE AND PLANNING AND LEGISLATVE AFFAIRS): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh State Development Corporation Bill, 2020."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh State Development Corporation Bill, 2020."

(PAUSE)

The motion was adopted and the Bill was Introduced.

4.THE ANDHRA PRADESH AGRICULTURAL LAND (CONVERSION FOR NON-AGRICULTURAL PURPOSES) (AMENDMENT) BILL, 2020.

MR.SPEAKER: I shall now request the Deputy Chief Minister (Revenue, Stamps & Registration) to move the motion for leave to introduce the Andhra Pradesh Agricultural Land (Conversion for Non-Agricultural Purposes) (Amendment) Bill, 2020.

SRI DHARMANA KRISHNA DAS (DEPUTY CHIEF MINISTER (REVENUE, STAMPS & REGISTRATION): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Agricultural Land (Conversion for Non-Agricultural Purposes) (Amendment) Bill, 2020."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Agricultural Land (Conversion for Non-Agricultural Purposes) (Amendment) Bill, 2020."

(PAUSE)

The motion was adopted and the Bill was Introduced.

(ప్రతిపక్షసభ్యులు సభలోకి ప్రవేశించారు)

MR.SPEAKER: Now, short discussion on Navaratnalu - Houses to the poor and Containing Corona - Government Measures - Arogyasri.

శ్రీ చెరుకువాడ శ్రీరంగనాథ రాజు (SRI CHERUKUVADA SRIRANGANADHA RAJU) ః అధ్యక్షా,

నవరత్నాలు-పేదలందరికి ఇళ్లు

"నవరత్నాలు-పేదలందరికి ఇళ్లు" పథకం క్రింద రాష్ట్ర వ్యాప్తంగా ఇల్లు లేని పేదలకు కులం, మతం, వర్గం, పార్టీలకు అతీతంగా ఇళ్ల పట్టాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీని ప్రకారం జి.ఓ.ఎం.ఎస్.నెం.367, తేది 19.08.2019 మరియు జి.ఓ.ఎం.ఎస్.నెం.488, తేది 02.12.2019 ద్వారా లబ్ధిదారుల గుర్తింపు కోసం మార్గదర్శకాలు జారీ చేశారు.

ఈ కార్యక్రమం కింద, గ్రామీణ ప్రాంతాల్లో ఒకటిన్నర సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో ఒక సెంటు భూమి అర్హత గల మహిళా లబ్ధిదారులకు ఇవ్వబడుతుంది.

ఈ కార్యక్రమం కోసం జిల్లా కలెక్టర్లు సరియైన భూములు గుర్తించడానికి వీలుగా వివిధ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేశారు. సమాజంలో సమాన సామాజిక హోదా కలిగి ఉండడానికి మరియు లబ్ధిదారుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడానికి వీలుగా డీ-పట్టాకు బదులుగా సర్వహక్కులతో పట్టాలిచ్చి వారి పేర్ల మీద ఫ్లాట్లు రిజిస్ట్రేషన్ చేసే విధంగా జి.ఓ.ఎం.ఎస్.నెం.44, తేది 12-02-2020 ద్వారా ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది.

W.P.(PIL) No.49 మరియు బ్యాచ్ కేసులలో గౌరవ హైకోర్టు, జి.ఓ.ఎం.ఎస్.నెం.44, తేది 12-02-2020 లో జారీ చేసిన ఉత్తర్వులపై స్టే విధించింది. గౌరవ హైకోర్టు పరిశీలనలకు అనుగుణంగా అర్హత, కేటాయింపులు, ధరల షరతులకు జి.ఓ.ఎం.ఎస్.నెం.99, తేది 31-03-2020 మరియు జి.ఓ.ఎం.ఎస్.నెం187, తేది 25-06-2020 ద్వారా కొన్ని మార్పులు జారీ చేయబడ్డాయి. అయితే, స్టే ఇంకా కొనసాగుతూనే ఉంది.

30,66,818 మంది లబ్ధిదారులను ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి పొందటానికి గుర్తించారు. అందులో 5,84,931(19.9%) ఎస్సీ ; 1,71,916 (5.88%) ఎస్టీ మరియు 15,92,761(54.3%) బీసీ వర్గాలకు చెందిన వారు.

ఈ కార్యక్రమానికి మొత్తం 68,677.83 ఎకరాల భూమి గుర్తించారు. ఈ భూమి యొక్క విలువ సుమారు 23,500 కోట్ల రూపాయలు. ఇందులో 25,433.33 ఎకరాల ప్రభుత్వ భూమి 25,359.31 ఎకరాల ప్రైవేటు భూమి ఉన్నాయి. కేటాయించిన మొత్తం రూ.8840.40 కోట్ల బడ్జెట్‌లో, రూ.7,739 కోట్ల ఖర్చుతో 99.9% భూసేకరణ పూర్తయింది.

లబ్ధిదారులకు ఇంటి స్థలాలను అందించడానికి 17,500 Y.S.R. జగన్నన్న కాలనీలు ఏర్పాటు చేయబడ్డాయి. ఎన్ఆర్ఇజిఎస్ ప్రోగ్రాం కింద హౌసింగ్ లేఅవుట్లలో 13 లక్షల మొక్కలు నాటారు.

కోర్టు కేసులు విచారణలో ఉన్న కారణంగా కన్వేయనన్స డిడ్‌కు బదులుగా డి-పట్టా ద్వారా 30.66లక్షల ఇంటి స్థలాలను "నవరత్నాలు-పేదలందరికి ఇళ్లు" కార్యక్రమం కింద డిసెంబరు 25,2020న పంపిణీ చేయాలని నిర్ణయించటం జరిగింది.

ఇళ్ల స్థలాల పంపిణీ (రెవెన్యూ శాఖ) :-

"నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు" కార్యక్రమం క్రింద దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ఇల్లు లేని పేదలందరికీ కులం, మతం, వర్గం, పార్టీలకు అతీతంగా ఇళ్ల పట్టాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీని ప్రకారం, జి.ఓ.ఎంఎస్.నెం. 367, తేదీః 19-08-2019 మరియు జి.ఓ.ఎంఎస్.నెం. 488, తేదీః 02-12-2019 ద్వారా లబ్ధిదారుల గుర్తింపు కోసం మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ కార్యక్రమం క్రింద, గ్రామీణ ప్రాంతాల్లో ఒకటిన్నర సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో ఒక సెంటు భూమిని అర్హత గల మహిళా లబ్ధిదారులకు ఇవ్వడమవుతుంది. ఈ కార్యక్రమం కోసం జిల్లా కలెక్టర్లు సరియైన భూములు గుర్తించడానికి వీలుగా ప్రభుత్వం వివిధ ఉత్తర్వులు జారీ చేసింది. సమాజంలో సమాన సామాజిక హోదా కలిగి ఉండడానికి మరియు లబ్ధిదారుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడానికి వీలుగా డి –పట్టాకు బదులుగా సర్వహక్కులతో పట్టాలిచ్చి వారి పేర్ల మీద ప్లాట్లు రిజర్వేషన్ చేసే విధంగా జి.ఓ.ఎంఎస్.నెం. 44, తేదీః 12-02-2020 ద్వారా ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది.

డబ్ల్యు.పి. (పిల్) నెం. 49 మరియు బ్యాచ్ కేసులలో గౌరవ హైకోర్టు, జి.ఓ.ఎంఎస్.నెం. 44, తేదీః 12-02-2020 లో జారీ చేసిన ఉత్తర్వులపై స్టే విధించింది. గౌరవ హైకోర్టు పరిశీలనలకు అనుగుణంగా అర్హత, కేటాయింపులు, ధరల షరతులకు జి.ఓ.ఎంఎస్.నెం.99, తేదీః 31-03-2020 మరియు జి.ఓ.ఎంఎస్.నెం. 187, తేదీః25-06-2020 ద్వారా కొన్ని మార్పులు జారీ చేయబడ్డాయి. అయితే, స్టే ఇంకా కొనసాగుతూనే ఉంది.

30,66,818 మంది లబ్ధిదారులను ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి పొందడానికి గుర్తించారు. అందులో, 5,84,931 (19.9 శాతం) ఎస్సి, 1,71,916 (5.88 శాతం) ఎస్టి మరియు 15,92,761 (54.3 శాతం) బిసి వర్గాలకు చెందిన వారు.

ఈ కార్యక్రమానికి మొత్తం 68,677.83 ఎకరాల భూమి గుర్తించారు. ఈ భూమి యొక్క విలువ సుమారు 23,500 కోట్ల రూపాయలు. ఇందులో 25,433.33 ఎకరాల ప్రభుత్వ భూమి, 25,359.31 ఎకరాల ప్రైవేటు భూమి ఉన్నాయి. కేటాయించిన మొత్తం రూ.8840.40 కోట్ల బడ్జెటులో రూ.7,739 కోట్ల ఖర్చుతో 99.9 శాతం భూ సేకరణ పూర్తి అయింది.

లబ్ధిదారులకు ఇళ్ళ స్థలాలను సమకూర్చేందుకు 17,500 వైఎస్ఆర్ జగనన్న కాలనీలను ఏర్పాటు చేయడమయింది. ఎన్ఆర్ఇజిఎస్ కార్యక్రమం క్రింద గృహనిర్మాణ లేఅవుట్లలో 13 లక్షల మొక్కలను నాటడమయింది.

దస్తావేజు పత్రంపై ఉన్న కేసుల దృష్ట్యా, 2020, డిసెంబరు 25వ తేదీన "నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళు" కార్యక్రమం క్రింద డి-పట్టా ద్వారా 30.66 లక్షల ఇళ్ళ స్థలాలను పంపిణీ చేయాలని నిర్ణయించడమయింది.

పేదలందరికీ ఇళ్లు – గృహనిర్మాణ శాఖ – ఏపిఎస్‌హెచ్‌సిఎల్ :

2024 నాటికి రాష్ట్రంలో 30.90 లక్షల గృహాల నిర్మాణాన్ని చేపట్టాలని కూడా ప్రభుత్వం ప్రతిపాదించింది. పైన పేర్కొన్న వాటిలో, 28.30 లక్షల గృహాలను గృహనిర్మాణ శాఖ చేపడుతుంది. 2.62 లక్షల గృహాలను ఏపి టిడ్కో చేపడుతున్నది. గృహనిర్మాణ శాఖ చేపడుతున్న 28.30 లక్షల గృహాలలో రూ.28,084 కోట్ల ప్రాజెక్టు వ్యయంతో మొదటి దశలో 15.60 లక్షల గృహాలను చేపట్టడమవుతుంది మరియు రూ.22,860 కోట్ల ప్రాజెక్టు వ్యయంతో మిగిలిన 12.70 లక్షల గృహాలను రెండవ దశలో చేపట్టడమవుతుంది. అన్ని మౌలిక సదుపాయాలతో ఈ గృహాలను 17,500 లేఅవుట్లలో చేపట్టడమవుతున్నది, వీటిని "వైయస్ఆర్ జగనన్న కాలనీలు" అని పిలవడమవుతున్నది.

25-12-2020 తేదీన మొదటి దశ కార్యక్రమాన్ని ప్రారంభించడమవుతున్నది మరియు జూన్, 2022 నాటికి పూర్తి చేయాలని ప్రతిపాదించడమయింది. డిసెంబర్, 2021 లో రెండవ దశ కార్యక్రమాన్ని ప్రారంభించడమవుతుంది మరియు జూన్, 2023 నాటికి పూర్తి చేయాలని ప్రతిపాదించడమయింది.

15.60 లక్షల గృహాల జిల్లా వారీ వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి :

వరుస సంఖ్య	జిల్లా పేరు	గృహాల సంఖ్య
1	శ్రీకాకుళం	97,616
2	విజయనగరం	98,286
3	విశాఖపట్నం	78,550
4	తూర్పు గోదావరి	1,53,626
5	పశ్చిమ గోదావరి	1,70,699
6	కృష్ణా	1,67,541

6	కృష్ణా	1,67,541
7	గుంటూరు	1,63,053
8	ప్రకాశం	84,027
9	ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు	53,953
10	చిత్తూరు	1,78,840
11	వై.ఎస్.ఆర్. కడప	95,649
12	అనంతపురము	1,11,099
13	కర్నూలు	1,07,288
	మొత్తం	15,60,227

నియోజకవర్గం వారీగా 8,915 సగటు సంఖ్యతో మొదటి దశ క్రింద అన్ని 175 నియోజకవర్గాలను వర్తింపులోకి తీసుకురావడమవుతున్నది.

340 చదరపు అడుగుల ప్లింత్ ఏరియాతో ఒక బెడ్ రూం, లివింగ్ రూం, కిచెన్, బాత్-కం-టాయిలెట్ మరియు వరండా ఏర్పాటుతో ప్రతి గృహానికి ఒక వినూత్న నివాస యూనిటుగా ప్రణాళికను రూపొందించడమయింది.

లబ్ధిదారునిపై ఎటువంటి ఆర్థిక భారం లేకుండా, రూ.1.80 లక్షల మొత్తం వ్యయాన్ని ప్రభుత్వం భరిస్తుంది. పైన పేర్కొన్న వాటితోపాటుగా, ఏపిఎండిసి సమీప రీచ్ / డిపో / స్టాక్ పాయింట్ నుండి ఉచితంగా ప్రభుత్వం ఇసుకను కూడా సరఫరా చేయడమవుతుంది.

రివర్స్ టెండరింగ్ ద్వారా టెండర్లను ఆహ్వానిస్తూ మార్కెట్ ధర కన్నా తక్కువ రేట్లకే సిమెంట్, స్టీలు, ఖనిజం, ఎఫ్ఏఎల్-జి బ్లాక్‌లు / సిమెంట్ బ్లాక్‌లు / ఇటుకలు / ఇతరత్రాల వంటి నిర్మాణ సామాగ్రిని లబ్ధిదారులు పొందడానికి కూడా ప్రభుత్వం వీలుకల్పిస్తుంది.

1వ దశ లేఅవుట్స్ లో నిర్మాణం నిమిత్తం నీటిని సమకూర్చడానికి ప్రభుత్వం రూ.920 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేస్తున్నది. అదేవిధంగా, రూ.6800 కోట్ల అంచనా వ్యయంతో అన్ని గృహనిర్మాణ కాలనీలకు శాశ్వత నీటి సరఫరా మరియు విద్యుత్తును కూడా సమకూర్చడమవుతుంది.

గృహాల నిర్మాణం నిమిత్తం ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, డిజిటల్ అసిస్టెంట్స్, సంక్షేమ అసిస్టెంట్స్‌తోపాటుగా వాలంటీర్లు అంటే వివిస్‌డబ్ల్యుఎస్ వద్ద లభ్యంగా వున్న గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందిని

వినియోగించడమవుతుంది. శాఖ నాణ్యత నియంత్రణ బృందాలు. ఐఐటి. ఎన్ఐటి వంటి థర్డ్ పార్టీలతో పాటుగా మెరుగైన నాణ్యత నియంత్రణను యోచించడమయింది.

ఈ గృహాల నిర్మాణం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసి. విస్తృత ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తుంది. 1వ దశలో 15.60 లక్షల గృహాల నిర్మాణం కోసం అవసరమైన సామాగ్రి క్రింది విధంగా ఉంది :

ఎ)	సిమెంట్	-	69.70 లక్షల మెట్రిక్ టన్నులు
బి)	స్టీలు	-	7.44 లక్షల మెట్రిక్ టన్నులు
సి)	ఇసుక	-	310.00 లక్షల మెట్రిక్ టన్నులు
డి)	సిమెంట్/ఎఫ్ఎఎల్-జి బ్లాకులు	-	232.50 లక్షల మెట్రిక్ టన్నులు
ఇ)	మెటల్ (40 ఎంఎం)	-	223.10 లక్షల మెట్రిక్ టన్నులు

అంచనా వేసిన ఉపాధికల్పన 21.7 కోట్ల పనిదినాలుగా ఉంటుంది.

2014-15 నుండి 2018-19 వరకు గల మధ్య కాలంలో పిఎంఎవై పట్టణ & పిఎంఎవై గ్రామీణ క్రింద నిర్మించిన గృహాల కోసం 71,081 మంది లబ్ధిదారులకు రూ.430 కోట్ల పెండింగు చెల్లింపులను కూడా ప్రభుత్వం విడుదల చేసింది. అంతేకాకుండా. 2014-15 నుండి 2018-19 వరకు గల మధ్యకాలంలో నిర్మించిన గృహాల కోసం గ్రామీణ గృహనిర్మాణం క్రింద 2,70,659 మంది లబ్ధిదారులకు రూ.908 కోట్ల పెండింగు బిల్లులను విడుదల చేయడమవుతుంది.

పేదలందరికీ ఇళ్లు – ఏపిటిడ్కో గృహాలు (ఎంఏ & యుడి శాఖ)

కేంద్ర ప్రభుత్వం 2015 నుండి 2018 వరకు ప్రధాన మంత్రి ఆవాస యోజన (పిఎంఎవై(యు)) క్రింద 7,01,481 ఎహెచ్‌పి (భాగస్వామ్య విధానంలో భరించదగు గృహనిర్మాణం) గృహాలను మంజూరు చేసింది. ఇందునిమిత్తం. 2017 & 18 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం 5.0 లక్షల ఎహెచ్‌పి గృహాలకు మాత్రమే పరిపాలక మంజూరును ఇచ్చింది. 5 లక్షల గృహాలలో దాదాపు 4,54,706 గృహాలకు 2017 & 18 లో అమలు

కోసం టెండరును ఇవ్వడమయింది. టెండర్ ఇచ్చిన గృహాలలో, ఈ క్రింది కేటగిరీ శ్రేణీకరణతో 2019, మే 1వ తేదీ నాటికి 94 యుఎల్‌బిలలో మరియు 177 ప్రదేశాలలో 3,09,432 గృహాలను ప్రారంభించడమయింది.

300 చదరపు అడుగులు	-	1,57,432
365 చదరపు అడుగులు	-	59,936
430 చదరపు అడుగులు	-	92,064

ప్రతీ యూనిట్ వ్యయం మరియు లబ్ధిదారు విరాళం (బిసి) వివరాలు

300 చ. అడుగులు	-	లబ్ధిదారు విరాళం యూనిట్ ఒక్కొంటికె రూ.2.65 లక్షలతో యూనిట్ ఒక్కొంటికి రూ.6.55 లక్షల చొప్పున గృహం
365 చ. అడుగులు	-	లబ్ధిదారు విరాళం యూనిట్ ఒక్కొంటికె రూ.3.65 లక్షలతో యూనిట్ ఒక్కొంటికి రూ.7.55 లక్షల చొప్పున గృహం
430 చ. అడుగులు	-	లబ్ధిదారు విరాళం యూనిట్ ఒక్కొంటికె రూ.4.65 లక్షలతో యూనిట్ ఒక్కొంటికి రూ.8.55 లక్షల చొప్పున గృహం.

2019, మే 1వ తేదీ నాటికి కేటగిరీ వారీగా పూర్తి కావస్తున్న గృహాల సంఖ్య.

300 చ. అడుగులు	-	39,617 గృహాలు
365 చ. అడుగులు	-	13,614 గృహాలు
430 చ. అడుగులు	-	24,140 గృహాలు
		మొత్తం 77,371 గృహాలు

మిగిలిన యూనిట్ల పురోగతి వివిధ దశలలో ఉంది.

2019 మే 1 నాటికి నిర్మాణ పురోగతి శ్రేణీకరణ

వరుస సంఖ్య	పని దశల వివరణ	గృహాల కేటగిరీ			
		300 చ.అ	365 చ.అ	430 చ.అ	మొత్తం
1.	> 75%				
	ఎ) పూర్తి కావస్తున్నవి. (> 90%)	39617	13614	24140	77371
	బి) పాక్షికంగా పూర్తయినవి (> 75%)	33171	14806	16268	64245
2.	< 75 %				
	ఎ) పై కప్పులు వేయబడ్డాయి మరియు వేయవలసి ఉన్నవి (25% నుండి 75%)	22364	10732	15560	48656
	బి) బిఎల్ క్రింద (0 నుండి 25 %)	62280	20784	36096	119160
	మొత్తం	1,57,432	59,936	92,064	3,09,432

రూ. 2,428 కోట్ల మౌలిక సదుపాయాల పనులు చేయవలసి ఉండగా, రూ.345 కోట్ల పనిని మాత్రమే చేశారు. దీని నుండి 2019, మే 1 ముందుగా రూ.133 కోట్లకు చెల్లింపులు చేయడమయింది.

77,371 ఇళ్ళు పూర్తి కావస్తున్నా, క్రింది కారణాల వలన లబ్ధిదారులకు స్వాధీన పరచడం జరుగలేదు.

నీటి సరఫరా, మురుగుపారుదల, విద్యుత్, డ్రైనేజీ, రోడ్లు మొదలగు బాహ్య మౌలిక సదుపాయాలు పూర్తి కాలేదు.

పూర్తి కావొస్తున్నట్టి 77,371 గృహాలు ఉన్న ప్రదేశాలలో పెక్కు ఇతర యూనిట్లు ఉన్నాయి. ఆ ప్రదేశంలో పనులు కొనసాగుతున్నందున గృహాలు స్వాధీనం చేసుకోవడం వీలుకాదు. అందువల్ల, నివాసితులు స్వాధీనం చేసుకోవడం సురక్షితం కాదు.

2019, మే 1వ తేదీ నాటికి రూ.3000 కోట్ల చెల్లింపులు పెండింగులో ఉన్నాయి.

ప్రస్తుత ప్రభుత్వం లబ్దిదారులకు 300 చ.అడుగుల గృహాలను ఉచితంగా అందజేయాలని ఒక నిర్ణయం తీసుకుంది. వాస్తవంగా, పాత పథకంలో లబ్దిదారుని విరాళంగా ఒక్కో యూనిటుకు రూ.2.65 లక్షల మొత్తాన్ని చెల్లించాల్సి వచ్చేది. ఇప్పుడు ఈ మొత్తాన్ని ప్రభుత్వం పూర్తిగా భరిస్తుంది.

చదరపు అడుగు ఒక్కింటికి యూనిట్ వ్యయం ఎక్కువగా ఉండి రూ. 1735/-ల నుండి రూ.2028/-ల మధ్య స్థాయిలో ఉంది. బేస్ మెంట్ స్థాయికి దిగువున నిర్మాణంలో ఉన్న యూనిట్లకు ప్రస్తుత ప్రభుత్వం రివర్స్ టెండరింగ్ కు వెళ్లాలని నిర్ణయం తీసుకుంది.

2019, డిసెంబరులో రూ.3239 కోట్ల వాస్తవ ఒప్పంద విలువగా ఉన్న 63,744 యూనిట్లకు రివర్స్ టెండరింగ్ కు వెళ్లడమయింది. రివర్స్ టెండరింగులో బిడ్ విలువ రూ.2847 కోట్లుగా ఉంది. ఈ రివర్స్ టెండరింగులో రూ. 392 కోట్ల మొత్తం ఆదా అయింది. అంటే వాస్తవ సగటు విలువ రూ.1848 లకు గాను చదరపు అడుగు ఒక్కింటికి సగటు విలువ రూ.1630/-లకు తగ్గింది.

లబ్ధిదారులు ఇళ్ల స్థలాల సౌలభ్యాన్ని ఎంచుకొన్నందున ప్రస్తుత ప్రభుత్వం బేస్ మెంట్ లెవల్ లేదా బేస్ మెంట్ లెవల్ కంటే తక్కువ స్థాయిలో ఉన్న 51,616 యూనిట్లను తగ్గించింది.

ప్రస్తుతం 2.62 లక్షల గృహాలు నిర్మాణంలో ఉన్నాయి. మౌలిక సదుపాయాల పనుల కోసం టెండర్లను త్వరలో పిలవడమవుతుంది.

తమ ద్వారా సభకు నమస్కారాలు తెలియజేస్తూ, దేశ చరిత్రలోనే గాక రాష్ట్ర చరిత్రలో కనీవినీ ఎరుగనంతగా ఒకేసారి 30లక్షల మందికి ఉచితంగా ఇండ్ల స్థలాలు అందిస్తున్న ఘనత మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారికే దక్కుతుంది. మా గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు 3,648 కి.మీ సుదీర్ఘ పాదయాత్రలో పేదవాడి కష్టాలు కళ్లారా చూసి నిలువ నీడలేని పేదలకు గూడు ఏర్పాటు చెయ్యాలనే ఉద్దేశంతో నవరత్నాలలో పేదలందరికీ ఇళ్ల పథకం కింద 25లక్షల మందికి ఇళ్ల స్థలాలు ఇస్తానని మేనిఫెస్టోలో చెప్పడం జరిగింది. అన్నదానికంటె మిన్నగా సుమారు 30లక్షల మందికి పైగా లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్లు నిర్మిస్తూ గ్రామీణ ప్రాంతంలో ఉన్న వారికి

ఒకటిన్నర సెంటు భూమి, పట్టణ ప్రాంతంలో ఉన్న వారికి ఒక సెంటు భూమి లబ్ధిదారులకు అందజేయుచున్నాం. 30లక్షల 60వేల మంది లబ్ధిదారులకు రూ.23,500కోట్లు విలువ గల భూమి 68 ఎకరాలను కేటాయించడం జరిగింది. ప్రైవేటు భూమి కొనుగోలుకు సుమారు రూ.8800కోట్లు కేటాయించాము. ఇదే కాకుండా సేకరించిన స్థలంలో అవసరమైన చోట్ల levelling, filling కూడా చెయ్యడం జరిగింది. PMAY అర్బన్ పథకం ద్వారా దేశంలో మొట్టమొదటగా ఒక కోటి 8లక్షల మందికి ఇళ్లు కేటాయించగా గత ప్రభుత్వ కాలంలో ఈ రాష్ట్రానికి కేవలం 2,98,000ఇళ్లు మాత్రమే కేటాయించబడ్డాయి. మన గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రత్యేక చొరవతో దాదాపు 14లక్షల ఇళ్లను కేంద్ర ప్రభుత్వం నుంచి రాబట్టడం జరిగింది. మన ప్రభుత్వం పెద్దఎత్తున ఇళ్ల స్థలాల కోసం చేపట్టిన భూ సేకరణను చూసి కేంద్రమంత్రి శ్రీ హర్‌దీప్ సింగ్ పూరి ప్రత్యేకంగా మన రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించడం జరిగింది. ఈ రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం కోసం వైఎస్ఆర్ జగనన్న కాలనీల పేరుతో సుమారు 17,500లకు పైగా కాలనీలను ఏర్పాటు చేయడం, ఆ కాలనీలకు రోడ్లు, డ్రైయిన్లు, కరెంటు మొదలైన మౌలిక సదుపాయాలన్నీ కూడా అభివృద్ధి చేస్తున్నారు. గత ప్రభుత్వంలో స్థలాలు ఇచ్చి వదిలేసేవారు. అక్కడ మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం వలన అవి గత30 సంవత్సరాల నుంచి కూడా నిరుపయోగంగా పడి ఉన్నాయి. నిర్మాణానికి అవసరమైన నీటి కోసం గౌరవ ముఖ్యమంత్రిగారు 17,500 చిల్లర కాలనీలకు సుమారు రూ.920కోట్ల ఖర్చుకు ఆమోదం తెలపడం జరిగింది. శాశ్వత నీటి వసతి, విద్యుత్ కోసం సుమారు రూ.6800కోట్లు ఖర్చు చేయుచున్నాం. స్థలమును పేదవాడికి ఉచితంగా ఇచ్చి, మౌలిక వసతులు అభివృద్ధి చేసి ఇంటి నిర్మాణం చేసేటప్పుడు అన్ని కలుపుకుని ఒక్కొక్క ఇంటికి సుమారు రూ.10 లక్షల నుంచి రూ.15లక్షల వరకు అవుతుంది. శ్రీమతి ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉండగా దళితులకు ఇళ్ల స్థలాలు ఇచ్చారు. ఆ తరవాత మన రాష్ట్రంలో స్వర్గీయ ఎన్.టి.రామారావుగారు కూడా 1988లో కొంతమందికి ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరిగింది. మా ప్రియతమ నాయకులు స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డిగారి హయాంలో 24లక్షల మంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్లు కట్టించడం జరిగింది. ఇప్పుడు గౌరవ ముఖ్యమంత్రి గారు ఒకేసారి 30లక్షల మందికి ఇళ్ల స్థలాలు కేటాయిస్తూ ఇళ్లు కట్టించడానికి ఏర్పాట్లు చెయ్యడం జరిగింది. ఆంధ్రరాష్ట్రంలో 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసి సెంటు స్థలం కూడా పేదవాడి ఇంటికోసం ఇవ్వని ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది ఒక్క చంద్రబాబునాయుడిగారికే దక్కుతుంది.

(షేమ్, షేమ్ అని అధికారపక్షసభ్యులు అన్నారు)

(Hon'ble Deputy Speaker in the Chair)

ఆయన ఎప్పుడూ ఇళ్ల స్థలాలపై కానీ, ఇళ్ల నిర్మాణాలపై కాని శ్రద్ధ పెట్టలేదు. ఐదు సంవత్సరాల టిడిపి పాలనలో మూడు సంవత్సరాల పాటు ఒక్క ఇల్లు కట్టకుండా చేసి చివరి రెండు సంవత్సరాలు హడావిడిగా ఇళ్ల నిర్మాణం ప్రారంభించడం జరిగింది. మొత్తం టిడిపి ప్రభుత్వం 6లక్షల ఇళ్లను నిర్మాణం చేయగా లబ్ధిదారుల అకౌంట్‌కి రూ.1 వేసి డబ్బులు ఇవ్వకుండా వెళ్లిపోయారు. మా గౌరవ

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు ప్రజలు ఇబ్బంది పడకుండా టిడిపి ప్రభుత్వం పెట్టిన రూ.1432కోట్ల బకాయిలను కూడా చెల్లిస్తున్నారు.

(ఎక్కడ చెల్లించారో చెప్పండి అని ప్రతిపక్షసభ్యులు శ్రీ పయ్యావుల కేశవ్ అన్నారు)

ఇస్తున్నాం సార్. ఆల్‌రెడీ రూ.430కోట్లు విడుదల చేశాం. 28వ తారీఖున రూ.908కోట్లు రిలీజ్ చేస్తున్నాం. కొత్తగా ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి, టిడిపి పాత బకాయిలను క్లియర్ చేస్తున్నాం. మొదటి దశలో ప్రభుత్వం 17,62,000 ఇళ్ల నిర్మాణం చేయుటకు దీనికోసం రూ.28084కోట్లు ఖర్చు పెట్టడం జరుగుతోంది. ఈ విధంగా పేదవారికి ఉచిత స్థలాలు ఇచ్చి మౌలిక వసతులు అభివృద్ధి చేసి ఇంటి నిర్మాణం పూర్తి చేయుటకు అన్ని కలుపుకుని ఒకొక్క ఇంటికి సుమారు రూ.10లక్షల నుంచి రూ.15లక్షలు ఖర్చు చెయ్యడం జరుగుతుంది. B-form పట్టాలు, పర్మినెంట్ డాక్యుమెంట్లు ఇంటి స్థలాల కోసం ఇవ్వడమే కాకుండా ప్రభుత్వం శాశ్వత హక్కు కల్పించాలనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక డాక్యుమెంట్ కూడా రూపొందించి ఇవ్వడానికి ఏర్పాటు చేస్తే దానిమీద కూడా కోర్టులలో కేసులు వేయించారు. మేము మళ్లీ డాక్యుమెంట్ రూపంలో ఇచ్చేదానికి ప్రభుత్వం ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ ఇళ్ల నిర్మాణాల ప్రక్రియ పూర్తయ్యే వరకూ సుమారు రూ.4లక్షల కోట్లు సంపద సృష్టించడానికి ప్రతి పేదవాడి ఇంటి కల నెరవేర్చడానికి ప్రభుత్వానికి ఒక భరోసా దొరికింది.

మ.2.40

ప్రధాన నగరాలు, పట్టణాలలో ఒక్కొక్కదానిలో సుమారు లక్షమందికి ఆవాసాలు ఏర్పాటుచేయడం జరుగుతుంది. నాణ్యతతోబాటు పారదర్శకంగా ఇళ్ల నిర్మాణం కోసం జీరో పర్సెంట్ అవినీతితో, నూరుశాతం నాణ్యతే లక్ష్యంగా పనిచేస్తున్నాం. ఇళ్ల నిర్మాణానికి అవసరమైన మెటీరియల్ సరఫరాకు రివర్స్ టెండరింగ్‌ద్వారా అతి తక్కువ ధరకు లబ్ధిదారులకు నాణ్యమైన మెటీరియల్ అందజేయటకు చర్యలు చేపట్టడం జరిగింది. రాష్ట్ర స్థాయిలో సుమారు 13రకాల మెటీరియల్స్ కోసం, జిల్లాలో తొమ్మిది రకాల మెటీరియల్స్‌కోసం రివర్స్ టెండరింగ్‌ద్వారా ఏర్పాట్లుచేశాం. గ్రామ, మండల స్థాయిలో మెటీరియల్స్ నిల్వచేయడానికి గోదాములు ఏర్పాటుచేస్తున్నాం. జిల్లా స్థాయిలో మెటీరియల్ నిల్వ కోసం రూ.100కోట్ల దాటిన టెండర్లను జుడీషియల్ రెవ్యూకు పంపిస్తున్నాం. మెటీరియల్ కోసం జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా పర్చేజింగ్ కమిటీని ఏర్పాటుచేస్తున్నాం. పట్టణాలు, గ్రామీణ ప్రాంతాలలో సొంత ఇంటి స్థలం ఉన్నవారికి ఇల్లు కేటాయిస్తూ సొంతంగా ఇల్లు నిర్మించుకోవడానికి ముందుకు వచ్చేవారికి ఇళ్ల నిర్మాణం కూడా చేపట్టడం జరుగుతుంది. ఇళ్ల నిర్మాణం సొంతంగా చేసుకోలేని లబ్ధిదారులకు గృహనిర్మాణ కార్పోరేషన్‌ద్వారా నిర్మించడం జరుగుతుంది. పేదలకు రివర్స్ టెండరింగ్ ద్వారా ఉచిత ఇసుక, తక్కువ ధరకే నాణ్యమైన మెటీరియల్ అందించడం ద్వారా ఒక్కో ఇంటికి సుమారు రూ.75వేల మేర లబ్ధి చేకూరుతుంది. ముఖ్యమంత్రిగారు స్వయంగా నమూనా ఇంటి నిర్మాణ డిజైన్‌ను ఎంపిక చేశారు. బెడ్‌రూం, లివింగ్ రూం, బాత్‌రూం, కిచెన్, వరండా వచ్చేలా మంచి డిజైన్ ఎంపిక చేశారు.

కులమతాలకు, పార్టీలకు అతీతంగా ఇల్లు లేకపోవడమే అర్హతగా భావిస్తూ వార్డు, గ్రామ సచివాలయాల ద్వారా పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నాం. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో గత అయిదు సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద రెండు లక్షల తొంబై ఐదువేల ఇళ్లు కేటాయించారు. కానీ మా ప్రభుత్వం వచ్చిన తరవాత ముఖ్యమంత్రిగారి చొరవతో కేంద్ర ప్రభుత్వం నుంచి 14లక్షల ఇళ్లు మంజూరు చేయించుకున్నాం. గత ప్రభుత్వం మాటలతో కోటలు కట్టారు కానీ ఇళ్లు మాత్రం కట్టలేకపోయారు. 18,60,000ఇళ్లకు గాను రూ.34వేల కోట్ల అంచనా వ్యయంతో జీవోలు జారీచేశాం. చివరకు ఆరు లక్షల ఇళ్లకు ఎనిమిది వేల కోట్లు ఖర్చు చేసినట్లు చూపించారు. దాదాపు రూ.1400కోట్ల బిల్లులు చెల్లించకుండా పెండింగ్‌లో ఉంచారు. అప్పటి ప్రభుత్వం నిధులను దారి మళ్లించి బకాయిలు పెట్టిన డబ్బులను మా ముఖ్యమంత్రిగారు కరోనా కష్టకాలంలో కూడా పెద్ద మనసు చేసుకొని మంజూరుచేసి ఇప్పటివరకు తొలిదశలో లబ్ధిదారులకు రూ.430కోట్లు చెల్లించడం జరిగింది. ఈ నెల 25వ తేదీన మిగిలిన రూ.905కోట్లు కూడా ముఖ్యమంత్రిగారి ఆమోదం పొంది ఇవ్వడం జరుగుతుంది. చంద్రబాబు నాయుడుగారు ప్రాజెక్టుకు గాను రూ.34వేల కోట్లు కేటాయించాల్సి ఉండగా అయిదు సంవత్సరాల కాలంలో కేవలం రూ.11వేల కోట్లు మాత్రమే కేటాయించారు. ప్రాజెక్టు వ్యయంలో అది 33శాతం మాత్రమే. కానీ ఏవిధంగా 18లక్షల ఇళ్లు పూర్తి చేయాలనుకున్నారో తెలియదు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 18.60 లక్షల ఇళ్లకు గాను ఆరు లక్షల ఇళ్లు రూ.8000కోట్లు మాత్రమే కేటాయించి ఖర్చు చేశారు. ఇది ప్రాజెక్టు అంచనాలలో పోల్చి చూస్తే కేవలం 24శాతం.

నవరత్నాలలో పేదలందరికీ ఇళ్లు, మొదటిదశలో నిర్మించే 15లక్షల ఇళ్లకు గాను ప్రత్యక్షంగా 22వేల కోట్ల పనిదినాలను కల్పించడం జరిగింది. పరోక్షంగా పది కోట్ల పనిదినాలను కల్పించడం జరుగుతుంది. సిమెంట్, స్టీల్, ఇసుక, క్వారీ పరిశ్రమలద్వారా కల్పించడం జరుగుతుంది. ఇళ్ల నిర్మాణంలో విలేజ్ వాలంటీర్లు, గ్రామ సచివాలయ ఉద్యోగుల సేవలను వినియోగించుకోవడంతోబాటు అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలు పాటించడానికి ఐఐటీ నిపుణుల సలహాలు కూడా వినియోగించుకుంటున్నాం. రాష్ట్రంలో ఒకేసారి 30లక్షలకు పైగా ఇళ్ల స్థలాలు ఇవ్వడం సాధ్యమా అనే సందేహాలు అందరికీ వచ్చాయి. రాష్ట్రంలో భారీఎత్తున 70వేల ఎకరాలకు పైగా సేకరించడం సాధ్యమా అని నేను కూడా అనుకున్నాను. కానీ గౌరవ ముఖ్యమంత్రిగారు ఇచ్చిన మాటను నెరవేర్చాలనే పట్టుదలతో వారి మాటకు కట్టుబడి 68వేల ఎకరాల భూసేకరణ పూర్తిచేశారు. మార్చి 25వతేదీ నాటికి ఇళ్ల స్థలాల సేకరణ పూర్తి అవుతుంది. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో ఒక్కో నియోజకవర్గానికి పది లక్షలకు పైగా ఇళ్లు ఇస్తామని, గౌరవ శాసనసభ్యులు వారి వారి నియోజకవర్గాలలో ఇళ్ల నిర్మాణానికి చొరవ తీసుకుని ఈ బృహత్తర పథకాన్ని పూర్తి చేయవలసిందిగా గౌరవ ముఖ్యమంత్రిగారి తరఫున కోరుతున్నాను. మనమందరం భగవంతుని ప్రార్థించేటపుడు మన ఆరోగ్యం బాగుండాలని, మన కుటుంబం బాగుండాలని, ఆర్థికంగా మనం స్థిరపడాలని కోరుకుంటాం. కానీ మన గౌరవ ముఖ్యమంత్రిగారు భగవంతుని ఎపుడు కోరినా ధైర్యం ఇవ్వమని కోరుకుంటారు. ధైర్యలక్ష్మి ఉంటే ఆ

ధైర్యంతో ఇంత భారీ ప్రాజెక్టును రాష్ట్రంలో ముప్పై లక్షల మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వగలనని సంకల్పం పెట్టుకొని ఇవాళ స్థలాలు సేకరించి ఇళ్లు కట్టించే కార్యక్రమం చేసినందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA) : అధ్యక్షా, పట్టణ గృహనిర్మాణానికి సంబంధించి నేను మాట్లాడతాను. (పార్టీ మేనిఫెస్టోను చూపిస్తూ) ఇది మా భగవద్గీత. ఎన్నికలకు ముందే జగన్మోహన్‌రెడ్డిగారు పాదయాత్ర చేసినపుడు వాస్తవ పరిస్థితులను గమనించి పేద ప్రజలకు ఏమి కావాలా అని ఆలోచించి వాళ్లందరూ చెప్పిన అంశాలను సమకూర్చి మేనిఫెస్టోను సమకూర్చాం. ఇది మాకు భగవద్గీతే కాకుండా, ఖురాన్, బైబిల్. ఇళ్లు లేని పేదలందరికీ పార్టీలు, కులాలు, మతాలు, వర్గాలు చూడకుండా పక్కా ఇళ్లు కట్టిస్తాం, అయిదేళ్లలో 25లక్షల పక్కా ఇళ్లు కట్టిస్తాం. ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తాం, వారిపేరునే రిజిస్టర్ చేస్తాం, ఇళ్లు కూడా కట్టిస్తాం, ఇల్లు ఇచ్చేరోజున ఆ ఇంటిలోని అక్క చెల్లెమ్మల పేరుతో రిజిస్టర్ చేస్తాం, అంతేకాదు, అవసరమైతే ఇంటి మీద పావలావడ్డీతో రుణం ఇచ్చేట్లు బ్యాంకులతో కూడా మాట్లాడతామని మా మేనిఫెస్టోలో పెట్టాం, అందరికి చెప్పాం. మా భగవద్గీత అయిన మేనిఫెస్టోలో పొందుపరచాం. పట్టణ గృహాలకు వచ్చేసరికి ఇంకొక మాట కూడా చెప్పారు. పట్టణ గృహనిర్మాణ పథకం కింద నిర్మించే ఇళ్లు 300 అడుగులతో నిర్మిస్తూ అడుగుకు రెండు వేల రూపాయల చొప్పున పేదవారికి అమ్మారు. దానిలో మూడు లక్షల రూపాయలను పేదవారికి అప్పుగా రాసుకొని ఆ అప్పును తీర్చడానికి నెలకు మూడువేల రూపాయల చొప్పున 20సంవత్సరాలపాటు కట్టవలసిన పరిస్థితి. ఆ అప్పును పూర్తిగా రద్దుచేసి ఆ భారాన్ని పూర్తిగా ప్రభుత్వమే భరిస్తుందని ముఖ్యమంత్రిగారు చెప్పారు. (చప్పట్లు) వారు చెప్పిన మాటకు అనుగుణంగా ప్రభుత్వం వచ్చిన తరవాత మొదటి కేబినెట్‌లోనే ఈ అంశంపై చర్చించి పేదలందరికీ 25 లక్షల ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించారు. ఆ విషయాలను ఇపుడే గౌరవ మంత్రిగారు కూడా చెప్పారు. 25లక్షలు కాకుండా 30లక్షల 66వేల పైచిలుకు ఇళ్ల స్థలాలతోబాటు పట్టణాలలో కూడా కలిపి ఇళ్లు కూడా ఇవ్వాలని నిర్ణయించాం. వాటిలో 2,62,000 టిడ్కో గృహాలున్నాయి. అందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలంటే 68,67,783 ఎకరాలు కావాలి. రాష్ట్ర చరిత్రలో ఎపుడూ ఇలా జరగలేదు. 66,677,83ఎకరాల భూమి అవసరం కాగా ఆ భూముల విలువ రూ.23,500కోట్లు ఉంటుంది. దానిలో 25,430.33 ఎకరాలు ప్రభుత్వ భూమి. ఇది గాక 25,359.3ఎకరాలు ప్రైవేట్ భూమి ఉంది దీనికోసం రూ.8,840.40కోట్లు కేటాయించాం. భూసేకరణ చేయవలసిన దానిలో 90శాతానికి పైగా అయిపోయింది. పేమెంట్ కూడా రు.7,739కోట్లు అంటే 99.9శాతం పైగా చెల్లించారు. ఇందాక మంత్రిగారు చెప్పినట్లు ఇళ్ల స్థలాలు రిజిస్ట్రేషన్ చేసిస్తామని చెప్పారు. అందుకోసం ముఖ్యమంత్రిగారు ఒక నిర్ణయం కూడా చేశారు.

మ.2.50

సేల్‌డీడ్ కూడా ఇవ్వాలని నిర్ణయిస్తే కొన్ని దుష్ట ఆలోచనలతో, దుర్మార్గమైన ఆలోచనలతో న్యాయస్థానాలకు వెళ్లి వాళ్లకున్న పూర్వ పరిచయాలతో దానిమీద స్టే తీసుకుని వచ్చారు. నిరుపేదలు సొంతఇల్లు హక్కుగా వస్తుందని ఆశపడితే, వారి ఆశల మీద నీళ్లు చల్లారు. అయినప్పటికీ న్యాయస్థానాల్లో పోరాటం చేస్తాం. ముఖ్యమంత్రి గారి పట్టుదల, ఇవ్వాలనే ఆలోచన, తపన వలన తప్పకుండా విజయం సాధిస్తాం. అందులో ఏ విధమైన సందేహం లేదు. కానీ అదే సమయంలో పేదలకు ఇళ్లు ఇవ్వడం ఆలస్యమవుతుందనే ఉద్దేశంతో రాబోయే డిసెంబర్, 25వ తేదీన, అనగా వైకుంఠ ఏకాదశి రోజున, ఏదైతే భగవద్గీతను ఆదర్శంగా తీసుకున్నామో, దానిననుసరించి అదేవిధంగా ఏదైతే ఖురాన్, బైబుల్‌ని ఆదర్శంగా తీసుకున్నామో, అదేరోజున క్రిస్‌మస్ పర్వదినం కూడా ఉంది. అలాంటి పర్వదినాల నాడు వాళ్లందరికీ ఇళ్లు ఇవ్వాలని ఈ కార్యక్రమం చేస్తున్నాము.

డా. డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి (DR. DOLA SREEBALA VEERANJANEYA SWAMY) (కొండేపి) (మైకు లేకుండా): ఎన్ని లక్షల ఇళ్లు ఇస్తున్నారు, ఎన్ని లక్షల కేసులున్నాయి?

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): చెబుతాను ఆగండి.

(అంతరాయం)

అధ్యక్షా, కోర్టులో రెండు, మూడు అంశాలున్నాయి. ముఖ్యమంత్రి గారి సదుద్దేశం ఏదైతే ఉందో పేదవాడికి, అక్కచెల్లెమ్మలకు సేల్‌డీడ్ ఇచ్చి సొంతిల్లు ఇవ్వాలనే ఆలోచన ఏదైతే ఉందో దానిమీద కోర్టుకు వెళ్లారు. దానిని జరుగనీయకుండా అడ్డుపడుతున్నారు. ఆ ఉద్దేశానికి తూట్లుపొడవడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇది వాస్తవం కాదా?

డా. డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి (DR. DOLA SREEBALA VEERANJANEYA SWAMY) (కొండేపి) (మైకు లేకుండా): కోర్టుకు ఎవరు వెళ్లారో చెప్పండి?

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): అన్నీ చెబుతాం.

(శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరిచే సభకు అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ (MR. DEPUTY SPEAKER): బుచ్చయ్య చౌదరి గారూ దయచేసి కూర్చోండి.

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): అధ్యక్షా, అందుకే డిసెంబర్, 25వ తేదీన వైకుంఠ ఏకాదశి పర్వదినం నాడు ఈ కార్యక్రమం చేయాలని తలపెట్టాము. ఆరోజు శంకుస్థాపన కూడా మొదలుపెట్టాలని నిర్ణయించాం. 30,60,000 మందికి బి.ఫార్మ్ పట్టాలు ఇస్తూ అదనంగా శంకుస్థాపనలు కూడా చేయాలని ఆలోచన చేశాము. ఇదీ ప్రభుత్వం చిత్తశుద్ధి. ఇదీ భగవద్గీత అనడం యొక్క ఉద్దేశం.

అధ్యక్షా, అర్బన్ హౌసింగ్ గురించి ప్రతిపక్ష సభ్యులు చెబుతున్నారు. 2015 – 2017 మధ్యలో టిడ్కోహౌసింగ్ అని, పెద్ద టెక్నాలజీ అని గంటలో ఇల్లు కట్టేయవచ్చు, అద్భుతమని షీర్‌వాల్ టెక్నాలజీ తెచ్చారు. కేవలం ఆరు నెలల్లో ఇళ్లు కట్టేయాలని ఆ టెక్నాలజీని తెచ్చారు. అప్పుడు నేను కూడా చంద్రబాబు నాయుడు గారు ఏదో అద్భుతం చేస్తున్నారు. నిజంగా చేసేస్తాడేమో, మా పార్టీకి ఏ విధంగా ఇబ్బంది వస్తుందో ఏమో అని నేను అనుకున్నాను. 7,01,400 ఇళ్లు కేంద్ర ప్రభుత్వం నుంచి మంజూరు చేయించుకున్నారు. ఆరోజున వెంకయ్యనాయుడు గారున్నారు. ఈ రాష్ట్రానికి చెందిన వ్యక్తి కాబట్టి, గతంలో ఆయనకున్న పరిచయంతో(చంద్రబాబు నాయుడు గారి నుద్దేశించి) శాంక్షన్ చేయించుకుని తెచ్చుకున్నారు. 7 లక్షల ఇళ్లకు కేంద్ర ప్రభుత్వం నుంచి శాంక్షన్ తెచ్చుకుని, 5 లక్షల ఇళ్లు మాత్రమే అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చి, 4,54,700 ఇళ్లకే టెండర్లు పిలిచారు. టెండర్లు పిలిచిన ఇళ్లకన్నింటికీ ఫౌండేషన్ వేశారా అంటే వేయలేదు. వీటిలో 3,09,432 ఇళ్లు మాత్రమే ప్రారంభించారు. 4,54,700 ఇళ్లకు టెండర్లు పిలిచి 3,09,432 ఇళ్లు మాత్రమే ప్రారంభించడానికి కారణం ఏమిటి? ల్యాండ్ లేక ప్రారంభించలేదు. ఈ 3,09,432 ఇళ్లకు ల్యాండ్ ఎక్కడ నుంచి వచ్చిందో తెలుసా?

అధ్యక్షా, ఆరోజు స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అప్పుడు నేను కూడా హౌసింగ్ మంత్రిగా ఉన్నాను. ఆ సమయంలో 24 లక్షల ఇళ్లు కట్టిన నేపథ్యంలో, అప్పుడు రాజశేఖర్ రెడ్డి గారు సేకరించిన భూమి ఏదైతే ఉందో ఆ భూమిలో మాత్రమే వీళ్లు ఫౌండేషన్ వేశారు. ఒక్క సెంటు భూమి కూడా వాళ్లు అదనంగా సేకరించలేదు. 3,09,432 ఇళ్లల్లో ఒక్క ఇల్లు కూడా 5 సంవత్సరాల్లో ఎవరికీ ఇవ్వలేదు. మరి షీర్‌వాల్ టెక్నాలజీ దేనికోసం తీసుకుని వచ్చారు? ఎందుకు ఇవ్వలేకపోయారు? కానీ సొంతిళ్లు మేము ఇస్తే అధికారపక్షం వాళ్లు ఆక్యుపై చేశారని అంటున్నారు. ఏమి ఆక్యుపై చేశాము చంద్రబాబు నాయుడు గారూ? మీకు ఆలోచన లేదా? మీ ఇంటికైతే రోడ్డు ఉండాలి. మీ ఇంటికైతే కరెంటు ఉండాలి. మీ ఇంటికైతే మురుగుదొడ్లు ఉండాలి. మీ ఇంటికైతే తాగడానికి నీటి కుళాయి ఉండాలి. పేదవాడికి అక్కరలేదా, ఏంటిది? మీరు ఎందుకు చేయలేకపోయారు? ఒక్క ఇల్లు కూడా ఎందుకు ఇవ్వలేకపోయారు?

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

MR.DEPUTY SPEAKER: Veeranjaneyulu garu, no cross talking please...

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): అధ్యక్షా, వాళ్లు గొప్పగా చెబుతున్నారు. కానీ 3,09,000 ఇళ్లల్లో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు, ఆ విషయం పక్కనబెట్టండి. కాలువలు, నీళ్లు, కరెంటు లేకుండా పూర్తైన ఇళ్లు ఎన్ని ఉన్నాయో చెప్పమంటారా? మూడు కేటగిరీల ఇళ్లున్నాయి. 300 ఎస్ఎఫ్‌టి, 365 ఎస్ఎఫ్‌టి, 430 ఎస్ఎఫ్‌టి ఇళ్లు ఉన్నాయి. వాళ్లు చేసిన ఘనకార్యం తరువాత చెబుతాను. ముందు 300 ఎస్ఎఫ్‌టిలో 90 శాతం అంటే 39,617 ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయి. వీటికి రోడ్డు, కరెంటు, వాటర్ పూర్తి కాలేదు. 365 ఎస్ఎఫ్‌టివి 13,614 ఇళ్లు

మాత్రమే పూర్తయ్యాయి. 430 ఎస్ఎఫ్‌టి ఇళ్లు 24,140 పూర్తయ్యాయి. అంటే మొత్తంగా 77,371 ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయి. కానీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పూర్తి కాలేదు. ఇందులో అన్ని రకాల ఇళ్లున్నాయి. రోడ్డు లేక, మరుగుదొడ్డి లేక, కరెంటు లేక ఏరకంగా ఆక్యుపై చేస్తారు? ఎందుకు చేయలేకపోయారు? మీకు ప్రజలు అద్భుతమైన అవకాశం ఇచ్చారు. మీకు అవకాశం ఇస్తే ఉద్ధరిస్తామని చెబుతారు కదా, మరి ఎందుకు మీకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయారు? 4,34,900 ఇళ్లకు టెండర్లు పిలిచి 3,09,432 ఇళ్లు మాత్రమే ఎందుకు కట్టారు? అది కూడా ఎలక్షన్ల ముందు పూర్తి చేశారు. దేని కోసం కమీషన్ కోసమా, చిల్లర కోసమా?

మ.3.00

దేని కోసం తీసుకొచ్చారు, వాళ్లకేదో మొబిలైజేషన్ అడ్వాన్సులిచ్చి చిల్లర దండుకోవడానికా..

(అంతరాయం)

దేని కోసం చేశారు? అంతేకాదు పార్షియల్లీ అంటే 75 శాతం, 90 శాతం ఇంకొక 64 వేల ఇళ్లు ఉన్నాయి. అలాగే 75 శాతంలోపు ఉన్నవి 48,656 యూనిట్లు ఉన్నాయి. బేస్‌మెంటు లెవల్లో 1,19,120 యూనిట్లు ఉన్నాయి. బేస్‌మెంటు లెవల్లో ఉన్నవాటి విషయంలో మేము రివర్స్ టెండరింగ్‌కి వెళ్లాము. ఈ ఇళ్ల తాలుకు వాల్యు ఎంతో తెలుసా అధ్యక్షా, 300 Sft యూనిట్ అయితే రూ.6,55,000/-, 365 Sft యూనిట్ అయితే రూ.7,55,000/-, 430 Sft యూనిట్ అయితే రూ.8,55,000/- ఇది వాటి తాలుకు వాల్యూ ప్యాటర్న్. దాంట్లో లబ్దిదారుడి వాటా వచ్చేసి 300 Sft యూనిట్ అయితే రూ.2,65,000/-, 365 Sft యూనిట్ అయితే రూ.3,65,000/- అదే 430 Sft యూనిట్ అయితే రూ.4,65,000/- afferent అయితే 430 Sft కి రూ.1,00,000 చెల్లించాలి, 365 Sft అయితే రూ.50 వేలు కట్టుకోవాలి, అదే 300 Sft అయితే రూ.500 కట్టుకోవాలి. ఆ విధంగా కట్టుకున్న తర్వాత మళ్లీ ప్రతి నెల రూ.3 వేల చొప్పున 25 ఏళ్లు పాటు జీవితాంతం కట్టాలి. వారి జీవితం ఇక నాశనమైపోయినట్లే. ఆఖరికి ఇరవై సంవత్సరాల తర్వాత ఇల్లు ఉంటుందా అధ్యక్షా? ప్రతి నెల డబ్బు పోతుంది, అంటే అద్దె కట్టినట్లు అద్దె ఇంట్లో ఉన్నట్లుగా భావించాలి. వాడి జీవితం పోతుంది. ఆ మాత్రం ఆలోచన ఉండొద్దా అధ్యక్షా? ఎంతసేపటికీ మొబిలైజేషన్ అడ్వాన్స్ ఇంట్రస్ట్ గురించి చెబుతున్నారు. ఈ ఇంట్రస్ట్‌లు దేనికంటే మొబిలైజేషన్ అడ్వాన్స్‌ల్లో డబ్బులు కొట్టేయడానికి ఒక దురుద్దేశంతో ఈ కార్యక్రమం చేశారు.

(అంతరాయం)

అంతేకాదు ఆరోజు 2019 మే నెలలో మేము అధికారంలోకి వచ్చేనాటికి రూ.3 వేల కోట్ల బకాయిలు ఉన్నాయి. ఇప్పుడు 70 పర్సెంటు, 75 పర్సెంటు, 90 పర్సెంటు అని చెప్పాను కదా, దాని కోసం రూ.3 వేల కోట్ల బకాయిలు పెట్టి ఆ బకాయిలను తీర్చమని వెళ్లిపోయారు. గవర్నమెంటు కంటిన్యూయస్

ప్రాసెస్ కాబట్టి వాళ్లు దోచుకున్నా, వాళ్లు అవినీతి చేసినా, ఏమి చేసిన ప్రభుత్వానికి బాధ్యత ఉంటుంది కాబట్టి దానికి బాధ్యత వహిస్తూ ఇప్పటికే సుమారు రూ.1250 కోట్ల బకాయిలను ఒకప్రక్క చెల్లిస్తూ మరోప్రక్క కొత్త కనెక్షన్లను ప్రారంభిస్తూ ఈ కార్యక్రమాలను చేస్తున్నాము. Sft ధరలను మనం సర్వసాధారణంగా చూస్తుంటాము. ఒక ఊరు మధ్యలో, విజయవాడ సెంటర్లో, వైజాగ్ సెంటర్‌లో లేక ఏదైనా ఒక పట్టణం సెంటర్‌లో ఒక రేటు ఉంటుంది. అదే శివారు ప్రాంతమైతే ఒక రేటు ఉంటుంది. అది అభివృద్ధిచేసిన భూమితో కలుపుకుని Sft రేటు అనేది ఉంటుంది. ఒక Sft రేటు రూ.1800గా ఫిక్స్ చేశారు. మేము సైట్ ఇచ్చి రివర్స్ టెండరింగ్‌కి వెళ్లిన తర్వాత అదే సైట్ రూ.1600కు వచ్చింది. అంటే గవర్నమెంటు 63,744 యూనిట్లకు సంబంధించిన రూ.3,239 కోట్ల ఒరిజినల్ అగ్రిమెంటు వాల్యూ మీద రివర్స్ టెండరింగ్‌కి వెళ్లితే రూ.392 కోట్ల ఆదాయం ప్రభుత్వానికి వచ్చింది. మరి ఈ ఆదాయం అప్పుడు ఏమైయ్యింది? ఈ రూ.392 కోట్లను వారు దోచేసినట్లు కాదా, ఇవన్నీ వాస్తవాలు కదా, నేను చెబుతున్న వివరాలన్నీ అధికార పూర్వకంగా వెల్లడిస్తున్నాను. ఆయన (శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని ఉద్దేశించి) ప్రభుత్వంలో ఉన్నప్పుడు జరిగిన ఆ లెక్కలను తీసి మీ ముందు ఉంచుతున్నాను. ఇవేమి కొత్తగా చేర్చినవి కావు మార్చినవి కావు. ఈ అంకెల్లో ఉన్న ఫుల్‌స్టాప్, కామాలను కూడా మేము మార్చలేదు.

మొన్న మా ముఖ్యమంత్రి గారూ మేమందరం ఆలోచన చేసిన తర్వాత ఒక యాడ్ కూడా ఇచ్చాము. ఎందుకంటే హడావిడిగా ఇళ్లు ఆక్యుపై చేస్తాము. ఎవరి ఇల్లు వారికే సొంతం. ఇటువంటి సినిమా క్యాప్షన్స్ బాగానే పెడతారు. ఇటువంటి ఐడియాలను వారికి ఎవరు ఇస్తారోగానీ ఈ టైటిల్స్‌ని మాత్రం చాలా బాగా పెడతారు.

శ్రీ పోలుబోయిన అనిల్‌కుమార్ (SRI POLUBOINA ANIL KUMAR) (మైక్ లేకుండా): రాజమౌళి, బోయపాటి.

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): వీళ్లు క్యాప్షన్స్ బాగా పెడతారు. కానీ వివరాలను పరిశీలిస్తే పరిస్థితి ఈ విధంగా ఉంది. 300 Sft యూనిట్‌కి లబ్ధిదారుడు చెల్లించాల్సిన రూ.2.65 లక్షలను వారు చెల్లించకుండా, మేము ఎన్నికల్లో చేసిన వాగ్దానం ప్రకారం.

డా. నిమ్మల రామానాయుడు (DR.NIMMALA RAMANAIDU) (మైక్ లేకుండా): ఉచితంగా ఇస్తామన్నారు కదా!

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA) : ఉచితంగా ఇస్తామని చెప్పాము, ఇస్తాము. అంతకు ముందు కరెంటు వేయాలి, మరుగుదొడ్లను నిర్మించాలి, రోడ్లు వేయాలి, మంచి నీటి సౌకర్యాన్ని కల్పించాలి, ఈ సదుపాయాలన్నీ కల్పించిన తర్వాత లబ్ధిదారులకు అందజేయాలి. అంతేగానీ అసంపూర్తిగా ఎలా అందజేస్తాం అధ్యక్షా?

(మేనిఫెస్టో ప్రతిని సభలో ప్రదర్శిస్తూ మాట్లాడారు)

300 Sft గృహానికి లబ్ధిదారుడు చెల్లించాల్సిన రూ.2.65 లక్షలను చెల్లించకుండా, కేవలం ఒక్క రూపాయికే గౌరవ ముఖ్యమంత్రిగారు ఇల్లు ఇస్తున్నారు. ఎప్పుడైనా ఇటువంటి ఆలోచనగానీ, అలా చేయాలనే తపన గానీ, పేదవాడికి సహాయం చేయాలనే ఉద్దేశం గానీ, ఏ రోజైనా మీకు (ప్రతిపక్ష పార్టీని ఉద్దేశించి) వచ్చిందా? గత అయిదు సంవత్సరాల్లో ఎప్పుడైనా పేదవాడి గురించి చేపట్టిన ఒక్క కార్యక్రమం గురించి చెప్పమనండి చూద్దాం. ఒక్కటంటే ఒక్కటి ఇదిగో పేదవాడి కోసం ఇది చేశామని చెప్పమనండి. ఎందుకంటే ఆ మనస్సు వారికి లేదు. ఆ తపన లేదు. నిన్నెప్పుడో కౌన్సిల్లో మాట్లాడినప్పుడు చెప్పాను, వ్యవసాయం ఎందుకు సుద్ద దండగ అని "మనస్సులో మాట" పుస్తకంలో చంద్రబాబు నాయుడు గారు రాసుకున్నారని చెబితే మా నాన్నగారిని అన్నారని వాళ్ల అబ్బాయి గారికి కోపం వచ్చింది. ఆయన రాసుకోలేదా అధ్యక్షా, ఉచిత విద్యుత్‌ను ఇస్తానని మహానుభావుడు శ్రీ వైఎస్ రాజశేఖరరెడ్డిగారు చెబితే తీగల మీద బట్టలు ఆరేసుకోవాలని ఆ రోజు అనలేదా అధ్యక్షా. ఆ మాటను నేను చెబితే వాళ్ల అబ్బాయికి కోపం వచ్చింది. ఒరే బాబు నీకు తెలియదు మీ నాన్నగారిని అడుగు అన్నాను. అన్నారో లేదో ఇప్పుడు చెప్పమనండి అధ్యక్షా. ఇది వాస్తవం, ఆ సభలో రికార్డ్ అయ్యింది. ఎందుకంటే ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాదు శాసనసభలో డిస్కషన్ జరిగింది. ఆయన ముందరే (శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని ఉద్దేశించి) డిస్కషన్ జరిగింది. నేనేమి సత్యదూరమైన మాటలు చెప్పడం లేదు. ఇవాళ ఇవిగో (నవరత్నాల కార్యక్రమానికి సంబంధించిన ప్రతిని చూపుతూ మాట్లాడారు).

(అది ఫేక్ డాక్యుమెంటు అని ప్రతిపక్ష సభ్యులు అనడం వినిపించింది)

ఇది ఫేకా.. ఇది ఫేకా.. వెళ్లు జనం దగ్గరకెళ్లు, జనం దగ్గరకెళ్లితే ప్రభుత్వం ఏమి చేస్తుందో చెబుతారు. 300 Sft గృహాన్ని రూ.2.65 లక్షల లబ్ధిదారుడి కంట్రిబ్యూషన్‌తో నిర్మించాలని మీరు చేపట్టి మధ్యలో వదిలేసిన ఇళ్ల విషయంలో వెళ్లు జనం దగ్గరకు, జనం ఏమి చెబుతారో తెలుస్తుంది. ధైర్యం ఉంటే జనం దగ్గరకు వెళ్లు (శ్రీ నారా చంద్రబాబు నాయుడ్ని ఉద్దేశించి) జగన్‌మోహన్‌రెడ్డి చెప్పింది మీరు వినొద్దు మీరు డబ్బుకట్టి కట్టుకోండని జనం దగ్గరకెళ్లి చెప్పు, జనం ఏమి సమాధానం చెబుతారో చూద్దాం. నువ్వు ఫేక్, నీ ఆలోచన ఫేక్, నీ రాజకీయాలసలే తప్పు. మొదటి నుంచి ఒక తప్పుడు విధానంతో వక్రబుద్ధితో పని చేస్తున్న విధానం మీది. మీరా మాకు చెప్పేది. ఆ విధంగా కాకుండా ఇవాళ మా ప్రభుత్వం ఈ కార్యక్రమాలన్నింటినీ చేస్తోంది.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRA BABU NAIDU) (మైక్ లేకుండా): నీ చరిత్ర ఒక్కసారి చూసుకో.. ఏమి మాట్లాడతారండీ?

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA):నా చరిత్ర గురించి ఏమి చెబుతావు నువ్వు. నా చరిత్రను నువ్వు చెబుతావేంటి.

(పెద్ద ఛీటర్‌గాడు, ఫోర్ట్వంటి అని ప్రతిపక్ష నాయకుడ్ని ఉద్దేశించి గౌరవ మంత్రివర్యులు శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు అన్నారు)

అధ్యక్షా నేను వ్యక్తిగతంగా వెళ్లడం లేదు. ఆయన నా చరిత్ర గురించి మాట్లాడుతున్నారు. కానీ ఆయనలాంటి వెన్నుపోటు చరిత్ర మాకు లేదు. ఇంట్లో ఉన్న తండ్రిని, మామను చంపాలనే ఆలోచనలు మాకు లేవు. అలాంటి దౌర్భాగ్యమైన బుద్ధి మాకు లేదు. జన్మనిచ్చిన తండ్రి, పిల్లనిచ్చిన మామ ఇప్పటికీ ఎప్పటికీ మాకు దైవస్వరూపులు. అలాంటి వారికి అన్యాయం చేయాలని, వెన్నుపోటు పొడవాలని చూస్తామా అధ్యక్షా. కానీ వాళ్లందరికీ **ఉచ్చం, నీచం లేవు.** ఈ రకంగా మాట్లాడుతూ మళ్లీ వచ్చి ఇప్పుడు ఈ విధంగా మాట్లాడం ఇది ధర్మమా అధ్యక్షా?

మ.3.10

ఈ రకంగా మాట్లాడుతూ మళ్లీ వాళ్లే వచ్చి తగదునమ్మా అంటూ ఇప్పుడు మాట్లాడుతున్నారు. ఇదేమి ధర్మము. ఇదేమన్నా ధర్మమా, అధ్యక్షా. మీరే చెప్పండి.

శ్రీ వెలగపూడి రామకృష్ణబాబు (SRI VELAGAPUDI RAMAKRISHNA BABU) (విశాఖపట్నం తూర్పు): మీరు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నప్పటి విషయాలు చెప్పండి.

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): Yes, చెబుతాను, అన్నీ చెబుతాను. నేను గతంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ కమిటీ ప్రెసిడెంట్‌గా పనిచేశాను. నీవు నాకు చెబుతున్నావేమిటి? అన్ని విషయాలు నాకు తెలుసు.

(ప్రతిపక్షపార్టీ సభ్యులు శ్రీ వెలగపూడి రామకృష్ణబాబు చేత అంతరాయం)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

అధ్యక్షా, నేను ఒక విషయం చెబుతాను.

శ్రీ వెలగపూడి రామకృష్ణబాబు (SRI VELAGAPUDI RAMAKRISHNA BABU): మీ జాతకం అంతా తెలుసు.

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): కూర్చో. నీది, నాది ఒకే ఊరు. కానీ ఇప్పుడు ఒకే ప్రాంతంలో కలిసే ఉన్నాం. నీ జాతకం నా జాతకం అంతా తెలుసు. బాగా తెలుసు. ఎక్కువగా తొందర పడొద్దు. అంతటితో ఆగండి. ఇంకా మాట్లాడితే బాగుండదు కాబట్టి నీవు ఎక్కువగా మాట్లాడకు. ఎందుకంటే నీకు పరిస్థితి అంతా తెలుసు. నీ పరువు ప్రతిష్టలు నాకు తెలుసు, నా పరువు ప్రతిష్టలు నీకు తెలుసు. నీవు ఎక్కువగా మాట్లాడకు. కూర్చో.

మిస్టర్ స్పీకర్ (MR. SPEAKER): మినిస్టర్ గారూ, మీరు చెప్పండి.

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): అధ్యక్షా, (వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో సభా స్థానం వైపు చూపిస్తూ తన ప్రసంగాన్ని కొనసాగించారు) ఈ భగవద్గీతలో పొందుపర్చిన అంశాల్లోని ప్రతి అంశాన్ని 99 శాతం మేరకు ఎన్నికల అనంతరం అధికారం చేపట్టిన ఈ పద్దెనిమిది నెలల కాలంలో మా ప్రభుత్వం పూర్తి చేయగల్గింది. అలాంటి ప్రభుత్వం దేశంలో ఏదైనా ఉందంటే మా ప్రభుత్వమే. ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో, ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో కేవలం వై.ఎస్.ఆర్.సి.పి. ప్రభుత్వమే, జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వంలోనే ప్రజలకిచ్చిన వాగ్దానాలను పూర్తిచేయగల్గిందని చెప్పేందుకు నేను గర్వపడుతున్నాను. ఎందుకంటే నేను చెప్పేది వాస్తవం. గతంలో నేను హౌసింగ్ మినిస్టర్‌గా ఉన్న కాలంలో రాష్ట్రంలో 24 లక్షల ఇండ్ల నిర్మాణం చేపట్టడానికి ప్రభుత్వపరంగా ఎంత ఇబ్బంది, ప్రయాస పడ్డామో, భూ సేకరణకు ఎంత ఇబ్బంది పడ్డామో, ఎంతటి ఎఫర్ట్స్ తీసుకోవడం జరిగిందో నాకే ఎక్కువగా తెలుసు. ఆరోజున ముఖ్యమంత్రిగా డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారి హయాంలో నేను హౌసింగ్ మినిస్టర్‌గా పనిచేశాను. వారి ఆధ్వర్యంలో జరిగిన ఫస్ట్ కేబినెట్ సమావేశంలో ఏమి జరిగిందనే విషయాన్ని కావాలంటే ఆనాడు నాతో పాటు పనిచేసిన మంత్రులను అడగండి. ఇన్ని ఇండ్లు నిర్మించాలని మీరు అనుకుంటున్నారు, సాధ్యం కాదేమో, మరొకసారి ఆలోచన చేయవచ్చు కదా అని phased manner లో ఇండ్లను నిర్మిద్దాం, కొంత సమయం తీసుకుందామని పదే పదే నేను చెప్పినప్పటికి కూడా వారు నా మాట వినకుండా మొండిగా ముందుకు వెళ్లి ప్రభుత్వం ఒక సంకల్ప బలంతో ముందుకుపోతే దానంతట అదే జరుగుతుంది, దయచేసి నీవు అడ్డుపడకు అని ఆనాడు రాజశేఖరరెడ్డి గారు వారించారు. ఒక సంకల్పంతో ప్రభుత్వం ముందుకు పోకుంటే ఏ కార్యక్రమమైనా జరగదనే భావన వారిలో ఉండేది. పేద వాళ్ల కోసమే మన ప్రభుత్వం పాటుపడుతోంది. ధనవంతులకేమి ఇండ్లు నిర్మించి ఇవ్వడం లేదని కూడా వారు చెప్పడం జరిగింది. మొదటి దశలో 25 లక్షల ఇండ్లు నిర్మించాలనేదే ప్రభుత్వ లక్ష్యం, కానీ ఆ తరవాత ఆ సంఖ్య 30 లక్షలకు పెరిగింది. పేదవాళ్లకు సంబంధించిన కార్యక్రమమే గృహ నిర్మాణమనే కోణంలో ఆనాడు ప్రభుత్వపరంగా ఇండ్ల నిర్మాణం జరిగింది. ఆరోజున వారు మమ్మల్ని ఒప్పించిన కారణంగానే గృహ నిర్మాణమనేది జరిగింది. ఇది వాస్తవం. ఇది సంకల్ప బలం.

అధ్యక్షా, గతంలో చంద్రబాబు నాయుడు గారు కూడా ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఏనాడైనా ఇలాంటి ఆలోచన ఎప్పుడైనా వారు చేశారా, గుండెల మీద చేయ్యి వేసుకుని చెప్పమనండి. ఎక్కడైనా పేద ప్రజానీకానికి అవసరమైన ఏదేని కార్యక్రమమైనా వారి హయాంలో నిర్వహించారా, చెప్పమనండి. చరిత్రలో వారు చెప్పుకోవడానికి ఒక్కటంటే ఒక్క కార్యక్రమమైనా వారి హయాంలో ఉందా, అధ్యక్షా?

శ్రీ వెలగపూడి రామకృష్ణబాబు (SRI VELAGAPUDI RAMAKRISHNA BABU): అమరావతి ఉంది సార్.

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): సార్, వాళ్లు అమరావతి అని అంటున్నారు. దాని మీద కూడా మీరు డిస్కషన్ పెట్టండి. అమరావతి పేరున వాళ్లు ఎంత దోచుకున్నారన్నది మేము చెబుతాం. అమరావతిలో పేదల కోసం మా ప్రభుత్వం అధికారంలోకి

వచ్చిన వెంటనే ఇండ్లు ఇవ్వాలని తలిస్తే, ఆ విషయంలో కూడా కోర్టుకు వెళ్లి వాళ్లు స్టే తీసుకువచ్చారు. అది ఎంత ఘోరమో చెప్పండి. అమరావతిలో అన్ని వర్గాలకు చెందిన ప్రజానీకం ఉండొద్దనేదే వాళ్ల ఆలోచన. ఒకే సామాజిక వర్గం అమరావతి నగరంలో ఉండాలంట. సమ సమాజం ఉండకూడదు, ఒకే సమాజం ఉండాలనేదే వాళ్ల ఆలోచన. ఇదెక్కడి ఆలోచన? పేద ప్రజలు ఉండడానికి వీలు లేదా, అమరావతి నగరం ఒక్కరిదేనా, ఈ సమాజంలో ఎస్సీ, ఎస్టీ, బి.సీ, మైనారిటీలు భాగస్వాములు కారా, వాళ్లది ఏమి ఆలోచన? వాళ్లు ఇవాళ మళ్లీ ఏ మొహం పెట్టుకుని మాట్లాడుతున్నారు? అమరావతి గురించి మాట్లాడటానికి వాళ్లకు సిగ్గు ఉండాలి. సమాజంలో ఉండే నిరుపేదలకు ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వం సంకల్పిస్తే, మీరు అడ్డుపడతారా? అదేనా మీ పార్టీ ధ్యేయం. రాజకీయాల్లో మీరు ఉంటూ ప్రజానీకానికి ఏమని సందేశం ఇస్తున్నారు? ఈ రాష్ట్ర ప్రజానీకానికి మీరు ఏమని సందేశం ఇవ్వదలచుకున్నారో చెప్పండి?

అధ్యక్షా, నేను మీద్వారా ఒకటే కోరుతున్నాను. ఇవాళ ఏదైతే ప్రభుత్వం ఒక ధ్యేయంతో ముందుకు పోతుందో, నిరుపేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలనే ఏదైతే ఒక కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలనుకుంటుందో, ఆ కార్యక్రమాన్ని అందరూ పెద్ద మనసుతో అంగీకరించండి. ప్రభుత్వానికి సహకరించండి. ఎవరైనా మీ పార్టీ నాయకులు తెలిసో, తెలియకో కోర్టుకు వెళ్లినట్లైతే ఇప్పటికైనా సరే కేసులను విత్‌డ్రా చేసుకోండి. మీరు తెలిసే కోర్టు గడప తొక్కుంటారులేండి. ఇప్పటికైనా సరే చేసిన తప్పును సరిదిద్దుకునే ప్రయత్నం చేయండి. పేద ప్రజల కోసం నిర్దేశించిన ప్రభుత్వ సంకల్పం ఏదైతే ఉందో, ఇండ్లు నిర్మించే కార్యక్రమానికి దోహదపడండి. ప్రభుత్వానికి తోడ్పాటు అందించండి. నేను ఎందుకు అడుగుతున్నానంటే, మీరు ప్రభుత్వానికి సహకారం అందించకున్నా మేము ముందుకు వెళ్తాం. అందులో అనుమానమేమి లేదు. ముఖ్యమంత్రి గారు ఒకటే చెప్పారు. సంకల్ప బలం ఉంటే మంచే జరుగుతుందని, సఫలీకృతమౌతుందని, పై నుంచి దేవతలు వచ్చి తథాస్తు అని అంటారని వారు చెబుతుంటారు. కాబట్టే ఇండ్ల నిర్మాణం, ఇండ్ల పట్టాల మంజూరు విషయంలో ప్రభుత్వపరంగా ముందుకు వెళ్దామనే ధోరణితో ముఖ్యమంత్రి గారు ఉన్నారు. ఆ ప్రకారమే మేం కార్యక్రమాలను ప్రభుత్వపరంగా నిర్వహిస్తాం. అందులో మీరు భాగస్వాములు కావడానికి అవకాశం ఉంటే ప్రభుత్వానికి సహకరించండి. సంకల్పించిన కార్యక్రమం ఇంకా ముందుగానే ప్రభుత్వం పూర్తిచేయడానికి అవసరమైన సహకారం మీ పరిధిలో ఉంటే పాటుపడండి. మీరు కూడా పూర్వం చేసిన తప్పులను సరిదిద్దుకోవాలని భావిస్తే ప్రజలు ఇప్పటికైనా మిమ్మల్ని క్షమిస్తారు. అలా కానీ పక్షంలో వాళ్లు చరిత్రలో క్షమార్హులుగా మిగిలిపోతారు.

(ప్రతిపక్ష పార్టీ సభ్యులు డా. డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి వారి స్థానంలో కూర్చొని చేతిలో ఒక వార్తా కథనానికి సంబంధించిన జిరాక్స్ ప్రతిని సభాముఖంగా ట్రెజరీ బెంచ్ వైపు చూపించసాగారు. '' వై.ఎస్. మృతి వెనుక జగన్ హస్తం'' అనేదే ఆ కథనం సారాంశం)

గతంలో కూడా ఎన్టీ రామారావు గారిని కూడా వాళ్ల నాయకుడే చెప్పులతో కొట్టించాడయ్యా. పిల్లనిచ్చిన మామనే చెప్పులతో కొట్టించినాడు, మీ నాయకుడు. అంతకంటే సిగ్గు ఏమైనా ఉందా?

(గౌరవ ఉప ముఖ్యమంత్రి, శ్రీ కె. నారాయణ స్వామి ప్రతిపక్షపార్టీ సభ్యులు డా.డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి కూర్చున వైపు చూస్తూ "అసలు నీకు సిగ్గు ఉందా, నీవు దళితుడవేనా" అంటూ మాట్లాడసాగారు)

మాట్లాడటానికి సిగ్గు ఉండాలి. మళ్లీ ప్రతిపక్షపార్టీ సభ్యులు ఏదో మాట్లాడుతున్నారు. ఆనాడు చంద్రబాబు నాయుడు గారి గురించి ఎన్టీ రామారావు గారు ఏమని అన్నాడో తెలుసుకొమ్మని చెప్పండి.

అధ్యక్షా, నేను ప్రభుత్వం తరఫున ఒక విషయాన్ని చెబుతున్నాను.

(ప్రతిపక్షపార్టీ సభ్యులు డా. డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి మరియు ట్రెజరీ బెంచ్ వైపు కూర్చున గౌరవ ఉప ముఖ్యమంత్రి శ్రీ కె. నారాయణ స్వామి మరియు సభ్యులు శ్రీ మేరుగు నాగార్జున పరస్పరం దూషించుకుంటూ సభకు అంతరాయం కల్గించసాగారు)

అధ్యక్షా, ఈ సభ జరుగుతుందంటే, రాష్ట్ర ప్రజానీకం అంతా ఎదురుచూస్తుంటారు. ప్రభుత్వం వల్ల మనకేమి మేలు జరుగుతుందనే భావనతో ప్రజానీకం ఉంది. ఏ విధమైన మంచి జరుగుతుంది, అపరిష్కృతంగా ఉన్న కార్యక్రమాలు జరుగుతాయని, చట్ట సభల్లో చేసిన చట్టాలు అమలు అవుతాయని, న్యాయ స్థానాల్లో ఉన్న అవకాశాలను పుణికి పుచ్చుకుని ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తోందన్న ఆశతో ప్రజానీకం ఉంది. అందుకు విరుద్ధంగా ప్రతిపక్షపార్టీ పాత్ర పోషిస్తోంది. ఏ విధంగా ప్రభుత్వాన్ని ఇబ్బందుల పాలు చేయాలనే ఆలోచనతో ప్రతిపక్షం ఉండటం దురదృష్టకరం. వాళ్లలో పరిపక్వత అనేది ఎప్పటికీ రాలేని స్థితి స్పష్టంగా కనబడుతోంది. అన్నింటినీ ప్రజలంద రూ చూస్తున్నారు. ఏది ఏమైనప్పటికి కూడా ప్రతిపక్షపార్టీ నాయకులకు పరిపక్వత వచ్చినా, రాకపోయినా ఏదైతే ప్రభుత్వ సంకల్పం ఉందో, ముఖ్యమంత్రి గారి ఆలోచనా విధానం ఏదైతే ఉందో, ఏదైతే మేం భగవద్గీతగా భావించే ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చామో, వాటి అమలు విషయంలో ప్రభుత్వం వెనకడుగు వేసే ప్రసక్తే లేదు. ప్రభుత్వం తప్పకుండా నూరు ఆరైనా ఈ డిశంబర్ మాసం 25వ తేదీ నాడు, వైకుంఠ ఏకాదశి రోజున, క్రిస్టమస్ రోజున పేద ప్రజలందరికీ ఇండ్ల పట్టాలు ఇవ్వాలని సంకల్పించింది. ఆ విషయమై ముఖ్యమంత్రి గారు ఇదివరకే నిర్ణయం తీసుకున్నారు. టిడ్కో ఇండ్లకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన 300 sft. అనే నిబంధన ఏదైతే ఉందో ఆ ఇంటి నిర్మాణం నిమిత్తం రూ.2.65 లక్షలు లబ్ధిదారుడు కట్టవల్సి ఉండగా, ఆ సొమ్ము కూడా కట్టకుండానే కేవలం రూ. 1/- చెల్లింపు చేస్తే ఆ ఇంటిని లబ్ధిదారుడు సొంతం చేసుకునే అవకాశం ఉంది. రూ. 1/- కడితే ప్రభుత్వం పూర్తి నిర్మాణ వ్యయం భరించి పేద లబ్ధిదారుడికి ఇంటిని అప్పగించేందుకు మా గౌరవ ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకున్నారు. ఇందాక సభలో ప్రభుత్వం చట్టం చేసింది. ఆ చట్టం ప్రకారం ఇంటి పన్ను కూడా సంవత్సరానికి రూ. 50/- లుగా ప్రభుత్వం నిర్ణయించింది. సంవత్సరానికి రూ. 50/- ల కంటే మించి ఉండదు. ఆ రకంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తమరి ద్వారా సభకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ (MR. SPEAKER): ధర్మాన కృష్ణదాస్ గారూ......

శ్రీ ధర్మాన కృష్ణదాస్ (SRI DHARMANA KRISHNADAS): అధ్యక్షా, ఈరోజు ఈ సభలో 30,66,818 మంది నిరుపేదలకు ఇంటి స్థలాలను ఇచ్చే అవకాశం కల్పించిన గౌరవ ప్రియతమ ముఖ్యమంత్రి గారికి హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఇప్పటికే మాట్లాడిన వక్తలు చాలా విషయాలు వివరంగా సభకు తెలియజేశారు. అయితే ఒక నాయకుడికి ప్రజల ఆకాంక్షలేమిటి, వాళ్ల అవసరాలేమిటి, దాన్ని మన బాధ్యతగా స్వీకరించి, మనసు పెట్టి పరిపాలించే నాయకుడు ఇవాళ ముఖ్యమంత్రిగా ఉండటం ఈ రాష్ట్ర ప్రజల అదృష్టంగా నేను తెలియజేస్తున్నాను. ఈరోజు నవరత్నాల కార్యక్రమం ఉంది. పేద ప్రజలందరికీ ఇళ్లు ఇవ్వాలనే కార్యక్రమాన్ని మేనిఫెస్టోలో పొందుపర్చినటువంటి అంశాల్లో మూడవ అంశంగా చేర్చడం జరిగింది. మేనిఫెస్టోని అత్యంత పవిత్రంగా భావించే ప్రియతమ ముఖ్యమంత్రి గారు ఆచరణలో తు.చ. తప్పకుండా పదింతలు మెరుగ్గా ఇవాళ అమలుచేస్తున్న తీరు, కేవలం అతి తక్కువ వ్యవధిలోనే సుమారు 90 శాతం పనులను ఇప్పటికే పూర్తిచేసినటువంటి సందర్భాన్ని ప్రజలందరూ ఎంతో సంతోషంతో గుర్తుచేసుకుంటున్నారు. పేదవానికి ఇల్లు అన్నది ఒక కల. అటువంటి కలను నెరవేర్చేదిశగా శాచ్యురేషన్ కాన్సెప్ట్‌తో పార్టీలకు, మతాలకు, కులాలకు అతీతంగా ప్రతి పేదకు సొంత ఇంటి భాగ్యం కల్పించే అవకాశం మా ప్రియతమ ముఖ్యమంత్రి ఈ రాష్ట్ర ప్రజలకు ఇచ్చినటువంటి వరంగా నేను భావిస్తున్నాను.

మ.3.20

ఆ విధంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇళ్ల నిర్మాణ కార్యక్రమాలన్ని ప్రభుత్వం చేపట్టింది. ప్రభుత్వం తరఫున లబ్ధిదారుకు రూ.1.80 లక్షలు కేటాయిస్తూ ఆ గృహ నిర్మాణానికి అవసరమగు సామాగ్రిని ప్రభుత్వ ధరలతో ఇచ్చే విధంగా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఇది ఒక నాయకుని తాలూకా మనసును తెలియజేస్తుంది. ఈ ప్రభుత్వం అర్హులైన పేదలందరకూ ఈ నెల 25వ తేదీన ఇంటి స్థలాల పంపిణీ కార్యక్రమం చేపట్టబోతుంది. యావత్ రాష్ట్ర ప్రజలు ఎంతో ఆసక్తితో ఎదురుచూస్తు న్నారు. ఆ కార్యక్రమం జరగకుండా న్యాయస్థానాల ద్వారా అడ్డుకోవడం బాధాకరమైన విషయం. ప్రతిపక్షం అంటే ప్రభుత్వం చేపట్టే ప్రతీ పనిని వ్యతిరేకించడమే కాదు స్వాగతించాల్సి ఉంటుంది కూడా. ఆ కార్యక్రమాల పట్ల సానుకూల ధోరణిలో ప్రభుత్వం తీసుకున్న మంచి నిర్ణయాలను స్వాగతించి, సహకరించే విధంగా ఉంటే బాగుంటుందని నేను తమ ద్వారా తెలియచేస్తున్నాను. అది వారి విజ్ఞత. అందుకు భిన్నంగా ప్రభుత్వం ఏ మంచి కార్యక్రమం చేపట్టినా అడ్డుకుని విమర్శించే నైజం ఈనాటి ప్రతి పక్షానికి ఉంది. కానీ అది సద్విమర్శ అయి ఉండాలి. ఈవేళ ఈ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో ప్రజలకు సంబంధించి అత్యంత ఆదరణ ఉన్న కార్యక్రమాలు ఉన్నాయి. విద్య, వైద్యం, వ్యవసాయం వంటి కార్యక్రమాలు అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ప్రజా సంక్షేమ కార్యక్రమాలు పెద్దఎత్తున అమలు జరుగుతున్నాయి. ఆనాడు పాద యాత్రలో తెలుసుకున్న ప్రతీ విషయంలో, ప్రజల ఆశయాలకు అనుగుణంగా పరిపాలన అందిస్తోంది ప్రభుత్వం. గ్రామ సచివాలయ, వాలంటీర్ వ్యవస్థలు

వంటి ప్రభుత్వ నిర్ణయాలను ప్రజలకు అత్యంత చేరువలో అందించే కార్యక్రమాలు జరుగుతున్నాయి. ప్రజలంతా ఇటువంటి ప్రభుత్వం కలకాలం ఉండాలి, మా నాయకుడు ఎల్లప్పుడూ ముఖ్యమంత్రిగానే ఉండాలని కోరుకుంటున్నారు. ఇటువంటి మంచి నాయకుని పాలనకు ప్రతిపక్షం కూడా సహకరించాలి. అందుకు వారు ఎటువంటి పాత్ర వహించాలన్నది ప్రతిపక్ష పార్టీగా వారు తెలుసుకోవాలి. ప్రభుత్వం తల పెట్టిన మంచి పనులను అడ్డుకోవడం దయచేసి మానుకోండి. ఇక్కడ ఏమి జరుగుతుందనేది ప్రజలందరూ చూస్తున్నారు. ప్రభుత్వానికి మెరుగైన సూచనలు ఇచ్చి పాలనకు సహకరించాలని, ప్రజలకు సౌకర్యాలు కల్పించే దిశగా తోడ్పడాలని విజ్ఞప్తి చేస్తున్నాను. చంద్రబాబు నాయుడు గారు మంచి అనుభవం ఉన్న నాయకులు ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వాలని ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు తోడ్పడాలని కోరుకుంటున్నాను. మా ముఖ్యమంత్రి గారు సమర్ధవంతమైన పాలన కలకాలం అందించాలని కోరుకుంటున్నాను. పేద ప్రజలకు ఇళ్ల స్థలాల పంపిణీ అతిపెద్ద కార్యక్రమం. నవరత్నాల్లో ఒకటైన గృహ నిర్మాణం ప్రజలంతా స్వాగతించే కార్యక్రమం. అందులో నన్ను భాగస్వాముడిని చేస్తూ గౌరవ ముఖ్యమంత్రి గారు నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియ జేసుకుంటున్నాను.

శ్రీ కొలుసు పార్థసారథి (SRI KOLUSU PARTHASARATHI) (పెనమలూరు) : గౌరవనీయులైన మున్సిపల్, గృహనిర్మాణ శాఖ మంత్రి గారిని కోరుకునేది ఏమనగా 30 లక్షల ఇళ్ల స్థలాలు ప్రపంచంలో ఏ నాయకుడూ ఇచ్చి ఉండరు. అటువంటిది గౌరవ ముఖ్యమంత్రి గారు చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందుకు వైఎస్. జగన్మోహన్ రెడ్డి గారి పేరును గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డులో నమోదు చేయడానికి ఉన్న అవకాశాన్ని పరిశీలించాల్సిందిగా తమ ద్వారా కోరుకుంటున్నాను. ఈ విషయంలో చంద్రబాబు నాయుడు గారితో పోల్చుకోవడం మనకు సిగ్గుచేటు. 30 లక్షల పేదవారికి గూడు కల్పించడం అన్నది ప్రపంచంలోనే ఎవరూ చేసి ఉండరు. గౌరవ మంత్రి వర్యులు ఇరువురునూ నేను తమ ద్వారా కోరుకునేదేమనగా గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డులో జగన్మోహన్ రెడ్డి గారి పేరు నమోదు చేసేందుకు ప్రయత్నం చేయాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ కలత్తూర్ నారాయణస్వామి (SRI K. NARAYANA SWAMY) : అధ్యక్షా, రాష్ట్రంలోని ప్రతి ఒక్క పేదవానికి ఇళ్ల స్థలాలు కేటాయించి ఇళ్లు నిర్మించాలన్న అంశంపై అందరూ చాలా చక్కగా మాట్లాడారు. 30 లక్షల మందికి కుల, మత, పార్టీలకు అతీతంగా ఇళ్ల స్థలాల పంపిణీ చేసిన ఘనత మా నాయకుడు శ్రీ వైఎస్. జగన్మోహన్ రెడ్డి గారికి దక్కుతుంది. చంద్రబాబు నాయుడు గారి హయాంలో ఇచ్చిన ఇళ్లు, ఇళ్ల స్థలాలను వారి కార్యకర్తలకు కేటాయించారా, అర్హులైన పేదలకు కుల, మత, పార్టీలకు అతీతంగా ఇచ్చారా అన్నది చెప్పాలని కోరుకుంటున్నాను. మా ముఖ్యమంత్రి గారు ఇచ్చిన ఇళ్ల స్థలాలు, ఇళ్ల నిర్మాణాలుపై కూడా విచారణ జరిపి కుల, మత, పార్టీలు చూసి ఇస్తున్నారా లేదా అన్నది చెప్పాలని తమద్వారా కోరుకుంటున్నాను. జగన్మోహన్ రెడ్డి గారు తమ సామాజిక వర్గానికి ఎన్ని ఇళ్లు కేటాయించారు అన్నది మేము చెబుతాము. వారి ప్రభుత్వ హయాంలో కార్యకర్తలు, జన్మ

భూమి కమిటీలు సిఫార్సు చేసిన వారికే కేటాయింపులు జరిపారు. శాసనసభ అన్నది పవిత్ర దేవాలయం వంటిది. ఈ దేవాలయానికి ఒక పవిత్రమైన వ్యక్తిని భగవంతుడు ఇచ్చారు. ఆయనే జగన్మోహన్‌రెడ్డి గారు. ఆయన కులం, మతం, ప్రాంతంతో రాలేదు. 151 మంది సభ్యులను గెలిపించుకుని దేశంలోనే చరిత్ర సృష్టించారు. చంద్రబాబు నాయుడు గారు మాటమాటకు దళిత సభ్యులను ముందుకు పంపిస్తున్నారు. వారి హయాంలో దళితులకు ఏమి చేశారన్న విషయంపై ఒక రోజు చర్చించి ఆ వివరాలను ప్రజలకు తెలియజేస్తే బాగుంటుంది.

శ్రీ కురసాల కన్నబాబు (SRI KURASALA KANNABABU): అధ్యక్షా, రాష్ట్ర చరిత్రలో గత ప్రభుత్వాలు కేవలం పేదలకు ఇళ్లు కట్టించి ఉండొచ్చు, కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి గారు గ్రామాలు నిర్మిస్తున్నారు. రాష్ట్రంలో 10,500 పంచాయితీలు ఉండగా 17,500 కాలనీలు నిర్మించబోతున్నారన్న విషయాన్ని గర్వంగా చెబుతున్నాం. గౌరవ సభ్యులు పార్థసారథి గారు చెప్పిన విషయాన్ని పరిశీలించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ వసంత వెంకట కృష్ణప్రసాద్ (SRI VASANTHA VENKATA KRISHNA PRASAD) (మైలవరం): అధ్యక్షా, జగన్మోహన్ రెడ్డి గారు సుమారు 3,640 కిలో మీటర్ల సుదీర్ఘ పాదయాత్ర చేసి ప్రజల కష్ట సుఖాలు తెలుసుకుని ప్రజలకు ఏమి అవసరమో అవన్నీ నవరత్నాల కిందకు తీసుకువచ్చారు.

(ప్రతిపక్ష నాయకులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు తమ స్థానం నుండి లేచి మాట్లాడేందుకు మైకు ఇవ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరారు.)

(సభకు అంతరాయం)

మిస్టర్ స్పీకర్ (MR. SPEAKER): మైకు ఇవ్వనని చెప్పానా? తప్పకుండా ఇస్తాను కూర్చోండి.

శ్రీ వసంత వెంకట కృష్ణప్రసాద్ (SRI VASANTHA VENKATA KRISHNA PRASAD) (మైలవరం): జగన్మోహన్ రెడ్డి గారు 3640 కిలో మీటర్ల సుదీర్ఘ పాదయాత్ర చేసి ప్రజలకు వందలాది హామీలు ఇచ్చారు. అవన్నీ నెరవేరుస్తుంది ఈ ప్రభుత్వం. ఈ రాష్ట్రంలో పేద ప్రజానీకానికి మేలు చేయాలని ఏమి హామీలు ఇచ్చారో, అవే ఈ నవరత్న పథకాలు.

మ.3.30

(గౌరవ ప్రతిపక్ష నాయకుడు శ్రీ నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ ప్రజలు వాచ్ చేస్తున్నారని, ఇది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కాదు ఇది అని, మీరు కూడా ఉండాలి మేము కూడా ఉండాలి, ఇచ్చిపుచ్చుకోవాలి అని గౌరవ సభాపతితో అన్నారు)

మిస్టర్ స్పీకర్ (MR. SPEAKER): బయట 5కోట్ల మంది గమనిస్తున్నారు సార్, ప్రతి వ్యవహారాన్ని గమనిస్తున్నారు. నిన్న మీరు చేసిన చేష్టలనూ గమనించారు. Assembly is a mirror. ఇక్కడ మనం ఎలా బిహేవ్ చేస్తామో బయటికి అలానే కనపడుతుంది అది. శాసనసభలో నిలబడితే అద్దం ముందు నిలబడినట్టే. కాబట్టి మీరు కూర్చోండి. మీకు ఛాన్స్ ఇవ్వలేదు. ఇది అసెంబ్లీ. Yes, that is what am I saying, this is Assembly. అసెంబ్లీలో ఉన్నాం, మనం నిలబడితే మిర్రర్ ముందు నిలబడినట్టే. కొద్దిగా జాగ్రత్తగా ఉండాలి మనం.

(మేము ఉన్నాం, మీరు కూడా జాగ్రత్తగా ఉండాలి అని, సభా సంప్రదాయాలున్నాయి. అది మీరు తెలుసుకోవాలి, ఇచ్చిపుచ్చికోవాలి అని ప్రతిపక్ష నాయకుడు శ్రీ నారా చంద్రబాబునాయుడు అన్నారు)

ఎవరు ఉన్నారో లేదో తెలుస్తుంది. తప్పనిసరిగా, that is what I am saying.. ఇచ్చిపుచ్చికోవడమే ఉండాలి అంటున్నాను.

(మీ ప్రవర్తన అలా ఉంది అని ప్రతిపక్ష నాయకుడు శ్రీ నారా చంద్రబాబునాయుడు అన్నారు)

(ఆగ్రహంతో) ఏంటి, ఏంటి. నా ప్రవర్తన గురించి మాట్లాడతావేంటి? ఏంటీ మాట్లాడతావు?

(ప్రతిపక్ష సభ్యులు అందరూ తన స్థానాల నుంచి లేచి గౌరవ ప్రతిపక్ష నాయకుడి దగ్గరకు వచ్చి గౌరవ సభాపతితో వాగ్వాదానికి దిగగా, గౌరవ ప్రతిపక్ష నాయకుడు కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తూ తన చేతిలో ఉన్న పేపర్లను కింద పడేశారు.)

(ఇరు పక్షాల సభ్యులు కొద్ది నిమిషాల పాటు తీవ్ర వాదోపవాదాలు చేసుకుంటూ సభకు అంతరాయం కలుగజేయసాగారు)

జాగ్రత్త, టేక్ కేర్, ఏం బెదిరిస్తున్నారా? ఈ ఉడత ఊపులకు, పిల్లి శాపనార్థాలకు భయపడను. ఏమనుకుంటున్నారు మీరు? లీడర్ ఆఫ్ ది అపోజిషన్ అయితే ఏంటట? So what, So what..... జాగ్రత్తగా మాట్లాడండి సార్. మీరు జాగ్రత్తగా మాట్లాడాలి. వేలును పెట్టి వార్నింగ్ ఇస్తారేంటి? మీ ఉడత ఊపులకు, పిల్లి శాపనార్థాలకు భయపడం, టేక్ కేర్. ఏమనుకుంటున్నావ్? జాగ్రత్త. కూర్చోండి. మీకు మైకు ఇస్తామన్నాను కదా. నేనేమీ ఇవ్వను అనలేదే. ఏం మాట్లాడతారు ఆయన. ఈ బెదిరింపులకు ఎవరూ బెదిరిపోరు. మీ పిల్లి శాపనార్థాలకు, ఉడత ఊపులకు బెదిరిపోరు. ఏంటట.. శ్రీకాంత్‌రెడ్డిగారూ మాట్లాడండి.

శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి (SRI GADIKOTA SRIKANTH REDDY): అధ్యక్షా, ఇలా వేలును పెట్టి బెదిరించడం, పేపర్లు ఇలా మీ మీదకు విసిరేయడం, ఏమి మెసేజ్ సార్ ఇది? సభా సంప్రదాయాలు తెలుసుకోవాలి సార్. సభా సంప్రదాయాలలో మెజారిటీ ప్రకారం అవకాశం వస్తుంది. ఒక ప్రతిపక్ష సభ్యుడు మాట్లాడిన తరవాత రూలింగ్ పార్టీ మెంబర్‌కు ఇవ్వాలి కదా సార్. మా మెజారిటీ

ఈక్వేషన్స్ చూసుకోవాలి కదా. అన్నీ తెలిసీ కూడా ఆ దౌర్జన్య వ్యవహారం ఏంటి సార్? సర్, మొదట మంత్రులు స్టేట్‌మెంట్ ఇచ్చిన తరవాత సభ్యులు మాట్లాడుతున్నారు. మేము ముగ్గురి సభ్యుల పేర్లు ఇచ్చాము, వాళ్లు ఒక్కరి పేరే ఇచ్చారు. హౌస్ సైట్స్ గురించి రెవెన్యూ మంత్రిగారు, హౌసింగ్ మినిస్టరు గారు, టిడ్కో హౌసెస్ గురించి మునిసిపల్ శాఖామంత్రిగారు ముగ్గురు మాట్లాడారు.

(మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని ప్రతిపక్ష సభ్యులు గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్ (MR. SPEAKER): ఇంతసేపూ మాట్లాడింది ప్రతిపక్ష సభ్యులే. రూలింగ్ పార్టీ వాళ్లు కాదు.

శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి (SRI GADIKOTA SRIKANTH REDDY): అధ్యక్షా, ముగ్గురు మంత్రులు మాట్లాడారు, ఆ ముగ్గురు మంత్రులు మాట్లాడిన తరవాత మేము ముగ్గురి సభ్యుల పేర్లు ఇచ్చాము. మొదటి సభ్యులే మాట్లాడుతుంటే ఏంటి సార్ అది.

మిస్టర్ స్పీకర్ (MR. SPEAKER): ఇప్పుడు రూలింగ్ పార్టీ సభ్యునికి అవకాశం ఇచ్చాను, తరువాత అపోజిషన్ లీడర్‌కు అవకాశం ఇస్తాను. ఇవ్వను అని అనలేదే, ఇవ్వను అని ఎవరు అన్నారు.

శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి (SRI GADIKOTA SRIKANTH REDDY): స్పీకర్ సార్, నిన్న వారు వ్యవహరించిన తీరే చాలా దురదృష్టకరం. సౌమ్యులు అయిన మీపైనే వ్యహరిస్తున్న తీరు చాలా బాధాకరం.

మిస్టర్ స్పీకర్ (MR. SPEAKER): ఆయన గురించి తెలుసు కదా.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGAN MOHAN REDDY): అధ్యక్షా, గౌరవనీయులైన చంద్రబాబునాయుడుగారు కూడా ఇక్కడ ఒక్క విషయం గమనించాలి. ఈరోజు టాపిక్ కూడా...

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ మీరే ఆవేశపడితే ఎలా సార్ అన్నారు)

మిస్టర్ స్పీకర్ (MR. SPEAKER): నేను న్యూట్రల్‌గా ఉన్నానో, పాజిటివ్‌గా ఉన్నానో మీకు తెలుసు కదా. ఇంతకుముందు ఎన్ని అవకాశాలు ఇచ్చాను. మీరు ఇంతవరకూ మాట్లాడారు. ఆయన మాట్లాడిన తరవాత లీడర్ ఆఫ్ ది అపోజిషన్‌కు ఇస్తాను అంటున్నాను కదా, ఇవ్వను అని అనటం లేదే.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGAN MOHAN REDDY): అధ్యక్షా, ఈరోజు ఒక్క విషయం గమనించాలి. ఈరోజు ఇక్కడ షార్ట్ డిస్కషన్ అన్నది హౌస్ సైట్స్ మీద, టిడ్కో మీద. రెండు సబ్జెక్టుల మీద ఇప్పుడు చర్చ జరుగుతోంది. హౌస్ సైట్స్‌కు సంబంధించి హౌసింగ్ మినిస్టరు, రెవెన్యూ

మినిస్టరు ఇద్దరూ మాట్లాడారు. టిడ్కోకు సంబంధించి మునిసిపల్ శాఖా మంత్రి బొత్స సత్యన్నారాయణగారు మాట్లాడారు. ముగ్గురు మంత్రుల స్టేట్‌మెంట్లు ఇచ్చిన తరవాత చర్చ ప్రారంభమయింది. చర్చ ప్రారంభమవుతూనే మొదటి సభ్యుడే (శ్రీ వసంత వెంకట కృష్ణప్రసాద్) సరిగా మాట్లాడక మునుపే అప్పుడే ఆయన అన్నట్టు చంద్రబాబునాయుడు ఎగబడతున్నారని, పేపర్లు విసిరేసి, ఎగబడి, మీ మీదకి ఇలా వేలెత్తి చూపించడం, ఇదంతా ఒక పద్ధతి ప్రకారంగా జరుగుతూ ఉంది. When we are talking about Housing and ...

(ముందు స్పీకర్‌గారే చేయి విసిరారు అని ప్రతిపక్ష సభ్యులు అన్నారు)

మిస్టర్ స్పీకర్ (MR. SPEAKER): నేనెప్పుడు విసిరాను? ఏంటి ఆ చేయి ఊపడం, ఏం ఏం చేస్తారు, ఏంటీ ఇలా వార్నింగ్‌లు, ఏంటీ వార్నింగ్‌లు? జాగ్రత్తగా ఉండాలి. చేయి ఇలా అంటే ఎవరేమీ అయిపోయారు ఇక్కడ, (శ్రీ నారా చంద్రబాబునాయుడుగారిని ఉద్దేశించి) so what. కూర్చోండి.

శ్రీ మాలగుండ్ల శంకర నారాయణ (SRI MALAGUNDLA SANKARA NARAYANA): అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు రాష్ట్రంలో ఉన్న బడుగు, బలహీన వర్గాల వారికి సముచితమైన స్థానం కల్పిస్తూ, రాష్ట్రంలో అత్యున్నతమైన స్థానం అయిన శాసనసభాపతి స్థానాన్ని వెనుకబడిన సామాజికవర్గాల వారికి ఇస్తే, మాజీ ముఖ్యమంత్రిగా ప్రస్తుతం ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న చంద్రబాబునాయుడుగారు చేయి చూపించి మరీ, అనరాని మాటలు అంటూ బెదిరింపు ధోరణికి దిగుతూ వెనుకబడిన వర్గాల వారిని అణిచివేసే చర్యలకు దిగుతున్న ఆయన, ఆయన మాటలు, ఆయన చేష్టలు ఏవైతే ఉన్నాయో ఆయన వెంటనే సభకు క్షమాపణ చెప్పాలని మీద్వారా వాళ్లను డిమాండ్ చేస్తున్నాను. వెంటనే ఆయన క్షమాపణ చెప్పాలి. రాష్ట్రంలో ఉన్న ఐదు కోట్ల మంది చూస్తున్నారని అంటున్నారు. రాష్ట్రంలో దాదాపు 50శాతం మంది వెనుకబడిన కులాల వారే ఉన్నారు. వాళ్లందరూ కూడా ఈరోజు శాసనసభలో జరుగుతోన్న ఈ అంశాన్ని చూశారు. వెనుకబడిన కులాలను ఇంతవరకూ ఆయన ఓటు బ్యాంకుగానే వాడుకున్నారు తప్పితే ఆయన చేసిందేమీ లేదు. ఈరోజు గౌరవ ముఖ్యమంత్రివర్యులు తన కేబినెట్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు అరవై శాతం సముచితమైన స్థానం కల్పించి గౌరవం ఇస్తుంటే దానిని చూసి ఓర్వలేక కుమిలిపోతున్నాడు. చేసిన చేష్టలకు ఈరోజు ఆయన తప్పనిసరిగా క్షమాపణ చెప్పి తీరాలి. క్షమాపణ చెప్పకపోతే ఈ రాష్ట్రంలో ఉన్న వెనుకబడిన సామాజికవర్గాల వారంతా కూడా ఆయనకు తగిన రీతిలో రాబోయే కాలంలో బుద్ధి చెబుతారు.

(ప్రతిపక్ష సభ్యులు తమ నాయకుడి స్థానం నుండి వెనుకకు వెళ్లి వారి వారి స్థానాల్లో కూర్చున్నారు)

శ్రీ అంబటి రాంబాబు (SRI AMBATI RAMBABU) (సత్తెనపల్లి): అధ్యక్షా, ఇప్పుడు ప్రతిపక్ష నాయకుడు సీట్లో కూర్చున్నారు. వారి సభ్యులందరూ కూడా వారి వారి సీట్లలో కూర్చున్నారు సంతోషం.

అయితే దీనికి ముందు జరిగిన సంఘటన అటువైపు వారికన్నా ఇక్కడున్న మాకు చాలా దగ్గరగా కనిపిస్తుంది. ప్రతిపక్షనాయకుడు సడెన్‌గా లేచి చైర్‌ను ఉద్దేశించి వారు మాట్లాడిన మాటలు చాలా అభ్యంతరకరంగా ఉన్నాయి. బహుశా నాకు తెలిసీ శాసనసభలో ఏ ప్రతిపక్ష నాయకుడు కూడా ఈవిధంగా స్పీకర్ పట్ల వ్యవహరించిన సందర్భాలున్నాయని నేను అనుకోవడం లేదు. సరే, ఐదు కోట్ల మంది ప్రజలు చూస్తున్నారు అది వాస్తవమే. దానిని కాదు అనడం లేదు. నిన్న జరిగిన సంఘటననూ చూశారు, జరగబోయే సంఘటనలనూ చూస్తారు, మీ ఫేస్‌లో రోజూ కనిపించే ఫ్రస్ట్రేషన్ కూడా చూస్తారు. దాంట్లో ఏవిధమైన సందేహం లేదు.

(అధికార పార్టీ సభ్యుల నవ్వులు, ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరం)

మీరు ఆగండి, మధ్యలో క్రాస్‌టాక్. నేను మిమ్మల్ని చాలా మెచ్చుకుంటున్నాను.

మ.3.40

నేను శాసనసభ్యుడిగా ఎన్నికైన తరవాత ఇంతవరకు ఎప్పుడూ వెల్‌లోకి వెళ్లలేదు, నిన్న వెళ్లానని ప్రతిపక్ష నాయకుడు నిన్న చెప్పారు. అందులో అంత ప్రమాదకరమైన సంఘటన ఏముంది అధ్యక్షా. రైతులకు ఇంతకన్నా చాలా అన్యాయాలు జరిగిన సందర్భాలు ఉన్నాయి.

(ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

అయితే దాన్ని మొట్టమొదటిసారిగా ఆయనే చేసినట్లు... పక్కన (ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి) రన్నింగ్ కామెంటరీ ఉందే.. ఎంతో అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడు గారు సభలో క్రమశిక్షణా రాహిత్యంగా ప్రవర్తిస్తున్నారు. 'ఆవు చేలో మేస్తే దూడ గట్టును మేస్తుందా' అన్న చందంలా వారి సభ్యులు కూడా క్రమశిక్షణా రాహిత్యంగా ప్రవర్తిస్తున్నారు. సభ జరగాలనే ఉద్దేశం వీరికి లేదు, ఏ సభ్యుడైనా మాట్లాడుతుంటే అడ్డం రావడం, మీ దగ్గరికి రావడం, దడి కట్టడం, మీకు వేలు చూపించడం చేస్తారు అధ్యక్షా.

చంద్రబాబు నాయుడు కన్నా వారి సభ్యులు చిన్న వాళ్ళు, వాళ్లు వేళ్లు చూపించారు. చంద్రబాబు నాయుడు గారు పెద్దవారు, 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేశారు, రాష్ట్ర రాజకీయాలో సీనియర్ నేత, అప్పుడప్పుడూ కేంద్రంలో కూడా చక్రం తిప్పానని చెప్పుకొనేవారు గౌరవ సభాపతిని వ్యక్తిగతంగా 'మీ సంగతి చూస్తాను' అన్న ధోరణితో ఎందుకు ఆయన మాట్లాడుతున్నారు అధ్యక్షా?

('నేను ఏమన్నానో రికార్డులు చూపండి' అని ప్రతిపక్ష నాయకుడు అన్నారు)

చంద్రబాబు నాయుడు గారు అన్న మాట అభ్యంతరకరం, ఇలాంటి సంప్రదాయాలు ఈ శాసనసభలో సాగడానికి వీలు లేదని ఆర్ అండ్ బి మంత్రి గారు ఏదైతే చెప్పారో అలాంటి దృష్ట సంప్రదాయాలను ప్రతిపక్ష నాయకుడే ప్రవేశపెట్టే పరిస్థితి వస్తున్నప్పుడు చంద్రబాబు నాయుడు గారి

దృష్టిలో తప్పు కాకపోవచ్చు. 'అయ్యా మేము సభాపతి గారిని క్షమాపణ కోరుతున్నాం, ఇలా మాట్లాడడం తప్పే' అని చెబితే ప్రతిపక్ష నాయకుడి గారికి గౌరవం పెరుగుతుందని మనవి చేస్తున్నాను. దేశంలో ఉన్న అన్ని శాసనసభలు చూసి, దేశంలోని ప్రజలు చూసి చంద్రబాబు నాయుడు గారి లాంటి సీనియర్ వ్యక్తి కొంత తొందరపడి మాట్లాడి దానిని విత్‌డ్రా చేసుకొని క్షమాపణ కోరారని రేపు ఆంధ్రజ్యోతి ఈనాడు న్యూస్ పేపర్‌లో ఫ్రంట్ లైన్‌లో వేసుకోవచ్చు. సభాపతిగా తమ్మినేని సీతారాం గారు కావచ్చు పూర్వం చంద్రబాబు నాయుడు దగ్గర ఉండవచ్చు ఆ కోపం కూడా పెట్టుకుని అనొచ్చు, అది వేరే విషయం. కానీ మీరు కూర్చున్న తరవాత ఈ సభకు అధిపతి మీరే అధ్యక్ష. మీరు ఏది చెబితే అది సభలో జరగాల్సిందే అందులో ఏ విధమైన సందేహం లేదు. మీ ఇష్టమేనా మీరే చేస్తారా అని చంద్రబాబునాయుడు గారు అంటున్నారు. సభాపతి గారి ఇష్టం కాక ఎవరి ఇష్టమండీ! శాసనసభలో ఆ సీట్లో మీ మీద నమ్మకంతో మేము కూర్చోబెట్టాం. ప్రతిపక్ష నాయకుడు మిమ్ములను సీట్లో కూర్చోబెట్టడానికి మీ సీటు దాకా రాలేదు అంటే మీ మీద నమ్మకం లేదు అధ్యక్ష. ఇది సమంజసం కాదు, ఏమిటి ఈ ధోరణి అని అడుగుతున్నాను. 75 సంవత్సరాలు వయస్సు కలిగి ఉండి ఎన్నోసార్లు శాసనసభకు వచ్చి మంత్రిగా చేసి ఆ తర్వాత ముఖ్యమంత్రిగా పనిచేసిన వారి ప్రవర్తన తీవ్రంగా అభ్యంతరకరమైనది. దీనికి వారు గౌరవంగా క్షమాపణ చెబితే సభ సక్రమంగా కొనసాగుతుంది.

గౌరవ సభాపతి గారు మాట్లాడడానికి అవకాశం ఇచ్చే వరకు ఓపిక పట్టండి అయ్యా బాబూ! మీ కెపాసిటీ ఎంత? 23 మంది ఎన్నికల్లో గెలిచారు, అందులో నలుగురో, ఐదుగురో పారిపోయారు. వారు వెనకే కూర్చున్నారు, వారు పోడియం దాకా రారు. మీ కెపాసిటీ తక్కువగా ఉంది, ప్రజాదరణ కూడా తక్కువగా ఉంది. తక్కువగా ఉన్నా ఏదో బ్లాక్‌మెయిల్ చేయాలని, బెదిరించాలని చూస్తే బెదిరి పోవడానికి ఇది జగన్మోహన్ రెడ్డి గారి టీం, బెదిరే అవకాశమే లేదని గుర్తుపెట్టుకోమని మనవి చేస్తున్నాను.

సభకు క్షమాపణ చెప్పడం తప్పు కాదు, ఆ విషయం గుర్తుపెట్టుకుని క్షమాపణ చెబితే సభ ముందుకు కొనసాగుతుందని నేను ఈ సందర్భంగా మీ ద్వారా గౌరవ ప్రతిపక్ష నాయకుణ్ణి కోరుతున్నాను.

('క్షమాపణ చెప్పాలి' అని అధికారపార్టీ సభ్యులు వారి వారి సీట్ల నుంచి నినాదాలు చేయసాగారు)

శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి (SRI AMZATH BASHA SHAIK BEPARI): అధ్యక్షా, నిన్నటి నుంచి చూస్తుంటే నిజంగా చంద్రబాబునాయుడు గారు ఎంత ఫ్రస్టేషన్‌లో ఉంటున్నారో రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తునే ఉన్నారు. ఎందుకంటే నిన్నటి దినము ఆయన ఏవిధంగా హైడ్రామా క్రియేట్ చేశారో, ఐదు కోట్ల మంది రాష్ట్ర ప్రజలు చూశారు. ఏ విధంగా మైనారిటీవర్గానికి చెందిన మొట్టమొదటి శాసనసభ్యుడు, అతన్ని ఏ విధంగా మాట్లాడడం జరిగిందో ఐదు కోట్ల మంది ప్రజలు చూశారు. అదే మాదిరిగా ఈ రోజు దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా మన ఆంధ్ర రాష్ట్రంలో మన ప్రియతమ

ముఖ్యమంత్రి గారు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు 30 లక్షల మందికి ఇళ్ల పట్టాలు ఇస్తుంటే ప్రతిపక్ష నాయకుడిగా ఉంటూ ఓర్వలేకపోతున్నాడు. ప్రజలకు మేలు జరుగుతుంటే ప్రజల పక్షాన ఉండాల్సిన ప్రతిపక్ష నాయకుడు ప్రజలకు మేలు జరగకూడదని ఏవిధంగా అడ్డుపడ్డారో ఐదు కోట్లమంది ప్రజలు చూశారు. ఏవిధంగా కోర్టులకు వెళ్లి స్టేలు తీసుకొచ్చారో ప్రజలందరూ టీవీల ద్వారా గమనిస్తున్నారు. ఆయన ఏ విధంగా ఫ్రస్ట్రేషన్‌కు గురవుతున్నారో గమనిస్తున్నారు. House sites, TIDCO లపై చర్చ జరగాలని నిన్న వారే కోరారు. శాసనసభలో సంఖ్యా పరంగా వారికి మాట్లాడే అవకాశం వస్తుంది. 151 సీట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు మ్యాండేట్ ఇచ్చారు. శాసనసభలో సంఖ్యా పరంగా మాట్లాడే అవకాశం మాకు ఎక్కువగా వస్తుంది.

మంత్రులు మాట్లాడిన తర్వాత సభ్యులు మాట్లాడడానికి అధికారపక్షానికి ముందు ఇస్తారా, ప్రతిపక్షానికి ముందు ఇస్తారా, అధికారపక్షం వారికే ముందు ఇస్తారనే ఇంగిత జ్ఞానం లేకుండా ప్రతిపక్షం మాట్లాడుతుంది. మంత్రులు మాట్లాడిన తర్వాత అధికార పార్టీకి సంబంధించిన సభ్యులకు ముందుగా ప్రయారిటీ ఇచ్చి మాట్లాడనిస్తారు. మంత్రులు మాట్లాడిన తర్వాత అధికారపక్ష సభ్యులు ఒక్కరు కూడా మాట్లాడలేదు అప్పుడే చంద్రబాబునాయుడు గారు ఫ్రస్ట్రేషన్‌కు గుర్తై లేచి నాకు అవకాశం ఇవ్వాలని అడగడం భావ్యం కాదు.

ఈ ఐదు సంవత్సరాలలో ఏ విధంగా దండుకున్నారో, ఏవిధంగా అవినీతి చేశారో, టిడ్కోలో ఏవిధంగా దండుకున్నారో మా మంత్రులు వివరంగా చెప్పారు. అవన్నీ ప్రజలు వింటున్నారని ఫ్రస్ట్రేషన్‌కి గుర్తై ఏదో ఒక డ్రామా క్రియేట్ చేసి సభ నుంచి బయటకు వెళ్లిపోవాలనే ఆలోచనతోనే ఇటువంటి పనులు చేస్తున్నారు.

చర్చ సజావుగా జరగాలంటే అధికార పక్షసభ్యులు మాట్లాడిన తర్వాత ప్రతిపక్ష సభ్యులకు మాట్లాడడానికి అవకాశం వస్తుంది. గతంలో మేము ఐదేళ్లు ప్రతిపక్షంలో ఉన్నాం. గత ఐదు సంవత్సరాలు ప్రతిపక్షం గొంతును ఏవిధంగా నొక్కారో మీకందరికీ తెలుసు. సభలో సంఖ్యాబలపరంగా అధికార పార్టీ సభ్యులకు మాట్లాడడానికి అవకాశం వస్తుంది ప్రతిపక్ష పార్టీ సభ్యులకు వారి సంఖ్యాపరంగా మాట్లాడడానికి అవకాశం వస్తుందని ఆనాడు మీ స్థానంలో కూర్చున్న ఆనాటి స్పీకర్ గారు మాకు చెప్పారు అధ్యక్షా. దానికనుగుణంగా ఈ రోజు మేము వ్యవహరిస్తున్నాం. ఈనాడు ప్రతిపక్ష పార్టీ సభ్యులు చైర్‌ను డిక్టేట్ చేస్తున్నారు. వెనుకబడిన సామాజిక వర్గానికి చెందిన మీరు సభాపతి స్థానంలో కూర్చోడం ప్రతిపక్ష నాయకుడు గారికి మొదటి నుంచీ ఇష్టం లేదు. మీరు సభాపతిగా ఆ చైర్‌పై కూర్చొనే రోజు ఆయన మీ దగ్గరకు వచ్చి సీట్లో కూర్చోపెట్టిన పరిస్థితి చూడలేదు. ఆయన బీసీలు, మైనారిటీలు, ఎస్సీలు, ఎస్టీలు అంటే చులకన భావంతో ఉంటారు. కేవలం ఒక సామాజిక వర్గానికి మాత్రమే న్యాయం చేసే పరిస్థితి ఉంది. ఈనాడు సమాజంలో అందరూ ఒకటే, మా మధ్య కులాలు లేవు

మతాలు లేవు, పార్టీలకు అతీతంగా మా ప్రియతమ ముఖ్యమంత్రి గారు ఈనాడు కులాలు, మతాలు ఏమీ చూడడం లేదు, పార్టీలు అసలే చూడడం లేదు.

మా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాల గురించి చూస్తే, వాటి ఫలితాలు అన్ని వర్గాల ప్రజలకు అందుతున్నాయి. తెలుగుదేశం పార్టీకి, బీజేపీకి, జనసేన పార్టీకి ఓటు వేసిన వారి అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నాం. అన్ని సామాజిక వర్గాలకు మంచి సంక్షేమ పథకాలు అందిస్తుంటే కొన్ని కులాలను పెట్టుకొని చంద్రబాబునాయుడు గారు ఏ విధంగా ముందుకు వెళ్తున్నారో రాష్ట్రంలోని ఐదు కోట్ల మంది ప్రజలు టీవిల ద్వారా వీక్షిస్తున్నారు. ప్రతిపక్షం ఎన్ని అడ్డంకులు సృష్టించిన మన ప్రియతమ ముఖ్యమంత్రి గారు ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలని, ప్రతి ఒక్కరికీ మేలు చేయాలని చేస్తున్నారు. ఎందుకంటే ఇది సామాన్య పేద ప్రజల ప్రభుత్వం. ఇక్కడ కులాలు, మతాలు, పార్టీలు లేవు, కేవలం వాళ్ల అర్హతలను బట్టి సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నాం. రాబోయే రోజుల్లో అన్ని వర్గాలకు, అందరికీ న్యాయం చేస్తూ కార్యక్రమాలు చేస్తామని తెలియజేస్తున్నాను. చంద్రబాబు నాయుడు సీనియర్ మోస్ట్ రాజకీయవేత్త, మేము కూడా ఆయనకు ఎంతో గౌరవం ఇస్తాము 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా, పదేళ్లు ప్రతిపక్షనాయకుడిగా పని చేశారు. అలాంటి వ్యక్తి ఈరోజు ఫ్రస్టేషన్‌కు గురవుతున్నారంటే మాకు కూడా ఒకరకంగా బాధేస్తుంది. ప్రజలకు మేలు జరుగుతుంటే చంద్రబాబు నాయుడు గారు సభను ఎందుకు అడ్డుకుంటున్నారో ఒకసారి ఆలోచించాలి. ప్రజలకు మేలు జరుగుతుంటే ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబునాయుడు గారు సహకరించాలని తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మ.3.50

శ్రీ కొరముట్ల శ్రీనివాసులు (SRI KORAMUTLA SREENIVASULU): అధ్యక్షా, శీతాకాల సమావేశాలు నిన్నటి నుంచి ప్రారంభమయ్యాయి. ప్రజాస్వామ్యంలోనే అత్యంత దారుణమైన రోజులు ఈరోజు, నిన్నా చూశాం. దాదాపు 14సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి, నిన్న వారు స్వయానా వెల్‌లో కూర్చొని మొత్తం సభా మర్యాదలు పాటించకుండా సభను అగౌరవపరచిన వ్యక్తి. గతంలో 2014 నుంచి 2019వరకు చూశాం, ఆనాటి ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్‌రెడ్డిగారు ఎంత హుందాగా ఉన్నారో చూశాం. వారు ప్రజాస్వామ్య విలువలను కాపాడారు, మేమందరం వెల్‌లోకి పోతామంటే మమ్మల్ని ఆపేవారు, మైకు ఇస్తారు మాట్లాడదాం, అంతవరకు హుందాగా ఉందాం అనేవారు. ఈరోజు బీసీ నాయకులుగా మీరు సభను రన్ చేస్తున్న విధానం చూసి మేమందరం calm గా కూర్చున్నాం. మా సిఎం గారు calm గా కూర్చున్నారు, వారు నిదానమైన, సున్నితమైన మనిషి కాబట్టి అర్థం చేసుకున్నారు. ఈరోజు ప్రతిపక్షనాయకుడు వేలు చూపించి మాట్లాడతారు, అంత సుదీర్ఘమైన రాజకీయ అనుభవం ఉన్న నాయకుడు అని చెప్పుకుంటారు, ఆయన 40సంవత్సరాల ఇండస్ట్రీ అని చెప్పుకుంటారు, కానీ నిజంగా బాధాకరం, చాలా మంది సభ్యులు కొత్త వ్యక్తులు ఉన్నారు. చాలామంది

సభా సంప్రదాయాలు నేర్చుకుంటారు. ప్రతిపక్ష సభ్యులు 17మంది సభ్యులు ఉంటే షెడ్యూల్డ్ క్యాస్ట్ సభ్యులను మీ దగ్గరికి పంపించారు. అదేవిధంగా మైనారిటీ వర్గానికి చెందిన శాసన సభ్యుడ్ని అనరాని మాటలు అన్నారు. అదేవిధంగా సభ అయిన తరవాత బయటికి వెళ్లి ముఖ్యమంత్రిగారి గురించి అన్ పార్లమెంటరీ లాంగ్వేజ్‌తో మాట్లాడతారు. మేము క్షమాపణ అడగమని పట్టుబట్టాలని అనుకున్నాం. మా ముఖ్యమంత్రిగారు దానికి ఇష్టపడలేదు. ప్రజలు చూస్తుంటారు, దేవుడు చూస్తుంటాడు. ఇంత దారుణంగా మాట్లాడారు. మేము ఒక్కటే డిమాండ్ చేస్తున్నాం. కచ్చితంగా మీకు క్షమాపణలు చెప్పాలి. అంతవరకు సభ జరగకూడదు. కచ్చితంగా వారందరిని బయటికన్నా పంపించాలని మా డిమాండ్ మళ్లీ ఇది పునరావృతం కాకూడదు. ఈరోజు మీరు ఇంత హుందాగా సభ నడిపిస్తున్నారు. సభను పదే పదే స్టాల్ చేస్తున్నారు. కచ్చితంగా వారు క్షమాపణలు చెప్పాలని మేము డిమాండ్ చేస్తున్నాం.

(మేము ఇక్కడ కూర్చునది దేనికి సర్ అని ప్రతిపక్ష సభ్యులు అన్నారు)

శ్రీ కరణం ధర్మశ్రీ (SRI KARANAM DHARMASRI): అధ్యక్షా, నిన్న జరిగిన సంఘటన, ఈరోజు జరిగిన సంఘటన మనమందరం చూశాం. ఎంతో అనుభవం ఉందని ఆయనంత ఆయనే చెప్పుకొంటారు. నిన్న ప్రెస్‌మీట్‌లో చంద్రబాబునాయుడుగారు ఒక మాట చెప్పారు. ఆయనకు సాధారణంగా కోపం రాదని, నిన్న కోపం వచ్చిందని, ఆయనేదో చిన్న పొరపాటు చేసినట్లు ప్రెస్‌మీట్‌లో మాట్లాడారు. "తన రాజకీయ అనుభవంలో అలా ఎప్పుడూ జరగలేదని, మొదటి సారి వెల్‌లోకి వెళ్లి నేలపై కూర్చున్నానని, సడెన్‌గా కోపం వచ్చిందని", నిన్న పత్రికాముఖంగా వారు చెప్పిన విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. వారికి కోపం, frustration ఎందుకు వచ్చిందో తెలియదు. వారికి అధికారం లేక, అధికారం ఉండాలని అంధకారంలో ఉండి జరిగిందేదో జరిగింది, వయసు మీరింది, మతి తప్పింది, అందుకు నేను ఇలా వ్యవహరించవలసిన పరిస్థితి వచ్చిందని చెప్పక్కరలేదు కానీ, నిన్న జరిగిన దానికి, ఈరోజు జరిగిన దానికి తప్పనిసరిగా తాను తప్పు చేశానని, క్షమాపణ కోరి ఉంటే బాగుండేది. ఆయన ఒక మంచి సంకేతాన్ని ఇస్తే హుందాగా ఉండేది, అందంగా ఉండేది. ఇంకా వారు అధికారంలో ఉన్నామనే అంధకారంలో ఉంటే మాత్రం ఇంకా ప్రజలు ఛీ కొట్టే ప్రమాదం ఉంది. ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఇంకా ప్రతిపక్షం వైపు చూస్తున్నారు, వారు 23 నుంచి ముగ్గురికి వచ్చేలా చేసుకోవద్దని మాత్రం నేను చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) : దీనిని ఇంతటితో విడచిపెడదాం. క్షమాపణ అనేది వారి విజ్ఞతకే వదిలిపెట్టేశాను. ఇది దురదృష్టకరమైన పరిస్థితి. ఆయన విజ్ఞతకే విడిచిపెడుతున్నాను. ఎవరు ఏమి మాట్లాడారన్నది ప్రజలే నిర్ణయిస్తారు. చాలా బిజినెస్ ఉంది. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఈ సభ నిర్దేశించబడింది కాబట్టి మనందరం కూడా డైవర్ట్ అవుదాం. క్షమాపణ చెబుతారా లేదా అనేది వారి విజ్ఞతకే విడిచిపెడుతున్నాను.

(బీఏసీలో మేము ఇచ్చిన సబ్జెక్టు ఇది. మేము అడిగామని చర్చకు తీసుకువచ్చారని ప్రతిపక్ష ఉపనేత శ్రీ కె. అచ్చెన్నాయుడు అన్నారు)

శ్రీ వసంత వెంకట కృష్ణప్రసాద్ (SRI VASANTHA VENKATA KRISHNA PRASAD) : అధ్యక్షా, ప్రియతమ జగన్మోహన్‌రెడ్డిగారు 3640కిలోమీటర్లు పాదయాత్రలో ప్రజల కష్టసుఖాలు తెలుసుకొని గత ప్రభుత్వాల మాదిరిగా అమలు కాని హామీలు 600 ఇచ్చి విఫలమైన ప్రభుత్వం కాదు, మా ముఖ్యమంత్రిగారు నవరత్నాలు, అక్కచెల్లెళ్లందరికి చేయూత కింద, ఆసరా కింద ఇస్తానని చెప్పిన నవరత్నాల్లో ప్రధానమైనది ఇంటి పట్టా, ఇంటిపట్టా ఇవ్వాలని చెప్పి ఆయన ఒక్కటే స్ఫూర్తిగా తీసుకున్నారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం గారు "కలలు కనండి, ఆ కలలను నిజం చేసుకోండి" అని చెప్పారు. జగన్మోహన్‌రెడ్డిగారు అందరిలాగా కారు కొనుక్కోవాలని, స్కూటర్ కొనుక్కోవాలని అనుకోలేదు, రాష్ట్రంలో ఉన్న పేదలందరికి పక్కాగృహాలు, ఇంటిపట్టాలు ఇవ్వాలని కలలు కని, ఆ కలలను సాకారం చేసుకోవడానికి ఒక పెద్దయజ్ఞం మొదలుపెట్టారు, ఆ యజ్ఞాన్ని భగ్నం చేసేందుకు అటుపక్క రావణ సంతతి కూర్చొని ఉన్నారు, వాళ్లే కోర్టుల్లో కేసులు వేయించారు, పేదలకు అక్కచెల్లెమ్మల పేరుతో పట్టా ఇస్తానని ఎప్పుడు చెప్పారో అప్పుడు వాళ్ల గుండెల్లో రాళ్లు, రైళ్లు పరిగెత్తి అక్కడ నుంచి బెదిరిస్తున్నారు. నేను ఈ ప్రసంగం ప్రారంభించే ముందు ఒక విషయం మీ దృష్టికి తీసుకువస్తున్నాను. నిన్న హాఫీజ్‌ఖాన్ గారిని బెదిరించారు. తొలిసారి గెలిచిన శాసనసభ్యులందరూ కూడా ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారని చెప్పి చంద్రబాబునాయుడుగారు బయటికి వెళ్లి అంటున్నారు. నేను ఒకటే ప్రశ్నిస్తున్నాను. అత్త కూడా ఒక నాటి కోడలే, చంద్రబాబునాయుడుగారు తొలిసారి శాసనసభ్యుడి నుంచి 40 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉన్న వారే, మేము కూడా అవుతాం, మాకు భవిష్యత్తు ఉంది, మాకూ పద్ధతి తెలుసు, మేము మీలాగా 40 ఏళ్ల ఇండస్ట్రీ ఉండి చేతులు ఊపటం, బెదిరించడం, బాడీ లాంగ్వేజ్‌తో ఊగిపోవడం లేదా పంపుల దగ్గర ఆడవాళ్లలాగో ఇంకొకరు లాగో మేము చేయం, మేము హుందాగా, గౌరవప్రదంగా ఉంటాం. ప్రతిపక్ష సభ్యులు మిరిమిరి చూస్తున్నారు. ఎందుకంటే పైకి ఎన్ని ఉన్నా లోపల మాత్రం అధికారపక్ష సభ్యులంటే వారికి ఈర్ష్య, ఎందుకంటే మా నాయకుడు మాట తప్పని, మడమ తిప్పని నాయకుడు (అధికార పక్ష సభ్యులు చప్పట్లు చరిచారు) అక్కడేముంది 650హామిలిచ్చి మేనిఫెస్టో మడత పెట్టి బీరువాలో పెట్టిన పార్టీ ఆపార్టీ, మా మేనిఫెస్టో అంటే పవిత్ర గ్రంథం, ఖురాన్, భగవద్గీత, బైబిల్ అని చెప్పినది మాపార్టీ అని చెబుతున్నాను. మా ముఖ్యమంత్రిగారి పాదయాత్ర పూర్తై మూడు సంవత్సరాలు అయిన సందర్భంగా వెళ్లి గ్రామాల్లో తిరగమంటే మా శాసనసభ్యులందరం 3640కి.మీల పాదయాత్రను స్ఫూర్తిగా చేసుకొని దమ్ము, ధైర్యంగా 18నెలల్లో ప్రజల మధ్యలోకి వెళ్లగలిగామంటే అందుకు కారణం అర్హత కలిగిన ప్రతీ పేదవారికి సంక్షేమ పథకాలు ఇస్తున్నాం. మా నాయకుడు ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రతి సంక్షేమ పథకం అమలుచేస్తున్నాం. దాంట్లో ఇంటిపట్టా ప్రధానమైనది. పేదల కలల సాకారం, ప్రతీ పేదకు స్థిరత్వం అంటే సొంత ఇల్లు కలిగి ఉండటం, సొంత ఇల్లు కలిగి ఉంటే, వారికి మానసిక ప్రశాంతత, ఆ ప్రశాంతతను కల్పించాలని 25లక్షల ఇళ్లు ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో

ప్రకటించి ఒకటిన్నర సంవత్సరం గడవక ముందే 31లక్షల మంది పేదలకు ఇచ్చేందుకు నడుము కట్టారు. ఈ మనసు గత పాలకులకు లేదు. గత పాలకులు వారికున్న సమయంలో, రాజమౌళిగారితోనో, ఇంకొకరితోనో చేయించాలని కలలు కన్నారు తప్పితే కలలను సాకారం చేయలేదు, పేదల కలల్ని వాస్తవాలు చేయలేదు, వారికి ఐదు సంవత్సరాల కాలం ఇస్తే, కేవలం వాళ్లు ఇచ్చిన పట్టాలు 3,92,000 భూమి కూడా కొని ఇవ్వలేదు, ప్రభుత్వ భూములు ఉంటే అక్కడక్కడ ఇచ్చినవే, మళ్లీ 71,000 పేదలు భూములు కట్టుకున్న ఇళ్లు రెగ్యులరైజ్ చేయడానికి కూడా వాళ్ల మనసు ఒప్పుకోలేదు. అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రిగారు 175 నియోజకవర్గాలో ఉన్న పేదలందరికీ పక్కా గృహాలు నిర్మించాలని చెబితే ప్రతిపక్ష సభ్యుల గుండెల్లో రాళ్లు పడ్డాయి, రైళ్లు పరిగెడుతున్నాయి కాబట్టి వాళ్లు అడ్డుపడుతున్నారు. 25వేల ఎకరాల పైచిలుకు భూమి రూ.8,400కోట్లు వెచ్చించి దాంట్లో రూ.7800కోట్లు చెల్లించడం జరిగింది. 23వేల ఎకరాల పైచిలుకు అట్లాగే ప్రభుత్వానికి సంబంధించిన 25వేల ఎకరాలు, సుమారుగా 50వేల ఎకరాల్లో 30లక్షల మంది పేదలకు ఇళ్లు నిర్మించడానికి, పట్టాలు సిద్ధం చేసి లేఅవుట్‌లు సిద్ధం చేస్తుంటే, భూముల్లో అవినీతి జరిగిందని, రోజుకొక ఆరోపణ, ఎందుకంటే వాళ్లు ఇవ్వలేకపోయారు, వాళ్లు చేయలేకపోయారు, వాళ్లు చేసి ఉంటే, ఈరోజు 30లక్షల మంది పేదలు ఈరాష్ట్రంలో ఇళ్లు లేకుండా ఎందుకు అద్దె ఇళ్లలో, గుడిసెల్లో, కాలవ గట్లమీద, చెరువు గట్ల మధ్య ఉన్నారని నేను ప్రశ్నిస్తున్నాను.

సా.4.00

ముఖ్యమంత్రిగారు మొన్న ఉగాది నాటికి తరవాత శ్రీరామనవమి నాటికి స్థలాలు ఇవ్వాలని సంకల్పిస్తే వాళ్లందరూ అడ్డుపడ్డారు. పేదలకు ఇళ్లు ఇవ్వడం ముఖ్యమంత్రిగారికి యజ్ఞమైతే దానిని ఆపడం వాళ్లకు యజ్ఞం. వాళ్లు కోర్టులకు వెళతారు. స్టేలు తెస్తారు. సమస్త దేవతలు ఒకచోట చేరే రోజు వైకుంఠ ఏకాదశి, జీసస్ క్రీస్తు పుట్టినరోజు నాడు ఎట్టకేలకు ఆ కలను సాకారం చెయ్యబోతున్నారు. ఆనాడు ప్రియతమ రాజశేఖర్‌రెడ్డిగారు అధికారంలో ఉన్నప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 24 లక్షల ఇళ్లు కట్టించి ఇచ్చారు. ఈ విభజించబడిన ఆంధ్రప్రదేశ్‌లో అంతటి బృహత్తరమైన కార్యక్రమం మొదలు పెట్టింది జగన్మోహన్‌రెడ్డిగారే. 25లక్షల ఇళ్లు కాదు. 31లక్షల ఇళ్లు ఇస్తున్నారు. ఈ పథకం ఒకేరోజు ఆగిపోదు. నిరంతరం కొనసాగుతుంది. అర్హత కలిగిన వాళ్లు వస్తే ప్రతి 90 రోజులకొకసారి లిస్ట్ తీసుకుని వాళ్లందరికీ మళ్లీ ఇస్తామని చెప్పారు. అంతేకాకుండా ఈ ఇళ్లన్ని కూడా లబ్ధిదారులకు ప్రభుత్వమే దగ్గరుండి రివర్స్‌టెండరింగ్ విధానంలో ప్రతి వస్తువుని తక్కువ ధరకు అందిస్తుంది. ఆ వస్తువుల ధరలు పేరుకు రూ.1,80,000 మార్కెట్లో రూ.3,00,000లకు కూడా దొరకని పరిస్థితి. ఎందుకంటే జిల్లా కలెక్టర్ల ద్వారా ప్రతి వస్తువు ఇటుక, ఇనుము, దర్వాజాలు, కిటికీలు అన్నీ కూడా ప్రభుత్వమే ఏర్పాటు చేస్తోంది. అంతేకాకుండా లబ్ధిదారులకు ఇసుక ఉచితం. సిమెంట్ బయట మార్కెట్లో ఒక బస్తా రూ.340-350 ఉంటే కేవలం ఒక బస్తా రూ.250లకే లబ్ధిదారులకు అందేటట్లుగా వాళ్ల ఇళ్ల నిర్మాణాలు చేసేటట్టుగా చర్యలు తీసుకుంటున్నాం. గతంలో 20నుండి 25 సంవత్సరాల క్రితం కట్టిన ఇళ్లు ఈరోజు

శిథిలావస్థకు చేరాయి. గతంలో ప్రతి గ్రామంలో ఒకనాటి తాపిమేస్త్రీలే ఇళ్ల డిజైన్ల ఇంజనీర్లు. వాళ్లు కట్టినవే ఇళ్లు. ఆ ఇళ్లు నిర్మాణాల లోపాలతో 25 సంవత్సరాలకే పాడైపోయే పరిస్థితిలో ఉన్నాయి. మన ముఖ్యమంత్రిగారి ముందుచూపుకి మీరందరూ ఒకసారి ఆశ్చర్యపోవలసిందే. ముఖ్యమంత్రిగారు ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయాలలో ప్రభుత్వ ఉద్యోగులు అయిన ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు వాళ్లతో పాటు గ్రామ సచివాలయ వాలంటీర్లు కూడా ఇళ్లు కట్టుకునే పేదలకు అండగా నిలబడి నాణ్యతతో కట్టేటట్టుగా తగు చర్యలు, తగు జాగ్రత్తలు తీసుకోబోతున్నామని చెప్పి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అంతేకాకుండా వాళ్ల హయాంలో కట్టిన ఇళ్లకు కూడా మన ప్రభుత్వమే డబ్బులు చెల్లిస్తోంది. మూడు రోజుల క్రితం రూ.300కోట్లకు పైగా అకౌంట్లో డబ్బు పడడం జరిగింది. అంతేకాకుండా త్వరలో రూ.900కోట్ల పైచిలుకు వాళ్లు మేము ఇచ్చామని చెప్పిన ఇండ్లకు కూడా ఈ ప్రభుత్వమే డబ్బు చెల్లిస్తోంది. అదేకాకుండా లబ్ధిదారులకు రాష్ట్ర స్థాయిలో 13 రకాల మెటీరియల్‌లు, జిల్లా స్థాయిలో 9 రకాల మెటీరియల్‌లు అందరికీ ఏర్పాటు చేస్తున్నాం. పేదల కలలు సాకారం కాకుండా వాళ్లు ఎంత అడ్డుపడినప్పటికినీ తప్పకుండా ఆ కల ఇక్కడున్నటువంటి ప్రతి వైఎస్ఆర్ కాంగ్రెస్ శాసనసభ్యుడు అధికారపక్షంలో ఉన్న ప్రతీ ఒక్కరూ కూడా వాళ్లకు అందుబాటులో ఉండేటట్లు చేస్తాం. గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన ప్లాట్లు కూడా కేవలం ఎన్నికల ముందు హడావిడిగా ఇష్టం వచ్చినట్టు ఎక్కడపడితే అక్కడ డొంకల్లో, కొండ పోరంబోకుల్లో నివాసయోగ్యం కాని ప్రాంతాలలో ఇచ్చి వాటికి ఏ రకమైనటువంటి మౌలిక వసతులు ఏర్పాటు చెయ్యకుండా వదిలిపెట్టారు. అక్కడున్న లబ్ధిదారులు ఇప్పుడు మేము తయారు చేస్తున్న లేఅవుట్లు చూసి వచ్చి బ్రతిమలాడుతున్నారు. సార్ దయచేసి మీకు దణ్ణం పెడతాం. మాకు మళ్లీ ఇప్పించండి అని అడుగుతున్నారు. వాళ్లు కేవలం పేరుకే కొన్ని పట్టాలు ఇచ్చారు. కానీ భూమి చూపించలేదు. ప్లాట్లు లేవు. కేవలం పత్రమే ఉంది. ఈరోజు లబ్ధిదారుల లిస్ట్ వచ్చేటప్పటికీ వాళ్లకు పట్టా ఇచ్చినట్టు ఉంది. గతంలో లబ్ధిదారులకు సాంకేతికంగా పట్టా ఉంది కానీ స్థలం లేదు. అట్లాగే ఇచ్చిన వాళ్లకి మౌలిక వసతులు లేవు. మనం లేఅవుట్లన్నీ పెద్దఎత్తున అభివృద్ధి చేసి వాటిని నివాస యోగ్యంగా మార్చి వేలాది కోట్లు ఖర్చుపెట్టి మౌలిక వసతులు నీరు, డ్రైనేజీ, కరెంట్ అన్నీ ఏర్పాటు చేస్తున్నాం. ఒక చిన్న ఉదాహరణ. నా నియోజకవర్గం మైలవరంలో గత ప్రభుత్వ హయాంలో ఎన్నికలకు ఆరు మాసాల ముందు హడావిడిగా ఇబ్రహింపట్నంలో 800-900 ప్లాట్లు ఇస్తే వాటికి ఏ రోడ్లు లేవు. కరెంట్ లేదు. డ్రైనేజీ లేదు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మొన్న నేను వాటికి రోడ్లు వేయించి, కరెంట్ వేయించి వీధి లైట్లు పెట్టించే వరకూ వాళ్లకి ఏ సౌకర్యాలు లేవు. ఈరోజు అన్ని సౌకర్యాలతో అభివృద్ధి చేస్తుంటే వీళ్ల చంద్రపత్రికలో (పత్రికను సభకు చూపిస్తూ) కావాలని చెప్పి మెరక పేరుతో అవినీతి చేస్తున్నారని ఎక్కడికక్కడ కథనాలు రాయించి అభివృద్ధిని, పేదలకు జరిగే మంచిని అడ్డుకోవాలనే ప్రయత్నం చేస్తున్నారు. ఇదేమిటంటే 'అక్రమంలోను ఉపాధి మేత' అని నన్ను ఉద్దేశించి ఈ నెలలో మా నియోజకవర్గంలో ఈ చంద్రజ్యోతి మా నియోజకవర్గంలో నేను చంద్రజ్యోతి అంటే ఒప్పుకోలేదు. కాదు కాదు ఆంధ్రజ్యోతి కాదు అది ఈ పత్రికను ఆంధ్ర వేశ్య అని చెప్పారు. ఎందుకంటే సత్యదూరమైన

మాటలతో పుట్టిన పత్రిక ఇది. ఈ పత్రికకు మా జిల్లాకు సంబంధించి డెస్క్ ఇంఛార్జ్ దేవినేని ఉమామహేశ్వరరావు. అతగాడు ఏ వార్తలు పంపుతాడో ఆ వార్తలే రాస్తారు. అతని ప్రత్యర్థుల పైన వ్యతిరేకంగా వార్తలు రాయిస్తారు. ఈ ప్రభుత్వం రూ.20కోట్లు బిల్లులు చేశారు. రూ.10కోట్లు సీనరైజ్ ఎగ్గొట్టారని రాశారు. నేను నడిబొడ్డున వెళ్లి దేవినేని ఉమామహేశ్వరరావు నువ్వు రా. రూ.20కోట్లు అన్నావు కదా. నిధులు విడుదల చేస్తున్నాం. ఒక్క పైసా ఎగ్గొట్టినా సిద్ధమని నేను ఛాలెంజ్ చేశాను. ఇక మారు మాట్లాడలేదు. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో అందరి మీద దుష్ప్రచారాలు చెయ్యడానికే ఈ పత్రికను అడ్డం పెట్టుకుంటారు. అటునుంచి ఎలా మాట్లాడతారో(ప్రతిపక్షస్థానాలవైపు చూపిస్తూ) వాళ్ల దగ్గర నుంచి అన్ని నియోజకవర్గాల్లో ఈ రావణ సంతతి ఎవరైతే ఉన్నారో వాళ్లు ఈ రకమైన ప్రచారాలు చేస్తారు.

అంతేకాకుండా మా ముఖ్యమంత్రిగారి మంచి మనసుకు ఇంకొక చిన్న ఉదాహరణ చెప్పదలుచుకున్నాను. నా నియోజకవర్గంలో గొల్లపూడి అనే గ్రామం ఉంది. ఆ గ్రామం తెలుగుదేశం పార్టీకి కంచుకోట లాంటిది. ఆ నియోజకవర్గంలో వారికి 5000, 6000, 7000 మెజార్టీ వస్తుంది. మొన్నటి ఎన్నికల్లో నాకు 16000 మెజార్టీ వచ్చింది. గొల్లపూడిలో టిడిపికి 3000 మెజార్టీ వచ్చేటప్పటికీ ఆ 3000పోగా నేను 13000మెజార్టీతో బయటపడ్డా. అలాంటి గొల్లపూడి గ్రామంలో పేదలున్నారు. ఈ 25 సంవత్సరాల బట్టి వాళ్లకు ఒక్క పట్టా కూడా ఇవ్వడానికి మనసు ఒప్పలేదు. ఒక్క పేదకు కూడా ఇల్లు ఇవ్వలేదని చెప్పి నేను ముఖ్యమంత్రిగారి దగ్గరకు ఎన్నికైన నాలుగు మాసాలకు వెళ్లి అన్నా అక్కడ చాలా ఇబ్బంది ఉంది. కనీసం 1200 మందికి G+3 ఇండ్లు ఇవ్వకపోతే పేద ప్రజలకు న్యాయం చెయ్యలేమని అంటే వెంటనే ప్రసాద్ మనం ఇళ్లు కాదు పట్టాలే ఇద్దాం అన్నారు. అది చాలా కాస్ట్లీ ఏరియా అక్కడ దగ్గర్లో భూములు కొనలేం అంటే ఎంతైనా కొనాల్సిందే ప్రసాద్ 1200 కాదు ఎంతమంది పేదలు ఉన్నా వాళ్లకి ఇళ్లు ఇవ్వాల్సిందేనని చెప్పి అప్పటికప్పుడు ధనుంజయ్‌రెడ్డిగారికి చెబితే ధనుంజయ్‌రెడ్డిగారు జిల్లా కలెక్టరుకు చెప్పి ఎమ్మెల్యే గారు మీ దగ్గరకు వస్తారు అదేమిటో పరిశీలించి ముఖ్యమంత్రిగారు చర్యలు తీసుకోమన్నారంటే నేను కలెక్టర్‌గారిని తీసుకువచ్చి అక్కడ మా పక్కన VTPS కట్ట, అలాగే రామ్‌రాజ్‌నగర్ కట్ట 20–25 సంవత్సరాల బట్టి గుడిసెలు వేసుకుని బ్రతుకుతున్న పేదలని రోజు రైల్వే వాళ్లు వచ్చి పీకుతామని గొడవ చేస్తున్నారు. లేదా VTPS వాళ్లు వచ్చి గొడవ చేస్తున్నారు. ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలు అయ్యో రామచంద్రా అంటే నేను వెంటనే 3000 ఇళ్లు అక్కడ పేదలకు ఇప్పించడం జరిగింది. అప్పుడే కరెక్టుగా స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చాయి. ఎన్నికలు రాగానే దేవినేని ఉమామహేశ్వరరావు వచ్చి గొల్లపూడిలో ఎన్నికలు కాబట్టి కృష్ణప్రసాద్ వచ్చి ఇక్కడ డ్రామాలు ఆడుతున్నారు, నాటకాలు ఆడుతున్నారు. ఒక్క ప్లాటు ఇవ్వరు. ఇది సత్యదూరమైన మాట అని చెప్పారు. వెంటనే నేను అక్కడికి వెళ్లి ఒక టెంట్ పెట్టి లబ్ధిదారులను పిలిపించా. మా ప్రభుత్వానికి ఉన్న విశ్వసనీయత మా ముఖ్యమంత్రి గారిపై ఉన్న నమ్మకంతో, దమ్ముతో, ధైర్యంతో నేను చెబుతున్నా అని నేను రూ.100స్టాంప్ పేపర్‌పైన రాసుకుని వెళ్లాను. ఈ గొల్లపూడి గ్రామంలో కనుక నేను 3000 పైచిలుకు ప్లాట్లు ఇవ్వకపోతే ఈ గొల్లపూడి గ్రామంలో నేను మళ్లీ ఓట్లు అడగను అని రాశాను. ఎందుకని

నేను రూ.100 స్టాంప్ పేపర్‌పైన రాయగలిగాను అంటే మా వెనుక మా నాయకుడు ఉన్నాడనే దమ్ము, ధైర్యం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

మాట తప్పం మడమ తిప్పం అనే విశ్వాసం. వెంటనే నేను ఆ అగ్రిమెంట్‌ను తీసుకెళ్లి ఈనాడు రిపోర్టర్ చేతిలో పెట్టాను. బాబు ఇదిగో నేను సంతకం పెట్టి ఇస్తున్నాను. ఇక్కడ కనుక 3000 పట్టాలు ఇవ్వకపోతే ఈ ఊళ్లో నేను వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడగను అని చెప్పా. దేవినేని ఉమామహేశ్వరరావుగారి దగ్గరకు వెళ్లి నువ్వు కూడా సంతకం పెట్టు నిన్న కృష్ణప్రసాద్ గారు ప్లాట్లు ఇవ్వరన్నావు కదా అంటే నువ్వు భలే వాడివి వచ్చావు. అవతలికిపోవోయ్ అన్నారట. అదే గొల్లపూడి గ్రామంలో ఈరోజు 3400 పట్టాలు ఇస్తున్నాం. గొల్లపూడిలో నడిబొడ్డున ఎన్టీరామారావు గారి విగ్రహం ఉంటుంది దానిని వన్ సెంటర్ అని అంటారు. అక్కడ నుంచి కేవలం 51/2 కి.మీల దూరంలో 35 నుంచి 40 ఎకరాల పొలం కొని లేఅవుట్ సిద్ధమవుతోంది.

(రాజధాని మారిస్తే రాజీనామా చేస్తామన్నారు అని ప్రతిపక్షసభ్యులు శ్రీ పయ్యావుల కేశవ్ అన్నారు)

(ప్రతిపక్షసభ్యులను ఉద్దేశించి) మీరు అంటున్నది నాకు వినబడడం లేదు. బాబు వీడియో పంపిస్తా. రాజధాని మారిస్తే... చెప్పా, చెప్పా.. నేను అది కూడా చెబుతా. చెబుతాను వినండి. వినండి బాబు. వినండి. చెప్పిన మాట నిజం. కానీ మీ దేవినేని ఉమామహేశ్వరరావు స్వీకరించలేదు. వీడియోలో సగం చూసి మాట్లాడవద్దు. పూర్తిగా చూడండి పంపిస్తా.. ఇప్పుడు నా ఫోన్‌లో ఉంది. అవ్వగానే ఇస్తాను. మొత్తం చూసి దేవినేని ఉమామహేశ్వరరావు చేసిన ప్రచారం నిజమా. ఒట్టిదా అనేది తేల్చుకోండి. చేతకాని దేవినేని ఉమామహేశ్వరరావు అభూత కల్పనలు, మీడియాను నమ్మి మోసపోకండి. ఈ ప్రతీ నియోజకవర్గంలో ఈ రకంగా అభివృద్ధి చేస్తుంటే చూడలేక స్థానికంగా బురద జల్లడానికి ఇసుకలో అక్రమాలని, మట్టిలో అక్రమాలని ఈ భూమి కొనుగోలు అక్రమాలని చెప్పారు.

సా.4.10

భూమి కొనుగోళ్లలో అక్రమాలు అని చెప్పారు. ఈ సభాముఖంగా ఛాలెంజ్ చేసి చెప్తున్నాను. దేవినేని ఉమామహేశ్వరరావు ఇటీవల షాబాదు, జక్కంపూడిలలో టిడ్కో ఇళ్ల వద్దకు వెళ్లి ఒక సమావేశం నిర్వహించి ఇక్కడ త్వరగా ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తే వాళ్లు తరిమితే పారిపోయి వచ్చినవాడు దేవినేని ఉమామహేశ్వరరావు. వాళ్ల ఉద్దేశం, లక్ష్యం ఏమిటంటే లేఔట్లు అభివృద్ధి కాకూడదు, పేద ప్రజలకు సకాలంలో ఇళ్లు ఇవ్వకూడదు. మా ముఖ్యమంత్రిగారి సంకల్పం ముందు వారు చిల్లర రాజకీయాలు చేసినా, వారు ఎన్ని చెప్పినా 31లక్షల ఇళ్ల పట్టాలు రాబోయే 25వ తేదీన ఇవ్వడం తథ్యం. టిడ్కో ఇళ్ల నిర్మాణం గురించి ఇంతకు ముందు గౌరవనీయులు బొత్స సత్యనారాయణగారు చెప్పారు. ఆనాడు కేంద్రంలో అధికారంలో ఉన్న వారి మద్దతు వీరికి ఉంది, వారికి కేంద్రంలో వీరి మద్దతు ఉంది.

ఒక్కో ఇంటికి ఏడు లక్షల రూపాయలు తీసుకొచ్చి అయిదు లక్షల రూపాయలకే చేసింది కేవలం మూడు లక్షల రూపాయలే. కానీ పూర్తి అయినవి, అప్పగించినవి ఒక్క ఇల్లు కూడా లేదు. అందుకు వారు సిగ్గుతో తలదించుకోవాలి. బాబుగారి స్కీమ్‌లో చేరతారా, లేకపోతే జగనన్న స్కీమ్‌లో చేరతారా అని మా ముఖ్యమంత్రిగారు అన్నారు. బాబుగారి స్కీమ్‌లో చేరడానికి ఈ రాష్ట్రంలో అంత వెర్రిబాగులవాడు ఎవడున్నాడని అడుగుతున్నాను. ముఖ్యమంత్రిగారి చల్లని దీవెనతో, చల్లని మనసుతో ఒక్క రూపాయికి మీకు ఫ్లాట్ ఇస్తానంటే పొద్దున ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ బాబు గారి స్కీమ్‌లో చేరడానికి పది మంది కూడా రాలేదన్నారు. పది మంది కాదన్నా, ఒక్కరు కూడా రారు. వాళ్లు డబ్బులిచ్చి కొనిపిస్తే తప్పితే వాళ్ల స్కీమ్‌లో వచ్చేవాడు ఎవడూ ఉండడు. ఈ సభ సాక్షిగా సభ్యులనే కాదు, రాష్ట్ర ప్రజలను కూడా అడుగుతున్నాను. చంద్రబాబు ముద్దా, జగనన్న ముద్దా? చంద్రబాబు ఇల్లు కావాలా, జగనన్న ఇల్లు కావాలా? ఏది కావాలో రాష్ట్ర ప్రజలను ఈ సభాముఖంగా ప్రశ్నిస్తున్నాను. తప్పకుండా జగన్మోహన్‌రెడ్డిగారి సారథ్యంలో రాష్ట్రంలోని పేదలందరికీ మంచి జరుగుతుంది. మాట తప్పని, మడమ తిప్పని ప్రభుత్వం జగన్మోహన్‌రెడ్డిగారి సారథ్యంలో ఈ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని ఆశిస్తూ, ఆకాంక్షిస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు, మా ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRA BABU NAIDU): అధ్యక్షా, ఈ అంశం చాలా ముఖ్యమైనది కాబట్టి రాష్ట్ర ప్రజలందరూ ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే కట్టిన ఇళ్లకు బిల్లులు రావడం లేదు. కట్టిన ఇళ్లు కూడా లబ్ధిదారులకు ఇచ్చే పరిస్థితి లేదు. దానితోబాటు మరొకపక్కన రాష్ట్రంలో అనిశ్చిత పరిస్థితి కల్పించారు. మనం చాలా సంవత్సరాలుగా రాజకీయాలలో ఉన్నాం. ఫస్ట్ టైం ప్రభుత్వ ప్రకటన పత్రికల్లో ఇచ్చారు. ఆ ప్రకటనలో ఆప్షన్ ఏ బాబు స్కీమ్, ఆప్షన్ బి జగనన్న స్కీమ్.

(అది స్కీమ్ కాదు స్కామ్ అని అధికారపక్ష సభ్యులు అన్నారు)

స్కామ్‌లలో మీ ముఖ్యమంత్రి మొదటిస్థానంలో ఉంటారు. కాబట్టి వాటిని వదలిపెట్టి ప్రస్తుత అంశంపైన చర్చిద్దాం. ఏది స్కామ్, ఏది స్కామ్ కాదో డిబేట్ చేయాలంటే నేను సిద్ధంగా ఉన్నాను. ఏరోజైనా ప్రభుత్వ స్కీమ్‌లుంటాయి తప్ప జగనన్న స్కీమ్‌లు, బాబు స్కీమ్‌లు ఉండవు. ఆమాత్రం కూడా ఆలోచన లేని ముఖ్యమంత్రి ఈ ముఖ్యమంత్రి.

(అధికారపక్ష సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

ప్రభుత్వ డబ్బులకు ఇళ్లు కట్టకుండా ....

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ (MR. SPEAKER): ప్లీజ్.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRA BABU NAIDU): అధ్యక్షా, ఉలిక్కిపడుతున్నారు. ఇంకా చెప్పాల్సింది చాలా ఉంది. అన్నీ చెప్పిన తరవాత ఉలిక్కిపడండి. మీరు తరవాత ఎవరికైనా అవకాశం ఇవ్వండి కానీ నేను పూర్తి చేసేవరకు నాకు అవకాశం ఇవ్వండి. మా వ్యూస్ అన్నీ చెప్పాల్సిన బాధ్యత మామీద ఉంది. వాస్తవాలను డాక్యుమెంటరీ ఎవిడెన్స్‌తో మాట్లాడుతున్నాను. వారిది ఫేక్ అని కూడా నిరూపిస్తాను. డాక్యుమెంట్లు కూడా చూపిస్తాను.

శ్రీ కురసాల కన్నబాబు (SRI KURASALA KANNABABU) : అధ్యక్షా, పథకాల పేర్ల గురించి గౌరవనీయులు చంద్రబాబు నాయుడుగారు చెబుతున్నారు. చంద్రన్న బీమా, చంద్రన్న తోఫా, చంద్రన్న కానుక, చంద్రన్న రోడ్లు, చంద్రన్న చెరువులు అన్నీ మేం చూశాం. అవి కాకుండా ఆయన రెండు పథకాలు అమలుచేశారు. అవి చంద్రన్న దగా, మరొకటి చంద్రన్న పగ. వేరే కార్యకర్తలమీద, వేరే పార్టీ మీద పగ. జన్మభూమి కమిటీలు పెట్టి ఎవరైనా సరే వారి దగ్గరకు వెళ్లి చేతులు జోడించి నిలబడాలి. ఆరోజుల్లో మేం మా తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్‌గారి దగ్గరకు వెళితే పథకాల గురించి మీరు జన్మభుమి కమటీల వద్దకు వెళ్లాలి తప్ప మా దగ్గరకు రావద్దనే దాని గురించి మా సహచర శాసనసభ్యులు జగ్గిరెడ్డిగారు ఎపుడూ చెబుతారు. కేంద్ర ప్రభుత్వం నిధులు ఇచ్చిన పథకాలకు కూడా వీరి పేర్లు పెట్టుకున్నారు. ఎన్టీఆర్ హౌసింగ్ పేరు పెట్టి ఈరోజు ఇక్కడ పథకాల పేర్లు గురించి మాట్లాడుతున్నారు. ఈరోజు ఏ పథకమైనా సరే అది జగనన్న మార్కు. ఈ ఒకటిన్నర సంవత్సరంలలో మేం ఏ పథకాన్ని అయినా కాపీ కొడితే చెప్పమనండి. వారి అయిదేళ్ల పాలనాకాలంలో ఈ పథకం మాది, ఇది మా బ్రెయిన్‌చైల్డ్ అని ఒక పథకం గురించి అయినా చెప్పమనండి. ఈ రాష్ట్రంలో ఏ పథకమైనా సరే రైతు భరోసా పథకం నుంచి ప్రతి ఒక్కటీ ఆయన స్వయంగా రూపొందించి అభివృద్ధి చేసిన పథకమే తప్ప ఎవరినీ కాపీ కొట్టినది కాదు. పైగా పేర్లు పెట్టుకోవడంలో వారే సిద్ధహస్తులు. వారిని మించి ఎవరూ కూడా ఏ పథకానికి కూడా పేరు పెట్టుకోలేరు. ఈ పేర్ల జోలికి ఆయన వెళ్లకుంటే మంచిది.

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA) : అధ్యక్షా, నేను తప్పుగా మాట్లాడను. వారేమన్నారంటే, ప్రభుత్వాలుంటాయి కానీ బాబు స్కీమ్, జగనన్న స్కీమ్‌లు ఉండవని అన్నారు. (పత్రికల్లో వచ్చిన ప్రకటన చూపిస్తూ) అది ఇదే. అది ప్రభుత్వం నుంచి ఇచ్చిన ప్రకటన. ఆప్షన్ 'ఏ' ఆనాటి అంటే గత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడుగారిని బాబు అని క్లుప్తంగా చెబుతూ బాబు స్కీమ్ అన్నాం. అది గత ప్రభుత్వం స్కీమ్ అది. ఇటువైపు 'బీ'లో నేటి ప్రభుత్వంలో జగనన్న స్కీమ్ చెప్పాం. ఇప్పటి ముఖ్యమంత్రిగారిచ్చిన స్కీమ్ ఇది. దీనిని మీకు పంపిస్తాను, మీరు కూడా చూడండి. (ప్రతిని గౌరవసభాపతికి పంపించారు) కాని అలాంటపుడు ఈవిధంగా ఎలా అంటారు? ప్రభుత్వాల పేరు చెప్పే పెట్టాం. వారి పార్టీ ఎల్లో కలర్ కూడా వేశాం. మేం వారినేమీ కించపరచలేదు. మేం గౌరవించాం .

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRA BABU NAIDU): అధ్యక్షా, సభ్యులందరూ అర్థం చేసుకోవాలి. పేర్లు చాలా పెట్టుకుంటున్నారు కానీ దానికి మాకేమీ బాధ లేదు. అన్నింటికి పేర్లు పెట్టుకొన్నా మాకేమీ బాధ లేదు. స్టిక్కర్ సీఎంగా మిగిలిపోతారు. మేం చేసిన కార్యక్రమాలకు కూడా వారి స్టిక్కర్ వేసుకుంటున్నారు, దానికి కూడా బాధ లేదు. చివరికి స్టిక్కర్ సీఎంగా ప్రజలు అనుకుంటున్నారు. అందుకు కూడా బాధలేదు పెట్టుకోండి. ఎవరైనా ఒక ప్రాజెక్టు కడితే అంతకు ముందు కట్టిన ప్రాజెక్టుతో కంపేర్ చేసుకుంటారు.

సా.4.20

దాంట్లో తప్పు లేదు. కానీ నేను కట్టిన ప్రాజెక్టుకి మీరు స్టిక్కర్ వేసుకోవడమేంటని అడుగుతున్నాను. ఆ ఇళ్లు ఎవరు కట్టారు? నేను కట్టాను. నేను కట్టిన ఇళ్లకు మీ పెత్తనమేమిటి? మీరు 30 లక్షల ఇంటి జాగాలు ఇప్పుడు ఇస్తున్నారు. 30 లక్షల ఇంటి జాగాల్లో ఇలాంటి ఇళ్లు కట్టండి. మీరు కట్టిన తరువాత మేము కట్టిన ఇళ్లకు, మీరు కట్టిన ఇళ్లకు కంపేర్ చేయండి. అట్లా కాకుండా నేను కట్టిన ఇళ్లతో కంపేరిజన్ ఏమిటి? నేను ఒక మాట అడుగుతున్నాను. ఈరోజు ముఖ్యమంత్రి గారు గుర్తు పెట్టుకోవలసింది, ఇది ఒక తప్పుడు ప్రచారం. మీరేమన్నారు, రూపాయికే ఇస్తామని చెప్పారు. ఇండ్ల విషయానికొస్తే చరిత్రలో చాలా ఇళ్లు కట్టారు. శాశ్వత గృహాలు ఎక్కడన్నా మంజూరు అయ్యాయంటే మొదటిసారి తెలుగుదేశం పార్టీ హయాంలోనే. భారతదేశంలోనే మొట్టమొదటిసారి ఎన్‌టిరామారావు గారి నాయకత్వంలో పేదవాడు ఉండాల్సింది, పూరింట్లో కాదు, ఎండకు, వానకు తడిసిపోయే ఇల్లు కాదు, శాశ్వతమైన ఇళ్లు కట్టాలి, అని దేశంలోనే, కాంగ్రెస్ పార్టీ బొంగులిచ్చి తాటాకులిచ్చిన పరిస్థితి నుంచి ఎన్‌టి రామారావు గారు వచ్చిన తరువాత పర్మినెంట్ హౌసెస్‌కి శ్రీకారం చుట్టారు. అదీ పేదవాళ్ల పట్ల తెలుగుదేశం పార్టీకి ఉండే అభిమానమని మరొక్కసారి ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజలకు తెలియచేస్తున్నాను. ఆ విషయం గుర్తు పెట్టుకోవాలి. ఇది చరిత్ర. చరిత్రను ఎవరూ మార్చలేరు.

అధ్యక్షా, రాజశేఖర్‌రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరువాత 14,50,000 ఇళ్లు కట్టామని రికార్డులు చూపించారు. ఆ రికార్డులు లేకపోతే మా ప్రభుత్వం వచ్చాక ఎంక్వైరీ వేశాము? రూ.4500 కోట్లు అవినీతి జరిగింది. ఈరోజు నేను ధైర్యంగా చెబుతున్నాను. మేము కట్టిన ప్రతీ ఒక్క ఇల్లు కూడా జియో ట్యాగింగ్ చేశాము. లబ్ధిదారులున్నారు. వెళ్లి చెక్ చేసుకోమని ఈ సభ ద్వారా సవాలు విసురుతున్నాను. అదీ మా నీతి, నిజాయితీ. రాజశేఖర్‌రెడ్డి గారి హయాంలోని అప్పటి హౌసింగ్ మినిస్టర్ ఈ సభలో ఉంటే ఆ ఇళ్లు ఇప్పుడున్నాయో లేదో చూడండి. ఇప్పుడు చూపించండి. నేను సవాలు విసురుతున్నాను. వెళ్లి వెరిఫై చేద్దాము. ఇవన్నీ వద్దు. మేము కట్టిన ఇళ్లన్నీ ఉన్నాయి. మేము one of the best houses దేశంలోనే ఎక్కడా లేని షీర్‌వాల్ టెక్నాలజీని ఉపయోగించాము. మోడర్న్ టైల్స్‌ని తీసుకుని వచ్చాము. కిచెన్‌కి గ్రానైట్ పెట్టాము., స్టెయిన్‌లెస్ స్టీల్ వాడాము. కప్‌బోర్డులు పెట్టాము. అల్మారాలు కూడా పెట్టాము. వాష్ ఏరియా పెట్టాము. ప్లాస్టరింగ్ కూడా one of the best plastering పెట్టి బెస్ట్ హౌసెస్ కట్టాము. మంచినీళ్లు, పవర్, టెలిఫోన్ కనెక్షన్, డ్రైనేజీ, సెవరేజీ లాంటి

అన్నీ సౌకర్యాలు కల్పించాము. మెయిన్ రోడ్డుకు కూడా తీసుకుని పోయే విధంగా 60 అడుగుల రోడ్డు వేశాము. అక్కడ నుంచి లోపలకు 40 అడుగులు వేశాము. ఈ రెండు అయిన తరువాత అది ఒక గేటెడ్ కమ్యూనిటీని మరిపించే విధంగా డబ్బులున్న వాళ్లే కాదు, పేదవాళ్లు కూడా ఒక మంచి కాలనీలో ఉండాలని స్కూలు పెట్టాము. అంగన్‌వాడీ బిల్డింగు పెట్టాము. కమ్యూనిటీ హాలు పెట్టాము. షాపులు పెట్టాము. పార్కులు పెట్టాము. ఇలాంటి మోడర్న్ ఫెసిలిటీస్ అన్నీ ఇచ్చాము. నేను అడుగుతున్నాను. పేదవాడి కల ఇల్లు కావాలి. ఆ కల నెరవేరాలి. ఆ కల నెరవేరడమే కాకుండా సొంతింటిలో ఉన్నామనే తృప్తి వారికి ఉండాలి. ఆ సొంత ఇల్లు ఒక ఆస్తిగా పేదవాడికి మిగిలిపోవాలని కనీసం రూ.10 లక్షలు విలువ చేసే ఆస్తిని తెలుగుదేశం పార్టీ పేదవాళ్లకు ఇచ్చిందని నేను మీకు తెలియచేస్తున్నాను. ఈ ఇళ్లు ఏ విధంగా వచ్చాయంటే కేంద్ర ప్రభుత్వం PMAY పథకాన్ని తీసుకుని వచ్చింది. ఆ పథకం కింద ఒక్కో ఇంటికి రూ.2,50,000 కేంద్ర ప్రభుత్వం ఇస్తే, రాష్ట్ర ప్రభుత్వం రూ.1,50,000 ఇచ్చింది. అంతే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం భూమి ఇవ్వడమే కాకుండా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంతా మనమే భరించాము. One of the best houses కి శ్రీకారం చుట్టి, టెండర్లు పిలిచాము. జగన్మోహన్ రెడ్డి గారికి మాత్రం ప్యాలెస్ కావాలి. పేదవాడికి మాత్రం పూరి గుడిసెలు కావాలా, పనికిమాలిన ఇళ్లు కావాలా? పేదవాడికి మంచి ఇల్లు ఉండాలని మేము ఆలోచన చేశాము. ఆ విషయం మీరు గుర్తు పెట్టుకోవాలి. మీరు కట్టే ఇళ్లను చూస్తాం.

(శ్రీ కె.కన్నబాబు మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని కోరారు)

(శ్రీ కాపు రామచంద్రారెడ్డి, శ్రీ బియ్యపు మధుసూదన్ రెడ్డిలచే సభకు అంతరాయం)

మిస్టర్ స్పీకర్ (MR. SPEAKER): రామచంద్రా రెడ్డి గారూ దయచేసి కూర్చోండి. మధుసూదన్ రెడ్డి గారూ ప్లీజ్.... కూర్చోండి.

శ్రీ కురసాల కన్నబాబు (SRI KURASALA KANNABABU) : సార్, చంద్రబాబు నాయుడు గారు కట్టించిన ఇళ్లకు సంబంధించిన భూములు ఎవరి హయాంలో ప్రొక్యూర్ చేశారో చెప్పమనండి. ఆయన ప్రొక్యూర్ చేశారా? వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, తాడేపల్లిగూడెం నుంచి మండపేట దాకా ప్రతీఒక్క దగ్గర వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారు ప్రొక్యూర్ చేసిన భూముల్లో ఇళ్లు ప్రారంభించారు. ఇప్పుడు ఆ ఇళ్లను గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గారు ఒక దార్శనికతతో పూర్తి చేస్తున్నారు. మాట్లాడితే మా ముఖ్యమంత్రి గారు ప్యాలెస్‌లు కట్టుకున్నారని చెబుతున్నారు. వారు హైదరాబాద్‌లో కట్టుకున్న ఇంటి ఫొటోను కూడా ఎవర్నీ తీయనీయకుండా చుట్టూ కట్టుకుని ఆ ఇల్లు ఎలా ఉంటుందో కూడా తెలియనీయకుండా దాచుకున్నారు. మొదలుపెడితే చాలా విషయాలున్నాయి. పేదలకు సంబంధించి ఏరోజూ తెలుగుదేశం పార్టీ ఒక్క కల కూడా కనలేదు. ఎన్‌టిరామారావు గారి గురించి చెబితే ఒప్పుకుంటాము. ఎందుకంటే ఎన్‌టిఆర్ తెలుగుదేశం వేరు, చంద్రబాబు నాయుడు గారి తెలుగుదేశం వేరు. ఆ విషయం అందరికీ తెలుసు. ఆ పార్టీలో అప్పటి

అధినాయకుణ్ణి తరువాత ఏ విధంగా పదవీచ్యుతుడిని చేశారు, ఏ విధంగా ఆయనని తగ్గించారు, ఆ సింబల్‌ని ఏ విధంగా లాక్కున్నారో ఈ ప్రపంచం మొత్తానికి తెలుసు. ఇంకా ఎన్‌టి రామారావు గారి స్ఫూర్తి అని మాట్లాడితే ఎట్లాగ? ఎన్‌టి రామారావు గారి గురించి చెప్పవద్దని చెప్పండి. చంద్రబాబు నాయుడు గారు ఏమి చేశారో అది మాత్రమే చెప్పాలి. అధ్యక్షా, ఈరోజు మేము సూటిగా అడుగుతున్నాము. 30 లక్షల ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్లు కట్టిస్తామంటే కోర్టులకి వెళ్లి ఎందుకు స్టే తెస్తున్నారు? అమరావతి భూముల్లో ఎందుకు స్టే తెచ్చారు? వారికి పేదల పట్ల ఏనాడూ ప్రేమ లేదు. వారు ప్రారంభించిన ఇళ్లు కూడా వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు సేకరించిన భూములే అన్న విషయాన్ని మీద్వారా సభకు తెలియచేస్తున్నాను.

(ఈ సందర్భంలో శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మాట్లాడటానికి తమ స్థానం ముందు నిలబడ్డారు)

మిస్టర్ స్పీకర్ (MR. SPEAKER): ఒక్క నిమిషం చంద్రబాబు నాయుడు గారూ.... మంత్రి గారు మాట్లాడతారు.

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA) : అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు "నేను పేదలకి మేడలు కట్టాను. జగన్మోహన్ రెడ్డిగారు భవనంలో ఉన్నారు. నేను కట్టిస్తుంటే పాపం ఆయనకి ఇష్టం లేదు" అన్నారు.

(ఈ సందర్భంలో శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు అన్నీ 420 మాటలు అన్నారు)

అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు 300 ఎస్‌ఎఫ్‌టి ఇంటిని రూ.6,55,000తో కట్టించారు. అదేమీ ఉచితం కాదు కదా?

(శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు మొహానికి సిగ్గులేదా, మనిషి జన్మకాదా ఎత్తింది, సిగ్గులేదూ, మీ ఇల్లెంత, పిచ్చివాగుడు వాగవాక అని శ్రీ నారా చంద్రబాబు నాయుడు నుద్దేశించి అన్నారు)

మిస్టర్ స్పీకర్ (MR. SPEAKER): నాని గారూ ప్లీజ్.... ప్లీజ్....

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ స్థానాల ముందు నిలబడి అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

మిస్టర్ స్పీకర్ (MR. SPEAKER): నానీ.... ప్లీజ్.... దయచేసి సభ్యులందరూ కూర్చోండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRA BABU NAIDU) (మైకు లేకుండా) : రౌడీయిజం చేద్దామనుకుంటున్నారా? ఇది శాసనసభ. తమాషాలు పడుతున్నారు.

(శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు మీలాంటి వాళ్లను చాలా మందిని చూశాను. చంద్రగిరిలో మీ పార్టీ వ్యక్తిని గెలిపించుకోలేదు. నీదొక బతుకు, నీదొక పార్టీ, నువ్వు ఒక నాయకుడివి, మొహానికి సిగ్గులేదా? అన్నారు.)

(ఈ సందర్భంలో శ్రీ నారా చంద్రబాబు నాయుడు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు)

మిస్టర్ స్పీకర్ (MR. SPEAKER): నానీ... ప్లీజ్..... మంత్రి గారూ మీరు మాట్లాడండి.

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): సార్, చంద్రబాబు నాయుడు గారు అనుభవమున్న వ్యక్తి. ప్రతిపక్ష నాయకుడి హోదాలో ఉన్న వ్యక్తి ఏ రకంగా ఆయన మాట్లాడుతున్నారు. 300 Sft. ఇల్లుని రూ.6,55,000 ధర పెట్టి అందులో రూ.2,65,000 లబ్ధిదారుడు కట్టాలన్నప్పుడు ఏ రకంగా అది సొంతిల్లు అని అంటారు. రూ.2,65,000కి నెలకు రూ.3000 చొప్పున 30 సంవత్సరాలు లోన్ కట్టాలంటే ఏ రకంగా అది సొంతిల్లు. ఆయన ఇంకో మాట అన్నాడు. నేను కాలువలు, పార్కులు నిర్మించాను, స్కూళ్లు కట్టాను అన్నారు. వాస్తవం ఏమిటంటే మొత్తం 177 ప్రాంతాల్లో స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి గారున్నప్పుడు ఆ భూములన్నీ మేము సేకరించినవి. ఆయన దివంగతుడు అయినందు వలన తదుపరి మేము చేయలేకపోయాము. కానీ ఇళ్లు కట్టించే అద్భుత అవకాశాన్ని చంద్రబాబు నాయుడు గారికి దేవుడిచ్చాడు.

సా.4.30

ఇస్తే ఆ 177 ప్రాంతాల్లోని వర్కులను గుర్తించారు ఓకే.. కానీ నాలుగు లక్షల యూనిట్లకు టెండర్లను పిలిచి, మూడు లక్షల యూనిట్ల పనులను ప్రారంభించారు. మిగిలిన లక్ష యూనిట్ల విషయంలో టెండర్లను పిలిచి మానేశారు. మళ్లీ పిలవలేదు. మళ్లీ రిపీట్ చేయడం ఆయనకు ఇష్టం లేదు. కానీ ఈ 177 ప్రాంతాల్లోని యూనిట్ల మౌలిక సదుపాయాల నిమిత్తం రూ.2,428 కోట్లు ఖర్చవుతుందని అంచనా కూడా వేశారు. కానీ ఆ మొత్తంలో రూ.133 కోట్లను మాత్రమే ఖర్చు పెట్టారు.

(అధికారపార్టీ సభ్యులు ప్రతిపక్షాన్ని ఉద్దేశించి షేమ్..షేమ్ అన్నారు)

ఏ రకంగా స్కూల్స్ కట్టారు, ఏ రకంగా రంగులు వేశారని మాట్లాడుతున్నారు. అంటే అద్భుతాలన్నీ గాలిలో అయిపోతాయా అధ్యక్షా? ఆయన చేతిలో పాతాళభైరవి దండం ఉందా, ఆ దండంతో హామ్ఫట్ అంటే అన్నీ అయిపోవడానికి, ఎందుకు మీ హయాంలో పనులు జరగలేదు. మీరెందుకు (ప్రతిపక్ష నాయడులను ఉద్దేశించి) డబ్బు ఖర్చు పెట్టలేదు? ఎందుకు టెండర్లు పిలవలేదు? ఎందుకు ఈ రకంగా కార్యక్రమాలు ఉన్నాయి? మనస్సులో ఉంటే సరిపోదు చేతల్లో చూపెట్టాలి. అది చేయాలనే తపన ఉండాలి. ఇది వాస్తవం కాదా, నేను చెప్పేదాంట్లో ఏ ఒక్కటైనా సత్యదూరమైన మాట ఉందా? సత్యదూరమైన మాట అయితే చెప్పమనండి, నేను తలదించుకుంటాను. ఈ సభా సాక్షిగా చెబుతున్నాను, నేను సత్యదూరమైన మాట చెప్పడం లేదు. ఇది వాస్తవం. ఈ 177 ప్రాంతాల్లో ఇప్పుడు

పనులు జరుగుతున్నాయి. ఆ పనులకు సంబంధించి, ఆయన దిగిపోయే నాటికి.రూ.345 కోట్ల పనులు జరగగా కేవలం రూ.133 కోట్లను మాత్రమే చెల్లించారు. మిగిలిన మొత్తంలో మేము కొంత ఇచ్చాము మరికొంత ఇవ్వాల్సి ఉంది. పనులు ఇంకా జరుగుతున్నాయి. అందుకే చెబుతున్నాం త్వరితగతిన ఇస్తాం, త్వరలోనే చేస్తామని. ఆయనొచ్చి (ప్రతిపక్ష నాయకుడ్ని ఉద్దేశించి) జనానికి గ్రాఫిక్స్‌ని చూపించినట్లు మేము గ్రాఫిక్స్‌ని చూపించలేము. ప్రజలకు కావలసింది గ్రాఫిక్స్ కాదు, వాస్తవాలు కావాలి. వాళ్లకు ఫలితాలను అందించాలి. మనం అమలు చేసిన పథకం ఏదైనా ఉంటే అది ఆచరణలోకి రావాలి. దాని కొరకు ఒక దీర్ఘకాలిక ప్రణాళికను రూపొందించుకుని ఒక డేట్‌ని ఫిక్స్ చేసుకోవాలి. ఈ తేదీ లోపల ఆ కార్యక్రమం పూర్తి కావాలనే నిర్ధిష్టమైన ప్రణాళికలను రూపొందించాలి. అంతేగాని ఇవాళ పథకాన్ని ప్రవేశపెట్టి విజన్ 20:20 అంటూ 20 సంవత్సరాల్లో పనులు జరుగుతాయంటే ఆ విధానం కరెక్టు కాదు. ఈరోజు ఈ ప్రభుత్వం ఏ క్రొత్త పథకాన్ని ప్రవేశపెట్టినా, లేదు మేము మా భగవద్గీతగా భావిస్తున్న నవరత్నాల కార్యక్రమాలను చూసినా, దానికొక నిర్ధిష్టమైన తేదీని ప్రకటిస్తాము. నిర్ధిష్టంగా ఆ తేదీ లోపల ఆ కార్యక్రమానికి ప్రణాళికలను రూపొందించాలి, ఆ తేదీ లోపల ఆ పథకాన్ని ప్రారంభించాలి, ఆ విధంగా ఈరోజు వరకు పనులను చేసుకుంటూ వస్తున్నాము. ప్రతి దానికి ముందే షెడ్యూల్‌ని ప్రకటిస్తున్నాము. ఆ రకంగా ఎప్పుడైనా వాళ్లు షెడ్యూల్‌ని ప్రకటించారా? ఆర్భాటంగా ఇక్కడికి వచ్చి గత అయిదు సంవత్సరాల్లో ఆయన హయాంలో కేవలం 5 లక్షల ఇళ్లను మాత్రమే నిర్మించారు. అదే రాజశేఖరరెడ్డి గారి హయాంలో 24 లక్షల గృహాలను నిర్మించారు. ఆయన (గౌరవ ప్రతిపక్షనేతను ఉద్దేశించి) వచ్చి రూ.4,500 కోట్ల కుంభకోణం జరిగిందన్నారు. అప్పుడు నేనే కదా హౌసింగ్ మినిస్టర్‌ని అధ్యక్షా మరి ఆ కుంభకోణం జరిగినప్పుడు నా మీద ఏవైనా చర్యలు తీసుకోవాలి కదా! లేదా కనీసం ఒక ఎఫ్ఐఆర్ అయినా బుక్ చేయాలి కదా, లేదంటే ఒక అధికారి మీదనైనా చర్యలు తీసుకోవాలి కదా ఎవరి మీద చర్యలను తీసుకున్నారో చెప్పమనండి. 5 సంవత్సరాల్లో ఎవరి మీద చర్యలు తీసుకున్నారో చెప్పమనండి. నేను ఇప్పుడే సభ నుంచి బయటకు వెళ్లిపోతాను. కుంభకోణం ఎక్కడ జరిగింది? ఇలాంటి చాటభారతాలను చెప్పుకుంటూ పబ్బం గడుపుకోవాలని చూస్తారు. ఇదేమి కర్మ అధ్యక్షా, వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలి. ఇవాళ చెబుతున్నాను. ఏదైతే కేంద్ర ప్రభుత్వ సహాయం రూ.1,50,000 ఉంది కాబట్టి ఆ పథకాన్ని పూర్తి చేయాలనే ఆలోచన దానితోబాటు 30 లక్షల 60 వేల ఇళ్లను ఇచ్చి, దానికి ల్యాండ్ ఎక్విజిషన్ చేసి, 99 శాతం డబ్బులను కూడా చెల్లించి, త్వరలో 25వ తారీకున చేయబోతున్నాము. ఏదో చేసినట్లుగా దాని గురించి ఎందుకు మాట్లాడతారు, ఏమి చేయకుండా చెబితే ప్రజలు నమ్మేస్తారా? ఎందుకు లేనిపోని సత్యదూరమైన మాటలు చెప్పుకుంటూ ప్రజల్ని ఎందుకు ఆ విధంగా హింసిస్తారు? అలా సత్యదూరమైన మాటలు చెప్పడం ఆపండిల చంద్రబాబు నాయుడు గారూ దయచేసి మీ గౌరవాన్ని కాపాడుకోండి వాస్తవాలను చెప్పండి, మాకు అభ్యంతరం లేదు మీరు ఏ మాట చెప్పినా వాస్తవమైతే ఎస్ నిజమే చేశాడు బాబు అని చెబుతాము. కనీసం బయటకు చెప్పకపోయినా ప్రక్క వ్యక్తికైనా చెబుతాము. కానీ ఏమి చేయకుండా ఇన్ని సత్యదూరమైన మాటలు, ప్రజలను ఇంకా మభ్యపెట్టే మాటలు మాట్లాడటం ఆయన వయస్సుకు

తగదని తెలియజేస్తున్నాను. లేదూ నా హయాంలో నేను ఇన్ని ఇళ్లు కట్టాను లేక ఈ పరిస్థితుల్లో నేను కట్టలేకపోయాను, అప్పుడున్న పరిస్థితుల్లో నాకు ఇది ప్రాధాన్యత కలిగిన అంశం కాదు. Shear wall Technology అని ఒక టెక్నాలజీని తీసుకొచ్చి ఆరు నెలల్లో ఇద్దామనుకున్నాను. కానీ ఈ లోపు అమరావతి అంశం వచ్చింది. నా సొంత వాళ్లకు చుట్టాలకు పక్కాలకి ఇక్కడ ఇవ్వాలనుకున్నాను. దీనిని అభివృద్ధి చేయాలనుకున్నాను. ఎవరైతే ముందుకొచ్చి బాగా returns వస్తాయి కాబట్టి ఈ కార్యక్రమాన్ని ప్రాధాన్యతా కార్యక్రమంగా పెట్టుకున్నాను. హౌసింగ్ కార్యక్రమం ఆలస్యమైయ్యింది అపార్థం చేసుకోవద్దని ప్రజలను క్షమాపణలు కోరండి తప్పుకాదు. క్షమాపణలు కోరుతూ ఆరు నెలల్లో కట్టండి ఎందుకు ఆలస్యం చేస్తున్నారు, త్వరగా చేయండని ఈ ప్రభుత్వాన్ని డిమాండు చేయండి. తప్పుకాదు. అది మానేసి ఎంతసేపు ఇటువంటి మాటలు మాట్లాడటం ఎంతవరకు సమంజసం. ఇది న్యాయమా అధ్యక్షా. అంత పెద్దమనిషి అంత డెలిబరేటెడ్‌గా అబద్ధాలాడటం ధర్మం కాదు. దయచేసి మీరు చెప్పండి అధ్యక్ష మేము కాదు, ఈ సభలో చాలా మంది నూతనంగా ఎంపికైన శాసనసభ్యులు ఉన్నారు. చాలా విషయాలను నేర్చుకోవాలనే ఆలోచనతో, కోరికతో సభకు వచ్చారు. శాసనసభలో నిజాలు తప్ప సత్యదూరమైన మాటలను మాట్లాడకూడదనే ఆలోచనతో వచ్చిన శాసనసభ్యులు ఉన్నారు. వారికి ఎటువంటి సందేశాన్ని మనం ఇస్తున్నాము. ఈ సభలో ఏదైనా మాట్లాడొచ్చు ఎవరినైనా తిట్టొచ్చు లేకపోతే ఏమైనా మాట్లాడొచ్చు, ఏ సత్యదూరమైన మాటలు చెప్పొచ్చు అనే సందేశాన్ని వారికి ఇవ్వడం కరెక్టుకాదు అది తప్పు.

రివర్స్ టెండరింగ్ చేస్తే రూ.392 కోట్లు ఎందుకు మిగిలింది? మేము ఉపయోగిస్తుంది కూడా అదే టెక్నాలజీ కదా పోని నేనేమైనా మార్చానా? ఏదైతే ఆయన చెప్పిన స్టీలు, అల్మరాలు, రాళ్లు, అన్ని అవే ఉపయోగిస్తున్నాము కదా! ఏ ఒక్కటి కూడా మేము మార్చలేదు కదా! నేను ముఖ్యమంత్రి గారిని ఒకరోజు అడిగాను సార్ ఎందుకు ఈ విధంగా చేస్తే లబ్ధిదారుడికి ఇబ్బంది వస్తుంది తగ్గిదాం అంటే నో నథింగ్ ఏ రకంగా ఉందో ఆ రకంగానే చేయండి, ఆ రకంగానే వెళ్లండి, స్పెసిఫికేషన్స్‌లో ఉన్న ఏ ఒక్కటి కూడా తగ్గించొద్దు. అదే స్పెసిఫికేషన్స్‌తో కట్టండనే నిర్దిష్టంగా చెప్పారు ఇది వాస్తవం. నేను ఆయన మాట్లాడుకున్న మాటలు వాస్తవం. నేనేమి కల్పించి చెప్పడం లేదు. ఒక్క ఫుల్‌స్టాప్‌ను కూడా నేను యాడ్ చేయడం లేదు. ఆయన చెప్పిన మాటలు ఇవి. ఆ రకంగా చేస్తుంటే ఎందుకంత అక్కసు? కాబట్టి దయచేసి తమరి ద్వారా చంద్రబాబు నాయుడు గారిని కోరేదేమంటే వాస్తవాలను చెప్పమనండి, ఏమైనా ఉంటే సజెషన్స్ ఇవ్వమనండి, కొత్త శాసనసభ్యులు సభలో ఉన్నారు, వాళ్లు నేర్చుకుంటారు, వారు తెలుసుకుంటారు, రాబోయే కాలంలో ఈ రకంగా ఉండాలి కదా, సభ అంటే ఈ విధమైన గౌరవ మర్యాదలను పాటించాలని వారు నేర్చుకుంటారు. దయచేసి ఆ విధంగా మాట్లాడమని తమరి ద్వారా గౌరవ ప్రతిపక్షనేతను కోరుతున్నాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRA BABU NAIDU): అధ్యక్షా మంత్రిగారు సమాధానం చెప్పాలి, ఇది ఎట్లా ఉందంటే, ఇదే మంత్రి ఇదే హౌసులో ఒక సమాధానాన్ని

ఇచ్చారు. తేది 29.07.2019న పూర్తయిన ఇళ్లు 91,492 ఉన్నాయని ఆరోజు సమాధానమిచ్చారు. ఈరోజు వచ్చేసరికి 77,371 ఇళ్లని చెబుతున్నారు. అంటే ఒక మంత్రిగా ఉండే వ్యక్తికి కనీసం ఆ సంఖ్యను తగ్గించాలి, తెలుగుదేశం వారు కట్టలేదు దానిని నిరూపించుకోవాలనే తాపత్రయం తప్ప వాస్తవాలను చెప్పాలని లేదు. మీరు చేసేదంతా తప్పుడు ప్రచారం, ఫేక్ న్యూస్ తప్ప ఇంకొకటి కాదు. ఆ విషయం మీరు గుర్తు పెట్టుకోవాలి. రెండవ విషయం, ఈ ఇళ్ల విషయంలో జగన్‌మోహన్‌రెడ్డిగారు పాదయాత్ర సందర్భంలో వీరోచితంగా మాట్లాడారు. ఇండ్లు కడుతున్నారు వీరంతా అప్పులపాలవుతారు, మీరు కడతారా, 20 ఏళ్లు కట్టాలి, సొంత ఇల్లు ఎలా వస్తుంది? వారు ఇస్తారు తీసుకోండి, మీరు కట్టేసుకోండి, ముందు తీసేసుకోండి నేను వస్తాను అన్నీ ఉచితంగా ఇస్తానన్నాడు.

(అధికారపక్ష సభ్యులు ఎస్ ఇస్తున్నాం అనడం వినిపించింది)

నేను అడుగుతున్నాను, మేము ఆ రోజు ఎలక్షన్ మేనిఫెస్టోలో చెప్పాము. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో శాశ్వత గృహాలు లేని ప్రతి కుటుంబానికి శాశ్వత గృహ వసతిని ఉచితంగా కల్పిస్తామని, ఇంటి స్థలం లేని పేదలందరికీ ఇళ్ల పట్టాలను ఇప్పిస్తామని, పట్టణాలు, నగరాల్లో గృహ వసతి లేని అర్హులైన పేదలందరికీ బ్యాంకు రుణం లేకుండా మొత్తం ఖర్చును ప్రభుత్వమే భరించి ఉచిత గృహాలను కట్టిస్తుంది. ఇప్పటివరకు పట్టణాలలో పక్కా ఇళ్ల నిమిత్తం లబ్ధిదారులు తీసుకున్న బ్యాంకు రుణాలను మాఫీ చేసి ఆ మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని చెప్పాము.

సా.4.40

జగన్మోహన్ రెడ్డి గారూ......... నోడౌస్. మీరు గుర్తుపెట్టుకోండి. అసత్య ప్రచారం చేయొద్దండి. ఫేక్ మాటలు మాట్లాడొద్దండి. గాలి మాటలు మాట్లాడొద్దండి.

మిస్టర్ స్పీకర్ (MR. SPEAKER): చంద్రబాబు నాయుడు గారూ........... ప్లీజ్.......... Yes, Chief Minister garu............

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGAN MOHAN REDDY): అధ్యక్షా, ఒక మనిషి వయస్సు పెరిగినా కూడా ఇంతగా ఎవిడెన్స్ కళ్ల ముందు కనిపిస్తున్నా కూడా (వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో సభా స్థానం వైపు చూపిస్తూ ప్రసంగించసాగారు) మేనిఫెస్టో అన్నది కళ్ల ముందు కనిపిస్తున్నా కూడా ఏ మాత్రం కళ్లార్పకుండా అసత్యాలు మాట్లాడుతూ ఉన్న ఈ చంద్రబాబు నాయుడు గారికి నిజంగా నరకంలో కూడా చోటు దొరకదు. ఈ మనిషికి నరకంలో కూడా చోటు దొరకదు.

(సభలో హర్షధ్వానాలు)

అధ్యక్షా, పట్టణ గృహ నిర్మాణానికి సంబంధించి మన ఎన్నికల మేనిఫెస్టోలో ఏమి చెప్పామన్నది ఇంతకు ముందే బొత్స సత్యనారాయణ అన్న ఇదే చూపించి, ఇది మాకు భగవద్గీత, బైబుల్, ఖురాన్

అని చెప్పాడు. మేము మేనిఫెస్టోలో ఏదైతే చెప్పామో దాంట్లో నుంచి కన్వీనియంట్‌గా ఒక లైన్ తీసివేస్తాడు, తీసివేసి మళ్లీ క్రిందకు వస్తాడు.

అధ్యక్షా, ఆయనకు అనుకూలంగా ఉన్న పదాలను చదువుతాడు. ఇదే మాట నేను పాదయాత్రలో ప్రజల ముందు ఏమి మాట్లాడానో టెలికాస్ట్ చేయిస్తాను. ఇక్కడే ఇప్పుడే టెలికాస్ట్ చేయిస్తాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRA BABU NAIDU): చేయించండి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGAN MOHAN REDDY): చేయిస్తా నాన్న, చేయిస్తా. అది కూడా ఇక్కడ చదువుతాను. ఎన్నికల మేనిఫెస్టోలో ఏమి చెప్పిందనే విషయాన్ని కూడా చూస్తాను. "పట్టణ గృహ నిర్మాణ పథకం క్రింద నిర్మించే ఒక్కొక్క ఇల్లు 300 అడుగులట, అడుగుకు రూ. 2 వేలతో పేదవాడికి అమ్మారు. ఇందులో రూ. 3 లక్షలు పేదవాడి పేరుతో అప్పుగా వ్రాసుకుని, ఆ అప్పు భారం ఇరవై యేళ్ల పాటు నెల నెల రూ. 3 వేలు తిరిగి కట్టాల్సిన పరిస్థితి. ఆ అప్పు భారం రద్దు చేసి, ఆ భారాన్ని పూర్తిగా ప్రభుత్వం భరిస్తుంది" అని మేనిఫెస్టోలో పొందుపర్చబడింది. అధ్యక్షా, ఇంత క్లియర్‌గా ఉంది. మరి ఆయన కళ్లకు గుడ్డి వచ్చిందా?

కళ్లు కనబడటం లేదా? 300 అడుగుల ఇల్లు అనేది ఆయనకు కనిపించడం లేదా అని అడుగుతున్నాను. ఇదే మేనిఫెస్టోలో ఏమి చేశామో స్క్రీన్ ముందు కూడా చూపించమని అడుగుతున్నాను. (టెక్నికల్ సెక్షన్ వైపు చూస్తూ ప్రసంగించసాగారు) స్క్రీన్ మీద కూడా వేసి ఒకసారి చూపించడమ్మా. ఇదే మేనిఫెస్టో కాపీ ఒకసారి స్క్రీన్ మీద వేసి చూపించండి. 300 అడుగులు అనేది కూడా ఆయనకు కనిపించేట్టుగా చూపించండి. ఆ తరవాత కూడా ఒప్పుకోకపోతే ఆయనకు గుడ్డో కాదో అనేది ఆయన్నే అడుగుదాం. అది కూడా తెలుస్తుంది.

(సాయంత్రం గం.4.42 ని.లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ జరిగింది. స్క్రీన్ మీద మేనిఫెస్టోలోని " పట్టణ గృహ నిర్మాణం" అనే హెడ్డింగ్ క్రింద సారాంశం కనిపించింది)

300 అడుగులు అనేది మీకు కనబడటం లేదా అని నేను మిమ్మల్ని అడుగుతున్నాను. (ప్రతిపక్ష నేత శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని ఉద్దేశించే ప్రసంగించారు) ఇంకొక విషయం. మీరు అనుమతిస్తే ఒకసారి ప్లే కూడా చేద్దాం. మేనిఫెస్టోలో మనం ఆరోజు ఇదే అంశానికి సంబంధించి నేను మాట్లాడిన మాటలు ప్లే కూడా చేద్దాం. టెక్నికల్ సెక్షన్ అధికారులను ఒకసారి ప్లే చేయవల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGAN MOHAN REDDY): అధ్యక్ష, టెక్నికల్ సెక్షన్ అధికారులు ప్లే చేసేందుకు సిద్ధం చేసుకుంటున్నారు. నా స్పీచ్ వచ్చే సమయానికి వాళ్లు ప్లే

చేసేందుకు సిద్ధమౌతారు. సిద్ధంగా ఉన్నప్పుడే బాగా ప్లే చేసి ప్రతిపక్ష నాయకుడికి చూపిద్దాం. మేనిఫెస్టోలో ఇంత క్లియర్‌గా కనిపిస్తుంటే, 300 అడుగుల ఇల్లు అనేది క్లియర్‌గా కనిపిస్తుంటే, ఆయన కళ్లకు గుడ్డి వచ్చిందో, అద్దాల సైజు సరిపోవడం లేదో లేకపోతే అసలు బుర్రలో పూర్తిగా వక్రీకరణ, కుళ్లు, కుట్ర వంటివి ఏ స్థాయికి ఎదిగిపోయినాయంటే కనిపించేవి కూడా కనిపించలేని పరిస్థితికి వచ్చింది.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRA BABU NAIDU): అధ్యక్షా, పాపం ముఖ్యమంత్రి గారు చాలా ఫ్రస్టేషన్‌లో ఉన్నట్టుగా మాట్లాడుతున్నారు. మా మేనిఫెస్టో చెప్పాను. పాపం ఆయనకు చెవులు వినపడలేదేమో. మా మేనిఫెస్టోను చెప్పి ఆ తరవాత మీ మేనిఫెస్టోను గురించి చెబుదామని అనుకున్నాను. తరవాత మీ మేనిఫెస్టోకు వస్తున్నాను. మా మేనిఫెస్టోను గురించి చెప్పాను. అయ్యా, మా మేనిఫెస్టోలో మేం పెట్టాము అని చెప్పాను. అది కూడా వినే ఓపిక మీకు లేదు. You are in panic. You are in frustration. ఇది ప్రూఫ్ అయిపోయింది. నేను కాదు మీరు ఫ్రస్టేషన్‌లో ఉన్నారు. రెడ్ హ్యాండెడ్‌గా మీరు దొరికిపోయారు. అందుకే మీరు panic reaction లో ఉన్నారు. ఆ విషయం మీరు గుర్తుపెట్టుకోవాలి. నేను మా మేనిఫెస్టో గురించే చెప్పాను, మీది కాదు.

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): వినలేదు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRA BABU NAIDU): అందరూ విన్నారు. నీవు వినకపోతే నన్నేమి చేయమంటావు.

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): మీరు చెప్పింది 2014 సంవత్సరం మేనిఫెస్టోనా లేదా 2019 ఎన్నికల మేనిఫెస్టోనా, చెప్పండి. ఒకవేళ 2014 సంవత్సరం ఎన్నికల మేనిఫెస్టో అయితే ఎందుకు 300 అడుగుల ఇల్లు, రూ.2.65 లక్షలు అని పెట్టావు లేదా 2019 సంవత్సరం ఎన్నికల మేనిఫెస్టో అయితే ముందుగా మేం ఎన్నికల మేనిఫెస్టోని ప్రకటించిన తరవాత మా మేనిఫెస్టోని చూసి మీరు కాపీ కొట్టిండాలి. కచ్చితంగా మీరు చెప్పింది 2019 నాటి ఎన్నికల మేనిఫెస్టో అయితే మా మేనిఫెస్టోను చూసి కాపీ కొట్టి ఉంటారు. సరే, 2014 నాటి ఎన్నికల మేనిఫెస్టోను చూపించండి. 2019 నాటి మేనిఫెస్టోలో అంశం పెట్టి ఉంటే ప్రజలు నమ్మితే ఎందుకు మిమ్మల్ని అక్కడ కూర్చోబెట్టారు? అదే ప్రజలు మమ్మల్ని ఇక్కడ కూర్చోబెట్టారు. ఎందుకంటే మీరు చెప్పింది మోసం, సత్య దూరమైన మాటలు ప్రజలకు చెప్పిన కారణంగానే మిమ్మల్ని ప్రజలు విశ్వసించకుండా అక్కడ కూర్చోబెట్టారు. 2014 మేనిఫెస్టోనా, 2019 మేనిఫెస్టోనా స్పష్టంగా ప్రతిపక్ష నాయకుడిని చెప్పమనండి.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU): 2019 నాటి మేనిఫెస్టో.

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): Yes, మా పార్టీ మేనిఫెస్టోను ప్రకటించిన తరవాత మీ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోని రిలీజ్ చేసి ఉంటారు. మా పార్టీ మేనిఫెస్టోను చూసి మీరు కాపీ కొట్టారు. ప్రజలు మిమ్మల్ని నమ్మలేదు. అందుకే అక్కడికే మీరు పరిమితమైనారు. మమ్మల్ని ప్రజలు విశ్వసించారు కాబట్టే ఇక్కడ కూర్చోబెట్టారు. ఆ విషయం తెలుసుకోండి. ప్రజల బాధను, ఆవేదనను, కష్టాలను, నష్టాలను, వాళ్ల ఇబ్బందులను తను నిర్వహించిన ప్రజా సంకల్ప యాత్ర సందర్భంగా ప్రత్యక్షంగా చూసినారు కాబట్టే ప్రజలు జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వంలోని వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి అధికారం కట్టబెట్టారు. ప్రజల బాధలను చూసి, ఎరిగి మా పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను ప్రకటించారు. దాన్ని మీరు చూసి కాపీ కొట్టారు. అయినప్పటికి కూడా ప్రజలు మిమ్మల్ని ఓడించారు. ప్రజలు మిమ్మల్ని నమ్మలేదు. ఎందుకయ్యా కాపీ కొట్టే పార్టీగా ప్రజల్లో ముద్ర వేసుకుంటారు?

శ్రీ కురసాల కన్నబాబు (SRI KURASALA KANNABABU): గౌరవ చంద్రబాబు నాయుడు గారు మేనిఫెస్టో గురించి చెప్పారు. మేము వారిని ఒకటే అడుగుతున్నాం. 2014 సంవత్సరం నాటి వాళ్ల పార్టీకి సంబంధించిన ఎన్నికల మేనిఫెస్టోను ఎక్కడ పెట్టుకున్నారని అడుగుతున్నాను? మడత పెట్టి ఎక్కడ పెట్టారని మేము అడుగుతున్నాం. ఆ ఐదేళ్ల పాలనలో వాళ్ల పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను ఆన్‌లైన్లో కూడా లేకుండా తీసివేశారు. ఆన్‌లైన్లో కూడా లేదు. కాపీలు ఎక్కడా దొరకవు. ఎందుకంటే 650 హామీలు ప్రజలకు ఇచ్చి ఏ ఒక్క హామీని కూడా సక్రమంగా అమలుచేయక మేనిఫెస్టోను దాచుకున్నారు. నేను దానిని తప్పు పట్టడం లేదు. కానీ మా ముఖ్యమంత్రి గారు మా పార్టీ ఎన్నికల మేనిఫెస్టో నాకు పవిత్ర గ్రంథం అని చెప్పి అధికారం చేపట్టిన నాటి నుండి ప్రజలకిచ్చిన ప్రతి హామీని అమలుచేస్తున్నారు.

అధ్యక్షా, పరిపాలన అంటే మొదటి నాలుగు సంవత్సరాలు, చివరి నాలుగు నెలలని కాదు, చివరి నాలుగు నెలల్లో పసుపు కుంకుమ, ఉప్పు కారం అంటూ అన్ని రకాల కార్యక్రమాలను వారి హయాంలో ప్రజల ముందు ప్రకటించి అసలు మేనిఫెస్టోను గాలికి వదలివేశారు.

అధ్యక్షా, మేము సూటీగా వారిని ఒకటే అడుగుతున్నాం. ప్రజల పట్ల అంత చిత్తశుద్ధి ఉంటే మీరే ఆరోజుకు ప్రభుత్వంలో ఉన్నారు కదా! అప్పటికే మేం పెట్టిన పథకాన్ని మార్చేస్తున్నాం, ఉచితంగా ఇండ్లను పేద ప్రజలకు ఇస్తామని ఎందుకు మీరు ఆరోజే ప్రకటించలేదు? మళ్లీ 2019 సంవత్సరం ఎన్నికల మేనిఫెస్టోలో ఎందుకు చేర్చాల్సి వచ్చింది? అందు నిమిత్తం ప్రభుత్వపరంగా జివో జారీ చేశారా, లబ్ధిదారుల దగ్గర లోన్లు ఇచ్చినట్టుగా వారి హయాంలో సంతకాలు తీసుకున్నారు. లబ్ధిదారుల దగ్గర్నుంచి అప్పు తీసుకున్నట్టుగా సంతకాలు, డాక్యుమెంట్లు తీసుకున్నారు. ఇప్పుడొచ్చి మా మేనిఫెస్టోను కాపీ కొట్టి వాళ్లు మాట్లాడుతున్నారు. మా ముఖ్యమంత్రి గారికి ఫ్రస్టేషన్ ఉందని ప్రతిపక్ష నేత మాట్లాడుతున్నాడు. అంటే మా పార్టీకి 151 సీట్లు వచ్చినందుకు ఫ్రస్టేషన్‌లో ఉన్నారా? ముఖ్యమంత్రి గారికి panic అని మాట్లాడుతున్నారు. ఎందుకంటే ప్రజలు ఇవాళ్టికి కూడా

ముఖ్యమంత్రి గారికి బ్రహ్మ రథం పడుతున్నందుకు. అందుకే panic అయిపోతున్నారు. కరోనా లాంటి పరిస్థితుల్లో కూడా విజయవాడ దాటి ఏ ఒక్క రోజు కూడా మా ముఖ్యమంత్రి గారు బయటకు వెళ్లనందుకు పేనిక్ అయిపోతున్నారు ఆయన. ఎవరు పేనిక్ అయినారు? హైదరాబాద్ నుంచి బయటకు రానిదెవరు? రోజు వారీ కార్యక్రమాలను కేవలం జూమ్ యాప్ ద్వారానే చూస్తూ కాలం గడిపిందెవరు?

అధ్యక్షా, నేను ఒకటి వాళ్లకు చెప్పేదేమిటంటే, దయచేసి వినండి. మీరు మేనిఫెస్టోల పైన చర్చ పెడితే చాలా బ్రహ్మాండంగా చర్చించుకుందాం. కావాలంటే పెట్టండి. అంతేగానీ మా మేనిఫెస్టోను కాపీ కొట్టి మాకే కథలు చెబితే ఎట్లా?

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRA BABU NAIDU): అధ్యక్షా, నేను ఇక్కడ చెప్పింది ఏమిటంటే, ఏవైతే టిడ్కో హౌసెస్ ఉన్నాయో, ఆ అంశంపైన మేమేమి ప్రజలకు చెప్పాం, మీరేమని ప్రజలకు చెప్పారు, ఇద్దరం చెప్పిన తరవాత మడమ తిప్పడమేటి, మాట తప్పడమేమిటి అనే విషయానికే నేను వస్తున్నాను. అందుకే మా మేనిఫెస్టోలో చాలా స్పష్టంగా చెప్పాను. చివరకు పట్టణ ప్రాంతాల్లో గృహ నిర్మాణంలో పాటు అవసరమైన రోడ్లు, మంచి నీరు, డ్రైనేజీ, పార్కులు, పాఠశాలలు తదితర మౌలిక వసతులన్నీ ఏర్పాటుచేసి మామూలుగా మధ్య తరగతి, ఎగువ తరగతికి చెందిన కుటుంబాలు నివసించే విధంగా గేటెడ్ కమ్యూనిటీ తరహాలో ప్రభుత్వపరంగా ఇండ్లు నిర్మించి ఇస్తామని మేం చెప్పాం. ప్రజలకు మీరేమి చెప్పారు? ఇది ముఖ్యమంత్రి గారి పాదయాత్ర సందర్భంగా చేసిన స్పీచ్. (పాదయాత్రలో శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు ప్రజల ముందు మాట్లాడిన స్పీచ్‌ను గౌరవ ప్రతిపక్ష నాయకుడు తన సెల్ ఫోన్ ఆన్ చేసి సభకు వినిపించసాగారు)

''రాష్ట్ర ప్రభుత్వం రూ. 1.50 లక్షలు ఇస్తుందట, కేంద్ర ప్రభుత్వం మరో రూ. 1.50 లక్షలు ఇస్తుందట. అది బాగానే ఉంది. మిగిలిన రూ. 3 లక్షల రూపాయలు ఆ పేదవాడి పేరు మీద అప్పుగా వ్రాసుకుంటారట, ఆ అప్పును ఆ పేదవాడు ఇరవై సంవత్సరాల పాటు నెల నెల రూ. 3 వేల చొప్పున కట్టాలట''.

(మైక్ కట్ చేయబడింది, సభలో ఇరువైపుల నవ్వులు)

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): ఎంత చక్కగా manipulate చేశారోచూడండి, సార్. Manipulation లో వారు ఎంత దిట్టో చూడండి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGAN MOHAN REDDY): అధ్యక్షా, నాకు ఆశ్చర్యం వేస్తోంది. అసలు ఆయన ఏమి చెప్పాలని అనుకుంటున్నాడు, అసలు ఆయనకు ఏమైనా క్లారిటీ ఉందా అని అడుగుతున్నాను. ఆయన ఏమి చెప్పాలనుకుంటున్నాడో అసలు క్లారిటీ లేదు.

సా.4.50

అధ్యక్షా, ఆయన ఏమి చెప్పాలనుకుంటున్నారో క్లారిటీ లేదు. ఆయన వినిపిస్తున్న మాటలనే తమ అనుమతితో సభలో అందరి ముందు స్క్రీన్‌పై చూపిస్తాం. 300 చదరపు అడుగులతో అడుగుకు రూ.2000లుతో రూ.6.00 లక్షలు అంట అందులో రూ.1.50 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం వాటా, మరో రూ.1.50 లక్షలు కేంద్ర ప్రభుత్వం ఇస్తుందట, మరో రూ.3.00లక్షలు లబ్ధిదారుని పేరుతో అప్పుగా రాసు కుంటారంట ఆ అప్పును ఇరవై సంవత్సరాల పాటు నెలనెలా రూ.3000ల చొప్పున కడుతూ పోవా లంటున్నారు కానీ దేవుని దయతో మీచల్లని దీవెనలతో మేము అధికారంలోకి వచ్చిన తరువాత మీ అప్పులు తీసేస్తాము అని అన్న మాటలు స్పష్టంగా ఉన్నాయి.

(పవర్‌పాయింట్ ప్రజంటేషన్ చేశారు.)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRA BABU NAIDU) : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ఆనాటి పాలకొల్లు మీటింగ్‌లో చెప్పారు. 300 ఎస్ఎఫ్‌టీ అని చెప్పారా... ఏదైతే అర్బన్ హౌసింగ్ ఉందో అన్నింటికీ నేను మాఫీ చేస్తాను అన్నారు. ఇప్పుడు ఎందుకు 300 ఎస్ఎఫ్‌టీ పెట్టారు అని అడుగుతున్నాను. ఇన్ని రోజులు మీరు ఎందుకు పెట్టారు ?

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGAN MOHAN REDDY) : అధ్యక్షా, మీరు ఈ మనిషిని మెంటల్ హాస్పిటల్‌కు పంపించండి. ఎన్నికల ప్రణాళికలో స్పష్టంగా రాశాము. పట్టణాలలో నిర్మించే ఒక్కొక్క గృహనిర్మాణానికి 300 అడుగులు అట, నిజంగా నేను ఏదైతే మాట్లాడానో అదే ఎన్నికల ప్రణాళికలో ఉంచాము. ఈ మనిషిని వెంటనే పిచ్చాసుపత్రికి పంపించక పోతే సమాజానికి, రాష్ట్రానికి అత్యంత హానికరం, ప్రమాదకరం. ఎందుకంటే ఈ మనిషికి upper compartment పూర్తిగా పోయింది. మనసు ఇక్కడ లేదు. ఈ మనిషిని తెలుగుదేశం పార్టీ నాయకునిగా ఉంచుకుంటే పార్టీ వారందరికీ త్వరలో పిచ్చి ఎక్కుతుంది.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRA BABU NAIDU): అధ్యక్షా, నేనేమంటున్నానంటే మేము చాలా స్పష్టంగా ఎన్నికల ప్రణాళికలో చెప్పాము. మీరు మీ మీటింగ్‌లో చాలా స్పష్టంగా చెప్పారు. మీ ప్రణాళికలో మార్చి రాసుకున్నాం అంటారు. 300 ఉన్నా 365 ఎస్ఎఫ్‌టీ ఉన్నా 430 ఎస్ఎఫ్‌టీ ఉన్నా అందరూ పేదవారే. ఒక బెడ్, రెండు బెడ్స్ వారి స్థోమతకు తగ్గట్టు ఇచ్చాం. నేను ముఖ్యమంత్రి గారిని అడిగేది ఆ వివక్షత వద్దు పేదవారిపట్ల వివక్షతలు ఉంచడం మంచిది కాదు. మీ మాటలు ప్రజలు నమ్మారు. మీరు మీటింగ్‌లో ఒకటి మాట్లాడుతారు ఎన్నికల ప్రణాళికలో మరొకటి చెబుతారు. ఆ విషయం మీ విజ్ఞతకే వదలి పెడుతున్నాను. మేము మాట తప్పం మడిమ తిప్పమని 24గంటలూ చెబుతారు. ఇప్పుడు అడుగుతున్నాను మీరు మడిమ తిప్పకపోతే పాలకొల్లులో మీరు చెప్పిన దానికి నిలబడుతారా అని అడుగుతున్నాను జగన్మోహన్ రెడ్డి గారు.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGAN MOHAN REDDY): అధ్యక్షా, ఈ మనిషికి పిచ్చిపట్టింది. ఎక్కడికెక్కడ మాట్లాడుతున్నారు. నేను అన్నదేమిటి ఆయన చెప్పింది ఏమిటీ అసలు ఆయనకు అర్థం అవుతుందా ఏమి మాట్లాడాము, ఎన్నికల ప్రణాళికలో ఏమి చేర్చాము, ఆయన ఏమి మాట్లాడుతున్నారు ఆయనకు బుర్ర ఉందా ? పిచ్చాసుపత్రిలో ఉండాల్సిన మనిషిని అసెంబ్లీలో కూర్చో పెట్టారు. What is wrong with this man, this man is gone senile. మీకు పిచ్చిపట్టింది, ప్రజలను ఇబ్బంది పెట్టకండి హైదరాబాద్‌లోని ఎర్రగడ్డ ఆసుపత్రిలో చేరండి. వారు హైదరాబాద్‌లోనే ఎలాగూ నివాసం ఉంటున్నారు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRA BABU NAIDU) : అధ్యక్షా, పాపం ముఖ్యమంత్రి గారు నన్ను ఎర్రగడ్డ పిచ్చాసుపత్రికి పోవాలని అంటున్నారు ఆయన పోవాలనో నేను పోవాలనో ఆలోచించుకోవాలి, ప్రజలు కూడా ఆలోచిస్తారు.

(అధికార, ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

నేను తమద్వారా ముఖ్యమంత్రి గారిని అడిగేదేమంటే పేదలందరకూ ఉచితంగా ఇళ్లు ఇవ్వమని అడుగుతున్నాను. ఆరోజు ప్రజలకు చెప్పిన మాటను నిలబెట్టుకోమని మరోసారి విజ్ఞప్తి చేస్తున్నాను. పంకజ్ చౌధురి అనే సభ్యులు అడిగిన ప్రశ్నకు గవర్నమెంట్ పార్లమెంట్‌లో సమాధానం చెప్పింది. దేశంలో పీఎంఈవై కింద ఎన్ని ఇళ్లు ఏ రాష్ట్రంలో నిర్మిస్తున్నారు, ఏ స్థాయిలో ఉన్నాయని అడిగారు. అవి ఇళ్ల మంజూరు Houses Ground for Construction, Houses Completed. ఇందులో మొదటి స్థానంలో ఉత్తర్‌ప్రదేశ్ ఉంది. మొత్తం14,51,324 ఇళ్లకు గాను Houses Ground for Construction 8,70,251 Houses Completed 3,50,810. రెండవ స్థానంలో ఆంధ్రప్రదేశ్ ఉంది.13,75,149 మొత్తం ఇళ్లకు గాను Houses Ground for Construction 6,88,961 Houses Completed 3,12,598 ఇందులో ఒకటి అపార్ట్‌మెంట్ కింద నిర్మించేటివి రెండవది అర్బన్ ఏరియాలో ఏదైతే లబ్ధిదారుడు సెలెక్ట్ చేసుకుని వారికి ఇచ్చే డబ్బులు కూడా ఇందులో ఉన్నాయి. ఆరోజు అన్నీ హౌసెస్ వచ్చాయి. మరోపక్క 4,40,426 పాత ఇళ్లను పూర్తి చేయడానికి ముందుకు పోయాం 7,76,456 ఇళ్లు ప్రారంభించాం. 22 నుండి 23 లక్షల ఇళ్లతో ప్రారంభించి గ్రామీణ ప్రాంతాల్లో 10 లక్షల ఇళ్లు పూర్తి చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికి ఉంది.

(చూపించండి అంటూ అధికారపక్షం నుండి అంతరాయం)

రికార్డులు ఉన్నాయి చూపిస్తాను. మీరు రికార్డులను కూడా తారుమారు చేస్తే ఎవరేమి మాట్లాడలేరు.

సా.5.00

మీ రికార్డుల్లో ఉన్నాయి అన్నీ చూపిస్తాను. మీరు రికార్డులు కూడా మార్చేసి ఫోర్జరీ చేస్తే ఎవరూ ఏమీ మాట్లాడలేరు. రికార్డుల్లో ఉన్నాయి. ఇండ్లు రికార్డుల్లో ఉన్నాయి. చూపిస్తాం.

మిస్టర్ స్పీకర్ (MR. SPEAKER): ఒక్క నిమిషం, చంద్రబాబునాయుడుగారు, మినిస్టరు గారూ చెప్పండి.

శ్రీ చెరుకువాడ శ్రీరంగనాథ రాజు (SRI CHERUKUVADA SRIRANGANADHA RAJU): అధ్యక్షా, నేను స్టేట్‌మెంట్‌లో కూడా ఇచ్చాను. పాత ప్రభుత్వంలో మొత్తం కట్టిన ఇండ్లు 6.80లక్షలు. వాటి నిమిత్తం కూడా రూ.1400కోట్లు బాకీ పెడితే ప్రస్తుతం కరోన ఉన్నా కూడా, అయ్యా చాలామంది అడుగుతున్నారని చెబితే మా గౌరవ ముఖ్యమంత్రిగారు ఇప్పటికే రూ.450కోట్లు విడుదల చేయడం జరిగింది. మిగిలిన రూ.950కోట్లు కూడా రేపు 25వ తేదీన రిలీజ్ చేస్తున్నారు. వాళ్లు మొత్తం 6.80లక్షల ఇండ్లు పూర్తి చేశారు. అవి కూడా ముందు మూడు సంవత్సరాలు ఏవీ కట్టలేదు. ఆఖరి రెండు సంవత్సరాల్లో కట్టి ఒక ఇంటి లబ్దిదారునికి బ్యాంకు అకౌంట్లలో ఒక రూపాయి వేసి ఆ ఇండ్లన్నీ కూడా శాంక్షన్ చేసి కట్టకుండా ఉంటే ఈరోజు మా గౌరవ ముఖ్యమంత్రిగారు రూ.1400కోట్లు చిల్లర ఇవ్వటం, అది కాకుండా, ఆయన చెప్పింది కరెక్టే, ఉత్తరప్రదేశ్ మొదటి స్థానంలో ఉంది. కానీ మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆరోజు నాల్గవ స్థానంలో ఉంది. కోటి పది లక్షల ఇండ్లు భారతదేశంలో శాంక్షన్ చేస్తే అర్బన్‌లో మన రాష్ట్రానికి వచ్చింది 1,50,000 ఇండ్లు. ఎంత శాతం ఉందో మీరు ఒకసారి ఆలోచించండి. 10శాతం కూడా మనకు రాలేదు. మన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరవాత ఆరు నెలల్లో మేము డిపిఆర్ పెట్టి ఈరోజు 15,10,000ఇండ్లు శాంక్షన్ చేయటం జరిగింది.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అలాగే రూరల్ ఏరియాలో కూడా గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశం మేరకు వెంటనే 50,000ఇండ్లను 25వ తేదీన ప్రారంభించటానికి అనుమతి ఇవ్వటం జరిగింది. చంద్రబాబునాయుడుగారు చెప్పినవన్నీ సత్యదూరమైనవి. 6.80లక్షల ఇండ్లే పూర్తి చేశారు. వాటికి కూడా చెల్లింపులు చేయలేదు. చాలా ఇండ్లకు ఎన్నికల ముందు ఒక రూపాయి అకౌంట్‌లో వేశారు. ఒకటిన్నర సంవత్సరం నుంచి బిల్లులు చెల్లించాలని నాకు, బొత్స సత్యనారాయణగారికి ఎంతోమంది ఫోన్లు చేస్తున్నారని గౌరవ ముఖ్యమంత్రిగారికి చెబితే ఆయన పెద్ద మనసుతో పాత ప్రభుత్వంలోని బిల్స్‌ను కూడా ఈరోజు క్లియర్ చేయడం జరిగింది. అత్యధిక వెనుకబడిన రాష్ట్రంగా ఇండ్లు కట్టడంలో.. ఇందాక కూడా చెప్పాను, చంద్రబాబునాయుడు చరిత్రహీనుడిగా మిగిలిపోతాడు. ఆయన 14సంవత్సరాల్లో ల్యాండ్ అక్విజిషన్ చేసి ఒక్క సెంటు స్థలం ఏ బీదవాడికి కూడా ఇవ్వలేదు. ఈరోజు మా గౌరవ ముఖ్యమంత్రిగారు పేద ప్రజలను చూసి ఎంపిక చేసి పారదర్శకంగా ఇమ్మంటే ఈరోజున పెద్దయెత్తున మేము ల్యాండ్ అక్విజిషన్ చేసి ఇవ్వటం జరుగుతోంది.

రాజేశేఖరరెడ్డిగారు ఉన్నప్పుడు ఎంక్వయిరీ వేశామని ఇందాక ప్రతిపక్ష నాయకులు చెప్పారు. ఎప్పుడూ ఏ ఎంక్వయిరీ వేయలేదు. ఈరోజుకి కూడా మా కార్పోరేషన్‌లో, డిపార్ట్‌మెంట్‌లో ఏ ఎంక్వయిరీ కూడా పెండింగ్ లేదు అని సభాముఖంగా తెలియజేస్తున్నాను. ధన్యవాదాలు సర్.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRA BABU NAIDU): అధ్యక్షా, ఇప్పుడు మంత్రి బొత్స సత్యనారాయణగారు ఒక మాట అన్నారు. ఏడు లక్షల ఇండ్లు ఆరోజు శాంక్షన్ చేశారని క్రోనోలాజికల్‌గా చెప్పారు. ఈ పెద్దమనిషి ఒక లక్ష ఇండ్లు కూడా రాలేదని మాట్లాడుతున్నాడు. ఏమి చెప్పాలి? ఏది నమ్మాలి. ప్రభుత్వం అంటే ఒక పద్ధతి ఉంటుంది, ఫిగర్స్ ఉంటాయి, ఫ్యాక్ట్స్ ఉంటాయి, ఏదంటే అది మాట్లాడితే చెల్లిపోతుందనుకుంటే ఎవరేమి చేస్తారు దానికి?

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): అధ్యక్షా, దయచేసి వారి పరిజ్ఞానాన్ని అంతటినీ కూడా ఉపయోగించి కన్ఫ్యూజ్ చేసి ప్రజల్లోకి తప్పుడు సందేశం వెళ్లనీయకండి. ఆయన చెబుతున్నది ఏమంటే రూరల్ హౌసింగ్‌లో గత ప్రభుత్వంలో అప్పుడు మిగిలిపోయినవి కలిపి ఈ ప్రభుత్వం 6లక్షల ఇండ్లను పూర్తిచేసిందని చెబుతున్నారు. నేను చెప్పింది టిడ్కోకు ...

(ప్రతిపక్ష నాయకుడు శ్రీ చంద్రబాబునాయుడు మాట్లాడుతూ 10లక్షల ఇండ్లను పూర్తిచేశామని, అన్నీ తప్పుడు లెక్కలు చెబితే ఏమి చేయాలి అన్నారు)

10లక్షల ఇండ్లు చేస్తే మరి ఆయన....

శ్రీ చెరుకువాడ శ్రీరంగనాథ రాజు (SRI CHERUKUVADA SRIRANGANADHA RAJU): అధ్యక్షా, గత ప్రభుత్వంలో గ్రామీణంలో టోటల్‌గా భారతదేశంలో 2,58,97,996 ఇండ్లు శాంక్షన్ అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాంక్షన్ అయినవి 1,70,912 ఇండ్లు సర్. అంటే 0.65శాతం. అలాగే అర్బన్‌లో కేంద్రంలో 1,08,07,856 ఇండ్లు శాంక్షన్ చేస్తే అందులో మన రాష్ట్రానికి తీసుకొచ్చినవి 2,97,335ఇండ్లు. 2,97,335 ఇండ్లకు గాను ప్రస్తుతానికి గ్రౌండ్ అయినవి 60,000 ఇండ్లు. మొత్తం గ్రామీణ ప్రాంతాల్లో అన్నీ కలిపి 6.80లక్షల ఇండ్లు పూర్తి చేసి నేటికి కూడా పేమెంట్లు పెండింగ్ పెడితే ఈరోజు కూడా హలో లక్షణా అని పాపం ఆ లబ్ధిదారులందరూ నాకు ఫోన్లు చేస్తూ ఉంటే గౌరవ ముఖ్యమంత్రిగారు పెద్ద మనసుతో ఈరోజు ఆ డబ్బులను క్లియర్ చేస్తున్నారు.

(ప్రతిపక్ష ఉపనేత శ్రీ కె. అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ఈ రెండు సంవత్సరాల్లో ఎన్ని ఇండ్లు ఇచ్చారో చెప్పండి అన్నారు)

ఈరోజు మా గౌరవ ముఖ్యమంత్రిగారు ఒకేసారి 35లక్షల ఇండ్లు ఇవ్వాలనే సంకల్పంతో, ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా 35లక్షల మందికి ఉగాది రోజున ఇవ్వాలనుకుంటే కోర్టులకు వెళ్లి దీనిని ఆపటం జరిగింది. ఈరోజు పెద్దయెత్తున 35లక్షల ఇండ్లు ఏదైతే ఇస్తానన్నారో ఇప్పుడు 60,000ఇండ్లు ఇవ్వటం, 18నెలల్లో అవి పూర్తి చేసిన తరవాత మిగిలినవి కూడా రెండో విడతలో ఇచ్చి, 2023 మార్చి నాటికి మొత్తం 31లక్షల ఇండ్లు కూడా పూర్తి చేయడం జరుగుతుంది. ఈ ఇండ్ల గురించి మాట్లాడే అర్హత వాళ్లకు లేదు అని సభాముఖంగా తెలియజేస్తున్నాను.

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): అధ్యక్షా, క్లారిఫికేషన్ కోసం ఒక్క నిమిషమే, ఎక్కువ సమయం తీసుకోను. ఇప్పుడు గౌరవ మంత్రిగారు చెప్పింది రూరల్ హౌసింగ్‌కు సంబంధించి ఇండిపెండెంట్ హౌసెస్, అదేవిధంగా అర్బన్‌లో కూడా కడుతున్న ఇళ్లకు సంబంధించి కూడా కలిపి చెప్పారు. ఇందాక నేను చెప్పింది, టిడ్కోకు సంబంధించిన అర్బన్ హౌసింగ్‌కు గత ప్రభుత్వ హయాంలో కేంద్రప్రభుత్వం ఏడు లక్షల ఇండ్లు శాంక్షన్ చేస్తే, ఐదు లక్షలు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇస్తే, నాలుగు లక్షల చిల్లర ఇండ్లకు టెండరు పిలిస్తే, 3,09,000ఇండ్లు ప్రారంభిస్తే 2,28,000ఇండ్లు మాత్రమే వివిధ దశలలో ఉన్నాయి. ఇందాక అచ్చెన్నాయుడు పూర్తయిపోయాయని అన్నారు. 95శాతం దాటింది అన్నారు, ఎన్ని అయ్యాయో కరెక్టు ఫిగర్ చెబుతాను. తప్పు చెబితే మళ్లీ దానిని పట్టుకొని నిన్న ఆ స్టేట్‌మెంట్‌లో ఇలా ఇచ్చారు కదా అంటారు. అందుకని కరెక్టుగా చెబుతాను, 77,371ఇండ్లు. అర్థమయిందా?

(అధికార పార్టీ సభ్యులు మాట్లాడుతూ షేమ్ షేమ్, సిగ్గు లేదు అన్నారు)

మేము సత్యదూరమైన మాటలు ఎందుకు చెప్పాలి. దానికి, దీనికి కన్ఫ్యూజ్ చేసి ఏదో ఒక రకంగా ప్రజల్లోకి ఒక తప్పుడు సంకేతం వెళ్లాలనే ఉద్దేశంతో చంద్రబాబునాయుడుగారు ట్రై చేస్తున్నారు. దయచేసి మీ పరిజ్ఞానం అంతా ఇక్కడ ఉపయోగించకండి. మీకున్న అనుభవాన్ని అంతా తీసుకొచ్చి దానికి, దీనికి ముడిపెట్టే ప్రయత్నం చేయకుండా ప్రజలకు వాస్తవం చెప్పండి. తప్పు అయితే ఏముంది? ఇందాక మేనిఫెస్టో గురించి చెప్పారు. చంద్రబాబునాయుడుగారు చెప్పాల్సింది ఏంటి సార్. నేను తప్పు చేశాను, పేదవాళ్లను విపరీతంగా ఇబ్బంది పెట్టాను, అందుకే ఈ రకంగా వచ్చింది, ముఖ్యమంత్రిగారూ పెద్ద హృదయంతో మీరు ఆలోచించండి అంటే బాగుండేది. అతను అలా అనటం లేదు. ఇవే సార్ వాళ్లు ఇచ్చిన అంగీకార పత్రాలు. (సభకు చూపిస్తూ) ఇవన్నీ వాళ్లు ఇచ్చినవే. అప్పుడు టిక్కులు పెట్టించామని, ఇదిగోండి వాళ్ల పార్టీ బొమ్మలు, వాళ్ల అబ్బాయి బొమ్మ కూడా ఉంది ఇందులో. మీద్వారా వారికి పంపిస్తాను చూడమనండి. ఇంటింటికీ పంపించి ఏవిధంగా టిక్కులు పెట్టించారో, 300కు,365కు, 435చదరపు అడుగుల ఇళ్లకు సంబంధించి ఈరోజు మేమేదో కొత్తగా చేసినట్లుగా...

మిస్టర్ స్పీకర్ (MR. SPEAKER): అవి నా దగ్గర కూడా ఉన్నాయి.

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): అధ్యక్షా, మీ దగ్గర కూడా ఉన్నాయా? మీ నియోజకవర్గంలో కూడా ఇచ్చారు కదా, తమరికి కూడా తెలుసు. మరి ఇవన్నీ అందరికి తెలిసిన విషయాలే. ఎందుకు బుకాయిస్తున్నారు? వారి హయాంలో చేసే కార్యక్రమాలు ఇవి.

(ప్రతిపక్ష ఉపనేత శ్రీ కె. అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ఒక హౌస్ కమిటీ వేయండి సార్ అని, ఇండ్లు కట్టారో లేదో ఉన్నాయో లేదో చూద్దామన్నారు)

అధ్యక్షా, ఏదో విధంగా ఈ కార్యక్రమాన్ని ఆపేయాలి, పేదవాడికి ఇల్లు అందివ్వకూడదు, పేదవాడికి మంచి జరగకూడదు, ఇండ్ల పట్టాలు అందకూడదు, ఆ చిన్న ఇంటికి యజమానురాలు అవ్వకూడదు అని వాళ్ల ఉద్దేశం. చూశారా పూర్వం ఋషులు తపస్సు చేస్తుంటే రాక్షసులు వచ్చి రక్తం పోసినట్లుగా పాతాళ భైరవి, విఠలాచారి సినిమాల్లో చూపించినట్లు ఆ రకంగా తయారయ్యారు వాళ్లు. ఏదైనా ఉంటే దానిని భస్మం చేయాలి ఆ రకంగా తయారయ్యారు. భగవంతుడు ఏమి బుద్ధి, జ్ఞానం ఇచ్చాడో, ఎందుకు అధ్యక్షా ఇటువంటి బుద్ధి? పేదవాళ్లపై ఎందుకు అంత కక్ష, ద్వేషం నాకు అర్థం కావడం లేదు. పేదవాడికి ఏ ప్రభుత్వం అయినా సహాయం చేసి మంచి అనిపించుకోవాలి. ఆ ప్రభుత్వానికి ప్రతిపక్షం కూడా సపోర్ట్ చేయాలి. మరి భగవంతుడు ఏమి ఆలోచించి ఆ బుద్ధి ఇచ్చాడో, పేదవాడికి ఏదైనా కార్యక్రమం ఈ ప్రభుత్వం చేస్తుంది అంటే మొదట దానికి అడ్డుపడి, ఏదో ఒక విధంగా, అది కోర్టా, విమర్శా, మొత్తం ఆయనకు వచ్చిన సకల విద్యలు.

సా.5.10

దుర్బుద్ధితో, దురుద్దేశంతో కార్యక్రమాలు ఆపాలని చూస్తున్నారు. వారి గుణాన్ని ఆ భగవంతుడే రక్షించాలి. వారి నియోజకవర్గంలో కూడా ఎంతోమంది ఇబ్బంది పడుతున్నారు.

ఇంతకు ముందు జన్మభూమి కమిటీలు ఉండేవి. ఇళ్లు కావాలంటే కమిటీ సభ్యుల చుట్టూ తిరగాల్సి వచ్చేది. కానీ ఇప్పుడు కులం, మతం, పార్టీలు ఏమీ చూడకుండా ఇల్లు లేని వాళ్లు విలేజ్ వాలంటీర్లు, వార్డు సెక్రటరీ దగ్గరకు వెళ్లి దరఖాస్తు పెట్టుకుంటే అర్హుడైతే వారికి నెల రోజుల్లో ఇల్లు మంజూరు అవుతుంది. ఇంతకంటే పారదర్శకత ఏముంది.

ఏ గ్రామంలో, ఏ నియోజకవర్గంలో, ఏ మండలంలోనైనా, వార్డులో మా పార్టీ కాదని ఇల్లు ఇవ్వలేదని చెప్పారో ప్రతిపక్షం వారికి ధైర్యంగా చెప్పమనండి. అంతెందుకు ప్రతిపక్ష నాయకుడు నియోజకవర్గం కుప్పంలో ఇల్లు లేదని ఎవరినైనా చెప్పమనండి.

('అక్కడ అస్సలు ఇవ్వలేదు' అని ప్రతిపక్ష నాయకుడు అన్నారు)

కుప్పంకు పోదాం పదండి. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నారు, తన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేద్దామన్న తలంపు లేదు. కుప్పం నియోజకవర్గం మన రాష్ట్రంలో ఉంది కనుక అర్హత ఉంటే అందరికీ ఇవ్వాలని మా ముఖ్యమంత్రి గారు చెప్పారు. మొన్ననే కుప్పంను నగర పంచాయతి చేశాం. దానిని అభివృద్ధి చేయాలి, పట్టణ శోభ తీసుకొని రావాలని నిస్వార్థంగా చేస్తున్నాం. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి గారు ఆ నియోజకవర్గానికి వెళదాం అంటే వెళదాం అని చెప్పాను. ప్రోటోకాల్ ప్రకారం ప్రతిపక్ష నాయకుడు కుప్పం నియోజకవర్గ శాసనసభ్యులు కాబట్టి ఆ కార్యక్రమానికి ఆహ్వానిస్తాం. అక్కడ ఏవైనా సమస్యలు ఉంటే చెప్పండి తప్పకుండా సమస్య పరిష్కారానికి ఆలోచన చేద్దాం.

175 నియోజకవర్గాల్లోని అన్ని ప్రాంతాల్ని, అన్ని కులాలను, మతాలను, పార్టీలకు అతీతంగా అర్హత అనే ప్రాతిపదికగా ఈ ప్రభుత్వం ఎంపిక చేస్తుంది. అర్హత అనేది ముఖ్యం, ఇంకో ప్రాతిపదిక ఈ ప్రభుత్వానికి లేదు, అది మా ముఖ్యమంత్రి గారి ధ్యేయం. ఈ భగవద్గీత (మేనిఫెస్టో చూపిస్తూ)లో కూడా చెప్పాం. ఎవరైనా కోర్టుకు వెళితే ముందుగా భగవద్గీతపై చేయివుంచి మనస్సాక్షిగా నిజం చెప్పమని ప్రమాణం చేయిస్తారు. అలాంటి భగవద్గీతను మేము ఇచ్చి సత్యదూరమైన మాటలు చెబుతామా! ప్రతిపక్ష నాయకుడు ఎప్పుడూ సత్యదూరమైన మాటలు చెబుతుంటారు. ఇవిగో మీరు ఇచ్చిన కాగితాలు (కొన్ని నింపిన దరఖాస్తులు సభకు చూపిస్తూ), వాస్తవాలు చెప్పండి, మేము తప్పకుండా వింటాం, ఏవైనా పొరపాట్లు ఉంటే సవరించుకుంటాం. దయచేసి తప్పుడు సంకేతాలు ప్రజల్లోకి పంపకండి.

('మంత్రి గారి ఒక్క మాట కూడా అర్థం కాలేదు' అని ప్రతిపక్ష సభ్యుడు డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు)

('మా నాయకుడు కూలంకషంగా మాట్లాడుతారు ఒక గంట సేపు మాట్లాడనీయండి సార్' అని

ప్రధాన ప్రతిపక్ష ఉపనేత శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRABABU NAIDU): అధ్యక్షా, రెండు మూడు విషయాలు మాట్లాడతాను. ముఖ్యమంత్రి గారు ఆనాడు ప్రతిపక్ష నేతగా ఊరూరా తిరిగి ఎక్కడైనా 300sft ఇళ్లు ఇస్తామని చెప్పారా? ఉచితంగా ఇళ్లు ఇస్తామని అనేక సభల్లో చెప్పారు. మీ గెజిట్ సాక్షి న్యూస్ పేపర్లో, మీ ఫేక్ మీడియా...

(అధికార సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

నేను వాస్తవాలు మాట్లాడితే మీ తలకాయలు పనిచేయవు. ఎందుకంటే మీరు చెప్పిందే మేము వినాలనుకుంటున్నారు, ప్రజల చెవుల్లో పూలు పెట్టలేరు, ఆ విషయాన్ని మీరు గుర్తుపెట్టుకోవాలి. మోసం చేయడంలో మీరు దిట్ట కాబట్టే మోసం చేశారు. మంత్రి బొత్స సత్యనారాయణ గారు ఒక మాట చెప్పారు.

(మైక్ కట్ చేయబడింది)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S. JAGANMOHAN REDDY): ఆయన దగ్గర సబ్జెక్ట్ లేకపోతే మాట్లాడడం ఆపేయమని చెప్పండి అధ్యక్షా. ప్రజలందరూ వేచిచూస్తున్నారు. దీనికి సంబంధించి ప్రతిపక్ష నాయకుడు ఏమి చేశారో, ఆయన హయాంలో ఏమి జరిగిందో, మా హయాంలో ఏమి జరగబోతుందో సుదీర్ఘంగా నేను వివరిస్తాను. చాలా meticulous గా ఏ మాత్రం పొరపాటు లేకుండా నీటుగా వివరిస్తాను. చంద్రబాబునాయుడు గారు ఎంత గొప్ప నాయకుడో ప్రజలకు అర్థం

అవుతుంది. ఎందుకంటే ఆయన దగ్గర సత్యదూరమైన మాటలే తప్ప ఏమీ లేవు. మేనిఫెస్టోలో ఏమి చెప్పామో క్లియర్‌కట్‌గా చూపిస్తుంటే, చదివి వినిపిస్తుంటే మళ్లీ మళ్లీ అదే టాపిక్ మాట్లాడడం అనేది చూస్తే.. ఒక స్టేజ్ దాటిపోయింది, ఆయన దగ్గర సబ్జెక్ట్ లేదు అని అర్థమవుతుంది. ఆయనకు మైక్ ఇవ్వడం కూడా అనవసరం. Please stop him there and let's proceed with this matter. It's not making any sense ఎంతసేపు అదే టాపిక్‌కు మళ్లీ మళ్లీ వచ్చి what exactly he is trying to do అన్నది ఎవరికీ అర్థం కాని పరిస్థితి ఉంది. ఆయన ulterior motives ఏమున్నవి అంతకన్నా అర్థం కావడం లేదు.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRABABU NAIDU): 10 నిమిషాలు నాకు uninterrupted గా ఇవ్వండి నేను పూర్తి చేస్తాను. ఇప్పటివరకు నన్ను ఒక్క నిమిషమైనా మాట్లాడనిచ్చారా, ప్రతి ఒక్క నిమిషం సభ్యులు అడ్డుపడుతున్నారు. మీకు panic reaction ఎందుకు? మీరు సమాధానం చెప్పండి, fact is a fact.

తెలుగుదేశం పార్టీ హయాంలో 20,96,331 ఇళ్లు మంజూరు చేశాం, ఫిబ్రవరి 2019కి పది లక్షల ఇళ్లు పూర్తి చేశాం.

(అధికారపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా పూర్తి చేయాల్సినవి ఉన్నాయి. అదే మాదిరి 4,40,420 ఇళ్లు గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంజూరు చేస్తే వాటిని కూడా పూర్తి చేయడానికి ముందుకుపోయాం. 2,17,375 ఇళ్లు పూర్తి చేశాం. ఇన్ని మాట్లాడుతున్నారు రెండు సంవత్సరాలు అవుతుంది ఒక్క ఇల్లు అయినా ఇచ్చారా? ఒక్క ఇల్లు అయినా కట్టారా అని నేను నిలదీస్తున్నాను.

(అధికారపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

ఒకటిన్నర సంవత్సరామైంది, ఏ ఊర్లో కట్టారో చెప్పండి. 4,96,000 ఇళ్లను రద్దు చేశారు. డబ్బులు ఇవ్వకుండా పేదవారిని ఇబ్బంది పెట్టే పరిస్థితికి వచ్చారు.

(మైక్ కట్ చేయబడింది)

శ్రీ చెరుకువాడ శ్రీరంగనాథ రాజు (SRI CHERUKUVADA SRIRANGANADHA RAJU): అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకుడు గత ప్రభుత్వంలో 20 లక్షల ఇళ్లు మంజూరు చేశారని చెప్పారు. ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ పది లక్షలు, పీఎంఏవై గ్రామీణ్ కింద 1,70,000, పీఎంఏవై అర్బన్ కింద 5,30,000, విశాఖలో హుద్‌హుద్ తుపాను స్పెషల్ హౌసింగ్ కింద 1,58,000 మొత్తం 18,60,000 కు జీవో ఇవ్వడం జరిగింది. తేదీః30-05-2019 నాటికి ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ కింద 4,56,926

పీఎంఏవై గ్రామీణ్ కింద 47,120, పీఎంఏవై అర్బన్ కింద 91,120, స్పెషల్ హౌసింగ్ కింద 8,817 పూర్తి చేశారు, మొత్తం 32 శాతం పూర్తి చేశారు.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

ప్రాజెక్ట్ కాస్ట్ రూ.3,343 కోట్లు అయితే అందులో ఖర్చు కింద రూ.8,802 కోట్లు చెల్లించారు, మిగిలింది మా గౌరవ ముఖ్యమంత్రి గారు రూ.1,400 కోట్లు మంజూరు చేయడానికి అనుమతించి ఇప్పటికే రూ.400 కోట్లు మంజూరు చేశారు. గత ప్రభుత్వంలో మొత్తం 18,60,000 ఇళ్లు మంజూరు అయితే 6,03,000 మాత్రమే పూర్తి అయ్యాయి. ప్రతిపక్ష నాయకుడు సభను పక్కదారి పట్టిస్తూ నేను ఆనాడు 20 లక్షలకు మంజూరు ఇచ్చానని అంటున్నారు, అది జరగలేదు, ఇది ప్రభుత్వ రికార్డు అధ్యక్షా. ధన్యవాదాలు.

మిస్టర్ స్పీకర్ (MR. SPEAKER): పూర్తి చేయండి చంద్రబాబు నాయుడు గారూ.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRABABU NAIDU): అధ్యక్షా, వారికి కేటాయించిన సమయంలో వారు మాట్లాడాలి కానీ నన్ను మధ్యలో అంతరాయం కల్గించడం ఏమిటి? నేను 20 లక్షలు చెప్పాను, మంత్రి గారు 18,70,000 అని చెప్పారు. మంత్రి గారు లెక్కలు సరిగా చూసుకుంటే సరిపోతుంది, లేకుండా ఒక House Committee వేద్దాం, వాస్తవాలన్నీ బయటకు వస్తాయి.

ముందుగా మమ్మల్ని విమర్శించే ముందు మీరు ఏమి చేశారో ఒకసారి ఆత్మవిమర్శ చేసుకోవాలి. మీరు ఒక్క ఇల్లు కట్టలేదు. కట్టిన ఇళ్లు రద్దు చేశారు.

సా.5.20

ఇక్కడ నేను ఒకటే అడుగుతున్నాను. పదే పదే తెలుగుదేశం పార్టీ నాయకులు అడ్డుపడ్డారని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు, ఒక్క ఎవిడెన్స్ చూపించమని సవాలు విసురుతున్నాను, ఇప్పుడు కూడా ఒక్క ఎవిడెన్స్ చూపించలేకపోయారు. ఒక్క పేరు కూడా చెప్పలేకపోయారు, అధికార పార్టీ వాళ్లే వేశారు. హౌసింగ్ మినిస్టర్ రాజీనామా చేస్తారా? వారి పార్టీ వాళ్ల పేర్లు చెబుతాను రాసుకోమనండి. తణుకు పట్టణంలో అక్కడ స్థానిక ఎమ్మెల్యే బినామీ భూములు ప్రభుత్వానికి అమ్మడం ద్వారా రూ.14కోట్లు ప్రభుత్వం ధనం దుర్వినియోగం అయిందని వారి పార్టీ నాయకుడే మాజీ మున్సిపల్ చైర్మన్ బిఏ సీతారామన్ సాక్షాత్తూ ముఖ్యమంత్రికి లేఖ రాశారు, వారు గుర్తు పెట్టుకోవాలి. నేను రాయలేదు, వారి పార్టీ వాళ్లే రాశారు. (మైకు కట్‌చేయబడింది)

(అధికారపార్టీ సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు)

శ్రీ కాటసాని రామిరెడ్డి(SRI KATASANI RAMI REDDY) (బనగానపల్లె): అధ్యక్షా, నాది బనగానపల్లె నియోజకవర్గం. మాజీ ఎమ్మెల్యే బిసీ జనార్ధన్‌రెడ్డిగారు గత ఎన్నికల్లో ఓడిపోయారు. ఆయన పీఏ ద్వారా, వారికి తెలిసిన వారితో ఏడు కేసులు వేయిపించారు, ఇద్దరితో కేసులు విత్‌డ్రా చేపించారు, ఇప్పుడు ఐదుగురు ఉన్నారు, మాజీ ఎమ్మెల్యే బిసీ జనార్ధన్‌రెడ్డిగారి పీఏ మురళిమోహన్ రెడ్డి, భూపాల్ స్టే తెచ్చారు, వారు స్టే తెచ్చారనే వీడియోలు నా దగ్గర ఉన్నాయి, దీనిపైన విచారణ చేయిస్తే నేను రాజీనామా చేస్తాను, ఆయన రాజీనామా చేస్తారా అని అడుగుతున్నాను, నేను నిరూపిస్తాను, ప్రతిపక్ష నాయకుడుగా రాజీనామా చేయాలి, నా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తాను, నా దగ్గర వీడియోలు కూడా ఉన్నాయి, వారు రాజీనామా చేస్తారా? అని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ (MR. SPEAKER): నాగేశ్వరరావు గారూ మాట్లాడే వాళ్లు చాలా మంది ఉన్నారు. దయచేసి కూర్చోండి. ఇలా అయితే మనం కంప్లీట్ చేయలేం.

శ్రీ కారుమూరి వెంకట నాగేశ్వరరావు (SRI KARUMURI VENKATA NAGESWARA RAO) (తణుకు): అధ్యక్షా, తణుకులో టిడ్కో కంప్లీట్ చేయలేదు. అక్కడ కౌన్సిలర్ డైరెక్టుగా మొన్న మాజీ ఎమ్మెల్యే పక్కన ఉండి మాట్లాడటం జరిగింది, మా కౌన్సిలర్లందరికీ కూడా 25హౌసుల చొప్పున ఇచ్చారు, మేమందరం ఇచ్చుకున్నామని అన్నారు, వాళ్ల అనుయాయులకు, తెలుగుదేశం వాళ్లకు అమ్ముకున్నారు. చరిత్రలో ఇవాళ జగన్మోహన్‌రెడ్డిగారు చిరస్థాయిగా నిలిచిపోతారని నేను గర్వపడుతున్నాను. ఎందుకంటే 135ఎకరాలు తణుకు టౌన్‌లో ఎక్వైర్ చేశారు. ఇవాళ అక్కడ సామాన్యులు రూ.10వేలు,15వేల జీతాలతో బ్రతికే వాళ్లు ఉన్నారు. గతంలో కూడా రాజశేఖర్‌రెడ్డిగారు ఉన్నప్పుడు నా కల నెరవేరాలని విశ్వ ప్రయత్నం చేశాను, ఆ మహానుభావుడు దూరమవడంవల్ల తెలంగాణా గొడవలతో ఆగింది. ఇవాళ సుమారు 9వేల మందికి తణుకు టౌన్‌లో ఇచ్చే కార్యక్రమం చేస్తుంటే వాళ్లు ఆనందపడుతున్నారు. ఎందుకంటే రూ.10వేలు,12వేల జీతాలతో బ్రతికే వాళ్లకు ఐదారు వేల రూపాయలు అద్దెకే పోతుంటే ఆ పిల్లలు టీవీ కావాలంటారు, ఫ్రిడ్జ్ కావాలంటారు. మన పెద్దలు అంటూ ఉంటారు, మన సొంతింటి కల నెరవేరితే తలో ఒక గింజ తిని బ్రతకచ్చని అనుకుంటారు. ఇవాళ జగన్మోహన్‌రెడ్డిగారు సొంతింటి కల నెరవేర్చినందుకు ప్రతిపక్షసభ్యులు కుళ్లిపోతున్నారు, రగిలిపోతున్నారు. చంద్రబాబునాయుడు గారు అమరావతిలో ఒలింపిక్స్ నిర్వహిస్తామని చెప్పారు. గాల్లో మాటలు చెప్పారు, సింధూని ఆయనే తయారు చేశానంటారు, కంప్యూటర్‌ని ఆయనే తయారుచేశారంటారు, సెల్‌ఫోన్‌ని ఆయనే తయారు చేశారంటారు, ఇలాంటి సత్యదూరమైన మాటలు మాట్లాడే వ్యక్తిని ప్రజలు గమనిస్తున్నారు. ఆయన సత్యదూరమైన మాటలు మాట్లాడే బాబు. ఆయన ఇప్పటికైనా మారకపోతే చరిత్రహీనులుగా మారిపోతారు.

(ఈయన కల నెరవేరుతుందా, జగన్మోహన్‌రెడ్డి గారి కలనెరవేరుతుందా అని ప్రతిపక్ష ఉపనేత అన్నారు)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRABABU NAIDU): అధ్యక్షా, తెనాలి నియోజకవర్గానికి సంబంధించి ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ విషయం ఇంకా సిఎంగారి దృష్టికి రాలేదనుకుంటాను. అధికార పార్టీ నాయకులు ఐదు లక్షల విలువ చేసే భూమిని 70లక్షలకు కొనగా, కోర్టుకు పోతే, కోర్టు స్టే విధించే పరిస్థితి కొచ్చారు.

అదేవిధంగా మడ భూములు, ఆవ భూములకు సంబంధించి మొన్న చూపించారు. ఆవ భూములలో 15,20అడుగుల నీళ్లు వచ్చాయి. అలాంటి భూములు తీసుకొని రూ.400కోట్లు అవినీతికి పాల్పడ్డారు, ఇది న్యాయమా? సైక్లోన్ల ప్రభావం నుంచి కాపాడటానికి మడ అడవులు అవసరం, ఆ మడ అడవుల్లో ఇళ్ల పట్టాలు ఇస్తుంటే, కోర్టుకుపోతే, కోర్టు స్టే ఇచ్చింది. నంద్యాలలో కుందూనది పక్కన 50మీటర్ల లోపల దగ్గర్లో 7,500ఇళ్లు ఇవ్వడానికి అక్కడ ప్లాన్ చేశారు అంటే నదులు, స్మశానాలు, స్కూళ్లల్లో ఇళ్లు ఇవ్వడమేమిటి?

(అధికార పక్ష సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేయసాగారు)

కావలిలో అధికారపార్టీ నాయకులు జూలై 1న 13ఎకరాలు కొనుగోలు చేసి, మూడవ తారీఖున కలెక్టర్‌కి సిఫార్సు చేస్తే, దానిపైన ఆయన ఒప్పుకోకపోతే, ఆగమేఘాలపైన కలెక్టర్‌ను ట్రాన్స్‌ఫర్ చేశారు. అనపర్తిలో మాజీ జడ్పీటీసీ సూర్యనారాయణకు ప్రధాన అనుచరుడైన భగవాన్ రెడ్డి హైకోర్టులో పబ్లిక్ ఇంట్రస్ట్ లిటిగేషన్ వేశారు. ఈరోజు ఎస్సీ భూములు, ఎస్టీ భూములు, బీసీ, మైనారిటీ.... ఎందుకండీ ఇంత ఆవేశం (మైకు కట్‌చేయబడింది)

(అధికార పక్ష సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేయసాగారు)

శ్రీ పోలుబోయిన అనిల్‌కుమార్ (SRI POLUBOINA ANILKUMAR) : అధ్యక్షా, సిగ్గు లేకుండా కృష్ణానది కరకట్ట దగ్గర ఒక మీటరు కూడా లేకుండా, అనేక సార్లు అధికారులు నోటీసులు ఇచ్చినా కూడా, ఖాళీ చేయకుండా, ఆ ఇంట్లోనే ఉంటూ మాట్లాడటం ఏమిటి సర్? ఒక మీటర్ కాదు, కృష్ణానదికి ఒక మీటర్ దూరం కూడా లేదు, ఆయన ఇందాక చెప్పారు, కుందూనదికి సంబంధించి 50మీటర్లు కూడా లేదు ఇళ్లు ఇచ్చారని, వారు ఏం మాట్లాడుతున్నారు, వారి ఇల్లు కృష్ణానదికి మీటరు కాదు సెంటిమీటరు కూడా లేదు, నేరుగా వారి ఇల్లు నది దగ్గర కట్టుకొని అధికారులు అయ్యా ఖాళీ చేయండి, అది కరకట్ట అంటే, ఆ కరకట్ట మీద కాపురం ఉన్నారు. అది కూడా వేరే వారి ఇల్లు, ఈయన సొంత ఇల్లు కాదు, ఈయన అద్దె ఇంట్లో కాపురం ఉంటున్నారు. ఆయన సొంత ఇల్లే కొట్టేశారనుకుంటే మళ్లీ బినామీ.. ఆయన ఖాళీ చేయకుండా మాట్లాడుతున్నారు, ఆయనకు మాట్లాడేందుకు సిగ్గు ఉండాలి, ఏమన్నా అంటే వరద వచ్చినప్పుడల్లా మా ఇల్లు ముంచేయ డానికొచ్చారు. మనం వచ్చినప్పుడు వరద రాదు, మనం వచ్చినప్పుడు నీళ్లు రావు, వరదొస్తుంది వర దొస్తుంది ఖాళీ చేయి స్వామి, ఖాళీ చేయి అని అంటే వారు ఇక్కడ ఉండరూ, ఆయన హైదరాబాదు

ప్యాలెస్‌లో ఉంటారు, వారు ఇక్కడికి వచ్చినప్పుడలా, నీళ్లు మా ఇంట్లోకి వదిలారు, ఇది తప్పు ఏ రాద్ధాంతం లేదు అంటారు. వరద రాకముందే మొదలు పెడతారు, నా ఇల్లు ముంచేయబోతున్నారు అని అంటారు. ఎవరు ఉండమన్నారు, సెంటీమీటర్ కూడా దూరం ఉండదు. ఈయన కరకట్ట గురించి, మీటర్ దూరం గురించి ఈయన మాట్లాడతాడు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRABABU NAIDU): అధ్యక్షా, ఈస్ట్ గోదావరి జిల్లాలో గొల్లప్రోలు మండలం, చేబ్రోలులో రెండు ఎకరాల డీఫారమ్ ల్యాండ్‌ను బలవంతంగా లాక్కొంటే, బాలరాజనే వ్యక్తి మనోవేదనకు గురై గుండెపోటుతో మరణించాడు. కర్నూలు జిల్లా పాముల పాడు మండలం, ఎర్రగూడూరు గ్రామంలో 2.5ఎకరాలు వైసిపినాయకులు ఇష్టానుసారం లాక్కొంటే రాత్రికిరాత్రి లేఅవుట్ వేస్తే మన్మోహన్, భూలక్ష్మి ఇద్దరూ కూడా ఆత్మహత్య చేసుకున్నారు, ఎన్ని ఎకరాలు ఉందని కోర్టులో ప్రశ్నించగా వాళ్లు చెప్పలేదు. ఇండ్ల స్థలాలు ఉగాది అన్నారు, అంబేద్కర్ జయంతి అన్నారు, వైఎస్సార్ జయంతి అన్నారు, స్వాతంత్ర్య దినోత్సవం, గాంధీ జయంతి, ఇప్పుడు క్రిస్మస్ అని అన్నారు. మీరు కావాలని తారీఖులు మార్చుకుంటూ ఇతరులపై బురద జల్లాలనుకో వడం సరికాదు. అది మీ నైజం. మేము కాదు, మీ వాళ్లే కోర్టుకి వెళ్లారు.

సా.5.30

మిస్టర్ స్పీకర్ (MR. SPEAKER): కంప్లీట్ చెయ్యండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRABABU NAIDU): వైండ్‌అప్ చేస్తున్నా సార్. అధ్యక్షా, కోర్టుకు వెళితే పేదల భూములు గుంజుకుంటారా? అసైన్డ్ భూముల్లో ఇండ్ల పట్టాలా? ఒకరి వద్ద తీసుకుని మరొకరికి ఇస్తారా? ఇది తేది.05.03.2020న కోర్టు వ్యాఖ్యానించింది.

మిస్టర్ స్పీకర్ (MR. SPEAKER): సర్ పత్రికలలోనివి చదవకండి.. ప్లీజ్ కూర్చోండి..

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRABABU NAIDU): ఒక్క నిమిషం అధ్యక్షా, చెప్పనీయండి. రెండు నిమిషాలు చెప్పనివ్వండి. రెవిన్యూ బోర్డ్ స్టాండింగ్ ఆర్డర్స్‌కు విరుద్ధంగా పశువుల మేత భూముల్లో ఇండ్ల స్థలాలు కేటాయించడాన్ని తప్పు బట్టిన హైకోర్టు తేది.15.05.2020. అటవీ బఫర్‌జోన్లో ఉన్న భూమిని ఇళ్ల స్థలాలుగా ఎలా ఇస్తారు? అటవీ భూమిని నిర్దేశిత అవసరాలకు మాత్రమే వినియోగించాలి. అధికారులు ఇష్టానుసారం వ్యవహరిస్తామంటే చూస్తూ ఊరుకోం తేది.30.07.2020. (బెల్) ప్రకాశం జిల్లా, టంగుటూరు మండలంలో ఇళ్ల స్థలాల కోసం .....

మిస్టర్ స్పీకర్ (MR. SPEAKER): ఇవన్నీ పత్రికలలో వచ్చినవి.. సబ్జెక్ట్ చెప్పండి..

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRABABU NAIDU): 1307 ఎకరాలు మైనింగ్ భూములు కేటాయిస్తే కోర్టు నుంచి స్టే వచ్చింది.

(అధికారపక్షసభ్యులు ఆయన పేపర్లో న్యూస్ చదువుతున్నారు సార్ అని అన్నారు)

మాట్లాడితే రాజధాని భూముల గురించి మాట్లాడుతున్నారు. రాజధాని భూములను రైతులు ఒక అగ్రిమెంట్ కోసం ఇచ్చారు. ఈ సిటీని అభివృద్ధి చేస్తాం అని ఒక MoU చేసుకున్నాం. సిఆర్‌డిఏ చేసింది. ప్రభుత్వం చేసింది. ఇక్కడ అమరావతిలో రైతులకు వ్యతిరేకంగా వారు చేస్తే హైకోర్టు తప్పుబడితే సుప్రీంకోర్టుకు వెళ్లారు.(బెల్) సుప్రీంకోర్టు కూడా వారి మాట వినకుండా హైకోర్టుకు వెళ్లమన్నారు. ఆ విషయమైనా వారు గుర్తు పెట్టుకోవాలి.

(అధికారపక్షసభ్యులచే అంతరాయం)

మీ ఇష్టానుసారంగా రైతులను ఇబ్బంది పెట్టడానికి వీలు లేదు. (బెల్) ఇంకొకపక్కన (మైకు కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్ (MR. SPEAKER): సార్ కూర్చోవాలి టైమ్ అవుతోంది..

(ప్రతిపక్షసభ్యులు వారి నాయకుడికి అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

కూర్చోవాలి..

శ్రీ వై.యస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGANMOHAN REDDY): అయిపోయిందా చంద్రబాబునాయుడు గారూ ఇంకా ఏమైనా ఉందా?

(ఇంకా ఉంది అని శ్రీ నారా చంద్రబాబునాయుడు అన్నారు)

(మరో రెండు నిమిషాలు తమ నాయకుడికి అవకాశం ఇవ్వాలని ప్రతిపక్షసభ్యులు గౌరవ సభాపతిని కోరారు)

ఎంతసేపు మాట్లాడతారండీ? ఆయన గం.4.20ని.లకు మాట్లాడడం మొదలు పెట్టారు. ఇప్పుడు గం.5.32ని.లు. ఇంక ఆయన మాట్లాడేది ఏమీ లేదు. ఇంక నేను మొదలు పెడతాను. వారు చెప్పిన మాటల్లో ఎంతెంత సత్యదూరమైన మాటలు ఉన్నాయి. లోతుగా సత్యదూరమైన మాటలు, కుట్రలు ఏ స్థాయిలో ఉన్నాయో ఒకసారి డిటైల్డ్‌గా నేను చెబుతాను. బాగా సినిమా చూపిస్తా చూడండి ఒకసారి.

(మరో రెండు నిమిషాలు తమ నాయకుడికి మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని ప్రతిపక్షసభ్యులు గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్ (MR. SPEAKER): (ప్రతిపక్షసభ్యులనుద్దేశించి) కూర్చోండి సార్.. ప్లీజ్

(ప్రతిపక్షసభ్యులు తమ నాయకుడికి మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

ఏమిటిది. ఎంత టైమ్.. మిగిలిన సభ్యులు....

శ్రీ వై.యస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGANMOHAN REDDY): ఎంతసేపు మాట్లాడతారు?

మిస్టర్ స్పీకర్ (MR. SPEAKER): (ప్రతిపక్షసభ్యులనుద్దేశించి): అవకాశం ఇవ్వలేదా? అడిగే పద్ధతి ఏమిటి? ఇవ్వరా? కుదరదా అని అంటున్నారు.

(ప్రతిపక్షసభ్యులు తమ నాయకుడికి మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

శ్రీ వై.యస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGANMOHAN REDDY): నోరు తెరిస్తే ఆయన మాట్లాడే మాటలన్నీ సత్యదూరమైన మాటలే..

(ప్రతిపక్షసభ్యులు మూడు నిమిషాలు తమ నాయకుడికి మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

శ్రీ వై.యస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGANMOHAN REDDY): అధ్యక్షా, మీరు కనుక టైమ్ పెట్టకపోతే this is not going to end.

మిస్టర్ స్పీకర్ (MR. SPEAKER): యస్..

(మధ్యలో ఎన్ని interruptions ఉన్నాయో చూడండి అని ప్రతిపక్షసభ్యులు అన్నారు)

శ్రీ వై.యస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGANMOHAN REDDY) : అధ్యక్షా టైమ్ పెట్టకపోతే this is not going to end. ఎందుకంటే ఆయన చెప్పేవన్నీ సత్యదూరమైన మాటలే. Everything what he speaks is a lie.

MR.SPEAKER: Yes.

SRI Y.S.JAGANMOHAN REDDY: Intentionalగా సత్యదూరమైన మాటలు చెప్పి సభను తప్పుదోవ పట్టించే కార్యక్రమం దగ్గరుండి చేస్తుంటే spectators గా మనం చూస్తున్నాం అంటే ఏ స్థాయిలో రాజకీయం దిగజారిపోయిందో? ఒకసారి మనం అర్థం చేసుకోవాలి.

(ప్రతిపక్షసభ్యులు తమ నాయకునికి మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని పోడియం వద్దకు వచ్చి అడగసాగారు)

మిస్టర్ స్పీకర్ (MR. SPEAKER): చంద్రబాబునాయుడు గారూ మీరు రెండు, మూడు నిమిషాలలో క్లోజ్ చెయ్యాలి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGANMOHAN REDDY) : అధ్యక్షా, మొదలు పెట్టమంటే నేను మొదలు పెడతాను లేదా ఆయనకు రెండు నిమిషాలు ఇస్తాను. రెండు నిమిషాలలో ఆయన వైండ్అప్ చేస్తానంటే సరేసరి. ఆయన రెండు నిమిషాలు అనేది అయిపోవడం లేదు.

మిస్టర్ స్పీకర్ (MR. SPEAKER): ఆయన రెండు నిమిషాలలో క్లోజ్ చేస్తారు. చెప్పండి సార్.

(ప్రతిపక్షసభ్యులచే పోడియం వద్ద అతరాయం)

(ప్రతిపక్షసభ్యులనుద్దేశించి) మీరు కూర్చోండి. ఆయనకు టైమ్ ఇవ్వడం కోసం మీరింతమంది రావలసిన పని లేదు. కరెక్టుగా మాట్లాడితే అక్కడికి అది అయిపోతుంది.

శ్రీ నారా చంద్రబాబునాయుడు (SRI NARA CHANDRABABU NAIDU) : అధ్యక్షా, ముంపు ప్రాంతలలో ఇళ్ల స్థలాలు ఇవ్వవద్దు. ఇళ్ల స్థలాల పేరుతో చెట్లు నరికెయ్యమని మీకెవరు ఆదేశాలు ఇస్తున్నారు..

మిస్టర్ స్పీకర్ (MR. SPEAKER): సార్ మళ్లీ మీరు పేపర్ చదువుతున్నారు.

(పేపర్లు కాదండి కోర్టు ఆర్డర్ అని ప్రతిపక్షసభ్యులు శ్రీ డోల బాల వీరాంజనేయస్వామి అని అన్నారు)

శ్రీ నారా చంద్రబాబునాయుడు (SRI NARA CHANDRABABU NAIDU) : పేపర్ కాదండి. ఇవి హైకోర్టువి..

MR.SPEAKER: No, no...

శ్రీ నారా చంద్రబాబునాయుడు (SRI NARA CHANDRABABU NAIDU) : కోర్టు ఆర్డర్స్ ఇవి.

(అధికారపక్షసభ్యులచే అంతరాయం)

"ఏ చట్టం మిమ్మల్ని అనుమతిస్తుంది. ఇది సుప్రీంకోర్టు తీర్పును ఉల్లంఘించినట్టు కాదా అని రాష్ట్రాన్ని నిలదీసిన ధర్మాసనం."

(ఆయన పేపర్ క్లిప్పింగ్ చదువుతున్నారు అని అధికారపక్షసభ్యులు అంతరాయం కలిగించసాగారు)

అదేవిధంగా(మైకు కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్ (MR. SPEAKER): సి.ఎం. గారు..

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGANMOHAN REDDY) : అధ్యక్షా.

(పోడియం వద్ద ప్రతిపక్షసభ్యులచే అంతరాయం కొనసాగింపు)

ఇదేవిధంగా ఆయన చెప్పినది మాత్రమే ప్రజలు వినాలి. ఆ తరవాత ఇక ఎవరైనా రిప్లై ఇస్తే అది వినిపించకూడదు అని ఒక కుటిల ఆలోచనతో ఆయన చేస్తున్న ఈ దుర్మార్గమైన కుట్ర ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారు.

(పోడియం వద్ద ప్రతిపక్షసభ్యులచే అంతరాయం కొనసాగింపు)

వారు ఏ రకమైన సత్యదూరమైన మాటలు చెబుతున్నారో ప్రజలందరూ గమనిస్తున్నారు.

(పోడియం వద్ద ప్రతిపక్షసభ్యులచే అంతరాయం కొనసాగింపు)

కాసేపు వారు కూర్చుంటే నేను చెబుతాను వినండి ఒకసారి.

(అంతరాయం కొనసాగింపు)

అధ్యక్షా, ఆయన ఈ విధంగా సభలో ప్యాండిమోనియం క్రియేట్ చేసేటట్టుగా అయితే I would request the marshals to come and lift them out. సభలో క్లియర్ కట్‌గా సైలెన్స్ లేకపోతే there is no point in conversing here.

(బయట పారెయ్యండి అని ప్రతిపక్ష నాయకుడు శ్రీ నారాచంద్రబాబునాయుడు అన్నారు)

వారు పెద్దవాళ్లు కాబట్టి రిక్వెస్ట్ చేస్తున్నాను. దయచేసి వినండి. కూర్చోండి. అవతలి వాళ్లు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి. అంతేకాని నేను మాత్రమే మాట్లాడతాను. మిగిలిన వాళ్లకి మాట్లాడే అవకాశం ఇవ్వకూడదు అని ఒక కుట్రతో వారు కనుక సభను తప్పుదోవ పట్టించే కార్యక్రమం చేస్తే మాత్రం చూస్తూ ఊరుకోం అని మరొక్కసారి మళ్లీ మళ్లీ చెబుతున్నాను.

(ఎంతమంది మాట్లాడారు మీరు అని ప్రతిపక్ష నాయకుడు శ్రీ నారాచంద్రబాబునాయుడు అన్నారు)

(పోడియం వద్ద ప్రతిపక్షసభ్యులచే అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్ (MR. SPEAKER): (ప్రతిపక్షసభ్యులనుద్దేశించి) కూర్చోండి ప్లీజ్...

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGANMOHAN REDDY): అధ్యక్షా, ఈ చంద్రబాబునాయుడు గారు మాట్లాడుతూ ఆయన చెప్పిన మాటల్లో మొట్టమొదట .....

(పోడియం వద్ద ప్రతిపక్షసభ్యులు నిలబడి మైకు ఇవ్వండి సార్ అని అనసాగారు)

మిస్టర్ స్పీకర్ (MR. SPEAKER): (ప్రతిపక్షసభ్యులనుద్దేశించి) ఎంతసేపు టైమ్ అనుకున్నారు. గంట పది నిమిషాలు అయ్యింది.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGANMOHAN REDDY) : అధ్యక్షా, ఆయన హయాంలో చంద్రన్న పేరుతో ఎన్నెన్ని స్కీములు వచ్చాయి అనేది చెప్పాల్సి వస్తే ఆయన హయాంలో ఆయన పేరు పెట్టుకున్న ఏ స్కీమ్ చూసుకున్నా అన్నీ కూడా అతి దారుణంగా ప్రజలను మోసం చేసే కార్యక్రమమే జరిగింది.

(పోడియం వద్ద ప్రతిపక్షసభ్యులు నిలబడి మైకు ఇవ్వండి సార్ అని అనసాగారు)

ఆయన హయాంలో చంద్రన్న బాట పెట్టారు. ఆయన హయాంలో చంద్రన్న బీమా, చంద్రన్న సమాచార చికిత్స, చంద్రన్న సంక్రాంతి కానుక, చంద్రన్న రంజాన్ తోఫా, చంద్రన్న క్రిస్మస్ కానుక, చంద్రన్న రైతు క్షేత్రాలు

(పోడియం వద్ద నిలబడ్డ ప్రతిపక్షసభ్యులు స్పీకర్ ఏకపక్ష వైఖరి నశించాలి, ప్రతిపక్షం గొంతు నొక్కుతున్న ప్రభుత్వం షేమ్, షేమ్ అంటూ నినాదాలు చేయసాగారు.)

చంద్రన్న భూసార పరీక్షలు ఇన్నిన్ని కార్యక్రమాలు చంద్రన్న చేశాడు. చంద్రన్న చేసిన ఈ కార్యక్రమాలు

(పోడియం వద్ద నిలబడ్డ ప్రతిపక్షసభ్యులు స్పీకర్ ఏకపక్ష వైఖరి నశించాలి, ప్రతిపక్షం గొంతు నొక్కుతున్న ప్రభుత్వం షేమ్, షేమ్ అంటూ నినాదాలు చేయసాగారు.)

కావాలని మనం మాట్లాడే మాటలు ప్రజలలోకి పోకూడదు. వాళ్లు మాట్లాడే మాటలు మాత్రమే ప్రజలలోకి పోవాలని కావాలని దుర్బుద్ధి ఆలోచనకు ఎటువంటి పరిస్థితుల్లోను full stop పెట్టాలి.

(పోడియం వద్ద నిలబడ్డ ప్రతిపక్షసభ్యులుప్రతిపక్షం గొంతు నొక్కుతున్న ప్రభుత్వం షేమ్, షేమ్ అంటూ నినాదాలు చేయసాగారు.)

దయచేసి వాళ్లందరినీ కూడా వెంటనే పంపించేయండి. So that peaceful గా మాట్లాడాల్సింది, చెప్పాల్సింది ప్రజలందరికీ అర్థం అయ్యేట్టుగా చెబుతాం. వెంటనే please move for motion to get these people out from the House.

(పోడియం వద్ద నిలబడ్డ ప్రతిపక్షసభ్యులుప్రతిపక్షం గొంతు నొక్కుతున్న ప్రభుత్వం షేమ్, షేమ్ అంటూ నినాదాలు చేయసాగారు.)

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా, దయచేసి హౌస్‌ను ఆర్డర్‌లో పెట్టండి. ఇది అన్యాయం.

(పోడియం వద్ద ప్రతిపక్షసభ్యులచే అంతరాయం కొనసాగింపు)

ప్రొద్దున్న నుంచి చూస్తున్నాము. లీడర్ ఆఫ్ ద హౌస్ ఇంతసేపు అవకాశం ఇచ్చిన తరవాత వాళ్లు పదేపదే డిస్టర్బ్ చేస్తున్నారు. ప్రతి విషయనికి కూడా కో-ఆపరేట్ చేయకపోగా డిస్టర్బ్ చేస్తున్నారు. దయచేసి please ask the House being in order.

(పోడియం వద్ద ప్రతిపక్షసభ్యులచే అంతరాయం కొనసాగింపు)

కూర్చోమనండి. ఇంతసేపు వాళ్లు మాట్లాడినా ఇప్పటికి కూడా అక్కడ ప్రతిపక్షనాయకులు పక్క చూడండి. ఇంకా ప్రెస్ క్లిప్పింగులు ఎంత శ్రద్ధతో చదువుతున్నారో. ఎంతసేపు చదువుతారు ఆ ప్రెస్ క్లిప్పింగులు. ఆయన ప్రెస్ క్లిప్పింగు లోకంలో ఉన్నారు. మధ్యలో నవ్వుతారు. చిరునవ్వు నవ్వుతారు. ఆయనకి ఏమి కనబడుతున్నట్లు కూడా లేదు. నవ్వుకుంటూ చూసుకుంటున్నారు. సేమ్ అవే ప్రెస్ క్లిప్పింగులే.

(పోడియం వద్ద ప్రతిపక్షసభ్యులచే అంతరాయం కొనసాగింపు)

(ప్రతిపక్షనాయకుడిని ఉద్దేశించి)దయచేసి కూర్చోమనండి. లీడర్ ఆఫ్ ద హౌస్ మాట్లాడతారు.

(పోడియం వద్ద ప్రతిపక్షసభ్యులచే అంతరాయం కొనసాగింపు)

సా.5.40

అధ్యక్షా, వారి ఉద్దేశం ఒకటే. వారు సస్పెండ్ చేపించుకోవాలనేది వారి ఉద్దేశం. ప్రొద్దుటినుంచి కనబడుతున్నది.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు షేమ్, షేమ్ అన్నారు)

(ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్న ప్రభుత్వం షేమ్, షేమ్ అని నినాదాలు చేయసాగారు)

అధ్యక్షా, సభను ఆర్డర్‌లో పెట్టండి. వారికి కావలసినంత సేపు, వారు అడిగిన ప్రతి విషయం కూడా చర్చించడం జరిగింది. వారి సభ్యుల సంఖ్యకు సరిపడినంత సమయం కూడా ఇవ్వడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ (MR. SPEAKER): మీకు గంటా పది నిమిషాలు సమయం ఇచ్చాను. మీరు సబ్జెక్ట్ అంతా డీవియేట్ అయి చేశారు. I have given the opportunity. మీకు అవకాశం ఇచ్చాను, మీరు వినియోగించుకోలేదు. You have diverted the issue. All the time you are diverting the issue.

(అంతరాయం)

మైక్ ఇచ్చానో, లేదో మీకు తెలుసు. గంటా పది నిమిషాలు సమయం ఇచ్చాను.

(నినాదాల కొనసాగింపు)

లేదు, మీరెళ్లి కూర్చోవాలి. ఇలా చేయడం కరెక్ట్ కాదు.

(ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్న ప్రభుత్వం నశించాలని తెలుగుదేశం పార్టీ సభ్యులు నినాదాలు చేయసాగారు)

మీకు గంటా పది నిమిషాలు సమయం ఇచ్చాను. మీరు సబ్జెక్ట్ వదలి మీరు అక్కడ, ఇక్కడ గిల్లుతుంటే ఎవరో ఒకరు రియాక్ట్ అవుతారు. మీరు నేరుగా సబ్జెక్ట్‌పై మాట్లాడితే ఎవరూ ఏమనేవారు కాదు.

(నినాదాల కొనసాగింపు)

You are deviating the subject.

(స్పీకర్ మావైపు చూడాలి, చూడాలి, మైకులు ఇవ్వాలి, ఇవ్వాలి, మా గొంతు నొక్కవద్దు, నొక్కవద్దు అని నినాదాలు చేయసాగారు)

Please go to your seats. మీకు సమయం ఇచ్చాను, మీరు ఉపయోగించుకోండి. ఇష్యూను బేస్ చేసుకొని మీరు మాట్లాడడంలేదు.

(We want justice, we want justice slogans continued)

శ్రీ నారా చంద్రబాబునాయుడు (SRI NARA CHANDRABABU NAIDU) ః అధ్యక్షా, మీరు మైక్ ఇస్తే ఇప్పటికి అయిపోయేది.

(Slogans continued)

మిస్టర్ స్పీకర్ (MR. SPEAKER)ః లేదు, దయచేసి మీరు వెళ్లి కూర్చోవాలి.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH)ః అధ్యక్షా, ప్రతిపక్ష పార్టీ సభ్యులకు సభకు హాజరవ్వాలని కానీ ప్రజలకు వారు కాంట్రిబ్యూట్ చేయాలని వారికి ఏమాత్రం లేదని స్పష్టంగా అర్థమవుతున్నది. వారు కేవలం డిస్‌రప్ట్ చేసేందుకు తప్ప వారిలో మరో ఉద్దేశం కనపడడంలేదు. వారి ఉద్దేశం తొందరగా ఇళ్లకు వెళ్లిపోవాలన్నట్లుగా ఉంది. వారికి ఆ ఆలోచనే ఉన్నట్లుగా కనపడుతున్నది. ఎంతో ప్రజాధనం ఖర్చుపెట్టి ప్రజలకోసం నడుపుతున్న సభ కాబట్టి తప్పడంలేదు, వారి విజ్ఞతకు వదలిపెడుతున్నాను.

Sir, with your permission, I beg to move:

"That under sub rule (2) of Rule 340 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly the following Members be suspended from the service of the House for today."

1) Sri Bendalam Ashok
2) Sri Kinjarapu Atchannaidu
3) Smt. Adireddy Bhavani

4) Sri Nimmakayala China Rajappa
5) Sri P. Gana Venkat Reddy Naidu
6) Sri Vegulla Jogeswara Rao
7) Sri Payyavula Keshav
8) Sri Gadde Rama Mohan
9) Sri Velagapudi Ramakrishna Babu
10) Sri Mantena Ramaraju
11) Sri Gottipati Ravi Kumar
12) Sri Yeluri Sambasiva Rao
13) Sri Anagani Satya Prasad
14) Dr. Dola Sree Bala Veeranjaneya Swamy

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That under sub rule (2) of Rule 340 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly the following Members be suspended from the service of the House for today."

1) Sri Bendalam Ashok
2) Sri Atchannaidu Kinjarapu
3) Smt. Adireddy Bhavani
4) Sri Nimmakayala China Rajappa
5) Sri P. Gana Venkat Reddy Naidu
6) Sri Vegulla Jogeswara Rao
7) Sri Payyavula Keshav
8) Sri Gadde Rama Mohan
9) Sri Velagapudi Ramakrishna Babu
10) Sri Mantena Ramaraju
11) Sri Gottipati Ravi Kumar
12) Sri Yeluri Sambasiva Rao
13) Sri Anagani Satya Prasad
14) Dr. Dola Sree Bala Veeranjaneya Swamy

(Pause)

The Motion was adopted and the Members were suspended from the service of the House for today i.e. 01-12-2020.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష పార్టీ నాయకుడు ఈ సభలోనే కూర్చొని ముఖ్యమంత్రిగారు చాలా కూలంకషంగా వివరిస్తారు కాబట్టి వారు వినాలని కోరుతున్నాను. వారు మాత్రం సభలో కూర్చొని వినాలని మా విన్నపం.

అధ్యక్షా, ఇపుడు సాయంత్రం ఆరు గంటలు అవుతోంది కాబట్టి గౌరవ ప్రతిపక్ష పార్టీ నాయకుడు అక్కడికి వెళ్లగానే ప్రెస్ మీట్ ప్రారంభమవుతుంది, మీరు చూడండి. టైం చూసుకొని వెళ్లిపోతున్నారు. ఇది చాలా అన్యాయం. ప్రతి రోజూ ఇలాగే జరుగుతుంది కాబట్టి మీరేదైనా చర్య తీసుకోవాలి.

(అధికారపక్ష సభ్యులు శ్రీ టిజెఆర్ సుధాకర్ బాబు, డా.జరదొడ్డి సుధాకర్ తెలుగుదేశం పార్టీ సభ్యులు మార్షల్స్‌ను కొట్టారన్నారు)

అధ్యక్షా, మీరు రికార్డులు తెప్పించుకొని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. మార్షల్స్ మీద దాడిచేయడం సరైనది కాదు.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGANMOHAN REDDY): అధ్యక్షా, చంద్రబాబు నాయుడుగారు అక్కడికి పోయినా కూడా అక్కడనుంచి టీవీలో ఈసభలో జరుగుతున్న చర్చను చూస్తారని ఆశిస్తున్నాను. దురదృష్టవశాత్తు ఈ వ్యవస్థ ఎలా తయారైనదంటే, ఎంతగా దిగజారిపోయిందంటే ఒక మంచి కార్యక్రమం జరుగుతుంటే ఆ మంచి కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు రకరకాల కుయుక్తులు, ప్రయత్నాలు చేస్తున్నారు.

సా.5.50

అధ్యక్షా, దేశ చరిత్రలో ఎప్పుడూ కనీవినీ ఎరుగని అంశం దాదాపుగా 30,66,000 ఇళ్లు పేదవాళ్లకు ఇస్తున్నాము. డిసెంబర్, 25వ తేదీన అక్షరాలా క్రిస్మస్ రోజున, వైకుంఠ ఏకాదశి కూడా అదేరోజు అంత మంచి ముహూర్తం కూడా బహుశా అరుదుగా వస్తుంది. మొత్తం 11 వేల చిల్లర పంచాయతీల్లో ఏకంగా 17,436 వై.ఎస్.ఆర్.జగనన్న కాలనీలు ప్రతీ గ్రామంలో కనిపించబోతున్నాయి. 30,66,000 ఇళ్లను గ్రామీణ ప్రాంతంలో ప్రతీ పేదవాడికి ఒకటిన్నర సెంటు స్థలం, పట్టణ ప్రాంతంలో అయితే ఒక సెంటు స్థలం లేదా ఒక సెంటుకన్నా కొంచెం ఎక్కువ స్థలం ఇచ్చే కార్యక్రమం చేస్తున్నాము. ఇన్ని లక్షల మందికి మేలు జరిగే కార్యక్రమం జరుగుతూ ఉంటే..... వాళ్ల హయాంలో ఎలాగూ చేయలేకపోయారు. కనీసం ఆశీర్వదించాల్సిందిపోయి దానిని ఎలా అడ్డుకోవాలి అని ఆలోచన చేసే దుర్మార్గమైన పరిస్థితి ఈరోజు ఈ రాష్ట్ర రాజకీయాలలో చూస్తున్నాము.

అధ్యక్షా, 68,677 ఎకరాలు డిస్ట్రిబ్యూట్ చేస్తున్నాము. వీటి మార్కెట్ విలువ రూ.23,535 కోట్లు. ఇంత విలువ చేసే ఈ భూములను 30,66,000 మంది పేదలకు పంచుతున్నాము. ఈ కార్యక్రమాన్ని నెరవేర్చాలి, ఈ కార్యక్రమం వలన పేదలకు మంచి జరగాలి, ప్రతీ ఒక్కరికి ఇల్లు ఉండాలి అని చేస్తున్నాము. ప్రతీ ఒక్కరికీ ఇల్లు ఇవ్వడమంటే ఇదొక హ్యూమన్ డిగ్నిటీకి చెందిన విషయం. ఇల్లు ఇవ్వడమంటే ఒక సోషల్ స్టేటస్‌కు చెందిన విషయం. ఇల్లు ఇవ్వడమంటే ఎకనమిక్ ఎంపవర్‌మెంటుకి సంబంధించిన విషయం. ఇల్లు ఇవ్వడమంటే కనీస పారామీటర్స్‌తో ఒక మెట్టు ఎక్కినట్లుగా అనుకునే విషయం. అటువంటి కార్యక్రమం ఇది. రాష్ట్రంలో 30,66,000 ఇళ్లు అంటే ప్రతీ ఇంటికి నలుగురు ఉంటారనుకుంటే దాదాపుగా కోటి ఇరవై లక్షల మందికి మేలు జరిగే కార్యక్రమం ఇది.

(అధికార పక్ష సభ్యులు హర్షం వ్యక్తం చేశారు)

దాదాపుగా ఆంధ్ర రాష్ట్రంలో నాలుగవ వంతు ప్రజలకు మేలు జరిగే కార్యక్రమం జరుగుతూ ఉంటే, ఈరోజు పరిస్థితి చూస్తూ ఉంటే ఎలా అడ్డుకోవాలి అని ఆరాటపడే పరిస్థితి ప్రతిపక్షానిది. ఇటువంటి రాజకీయ వ్యవస్థ చూసినప్పుడు మనసు బరువెక్కుతుంది. ఈ కార్యక్రమం చేయడం కోసం రూ.10,159 కోట్లను వెచ్చించి 25,359 ఎకరాల ప్రైవేటు భూములను ప్రభుత్వం కొనుగోలు చేసింది. మిగిలినది ప్రభుత్వ భూమి. అన్ని కలిపి 68,677 ఎకరాలు. ఇదేకాక ల్యాండ్ పూలింగ్ భూమి కూడా ఉంది. బాధ ఎక్కడ అనిపిస్తుందంటే రకరకాల పద్ధతుల్లో కోర్టు కేసులు వేయించడం. ఎంత దారుణంగా తయారైపోయిందంటే చంద్రబాబు నాయుడు గారు, చంద్రబాబు నాయుడు గారి ఎల్లో మీడియా సత్యదూరమైన మాటలు రాయడం, ఆ సత్యదూరమైన మాటల ఆధారంగా కోర్టుల్లో కేసులు వీళ్లే వేయించడం... కోర్టుల్లో కేసులు చంద్రబాబు నాయుడు గారు ఏ స్థాయిలో దగ్గరుండి వేయిస్తున్నారంటే, జూమ్‌లో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం కార్యకర్తలకి ఎక్కడెక్కడ అవకాశం ఉంటే అక్కడక్కడ కోర్టుల్లో కేసులు వేయండి అని పిలుపునిచ్చారు. దాని సారాంశం ఏమిటంటే ఈరోజు ఎక్కడ చూసినా కోర్టులు ఏ స్థాయిలో అడ్డుకుంటున్నాయంటే నిజంగా మనస్సు తరుక్కుపోతున్నది. అధ్యక్షా, ఒకసారి గమనించినట్లైతే ప్రకాశం జిల్లాకి సంబంధించి మక్కెన శ్రీనివాసులు అనే వ్యక్తి....

(ఈ సందర్భంలో సభలోని ఎల్ఇడి తెరలలో శ్రీ మక్కెన శ్రీనివాసులు ఉన్న ఫొటోను (వృత్తం గీసి ఉన్న వ్యక్తి) చూపించారు. ఆయనతోపాటు ఫొటోలో ఉన్న ఇతరులలో మాజీ శాసనసభ్యులు శ్రీ దామచర్ల జనార్ధన్ కూడా ఉన్నారు)

అధ్యక్షా, ఈ మక్కెన శ్రీనివాసులు అనే వ్యక్తి సర్కిల్‌లో కనిపిస్తున్నారు. ఆయన ఒంగోలు మాజీ ఎంఎల్ఏ దామచర్ల జనార్ధన్ శిష్యుడు. మక్కెన శ్రీనివాసులు అనే వ్యక్తి 2014 ఆగష్టు నుంచి డిసెంబర్, 2016 వరకు ఒంగోలు అగ్రికల్చర్ మార్కెట్ యార్డు కమిటీలో వైస్‌ఛైర్మన్‌గా పనిచేశారు. అందుకు సంబంధించిన ఆధారం (గౌరవ సభాపతికి పేపర్‌ను చూపిస్తూ) ఇది. వాళ్ల పార్టీకి సంబంధించిన వ్యక్తి. అగ్రికల్చర్ అండ్ కోఆపరేటివ్ డిపార్ట్‌మెంటులో జీ.ఓ.ఆర్.టి.నెం.70, తేదీ.28.01.2016 ప్రకారం శ్రీ మక్కెన శ్రీనివాసులు అనే వ్యక్తి వైస్‌ఛైర్మన్ అని క్లియర్‌గా కనిపిస్తోంది.

అధ్యక్షా, ఈ వ్యక్తి గతంలో ప్రకాశం జిల్లా కలెక్టర్ గారికి రిప్రజెంటేషన్ కూడా 2016 సంవత్సరంలో ఇచ్చారు. ఈ భూమిలో మైనింగ్ చేయకూడదు, ఈ భూమిలో మైనింగ్ ఎట్టి పరిస్థితుల్లోనూ జరుగకూడదు, ఇక్కడ IIIT పెట్టాలి అని ఇదే పద్ధతిలో ఈయన రిప్రజెంటేషన్ ఇవ్వడం, అప్పటి ఎంఎల్ఏ శ్రీ దామచర్ల జనార్ధన్ కూడా రిప్రజెంటేషన్ ఇచ్చారు. కానీ ఇప్పుడు ఒంగోలులో 24 వేల ఇళ్ల పట్టాలిస్తున్నామని ఆ కార్యక్రమం జరుగకుండా ఉండేందుకు కోర్టులో స్టే తీసుకుని వచ్చారు. కోర్టు స్టే ఇచ్చింది. ఈనాడు, ఆంధ్రజ్యోతిలో కథనాలు రాయడం, చంద్రబాబు నాయుడు గారు దగ్గరుండి వాళ్ల కార్యకర్తలచేత కేసులు వేయించడం జరుగుతోంది. కేసులు వేయడంలో వాళ్ల దగ్గరున్న మేనేజ్‌మెంటు స్కిల్స్ మన దగ్గర లేవు. దురదృష్టవశాత్తూ వాళ్లు ఎక్కడ ఏ వ్యవస్థనైనా గొప్పగా మ్యానేజ్ చేయగలుగుతారు. దురదృష్టవశాత్తూ మేనేజ్‌మెంటు వ్యవస్థల్లో భాగంగా దురదృష్టవశాత్తూ స్టే

కూడా ఇవ్వడం జరిగింది. స్టేను వెకేట్ చేయించడానికి ప్రయత్నం కూడా చేస్తున్నాము. ఒంగోలు మాజీ ఎంఎల్ఏ, దామచర్ల జనార్ధన్ అనే వ్యక్తి అప్పట్లో ఈ భూమిలో ట్రిపుల్ ఐటి పెట్టాలి అని ఆయన రిప్రజెంటేషన్ ఇవ్వడం, ఆయన ఒక్కడే కాకుండా అప్పట్లో బాల వీరాంజనేయ స్వామి అనే మరొక ఎంఎల్ఏ ఆయన కూడా ఇక్కడే ట్రిపుల్ ఐటీ పెట్టాలని రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. వీళ్లిద్దరూ రిప్రజెంటేషన్లు ఇవ్వడం అప్పట్లోనే వాళ్ల మార్కెట్ కమిటీకి సంబంధించిన మక్కెన శ్రీనివాసులు అనే వ్యక్తి ఇక్కడ మైనింగ్ కార్యక్రమాలు జరగకూడదు, మైనింగ్ అనేది ఇక్కడ ఉండకూడదు, ఇక్కడ IIIT ఏర్పాటు చేయాలని రిప్రజెంటేషన్ ఇచ్చిన వీళ్లే.... అధ్యక్షా, ఇది కోర్టు పిటీషన్... (పేపర్‌ను చూపిస్తూ) ఈ కోర్టు పిటీషన్‌ను మక్కెన శ్రీనివాసులు అనే వ్యక్తి వేశాడు. ఈ కోర్టు పిటీషన్‌లో ఆయన ఇది మైనింగ్‌కి కేటాయించిన ఈ భూమిని ఇళ్ల పట్టాలకు ఇవ్వకూడదు అని కోర్టులో కేసు వేశాడు. ఎంత అన్యాయం అంటే 24 వేల మందికి అక్కడ ఇళ్ల పట్టాలిస్తున్నాము. నిజంగానే అక్కడ మైనింగ్ జరుగుతూ ఉంటే సరే మైనింగ్ జరుగుతోంది అనుకోవచ్చు. అక్కడ మైనింగ్ జరగడం లేదు. అక్కడ లోగ్రేడ్ ఉంది. అది వర్కవుట్ కాదని వాళ్లు మైనింగ్ కూడా చేయడం లేదు. దశాబ్దాలుగా భూమి అక్కడ ఖాళీగా ఉంది. ఒంగోలు ప్రాంతంలో ఒక పేదవాడికి నిజంగా ఒక సెంటు భూమి ఉంటే కనీసం ఆ సెంటు భూమి ద్వారా లక్షన్నర, రెండు లక్షల రూపాయల విలువ చేసే ఆస్తిని ఆ పేదవాడి చేతుల్లో పెట్టినట్లు అవుతుంది. కేవలం ల్యాండ్ విలువే అవుతుంది. అలాంటిది కుట్రపూరితంగా, ఏ రకంగా వాళ్ల హయాంలో వాళ్లే ఈ భూముల్లో మైనింగ్‌కి కేటాయించకూడదు, క్యాన్సిల్ చేసి ట్రిపుల్ ఐటీకి ఇవ్వండి అని చెప్పిన వాళ్లు, ఇదే మక్కెన శ్రీనివాసులు అనే వ్యక్తి ఏకంగా కోర్టులో కేసు వేయడం దాని మీద స్టే రావడం జరిగింది.

సా.6.00

అధ్యక్షా ఎంత దారుణమైన పరిస్థితి ఉందో ఒక్కసారి గమనించిమని కోరుతున్నాను. అలాగే కాకినాడ ఎక్స్ ఎమ్మెల్యే కొండబాబు అనుచరుడు సతీష్ అని ఒకాయన ఉన్నాడు. అక్కడ పోర్టు ప్రక్కనే ఉన్న మంచి విలువ కలిగిన 110 ఎకరాల ప్రభుత్వ భూమిలో 4800 మంది పేదలైన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను ఇచ్చే కార్యక్రమం. ఆశ్చర్యమేమంటే, అదే పోర్టు ప్రక్కన, ఆ స్థలం ప్రక్కనే గతంలో చంద్రబాబు నాయుడుగారి హయాంలో టిడ్కో ఇళ్లను కట్టడం మొదలుపెట్టి semi-furnished గా కనిపిస్తుంటాయి. దీని ప్రక్క స్థలమే అది. చంద్రబాబు నాయుడుగారి హయాంలో టిడ్కో ఇళ్లను కట్టారు, స్ట్రక్చర్స్ మొత్తం కనిపిస్తుంటాయి. లోపల ఫినిషింగ్ ఇంకా పూర్తి కాలేదు. చంద్రబాబు నాయుడు గారు వదిలేసినా మనం పూర్తి చేస్తున్నాం. అంటే ప్రక్కనే టిడ్కో ఇళ్లను చంద్రబాబు నాయుడు గారి హయాంలో కట్టడమేమిటి, ఆ ప్రక్క స్థలం విషయంలో ఇవి మడ భూములని ఎక్స్ ఎమ్మెల్యే కొండబాబు అనుచరుడు సతీష్ కోర్టుకు వెళ్లడం ఏమిటి. వాస్తవానికి అవి మడ భూములు కావు. చెట్లు లేవు Mangrove forest లు లేవు. మడ భూములు కానేకావు. ప్రక్కనే టిడ్కో భూమి కూడా ఉంది క్లియర్‌కట్‌గా తెలుస్తోంది. అయినా ఈనాడు, ఆంధ్రజ్యోతి, చంద్రబాబు నాయుడు గారు, వీళ్లందరు కలవడం, వ్యవస్థలను మ్యానేజ్ చేయడం కోర్టులో స్టే విధించడం, ఆ స్టేను వెకేట్ చేయించుకునే ప్రయత్నం చేస్తున్నాము.

అలాగే ఇదే రాజధాని ప్రాంతంలో ఉన్న 54 వేల మంది పేదలకు ఇదే సిఆర్‌డిఏ పరిధిలో ఇళ్లను ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాము. దాని మీద కూడా వీళ్లు కోర్టులో కేసు వేశారు. ఆ కోర్టులో కేసు వేసేటప్పుడు వీళ్లు ఉపయోగించిన మాటలేమిటో తెలుసా అధ్యక్షా? "అమరావతి ప్రాంతంలో పేదలకు ఇళ్లిస్తే Demographic imbalance ఏర్పడుతుంది" అని రాసి కోర్టులో లిట్రల్‌గా ఫైల్ చేశారు. అమరావతిలో 54 వేల మంది పేదలకు ఇళ్లిస్తే Demographic imbalance ఏర్పడుతుందని ఏకంగా కోర్టుల్లోనే వీళ్లు ఫైల్ చేయడమేమిటి, ఈ స్టేట్‌మెంటును చూసిన తర్వాత కోర్టు స్టే ఇవ్వడమేమిటి? ఇంతటి దారుణంగా పరిస్థితి జరుగుతోంది. Demographic imbalance అంటే తెలుగులో అర్థమేమిటో తెలుసా? సామాన్యుల మాటల్లో చెప్పాలంటే "కులాలు, వర్గాల సమీకరణాలు మారిపోతాయట" అంటే దాని అర్థం, ఎస్సీలు, పేదవాళ్లు, ఎస్టీలు, బీసీలు, మైనారిటీలు పేదరికంలో ఉన్న వాళ్లు ఎవరైనా వచ్చి వాళ్ల ప్రక్కన ఉంటే, కులాల ఇంబ్యాలెన్స్‌లు మారిపోతాయని చెప్పడమంటే ఏ స్టేజ్‌లోకి రాజకీయాలు చేరాయనేది ఒక్కసారి ఆలోచన చేయమని కోరుతున్నాను. ఇంత దారుణంగా ప్రభుత్వం తలపెడుతున్న కార్యక్రమాలను అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఈ మధ్య కాలంలో మన కర్మ ఏమంటే, ఈ చంద్రబాబు నాయుడు గారికి కమ్యూనిస్టులు బాగా దొరికారు. పేరుకు కమ్యూనిస్టులని చెప్పుకుంటారుగానీ ఆ సీపీఐ వాళ్లను చూస్తే కమ్యూనిస్టులనే భావన కలుగదు. కమ్యూనిస్టులు అనే మాటను మర్చిపోవాలనిపిస్తోంది. వారు కమ్యూనిస్టులుకాదు కమ్యూనలిస్టులుగా తయారయ్యారు. సిపిఐ(ఎం) పార్టీ విశాఖపట్నం జిల్లా సెక్రెటరీ, లోకనాథం ల్యాండ్ పూలింగ్ విషయంలో పిల్ వేశాడు. విశాఖపట్నంలో ల్యాండ్ పూలింగ్ ద్వారా అక్షరాలా 5,364 ఎకరాలను సేకరించి, లక్షా 52 వేల మందికి ఇళ్ల పట్టాలను ఇచ్చే కార్యక్రమం చేస్తున్నాము. ఆశ్చర్యమేమంటే ల్యాండ్ పూలింగ్ విషయంలో ఎటువంటి ఫిర్యాదులు లేవు. ల్యాండ్ పూలింగ్‌లో భూములు ఇచ్చిన వారెవ్వరు ఫిర్యాదు చేయలేదు. అయినప్పటికీ గవర్నమెంటు నాలుగడుగులు ముందుకేసి, ఎటువంటి సమస్యలుగాని, లిటిగేషన్స్‌గానీ ఉండకూడదని భావించి ల్యాండ్‌పూలింగ్‌లో భూములు ఇచ్చిన వాళ్లను తృప్తి పరచి, వాళ్లకు కావాల్సిన మేరకు ల్యాండ్ ఇచ్చిన అనంతరం మిగిలిన భూములను ప్రజలకు ఇచ్చే కార్యక్రమం జరుగుతున్న నేపథ్యంలో, ఆ ల్యాండ్ పూలింగ్ విషయంలో Collector has done good Job. ల్యాండ్ పూలింగ్ పరంగా వాళ్లకు ఎటువంటి ఫిర్యాదులు లేవు. ఆశ్చర్యమేమంటే ప్రతి సైట్‌ను ఇచ్చే దానికి ముందు ఆ సైట్‌ను లబ్ధిదారులకు చూపించి వారితో సంతకాలను తీసుకోమని ఆదేశాలిచ్చాము. అంటే ఈ సైట్ మాకు నచ్చిందని చెప్పిన తర్వాతనే ఆ సైట్‌ను అప్రూవ్ చేయండని కలెక్టర్లకు ఆదేశాలివ్వడం జరిగింది. లబ్ధిదారులను సైట్‌లోకి తీసుకుపోయి సైట్‌ను చూపించి లబ్ధిదారుడికి నచ్చిన తర్వాతనే వారికి సైట్ ఇవ్వడమన్నది మనం చేసే ఒక గొప్ప కార్యక్రమాలలో ఒక కార్యక్రమం. ఇంతకు ముందు సైట్లను కేటాయిస్తే అసలు ఆ సైటు ఎక్కడుందో ఎక్కడ డీమార్కేషన్ చేశారో ఎవ్వరికీ తెలిసేది కాదు. కానీ ఇప్పుడు సైట్ ఫలానా దగ్గర ఉంది, ఫలానా

బౌండరీస్ మనవి అని బౌండరీస్‌తో సహా మార్క్ చేసి సైట్‌లో లబ్ధిదారుడ్ని నిలబెట్టి ఫోటోతీసి అంగీకార పత్రాన్ని తీసుకున్న తర్వాత సైట్‌ని డిస్ట్రిబ్యూట్ చేస్తున్నాము.

అటువంటి ల్యాండ్ పూలింగ్ విషయంలో ఈ లోకనాథం అనే వ్యక్తితో కేసు ఫైల్ చేయించడం జరిగింది. అసలు అక్కడి సమస్య నాకు అర్థం కాలేదు. ల్యాండ్ పూలింగ్‌కు భూములు ఇచ్చినోళ్లు కేసు వేయలేదు, లబ్ధిదారులు కూడా సంతోషంగా ఉన్నారు. మధ్యలో ఈ కమ్యూనిస్ట్ ఆయనకు సడెన్‌గా చంద్రబాబు నాయుడు గారి దగ్గర నుంచి సమాచారం వెళ్లడం, ఈ కమ్యూనిస్టుల గురించి నేను చెప్పక్కర లేదు. వీళ్ల మధ్య ఉన్న అవగాహన మనకు తెలియంది కాదు. ఆయన కోర్టుకు పోవడం, కోర్టులు మళ్లా ఒక వ్యవస్థ. మన ఖర్మ, వాళ్లు చేసినట్లుగా వ్యవస్థలను మనం మ్యానేజ్ చేయలేని పరిస్థితి. మళ్లా స్టే ఇచ్చారు, ఆ స్టేను వెకేట్ చేయించుకునే ప్రయత్నం చేస్తున్నాము.

అలాగే మరొక కేసు కూడా వచ్చింది. గోగంటి సాయినాథరెడ్డి ఈయనది అనంతపురం జిల్లా.

సా.6.10

ఈయన అనంతపురం జిల్లా వాసి. మాజీ మంత్రి పరిటాల సునీతమ్మ గారికి బాగా కావల్సిన ఆప్తుడు. రాజకీయంగా తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా ఉంటాడు. గోగంటి సాయినాథ్ రెడ్డి follower of Sunithamma. ఈయన కోర్టులో పిటీషన్ వేయడం, కోర్టు స్టే ఇవ్వడం జరిగింది.

అధ్యక్షా, అక్కడ ఎటువంటి చెట్లు భూమిలో నుండి తీయడంలేదని జిల్లా కలెక్టర్ గారు క్లియర్‌గా ఆర్డర్స్ ఇచ్చినా కూడా అక్కడ ప్లాట్లు ఇస్తే environment will be effected అనే కారణంగా కోర్టులో కేసు వేయడం జరిగింది. స్టే ఇవ్వడం కూడా జరిగింది. ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికల్లో మళ్లీ అదే కథ, అదే స్టోరీ, మళ్లీ స్టే తెచ్చుకునే పరిస్థితే.

అధ్యక్షా, ఇంకొక కేసు. కర్నూలు జిల్లా, బనగానపల్లెకు చెందిన బి.సి.జనార్ధన్ రెడ్డి గారు. వారు మాజీ శాసనసభ్యులు. ఆయన గారి సొంత పి.ఎ. మురళీ మోహన్ రెడ్డి పేరున కోర్టులో కేసు నమోదు అయ్యింది. ఆయన కోర్టులో కేసు వేశాడు. అక్కడ విషయమేమిటంటే, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ కు సంబంధించిన ఎక్సెస్ ల్యాండ్. అంటే ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ అధికారులు అప్పట్లో భూమిని కెనాల్స్ నిర్మించడానికి గానూ సేకరించినారు, పనులు పూర్తి అయినాయి, అయినప్పటికి కూడా అక్కడ ఎక్సెస్ ల్యాండ్ మిగిలిపోయింది. మిగిలిపోయిన భూమి ప్రభుత్వ భూమి క్రిందనే ఉంటుంది కదా! కెనాల్స్ నిర్మాణం పూర్తి అయిపోయింది, ఇంకా భూమి మిగిలింది, ఆ భూమిని ప్రభుత్వ అవసరాలకు వినియోగించుకునే అధికారం ప్రభుత్వానికి ఉండదా? ఆ భూమిని పేద ప్రజలకు ఇండ్ల పట్టాల రూపంలో ఇస్తే తప్పేమి ఉంది? కానీ ఆ భూమిని Water body అనే పేరుతో వాళ్లంతట వాళ్లే కోర్టులో మాజీ ఎమ్మెల్యే పి.ఎ. పేరుతో తప్పుడు కేసు వేయించడం, వేసిన కేసు మీద మళ్లీ స్టే తెచ్చుకోవడం జరిగింది. మళ్లీ unfortunately వ్యవస్థ, వ్యవస్థలు, మేనేజ్‌మెంటు ఏవీ సరిపోవడం లేదు.

అధ్యక్షా, ఇంకొక కేసు. జి.వి.రమణ అనే అతను కొత్తవలస మండలం, విజయనగరం జిల్లా వాసి. ఈ మనిషి , stating that conversion of the afore mentioned land from grazing to non grazing has not happened and that the acquisition of the land must be stopped. ఆ భూమి గవర్నమెంట్‌దే అయినప్పటికి కూడా ఆయనంతట ఆయనే గ్రేజింగ్ ల్యాండ్ అని ఊహించుకుంటున్నాడు. అక్కడ ఉన్న గ్రేజింగ్ ల్యాండ్‌ను నాన్ గ్రేజింగ్ ల్యాండ్ క్రిందకు కన్వర్షన్ చేయాలట అని ఆయనకంతట ఆయనే ఊహించుకోవడం, అది అక్కడ జరగలేదనే కారణంగా కోర్టులో కేసు వేయడం జరిగింది. అప్పుడు గవర్నమెంటే, ఇప్పుడూ గవర్నమెంటే, అక్కడ ఉండేది కూడా ప్రభుత్వ భూమే, అసలు అది గ్రేజింగ్ ల్యాండే కాదు, అయినా కేసు వేయడం, మళ్లీ స్టే రావడం జరిగింది.

అధ్యక్షా, ఇన్నిన్ని జరుగుతున్నా కూడా దాదాపుగా 3,65,680 house sites కు సంబంధించిన ప్రభుత్వ భూమి ఈ విధంగా రక రకాల కోర్టు కేసుల పరిధిలో చంద్రబాబు నాయుడు గారు మరియు కంపెనీ నిర్వాలో ఉంది. వాళ్ల ఈర్ష్య అసూయకు, కడుపు మంట, దురదకు బలి కావడం జరిగింది. 3,65,680 house sitesకు సంబంధించిన ప్రభుత్వ భూమిని కోర్టు స్టేల ద్వారా వాళ్లు ఆపగల్గినారు. ఆయా కేసులను కూడా క్లియర్ చేయడం కోసం ప్రభుత్వపరంగా గొప్పగా ప్రయత్నాలు చేయడం జరుగుతోంది. దేవుడు ఆశీర్వదిస్తే వాటిని కూడా కంప్లీట్ చేస్తాం. మిగిలిన 27 లక్షలకు సంబంధించిన హౌస్ సైట్స్ విషయంలో ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. అందులో 2.62 లక్షలు టిడ్కోకు సంబంధించిన హౌస్ సైట్స్ ఉన్నాయి, మిగిలిన వాటిలో possession certificates, encroachments, regularizations వంటి వాటికి సంబంధించిన హౌస్ సైట్స్ కూడా ఇమిడి ఉన్నాయి. 4.86 లక్షల హౌస్ సైట్స్ ఆ కోవకు చెందుతాయి. మొత్తం 27 లక్షల హౌస్ సైట్స్‌కు సంబంధించిన పట్టాలను పేద ప్రజలకు అతి త్వరలో ప్రభుత్వం ఇవ్వబోతోంది. దేవుడు ఆశీర్వదిస్తే మొత్తం 27 లక్షల హౌస్ సైట్స్ 30.66 లక్షల హౌస్ సైట్స్ అవుతాయని ఆశిస్తున్నాను.

అధ్యక్షా, ఆయా భూముల్లో ప్రభుత్వం తరఫున 13 లక్షల చెట్లు నాటే కార్యక్రమం కూడా జరుగుతోంది. ఆయా లేఔట్స్‌లో చెట్లు నాటుతున్నారు. 17 వేల హౌస్ సైట్స్‌కు సంబంధించి ఏ రకంగా economic activity జరుగుతుందనే కోణంలో చూస్తే 15.60 హౌసెస్ నిర్మాణాన్ని ఇప్పుడు ప్రభుత్వం మొదటి దశలో మొదలు పెట్టబోతోంది. 2020, డిశంబర్ మాసం 25వ తారీఖున ఇంటి పట్టాలు ఇవ్వడం జరుగుతోంది. ఇంటి పట్టాలు ఇవ్వడమే కాకుండా నిర్మాణ పనులను కూడా ప్రభుత్వం చేపట్టబోతోంది. ఉన్న 17,436 లేఔట్లలో 8,494 లేఔట్స్‌లో covering all 175 Constituencies, అన్ని నియోజకవర్గాల పరిధిలో మొట్టమొదటి దశలో 15.60 లక్షల ఇంటి నిర్మాణాలను మొదలుపెట్టబోతున్నాం. ఆ సమయంలో 15 రోజుల పాటు ప్రతి ఎమ్మెల్యే కూడా వారి వారి నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో తిరిగే కార్యక్రమాన్ని నిర్వహించడం, ఆయా గ్రామాల్లో ఎక్కడెక్కడైతే ఇంటి నిర్మాణం మొదలు పెట్టాలో, ఆయా ప్రదేశాల్లో ఇంటి నిర్మాణానికి పూనుకోవడం, ఎక్కడెక్కడైతే ఇంటి పట్టాలు ఇవ్వాలో, అక్కడక్కడ ఇంటి పట్టాలు మంజూరు చేసే కార్యక్రమాన్ని నిర్వహించడం

జరుగుతుంది. మొత్తం 15 రోజుల పాటు గ్రామాలన్నీ కవర్ అయ్యే విధంగా ప్రభుత్వం ప్రణాళికను సిద్ధం చేసింది. గ్రామాల్లోని ప్రతి కాలనీని కూడా సంబంధిత ఎమ్మెల్యే దగ్గరుండి పర్యవేక్షిస్తాడు. 15 రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని అంకుఠిత దీక్షతో ప్రభుత్వం నిర్వహించేందుకు ప్రణాళికను రచించింది.

(సభలో హర్షధ్వానాలు)

అధ్యక్షా, దీనికి సంబంధించిన మరి కొన్ని అంశాలు సభకు తెలియజేయాల్సిన అవసరం ఉంది. గతంలో నిర్మించిన ఇండ్లకు, ప్రస్తుతం ప్రభుత్వం నిర్మించాలనుకునే ఇండ్లకు వ్యత్యాసం ఉంటుంది. ఇంటి నిర్మాణం చేపట్టే విషయంలో ప్రభుత్వ దృష్టి ఏ విధంగా ఉందనేది ఫిల్మ్ వేసి స్క్రీన్ మీద చూపిస్తాను. ప్రభుత్వం నిర్మించే ఇల్లు ఎలా ఉండబోతోందనే విషయంతో పాటు, ఇంటి నిర్మాణానికి ఎంత వ్యయం అవుతుంది, పేదవాడికి ఒక్క రూపాయి కూడా ఖర్చు కాకుండా, పేదవాడి జేబులో నుంచి ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టకుండా ఉండే విధంగా, పేదవాడికి ఏ మాత్రం ఖర్చు లేకుండా ప్రభుత్వ వ్యయంతో ఇంటి నిర్మాణాన్ని చేపట్టి పేదవాడికి అందించాలనేదే ప్రభుత్వ ధ్యేయం. రూ. 1.80 లక్షల ప్రభుత్వ వ్యయంతో నిర్మించే ఇల్లు ఏ విధంగా ఉంటుందో ఒకసారి ఫిల్మ్ వేసి స్క్రీన్ మీద చూపిస్తాం. ఎందుకంటే, ప్రభుత్వమే ప్రత్యక్షంగా దృష్టి సారించి, సంబంధిత గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ రంగనాథ్ అన్న గారే దగ్గరుండి ఇంటి నిర్మాణాన్ని పర్యవేక్షించారు. ట్రైల్ కోసమే ప్రభుత్వ పర్యవేక్షణలో ఇంటి నిర్మాణం చేపట్టడం జరిగింది. ఎందుకంటే రేపొద్దున ఇంటి నిర్మాణ వ్యయంలో ఎక్కడ కూడా వ్యత్యాసం ఉండకూడదనే ఉద్దేశంతో ఆ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ప్రభుత్వపరంగా ఏదైనా ప్రజలకు చెబితే కచ్చితంగా అది జరిగితీరాలనే ఆలోచనతో కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ట్రైల్ కోసం కట్టించిన ఇండ్లు ఎంత చక్కగా ఉన్నాయో ఇప్పుడు మీరే చూస్తారు. ఇంటి నిర్మాణానికి సంబంధించి గవర్నమెంటే ప్రొక్యూర్‌మెంట్ చేసే కార్యక్రమం చేస్తోంది కాబట్టి నాణ్యతతో కూడిన మెటీరియల్ వస్తుంది, మాస్‌గా ఇండ్ల నిర్మాణాలను తీసుకుంటున్నాం కాబట్టి క్వాలిటీ మెటీరియల్‌తో పాటు రేటు కూడా కాంపిటీటివ్‌గా తక్కువ రేటుకు రివర్స్ టెండరింగ్‌లో వచ్చే పరిస్థితి కూడా ఉంది.

అధ్యక్షా, ఇంటి నిర్మాణానికి సంబంధించి మెటీరియల్ కావాలంటే ప్రభుత్వమే ఇస్తుంది, లేకపోతే మాకు మెటీరియల్ వద్దు, మేమే మెటీరియల్ తెచ్చుకుంటామని ఎవరైనా లబ్ధిదారుడు కోరితే ఇచ్చేందుకు కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉంది, లేదా మెటీరియల్ ప్రభుత్వమే ఇచ్చి లేబర్ కాంపొనెంట్ క్రింద లబ్ధిదారుడి చేతిలో డబ్బు పెట్టి పూర్తిగా ఇంటి నిర్మాణాన్ని స్వయంగా తానే చేపట్టే విధంగా చూడటం జరుగుతుంది. ఉదాహరణకు రూ.220/- లకే సిమెంట్ బస్తా ఇప్పించే విధంగా ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఏరియాను బట్టి గవర్నమెంట్ ప్రాజెక్ట్స్ నిర్మాణం విషయంలో ఇప్పటికే ప్రభుత్వం జీవోను జారీ చేసింది. అదే జీవో ప్రకారమే ఇంటి నిర్మాణాలు కూడా జరుగుతాయి. ఇసుకను ఫ్రీగా ప్రభుత్వం సప్లై చేస్తుంది, రివర్స్ టెండరింగ్ ద్వారా స్టీల్ ప్రొక్యూర్‌మెంట్‌ను కూడా తీసుకుంటున్నాం, RINL (Rashtriya Ispat Nigam Limited) ఇప్పటికే

ముందుకు వచ్చింది. ఇంకా ఎవరైనా అంతకన్నా తక్కువ రేటుకు మెటీరియల్ సప్లై చేస్తామంటే బంగారంగా పనులను అప్పగిస్తాం. మొత్తం స్టీలు, సిమెంట్, ఇసుక, మెటల్, బ్రిక్స్ వంటి వాటి విషయంలో జిల్లా పరిధిలో జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అవసరం మేరకు లోకల్‌గా మీరే ప్రొక్యూర్ చేసుకోమని జిల్లా కలెక్టర్లకు సూచించడం జరిగింది. సరసమైన ధరకు, క్వాలిటీ కచ్చితంగా మెయింటేన్ కరెక్టుగా ఉండేట్టుగా చూడమని కూడా జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. లబ్ధిదారుడు కోరితే మెటీరియల్‌ను ప్రభుత్వమే సరఫరా చేస్తుంది, అదేవిధంగా లేబర్ కాంపొనెంట్ విషయంలో డబ్బులు ప్రభుత్వమే అందిస్తుంది, ఆ సొమ్ముతో ఎవరైనా లబ్ధిదారుడే స్వయంగా ఇంటి నిర్మాణాన్ని చేపట్టవచ్చు. లేకపోతే లబ్ధిదారుడు ఆ ప్రయాస నేను పడలేను, ప్రభుత్వమే నిర్మిస్తే బాగుంటుందని భావిస్తే, అందుకు కూడా ప్రభుత్వం సిద్ధపడి ముందుండి ఇంటి నిర్మాణాన్ని చేపట్టి పూర్తి అయిన తరవాత ఇంటి తాళాన్ని నేరుగా లబ్ధిదారుడికి ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంటుంది. ఒక్క రూపాయి ఖర్చు కూడా లబ్ధిదారుడికి లేకుండా ఇండ్లు మంజూరు చేసే కార్యక్రమం కూడా జరుగుతుంది. లేదు ప్రభుత్వ సొమ్ము ఇస్తే స్వయంగా నేను ఇంటి నిర్మాణాన్ని చేపడతానని లబ్ధిదారుడు ముందుకు వస్తే దానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అన్నింటికి కలిపి ప్రభుత్వం విడత వారీగా లబ్ధిదారుడికి డబ్బు అందిస్తుంది. పద్ధతి ప్రకారం బేస్‌మెంట్‌కు, ఫౌండేషన్‌కు ఫలానా మొత్తంగా దశల వారీగా ప్రభుత్వం లబ్ధిదారుడికి డబ్బు అందిస్తుంది. వారి ఇష్టమొచ్చిన రీతిలో ఇంటి నిర్మాణం చేసుకునే స్వేచ్ఛ లబ్ధిదారుడికి ఇవ్వడం జరుగుతుంది. గవర్నమెంట్ ముఖ్య ఉద్దేశమేమిటంటే లబ్ధిదారుడికి ఒకటంటే ఒక రూపాయి కూడా ఖర్చు లేకుండా ఇంటి నిర్మాణానికి అయ్యే మొత్తం రూ.1.80 లక్షల వ్యయాన్ని ప్రభుత్వమే భరించి, ఇంటి నిర్మాణాన్ని చేపట్టాలనే ఉద్దేశంతో గవర్నమెంట్ ధృడ నిశ్చయంతో చేసే కార్యక్రమంగా తెలియజేస్తున్నాను. ఇంతకు ముందు ప్రభుత్వం నిర్మించిన ఇండ్లు 224 sft. పరిమాణం కల్గినవే ఉండేవి. గత ప్రభుత్వాలన్నీ అదే విధానాన్ని అవలంబించాయి. కానీ మన రాష్ట్ర ప్రభుత్వం 340 sft. విస్తీర్ణం గల ఇంటిని నిర్మించబోతోంది.

సా.6.20

గత ప్రభుత్వాలు నిర్మిస్తున్న 224 ఎస్ఎఫ్‌టీ ఇళ్లు ఒక బెడ్ రూం, లివింగ్ రూం కం కిచెన్, ఒక టాయ్‌లెట్ మాత్రమే ఉండేవి. కానీ ప్రస్తుతం ప్రభుత్వం నిర్మిస్తున్న 340 ఎస్ఎఫ్‌టీ ఇళ్లలో బెడ్ రూం, లివింగ్ రూం కిచెన్ టాయ్‌లెట్, వరండా, రెండు ఫ్యాన్లు, రెండు ట్యూబ్ లైట్స్, నాలుగు బల్బులు, ఒక సింటెక్ ట్యాంక్‌తో నిర్మిస్తున్నాము. ఆ తరహా ఇళ్లు ఎలా ఉంటాయో ఒకసారి గౌరవ సభాపతి గారి అనుమతితో ఎల్ఈడీ తెరపై ప్రదర్శించవల్సిందిగా కోరుతున్నాను.

(మోడల్ హౌసెస్ చిత్రాలను సభలోని ఎల్ఈడీ తెరపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ చేశారు.)

అధ్యక్షా, ఈ తరహా ఇళ్లను నిర్మించేందుకు ప్రభుత్వం ఖర్చు చేసేది ఎంత అంటే మొదటి దశలో 15,60,000 ఇళ్లు నిర్మించనున్నాం. సుమారు రూ.28,084 కోట్లకు సంబంధించిన పనులు

జరుగుతున్నాయి. దీనిని బట్టి ఎకనామిక్ యాక్టివిటీ ఏ స్థాయిలో జరుగుతుందో గమనించవచ్చు. ఆ వివరాలు చూస్తే సిమెంట్ 69,70,000 మెట్రిక్ టన్నులు, స్టీలు 7,44,000 మెట్రిక్ టన్నులు, ఇసుక 310 లక్షల మెట్రిక్ టన్నులు, cement, slash, FILG boxes. 232 crores. 40& 20 MM metal 223 లక్షల మెట్రిక్ టన్నులు, ప్రత్యక్ష ఉపాధి సుమారు 21.70 కోట్ల మందికి పరోక్ష ఉపాధి 10 కోట్ల మందికి అంటే ఎకనామిక్ యాక్టివిటీ అన్నది ఏ స్థాయిలో జరుగుతున్నది అన్నదానికి ఇదొక నిదర్శనం. చంద్రబాబు నాయుడు గారి హయాంలో ఎన్‌టీఆర్ రూరల్ హౌసెస్ కింద తేదీ 31.05.2019 నాటికి అనగా ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి ఎన్‌టీఆర్ రూరల్ హౌసెస్ 4,56,929 ఇళ్లు పీఎంఏవై గ్రామీణ్ కింద 47,120 ఇళ్లు పీఎంఏవై అర్బన్ హౌసెస్ కింద 91,120 ఇళ్లు హుద్ హుద్ తుఫాన్ సందర్భంగా దెబ్బతిన్న ఇళ్ల స్థానంలో ప్రత్యేకంగా నిర్మించిన ఇళ్లు 8,817 ఇళ్లు మొత్తం కలిపి 6,03,986 ఇళ్లు చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఇళ్లు. వీటికి అదనంగా అంతకు ముందున్న ప్రభుత్వం అనగా 2014 నాటికి ముందు 4,76,509 ఇళ్లకు ఆనాటి ప్రభుత్వం శాంక్షన్స్ ఇవ్వగా అందులో ప్రోగ్రెస్ చూస్తే 2,00,867 మాత్రమే పూర్తి చేశారు. చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వానికి ముందున్న ప్రభుత్వాల కాలంలో వివిధ దశల్లో ఉన్న ఇళ్లు ఈయన జాబితాలో వేసుకున్నా కూడా ఈ 6,03,986 ఇళ్లకు మరో 2,00,867 ఇళ్లు కలుస్తాయి. వీటి కాంట్రిబ్యూషన్ రూ.1,410 కోట్లు బకాయిలు చూపించారు. అవి మన ప్రభుత్వమే కట్టమని చెబుతున్నారు. ఆ బకాయిలు 2018 నుండి కట్టడం మానేశారు. అందులో రూ.430 కోట్ల బకాయిలు ఇప్పటికే చెల్లించాము. మరో రూ.908 కోట్లు డిసెంబర్ 25వ తేదీన మొదలుపెట్టి లబ్ధిదారులకు చెల్లించే కార్యక్రమం ప్రభుత్వం చేపట్టబోతుంది. ఎందుకంటే వారికి మంచి చేకూరుతుందని. చంద్రబాబునాయుడు గారి ప్రభుత్వం ఏర్పడిన మొదటి రెండు సంవత్సరాలు ఇళ్ల జోలికి పోలేదు, ఇంటి నిర్మాణాలు గుర్తుకు రాలేదు. మినిస్ట్రీ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వార్షిక నివేదికను చూస్తే Ranking of States in Rural Housing Programme performance index - 2017-18 చూస్తే ఆంధ్రప్రదేశ్ 24వ స్థానంలో ఉంది. చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వంలో Ministry of Rural Development, Government of India Annual Report Ranking of States in Rural Housing Programme Performance Index - 2017-18 చూస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 24వ స్థానం లో ఉంది.

(సభలోని ఎల్ఈడి తెరలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ చేశారు)

టిడ్కోకు సంబంధించి చంద్రబాబు నాయుడు గారు రకరాలుగా మాట్లాడుతున్నారు.

సా.6.30

అధ్యక్షా, ఈ పెద్ద మనిషి పరిస్థితి, పెర్ఫార్మెన్స్ ఏమిటి అని ఒక్కసారి గమనించినట్లయితే, ఈ టిడ్కోకు సంబంధించి, శాంక్షన్స్ ఇవ్వడమన్నది నాకు ఆశ్చర్యంగా ఉంది. శాంక్షన్స్ ఇవ్వడమనేది ఏముంది? ఆయన కట్టింది 6,03,000 ఇండ్లు, గతంలో ఆల్‌రెడీ సగంలో అట్లా ఉన్నవి మళ్లీ రెండు లక్షల ఇండ్లు

సపోర్ట్ చేశారు. అంతకన్నా పెద్ద క్రెడిట్ ఏమీ లేదు. ఆ రకంగా చూసుకున్నా ఆ రెండు లక్షల ఇండ్లు కూడా తన సపోర్టుతో వచ్చాయి అని అనుకున్నా కూడా. అందులో రూ.1400కోట్లు మళ్లీ మనమే సపోర్ట్ చేస్తున్నాము. అలా అనుకున్నా కూడా 8లక్షలు దాటడం లేదు. దాంట్లో మళ్లీ రెండు లక్షల్లో మన క్లెయిమ్ కూడా ఉంది. ఎందుకంటే మనం రూ.1400కోట్లు బిల్లులు ఇచ్చి పూర్తి చేయిస్తున్నాము. That is a separate story. పేపర్ మీద శాంక్షన్స్ ఇవ్వడం చాలా సులభం. శాంక్షన్ ఇవ్వటానికి పోయేదేముంది? కానీ వాస్తవం ఏంటని అంటే ఆ శాంక్షన్స్ చేసిన వాటిలో ఎన్ని గ్రౌండ్ అయ్యాయి, ఎన్ని పూర్తయ్యాయి అన్నది అతి ముఖ్యమైనది.

అధ్యక్షా, అతి ముఖ్యమైనదని ఎందుకు చెబుతున్నానంటే 300 చదరపు అడుగులకు సంబంధించిన ఒక టిడ్కో ఇంటినే ఉజ్జాయింపుగా తీసుకుంటే, టిడ్కో ఇండ్లకు శాంక్షన్ ఇవ్వడం సులభమే. కానీ దాని తరవాత జరిగేదేమంటే 300 చదరపు అడుగుల ఇల్లు కట్టాలీ అనుకున్నా కూడా కేంద్రప్రభుత్వం ఇచ్చేది కేవలం రూ.1.50లక్షలు మాత్రమే, రూ.2.50లక్షలు రాష్ట్ర ప్రభుత్వం తరఫునుంచి మనం పెట్టాలి. దాని తరవాత లబ్ధిదారుని పేరుతో రూ.2.65లక్షల లోను కూడా మళ్లీ అరేంజ్ చేయాలి. ఇవన్నీ జరిగితేనే ఆ ఇల్లు గ్రౌండ్ అవుతుంది, టేకాఫ్ అవుతుంది, కమీషనింగ్ అవుతుంది. అంటే శాంక్షన్ అనేది చాలా సులభంగా పేపర్ మీద చేయటం చంద్రబాబునాయుడుగారికి అలవాటే. పోయేదేముందిలే అని టప టప శాంక్షన్స్ ఇస్తారు. దాని తరవాత గ్రౌండ్ కావు, ఆ తరవాత కమీషనింగ్ అంతకన్నా కావు. కమీషనింగ్ కాలేదు కాబట్టే... టిడ్కోలో ఏకంగా ఏడు లక్షల ఇండ్లు కట్టుకోండయ్యా అని ఆయన గారికి కేంద్రం మంజూరు చేసింది. అంటే కేంద్రప్రభుత్వం రూ.1.50లక్షలు ఇస్తారు, రూ.2.50లక్షలు మనం పెట్టాలి. అది డిఫరెంట్ స్టోరీ. ఆ తరవాత మళ్లీ మన కంట్రిబ్యూషన్‌తోపాటు లోన్లు కూడా లబ్ధిదారుల పేరుతో రెయిజ్ చేసుకోవాల్సిన పరిస్థితి. మొత్తం టిడ్కో హౌసెస్ ఎన్ని ఉన్నాయని చూస్తే 2,62,000 ఇండ్లు ఉన్నాయి. ఇది రియాలిటీ. 3,13,832 ఇండ్లు గ్రౌండ్ అయ్యాయని చెప్పి లెక్కలు చెబుతున్నారు. అందులో టిడ్కో ఇండ్లలోంచి 50,000 ఇండ్లు అసలు గ్రౌండే కాలేదు. బేస్‌మెంట్ల కాడికి అయినా కొద్దోగొప్పో గ్రౌండ్ ఎన్ని అయ్యాయని చూస్తే, 2,62,000 ఇండ్లు మాత్రమే గ్రౌండ్ అయిన పరిస్థితి కనిపిస్తోంది.

అధ్యక్షా, ఈ 2,62,000 టిడ్కో ఇండ్లకు సంబంధించిన పరిస్థితి ఏమిటీ అని ఒకసారి గమనించినట్లయితే ఈ టిడ్కోలో చంద్రబాబునాయుడుగారి హయాంలో పరిస్థితి ఏమిటీ అని అంటే దాదాపుగా 90శాతం.. అసలు 90శాతం పూర్తి కావలసి వచ్చినవి దాదాపుగా 74,000ఇండ్లు అని బొత్స సత్యనారాయణగారు ఇప్పుడే 77,000 ఇండ్లు అని చెప్పారు. ఒక రెండు, మూడు వేలు కొద్దిగా లెక్కలు అటు ఇటుగా ఉన్నా కూడా ఆల్‌మోస్ట్ 90శాతం పూర్తికాదగ్గవి, ఎందుకని అంటే టాయిలెట్లు, డ్రైనేజిలు, కరెంటు, నీళ్లు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేఅవుట్‌లో ఎక్కడా జరగలేదు. ఆ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేఅవుట్ జరగాలీ అంటే రూ.3,000కోట్లు మళ్లీ మనం ఖర్చు చేస్తే తప్ప జరిగే పరిస్థితి లేదు. ఆ రూ.3,000కోట్లు మనం ఖర్చు చేసి డిసెంబరు మాసంలో టెండర్ల ప్రక్రియను పూర్తి చేయమని ఇప్పుడు మనం ఆదేశాలు

ఇస్తున్నాము. ఇప్పటికిప్పుడు టిడ్కో ఇండ్లు ఎవరికైనా ఇచ్చినా కూడా ఆ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పూర్తి కాకపోతే డ్రెయిన్స్, రోడ్లు, టాయిలెట్లు, కరెంటు, వాటర్ అవి లేకపోతే ఇండ్లలోకి ఎవరూ చేరే పరిస్థితి కూడా ఉండదు. గతంలో చంద్రబాబునాయుడుగారు ఏరోజూ దాని గురించి ఆలోచించింది లేదు. చేయాలీ అని తపనా లేదు ఆలోచనా లేదు. అంతవరకూ ఆయన పనిచేసిన పనులకు సంబంధించిన రూ.3,200కోట్లు బకాయిలు పెట్టారు.

అధ్యక్షా, ఈయన చేసిన దాంట్లో 74,000ఇండ్లు దాదాపుగా 90శాతం పూర్తి చేసినవి అయితే, అది కూడా 90శాతం పూర్తి చేశారూ అంటే మౌలికవసతులన్నీ పూర్తి కాలేదు. శ్లాబులు వేసి వదిలేసినవి మరో 38,000 ఇండ్లు. సగంలో ఆగిపోయినవి అసలు ఆ స్టేజ్‌లో కూడా లేనివి 71,000 ఇండ్లు. అసలు పునాదులు కూడా దాటనివి 1,20,000 ఇండ్లు. పునాదుల స్టేజ్ కూడా దాటలేదు ఇవి. ఇదీ అధ్యక్షా, చంద్రబాబునాయుడుగారి హయాంలో టిడ్కోకు సంబంధించిన పురోగతి. దీనికి సంబంధించి 3,200కోట్లు బకాయిలు ఉన్నాయి, రూ.3,200కోట్లు బకాయిలు మనం తీర్చే రెస్పాన్సిబిలిటిని మన నెత్తిన వేసుకోవడమే కాకుండా, మనం రూ.1250కోట్లు ఇప్పటికే రిలీజ్ చేశాము, పనులు జరుగుతున్నాయి. ఈ పనులు పూర్తి కావాలీ అంటే ఇంకా రూ.9,500కోట్లు అవసరం. ఆయన బకాయిలు పెట్టినవి కాక నేను చెబుతున్నవి. రూ.9,500కోట్లకు సంబంధించినవి ఉన్నాయి. ఇవి ఈ సంవత్సరం కొన్ని, వచ్చే సంవత్సరం కొన్ని, ఆ పై సంవత్సరం కొన్ని. కచ్చితంగా సంవత్సరానికి ఇన్ని చొప్పున రిలీజ్ చేస్తూ వెళ్తాము. అన్నీ కూడా కచ్చితంగా పూర్తిచేసి వాళ్లకు హేండోవర్ చేయడం కచ్చితంగా జరుగుతుంది. రూ.9,500కోట్లు కట్టే బాధ్యత మన ప్రభుత్వమే తీసుకుంటుంది, వీటికొరకు కచ్చితంగా రూ.9,500కోట్లు పెడతాము, రూ.3,200కోట్ల బకాయిలు పెట్టినవి కూడా పూర్తిగా మనమే తీరుస్తాము, మౌలికవసతులకు సంబంధించిన రూ.3,000కోట్లు పనులు కూడా మనమే పూర్తి చేస్తాము. This is our assurance from the House.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, ఇక్కడ ఆశ్చర్యం కలిగించే విషయం ఏమంటే, అసలు ఆ మనిషి, ఆ మనిషే కాదు, ఎవరైనా కూడా, పేదవాడికి ఇల్లు నేను కట్టాను అని చెప్పి ఓనర్‌షిప్ ఎలా తీసుకోగలుగుతారు ఎవరైనా కూడా? ఆయన చేసిందేమిటి? టిడ్కో ఇండ్లు కట్టాను అని ఆ పెద్దమనిషి అక్కడ మాట్లాడుతూ అన్నాడు. ఆయన చేసిందేమిటీ అని అడుగుతున్నాను? మనం ఏదైనా ఓనర్‌షిప్ తీసుకోవాలీ అని అంటే ఆ పేదవాడికి మనం ఏదైనా మేలు చేసి ఉండాలి. మేలు చేసుంటే, నేను మేలు చేశాను, నా ప్రభుత్వంలో మేలు జరిగింది, నేను నీకు మేలు చేశాను, నన్ను గుర్తు పెట్టుకోండి అని అడిగే హక్కు మనకు కొద్దోగొప్పో ఉంటుంది. కనీసం అడగటానికి నోరు అయినా గానీ తెరవచ్చేమో బహుశా. కానీ ఏ రకంగా కూడా ఏమీ చేయకుండా, ఆయన చేసింది ఏమిటి? 300చదరపు అడుగుల ఇండ్లకు సంబంధించి ఆయన టెండర్లు పిలిచారు, రూ.1.50లక్షలు కేంద్రప్రభుత్వం నుంచి వచ్చింది, రాష్ట్ర ప్రభుత్వం

కంట్రిబ్యూషన్ రూ.2.50లక్షలు. అవి కూడా పనులు కాలేదు. రూ.2.65లక్షలు అప్పు తెచ్చుకోమని లబ్ధిదారుని పేరున అప్పు రాశారు. ఆ అప్పు తీర్చడం కోసం 20సంవత్సరాల పాటు నెల నెలా రూ.3,000లు వడ్డీతో సహా కలిపితే రూ.7లక్షలు ఆ లబ్ధిదారుడు కట్టుకోవాలి. మరి ఆ పేదవాడు 20సంవత్సరాల పాటు నెల నెలా రూ.3,000లు ఇస్తూ రూ.7లక్షలు అసలు, వడ్డీ కలిపి పేదవాడు రూ.7లక్షలు చెల్లిస్తే పేదవాడికి క్రెడిట్ ఇవ్వాలా లేకపోతే కాంట్రాక్టరు పనిచేసిన ప్రభుత్వంలో ఉన్న పెద్ద మనుషులకు క్రెడిట్ ఇవ్వాలా? పోనీ టిడ్కో స్థలం కూడా కనీసం ఎవరిదీ అని చూస్తే కూడా ఆయన హయాంలో జరిగిందే కాదు అది. ఆ టిడ్కోకు కేటాయించిన స్థలాలన్నీ కూడా అప్పట్లో ఆ దివంగత నేత ప్రియతమ నాయకుడు రాజశేఖరరెడ్డిగారి హయాంలో ఇచ్చినవే.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

మరి ఏ రకంగా ఆయన కట్టించారని క్రెడిట్ తీసుకుంటారు? ఎస్, ఈరోజు మేము చెబుతున్నాము. దేవుని దయతో, ప్రజలందరి ఆశీస్సులతో ఎన్నికైన ఈ ప్రభుత్వం చెబుతోంది, మేము క్రెడిట్ తీసుకునేదానికి కొద్దోగొప్పో కనీసం చేస్తున్నామని చెప్పడానికి. ఏం చేస్తున్నాము అధ్యక్షా? పూర్తి చేస్తున్నాము. బిల్డింగ్స్ అన్నీ కూడా పూర్తి చేయడమే కాకుండా పేదవాడికి ఒక్క రూపాయికే, అంటే ఆ పేదవాడి తరఫున ఏదైతే అప్పు రూ.2.65లక్షలు ఉంటుందో, వడ్డీతో కలిపి రూ.7లక్షలు అవుతుందో ఆ మొత్తం అప్పు అంతా కూడా మేం భరిస్తాం, మా ప్రభుత్వమే భరిస్తుంది అని హామీ ఇస్తున్నాము.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

మామీద వేసుకుంటున్నాము. దాని బర్డెన్ అక్షరాలా రూ.10,464కోట్లు. వీళ్ల కోసం మేము కడతాము అని మన ప్రభుత్వం ముందుకు వచ్చింది.

సా.6.40

300 ఎస్.ఎఫ్.టీకి సంబంధించిన 1,43,000 ఇళ్లు, ఆ పేదవాడు మరలా కట్టుకోవాల్సిన పరిస్థితి వస్తే, అతనికి రూ.3,000 X 20 సం., రూ.2,65,000, అసలు మరియు వడ్డీ వేసుకుంటే రూ.7 లక్షలు అయితే 1,43,000 X 7,00,000 వేసుకుంటే రూ.10,484 కోట్లు మా ప్రభుత్వం కట్టడానికి సిద్ధంగా ఉంది.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

కొద్దోగొప్పో మన ప్రభుత్వం క్రెడిట్ తీసుకోవచ్చు, పేదవాడికి రూ.1కే ఆ ఇళ్లు ఇచ్చామని పేదవాడికి ఉపయోగ పడ్డామని క్రెడిట్ తీసుకోవచ్చు, ఎందుకంటే మేము చేశాం కాబట్టి క్రెడిట్ తీసుకోవచ్చు.

మొత్తం మీద చూస్తే 365 sft. కు సంబంధించిన ఇళ్లు దాదాపు 70,000 ఉన్నాయి, 430 sft. కు సంబంధించిన ఇళ్లు దాదాపు 44,000 ఉన్నాయి. 365 sft. ఇళ్లకు సంబంధించి మేము ఎన్నికల

మేనిఫెస్టోలో, ఎన్నికల ప్రచారంలో ఏదైతే చెప్పామో క్లియర్‌కట్‌గా అందరికీ అవగాహన ఉంది దాన్ని ఇంతకుముందే నేను చదివి వినిపించాను. ఎన్నికల ప్రచారంలో నేను ఏమి మాట్లాడానో ఒకసారి వీడియోను తమరి అనుమతితో సభలో వేయమని కోరుతున్నాను అధ్యక్షా. ఇప్పుడు సభలో గొడవచేసే వారు ఎవరూ లేరు కాబట్టి ప్రశాంతంగా చూడవచ్చు. జగన్ అనే వ్యక్తి ఏమి చెప్పాడు, ఎన్నికల మేనిఫెస్టోలో ఏమి రాశాడో అనేది ప్రజలందరికీ అర్థం అవుతుంది.

(సభలో ఎన్నికల ప్రచారం వీడియోను స్క్రీన్‌పై ప్రదర్శించారు)

"ఆ 300 చదరపు అడుగుల గృహాలు చంద్రబాబు నాయుడు గారు ప్రతి పేదవాడికి అడుగుకు రూ.2,200ల చొప్పున రూ.6.50 లక్షలకు అమ్ముతాడట ఈ పెద్దమనిషి చంద్రబాబు నాయుడు గారు. ఇదే 300 చదరపు అడుగుల ఇదే ఫ్లాట్లు కట్టడానికి ఎంత అవుతుందంటే అడుగుకు రూ.1,000 నుంచి రూ.1,100 అవుతుంది. అంటే 300 చదరపు అడుగుల ఫ్లాటు కట్టడానికి అక్షరాల మూడు లక్షల రూపాయలు మించదు. అటువంటిది చంద్రబాబు నాయుడు గారు పేదవాడికి ఆరున్నర లక్షల రూపాయలకు అమ్ముతాడట. అందులో లక్షన్నర రూపాయలు కేంద్ర ప్రభుత్వం ఇస్తుందట, అది బాగానే ఉంది, మరొక లక్షన్నర రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందట, అది కూడా బాగానే ఉంది. మరి మిగిలిన మూడున్నర లక్షల రూపాయల పరిస్థితి ఏమంటే, ఆ పేదవాడి పేరుపై అప్పుగా రాసుకుంటారట. ఆ పేదవాడు ఈ గృహాల కోసం, చంద్రబాబు నాయుడు గారు పేదవాడి పేరుపై అప్పుగా రాసుకున్న ఈ ఫ్లాటు కోసం, పేదవాడు 20 సంవత్సరాలపాటు నెల నెల రూ.3,000 కట్టుకుంటూ..... పోవాలట. లంచాలు తీసుకునేది చంద్రబాబు, ఆ లంచాలు కట్టాల్సింది 20 ఏళ్లపాటు నెల నెల రూ.3,000 పేదవాడు కట్టుకుంటూ..... పోవాలట. పేదవాడి పేరు చెప్పి ఇంత దారుణంగా అవినీతి చేస్తున్న ఇలాంటి పెద్దమనిషిని ఏమంటారు అని నేను అడుగుతున్నాను. రేపు ఎన్నికలు వస్తున్నాయని చంద్రబాబు నాయుడు గారు ఈ ఫ్లాట్లను కాస్తోకూస్తో కట్టి, మీలో కొంతమందికి ఏదో ఇచ్చే కార్యక్రమాలు చేస్తే ఆ ఫ్లాట్లు తీసుకునేటప్పుడు వద్దు అని మాత్రం అనొద్దండి. ఫ్లాట్లు ఇస్తే బంగారం మాదిరి తీసుకోండి. తీసుకున్న తరవాత రేపు దేవుడు ఆశీర్వదించి మనందరి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత మీరు బ్యాంకులకు కట్టాల్సిన మూడున్నర లక్షల రూపాయలు పూర్తిగా మాఫీ చేస్తానని మీరందరికీ నేను హామీ ఇస్తున్నాను."

అధ్యక్షా, సమస్య ఎక్కడంటే ఇదే మాట 300 sft. కట్టడానికి ఎంత అవుతుంది? మూడున్నర లక్షల రూపాయల అప్పు పేదవాడి నెత్తిన వేస్తుంది, దాన్ని కట్టడానికి నెల నెల రూ.3,000 కడుతూపోతే 20 సంవత్సరాలు పడుతుంది. మేము అధికారంలోకి వచ్చిన తరవాత పేదలపై ఆ భారం పడనీయకుండా వారి తరఫున మేమే కడతామని దాన్ని అక్షరాలా నిజం చేసుకుంటూ, అదే పాయింట్ నిరూపిస్తూ ఆ మూడున్నర లక్షల రూపాయలు వడ్డీతోసహా ఏడు లక్షల రూపాయలు అవుతుంది. పూర్తిగా రూ.10,484 కోట్ల మన ప్రభుత్వమే భరిస్తుంది.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

ఇదే విషయాన్ని మేనిఫెస్టోలో కూడా ఎగ్జాక్ట్‌గా ఇవే పదాలు పెట్టాం. మేనిఫెస్టోకు సంబంధించిన వీడియోను తమరి అనుమతితో సభలో వేయమని కోరుతున్నాను అధ్యక్షా.

(సభలో సభా నాయకుడి ఎన్నికల ప్రచారం వీడియోను స్క్రీన్‌పై ప్రదర్శించారు)

'పట్టణ నిర్మాణ పథకం కింద నిర్మించే ఒక్కొక్క ఇల్లు 300 చదరపు అడుగులట. అడుగుకు రూ.2,000 పేదవాడికి అమ్మారు. ఇందులో మూడు లక్షల రూపాయలు పేదవాడి పేరుతో అప్పుగా రాసుకొని ఆ అప్పు భారం 20 ఏళ్లపాటు నెల నెల రూ.3,000 తిరిగి కట్టాల్సిన పరిస్థితి ఆ పేదవాడికి ఉంది. ఆ అప్పు భారం ఆ పేదవాడిపై పడకుండా దానిని రద్దు చేసి ఆ భారాన్ని పూర్తిగా ప్రభుత్వమే భరిస్తుంది.'

ఎగ్జాక్ట్‌గా ఆరోజు మేనిఫెస్టోను చదివి వినిపించాను. పట్టణ గృహ నిర్మాణ పథకం కింద నిర్మించే ఒక్కొక్క ఇల్లు 300 చదరపు అడుగులట. అడుగుకు రూ.2,000లతో పేదవాడికి అమ్మారు, ఇందులో మూడు లక్షల రూపాయలతో పేదవాడి పేరుతో అప్పుగా రాసుకొని ఆ అప్పు భారం 20 ఏళ్లపాటు నెల నెల రూ.3,000 తిరిగి కట్టాల్సి ఉంటుందట. ఆ అప్పు భారాన్ని పూర్తిగా రద్దు చేసి ఆ అప్పు భారాన్ని ప్రభుత్వమే భరిస్తుంది. ఏదైతే చెప్పామో దాన్ని అమలు చేసే కార్యక్రమం చేస్తున్నాం.

365 చదరపు అడుగులకు, 430 చదరపు అడుగులకు సంబంధించిన వారికి మనం ఏమీ చెప్పలేదు. వారికి కూడా కొంత మేలు చేసే దిశగా అడుగు వేస్తూ, వారికి కూడా కొంత ఊరట కల్గించే కార్యక్రమం చేయాలనే ఉద్దేశంతో 365 s.f.t. కు సంబంధించి లబ్ధిదారుడు రూ.50,000 కట్టాల్సివుంది, 430 s.f.t. కు సంబంధించి లబ్ధిదారుడు రూ.1,00,000 కట్టాల్సిన అవసరం ఉంది. 365 s.f.t. కు సంబంధించి లబ్ధిదారుడు రూ.50,000 కట్టాల్సి ఉంది. వారు రూ.25,000 కడితే చాలు, రూ.25,000 తగ్గించి ఆ మేరకు మేలు చేస్తాం. అలాగే 430 s.f.t. కు సంబంధించి లబ్ధిదారుడు రూ.1,00,000 కట్టాల్సివుందో దాన్ని రూ.50,000 కడితే చాలు, రూ.50,000 కు కుదించి ఆ మేరకు రిబేట్ ఇచ్చి మేలు చేస్తాం.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

ఈవిధంగా భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుంది. 365 s.f.t. కు సంబంధించి లబ్ధిదారులకు రూ.25,000, 430 s.f.t. కు సంబంధించి లబ్ధిదారులకు రూ.50,000 ప్రయోజనం చేకూరే విధంగా చేస్తాం.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

గతంలో చంద్రబాబు నాయుడు గారి హయాంలో కట్టిన 2,62,000 గృహాలకు సంబంధించి వీటిలో 63,744 గృహాల విషయంలో మేము reverse tendering కు పోయాం. ఏవైతే basement, foundation stages లో ఉన్నాయో వాటిని తీసేసి మా హయాంలో reverse tendering చేయించాం. డిసెంబర్ 2019లో reverse tendering జరిగింది.

సా.6.50

దీని ఒరిజినల్ విలువ రూ.3,239కోట్లు మనం రివర్స్ టెండరింగ్ చేసి కరప్షన్ అనేది లేకుండా కాంట్రాక్టర్లు ఎవరికీ లంచాలు ఇవ్వకుండా చేశాం కాబట్టి రివర్స్ టెండరింగ్‌లో రూ.392కోట్లు తక్కువ కోట్ చేసి రూ.2,447కోట్లకు క్లోజ్ అయింది అంటే రాష్ట్ర ప్రభుత్వానికి రూ.392కోట్లు మిగిలింది. 63744ఫ్లాట్లకు సంబంధించి రివర్స్ టెండరింగ్‌కి పిలిస్తే రూ.392కోట్లు ప్రభుత్వానికి ఆదా అయిందంటే ఒక్కసారి అర్థం చేసుకోండి. రూ.392కోట్లు ఎందుకు మిగిలాయి. అంటే కారణం మన ప్రభుత్వంలో లంచాలు అడిగేవారు లేరు. గత ప్రభుత్వంలో రూ.392కోట్లు ఎవరి జేబులోకి వెళ్లి ఉండేదో ఒకసారి ఆలోచన చేయమని అడుగుతున్నాను. 63744ఫ్లాట్లకు సంబంధించి పరిస్థితి ఇది అయితే, 2,62,000 ఫ్లాట్లలో ఈ 63,744ఫ్లాట్లను తీసేస్తే మిగిలిన 193,000 చిల్లర ఫ్లాట్లకు సంబంధించి ఎంత డబ్బులు మిగిలి ఉండాలి చంద్రబాబునాయుడు జేబుల్లోకి పోయి ఉండాలి. ఇంత దారుణంగా ఫ్లాట్లు కట్టింది కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూరడం కోసమా? లేక పేదవాడి కోసమా? అని తెలియజేయడానికి ఇంతకన్నా ఉదాహరణ ఇంతకన్నా నిదర్శనం ఏమీ అవసరం లేదు.

అయితే వాస్తవాలను వక్రీకరించి ఏకంగా కోర్టుల్లో ఏమేమన్నారనేది తాటికాయంత అక్షరాలతో ఈనాడులో రాస్తారు. కోర్టుల్లో వీళ్లే కేసులు వేయడం, ఆ కేసులకు సంబంధించి ఈనాడు, ఆంధ్రజ్యోతిల్లో తప్పుడు వార్తలు రాస్తారు. ఆ తప్పుడు వార్తల ఆధారంగా దాంట్లో వీళ్ల మనుషులే వెళ్లి కోర్టుల్లో కేసులు వేస్తారు. ఈనాడు, ఆంధ్రజ్యోతి క్లిప్పింగ్స్ కోర్టుల్లో పెడతారు. ఆ కోర్టులు వాటి ఆధారంగా ఏ రకంగా స్టేట్‌మెంట్స్ ఇస్తాయో, మళ్లీ ఈనాడు, ఆంధ్రజ్యోతిల్లో పెద్ద పెద్ద అక్షరాలతో రాస్తారు, దాంట్లో రాసినవే ఈ పొద్దు చంద్రబాబునాయుడుగారు చదువుతారు, ఎంత అన్యాయమైన పరిస్థితిలోకి ఈ వ్యవస్థ దిగజారిపోతున్నదో ఒకసారి ఆలోచన చేయాలని ప్రజలందరినీ కోరుకుంటున్నాను. ఇంత

దారుణమైన సత్యదూరమైన మాటలు, ఇంత దారుణమైన మోసాలు చేసే ఇటువంటి వ్యక్తికి కనీసం దేవుడు ఇప్పటికైనా మంచి మనసు ఇవ్వాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

(జై జగన్ అని అధికార పక్ష సభ్యులు అన్నారు)

MR.SPEAKER: Now, the House is adjourned to meet again at 9.00AM tomorrow.

(The House then adjourned at 6.53pm to meet again at 9.00AM on Wednesday, the 2nd December, 2020)

“Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the AP Legislative Assembly Press, Velagapudi, Amaravati.”